# నమాజు సిద్ధాంతములు


రచన :

ముహమ్మద్ ఇఖ్బాల్ కీలానీ

మలిక్ సవూద్ యూనివర్శిటీ - రియాధ్

అనువాదం :

ముహమ్మద్ అబ్దుల్ కరీం, ముహమ్మది

కావలి, నెల్లూరు జిల్లా



**The Cooperative Office For Call & Guidance at Al-Badiah - Communities Section**

Under the Supervision of the Ministry of Islamic Affairs Endowment Guidance&Propagation.

P.O. Box 24932 Riyadh 11456 - Tel. 4330888/4330470 - Fax. 4301122 - Saudi Arabia

# నమాజు సిద్ధాంతములు

صَلُّوا كَمَا رَأَيْتُمُونِي أُصَلِّي (رَوَاهُ الْبُخَارِي)

నమాజు ఇలా చదవండి, ఎలా నేను
చదువుతుండె మీరు చూశారో.

(బుఖారి).


రచన :

ముహమ్మద్ ఇఖ్బాల్ కీలానీ

మలిక్ సవూద్ యూనివర్శిటి - రియాధ్

అనువాదం :

ముహమ్మద్ అబ్దుల్ కరీం, ముహమ్మది

కావలి, నెల్లూరు జిల్లా



**Published by:**
**The Co-operative Office for Call & Guidance**
**at Al-Badiah**
**Riyadh, Saudi Arabia**

# నమాజు సిద్ధాంతములు

صَلُّوا كَمَا رَأَيْتُمُونِي أُصَلِّي (رواه البخاري)

రచన :
ముహమ్మద్ ఇఖ్బాల్ కీలానీ
మలిక్ సవూద్ యూనివర్శిటీ - రియాధ్

అనువాదం :
ముహమ్మద్ అబ్దుల్ కరీం, ముహమ్మది
కావలి, నెల్లూరు జిల్లా

**Published by:**
**The Co-operative Office for Call & Guidance**
**at Al-Badiah**
**Riyadh, Saudi Arabia**

| | | |
|---|---|---|
| పుస్తకం పేరు | : | నమాజ సిద్ధాంతములు |
| రచయిత | : | మొహమ్మద్ ఇఖ్బాల్ కీలాని<br>జామియామలిక్ సఊద్ రియాద్ (సౌదియా) |
| అనువాదం | : | ఎం.ఏ. కరీం, ముహమ్మదీ.<br>కావలి, (నెల్లూరు జిల్లా) A.P. |

Published by : The Co-operative Office for Call & Guidance
at Al-Badiah, Riyadh, Saudi Arabia


ఈ పుస్తకము లభించు చిరునామాలు :


- **The Co-operative Office for Call & Guidance at Al-Badiah**
  **P.O.Box 24932,**
  **Riyadh - 11456,**
  **Tel. (01) 433-0888**
  **Fax (01) 430-1122**

- **Ashfaq Maqsood,**
  **P.O.Box 800,**
  **Riyadh - 11421**
  **Tel. (Off.) 467-6860 (Res.) 464-7601**

- **Mohammed AbdulKareem Mohammadi**
  **H.No. 7-17-7, Jhanda Street,**
  **Kavali, Nellore Dist., 524201**
  **(A.P.), INDIA**

# అధ్యాయముల పట్టిక


| | | |
|---|---|---|
| | హదీసు పబ్లికేషన్స్ – ఒక పరిచయము | i |
| | ముందుమాట | iv |
| 1. | నియ్యతు (సంకల్పము) సిద్ధాంతములు. | 1 |
| 2. | నమాజ్ దైవము విధించిన ఆజ్ఞ. | 3 |
| 3. | నమాజు మహిమ | 4 |
| 4. | నమాజు ఆవశ్యకత. | 5 |
| 5. | పరిశుభ్రత విధానములు. | 8 |
| 6. | వుజూ మరియు తయమ్ముం నియమాలు. | 13 |
| 7. | సతర్ (దుస్తులు ధరించు) సిద్ధాంతములు. | 24 |
| 8. | మస్జిద్‌లు మరియు నమాజు చేయు స్థలములను గురించిన విషయములు. | 27 |
| 9. | నమాజు వేళల అధ్యాయము. | 34 |
| 10. | అజాన్ మరియు ఇఖామత్ నియమాలు. | 43 |
| 11. | ఇమామత్ (నమాజుకు నాయకత్వము వహించుట) సిద్ధాంతములు. | 50 |
| 12. | సుత్రా నియమాలు. | 57 |
| 13. | సఫ్ (నమాజు నందు పంక్తిలో నిలబడు సిద్ధాంతములు). | 59 |
| 14. | జమాఅత్‌ను గురించిన మములు. | 63 |
| 15. | నమాజ్ ఆచరించు విధా...ు. | 69 |
| 16. | నమాజు తర్వాత చదువవలసిన ప్రార్థనలు. | 96 |
| 17. | నమాజులో ధర్మబద్ధమైన విషయములు. | 101 |
| 18. | నమాజులో నిషేధిత విషయాలు. | 104 |
| 19. | సున్నత్ మరియు నఫల్ నమాజులు. | 107 |
| 20. | సహూసజ్‌దా పద్ధతులు | 117 |
| 21. | నమాజె వితర్ సిద్ధాంతాలు. | 119 |
| 22. | జుమా నమాజు నియమాలు. | 126 |
| 23. | ఖసరునమాజు నియమములు. | 133 |

# హదీసు పబ్లికేషన్స్ – ఒక పరిచయము

హదీసు ధిక్కరణ సంక్షోభము చాల ప్రాచీనమయినది. మతము పట్ల విరక్తి కలిగి పాశ్చాత్యధోరణికి వంచించబడి తమ తల్లిదండ్రులనుండి సైతం విముక్తి పొందగోరు ఒక వర్గము ప్రస్తుతకాలంలో మంచిగా పాదగబడిన మరియు అధునిక పద్ధతిలో ఆ సత్కార్యమును సజావుగా కొనసాగిస్తుంది. హదీసు పరిజ్ఞానములో అంతగా అవగాహన పేసి అనేకమంది తమద్దైనందిన అనుభవలోపము విజ్ఞానరాహత్యము వలన చాల సులభముగా పైన పేర్కొనబడిన సంక్షాభములో చక్కకుంటున్నారు.

హదీసు లేకుండా పవిత్ర ఖురాన్ ను సన్మార్గము మరియు మార్గదర్శకత్వము నకు అలంచిన మనుటు మార్గభ్రష్టతయనేది విద్యాధికులందరికే తెలిసిన సత్యము. వాస్తవమేమిటంటే పవిత్ర ఖురాన్ తన వివరణ మరియు వాఖ్యానము లలోనే కాక, తన నైజాము మరియు పరిరక్షణ విషయంలో కూడ హదీసుపై ఆ ధారపడి యున్నది ప్రవక్త (స"అ"స) గారు స్వతహాగా అనేకసమయాలలో యీ విషయాన్ని తన అనుచరబృందము యొక్క దృష్టికి తెచ్చారు వారు తమ అంతమహాజ్ ప్రసంగములో యిలా సెలవిచ్చారు.

అంటే నేను మీలో ఒక ముఖ్యమైన వస్తువు విడిచి పోవుచున్నాను. దాన్ని గట్టి గా పట్టు కొనిన మీరు ఎన్నడూ మార్గభ్రష్టులుకాజాలరు అదియే అల్లాహ్ యొక్క పవిత్రగ్రంథము మరియు ఆతని ప్రవక్త యొక్క సున్నత్ (జీవనసరణి) (ముస్త్రదక్ షాకీం)

ఈ విధంగా సన్మార్గము మరియు మంచి మార్గదర్శకత్వముల పట్ల ఖురాన్ మరి యు హదీసు ప్రవచనాలు అవినాభావ సంబంధము కలిగియున్నాయి. పవిత్ర ఖు రాన్ మరియు హదీసు పఠనము ద్వారవెల్లడయ్యేఒక సత్యమేమిటంటే 'సహ హదీసు'యొక్క స్థానము దాని పటిష్టత, పట్టు, అధారము మరియు రుజువు విషయంలో ఖురాన్ తో సమానము కావున హదీసును అలంబనకు పనికిరాని దిగా వర్ణించుట దాన్ని తిరస్కరించుటయనునవి వాస్తములో సంపూర్ణమతాన్ని కూల్చదోయుట మరియు దాన్ని తిరస్కరించుటయేయగును ఈ దృష్టి కారణముతో ప్రవక్త (స.అ.స) గారి ప్రవచనాల యొక్క ప్రాముఖ్యతను ద్విగుణీకరించుట దాని పఠనము మరియు ఉద్బోధనలను ముమ్మరం చేయుట,

ఖురాన్ కువలెనే, అత్యావశ్యకము, ఈ అవసరాన్ని గమనించి 1985 లో "హదీసు పబ్లికేషన్స్" హజరత్ కీలాన్వాలాజిల్లా, గుజరాన్‌వాలా (పాకిస్తాన్) అవిర్భవించినది దీని ముందున్న కొన్ని మార్గ నిర్దేశక సూత్రాలు.

1. ఇస్లామియ ధార్మిక శాస్త్రములో 'సహీహదీసు' యొక్క అనలుస్థానమును వివరించుట.

2. ప్రవక్త స"అ"స ప్రవచనాలకు ప్రతిగాచేయబడిన దుష్ప్రచారమును మరి యు లేవనెత్తబడిన అనుమానములను తొలగించుట.

3. ధార్మిక విషయాలు నేర్చుకోనునపుడు మరియు ఆకర్షింపుచేసుకొనునపుడు ప్రవక్త (స అ స) గారి ప్రవచనాల నుండి వెలుగుపొందాలనే సృజనాత్మక ఆలోచన మరియు అవగాహనలకు బాటలువేయుట.

ఈ లక్ష్యసాధనకొరకు ఒక తీలనార్మక నిర్ణయము తీసుకొనబడినది. అదేమిటంటే పేరొందిన (హదీసు గ్రంధము) ల నుండి ప్రఖ్యాత అధ్యాయములు చిరుపుస్తకాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేటట్లు వాటి ఉర్దూ అనువాదములతో బాటు అందముగా ఆకర్షణీయంగా, విడివిడిగా ముద్రించడం మరియు అందులోకూడా సహీ, మరియు హసన్ స్థాయి హదీసులు మాత్రమేఉండేటట్లు శ్రద్ధ వహించడం.

అల్‌హందు లిల్లాహీ, అతితక్కువ వ్యవధిలోనే సంస్థపనితీరు చాల సంతృప్తి కరంగా ప్రోత్సాహజనకంగా ముందుకుసాగింది, ఇప్పటివరకు పాకిస్తాన్ మా సంస్థ విభిన్న విషయాల్లో ఎనిమిది పుస్తకాలు ప్రచురించింది 1987 లో మా సం స్థ హైదరాబాదు (భారతదేశం) లో ఒక కేంద్రం పనిచేయడం ప్రారంభించినది.

యిక్కడ ఉర్దూ లోనేకాక, అంగ్లము మరియు తెలుగు భాషల్లో పుస్తకాలు ప్రచురణనొందుతున్నాయి. 1990 సం" లో హైదరాబాదు (పాకిస్తాన్) లోకూడ ఒక కేంద్రము పని ప్రారంభించినది ఇక్కడ హదీసు పుస్తకముల సింధీ అనువాదము ప్రచురించ బడుతుంది. ఈ విధంగా వివిధభాషల్లో ప్రచరించబడిన మరియు ప్రచురణలోవున్న పుస్తకముల పట్టిక యిలావుంది.

ఇప్పటివరకు ప్రచురించబడినవి : భాషలు

1. కితాబున్సయాం (ఇస్లాంలో ఉపవాస ఆదేశాలు) ఉర్దూ, అంగ్లము, సింధి

2. కితాబుస్సలాత్ (ఇస్లాంలో నమాజు ఆదేశాలు) ఉర్దూ, తెలుగు

3. కితాబుల్‌జనాయిజ్ (ఇస్లాంలో ఖనన ఆదేశాలు) ఉర్దూ, తెలుగు, సింధి

4. కితాబుత్తహరత్ (ఇస్లాంలో పరిశుభ్రత ఆదేశాలు) ఉర్దూ, తెలుగు, సిం ది

5. కితాబుస్సలాలుఅలన్నచి (ప్రవక్త పైదరూదు ఆదేశాలు) ఉర్దూ

6. కితాబుఇత్తిబాయెనున్నత్ (సున్నత్ ఆచరణ) ఉర్దూ

7. కితాబుజ్జనత్ (ఇస్లాంలోజకాత్ ఆదేశాలు) ఉర్దూ

8. కితాబుద్దువా (ఇస్లాంలోదువా ఆదేశాలు) ఉర్దూ, సింధి

ప్రస్తుతం ప్రచురణలో ఉన్న పుస్తకాలు :

1. కితాబుస్సలాత్ (ఇస్లాంలో నమాజు ఆదేశాలు) తెలుగు

2. కితాబుత్తహరత్ (ఇస్లాంలో పరిశుభ్రత ఆదేశాలు) తెలుగు, ప్రెంచి

3. కితాబుయిత్తిబాయెనున్న (సున్నతు ఆచరణ) తెలుగు, ఇంగ్లీషు

4. కితాబుత్తౌహదు (ఇస్లాంలో ఏకదైవరాధ) ఉర్దూ

5. కితాబుల్‌హజ్‌వల్‌ఉమర (ఇస్లాంలో హజ్ ఆదేశాలు) ఉర్దూ

మొదట్లో, అన్ని చోట్ల ఈ పుస్తకాలను ఉచితంగా పంచిపెట్టాలని మాసంస్థ నిర్ణయించింది. కాని, పాకిస్తాన్ మరియు భారతదేశములో పాకిస్తాన్ కంటే అధికంగా హదీసు ప్రచురణ అవశ్యకతవుంది. అక్కడ భాషలో ఎక్కువే మరియు ప్రజలు ఖరీదు చెల్లించేస్థితిలోను పేరు అందువలన భారతదేశములో ఉచితంగా పంచిపెట్టడం జరుగుతుంది. దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్ లో ప రిస్థితులు మెరుగ్గా ఉండటంవల్ల సంస్థ తన ప్రచరణలను మామూలు ధరకే అందించగలదు. సంస్థ ఒక విధంగా తన ఆర్థికయిబ్బందుల నధికమించి అయి నంత ఎక్కువ హదీసు సేవలందించగలగాలని యిలా నిర్ణయించుట జరిగింది.

హదీసు ప్రచురణ కృషిలో, పాఠకులు, సువిశాల మనస్సుతో పాలుపంచుకో ని పైసర్దుబాటును అంగీకరిస్తారని మానమ్మకం.

హదీసు ప్రచురణ, హదీసు సంరక్షణ మరియు హదీసు కు విరుద్ధంగా జరుగు తున్న ప్రాపగండా (దుష్ప్రచారం) నిర్మూలన విషయములో జరుగుతున్న అ విరళ కృషితో హదీసు పబ్లికేషన్స్ వారి కృషి, అల్లాహకృప మరియు ఆయన దయవల్ల ఒక కొత్త అధ్యాయముకాగలదని ఆశిస్తూ.

# ముందుమాట

నమాజు ఇస్లాం మతము యొక్క చాలాగొప్ప ప్రాముఖ్యతగల మూలస్థంభము మఱియు అల్లాహ్‌తో సంబంధమును స్థిరపరచు మధ్యవర్తి. మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజును తమ కంటికు చలవని ప్రవచించిరి. నమాజు వేళకాగానే వారు హజ్రత్ బిలాల్ (రజియల్లాహు అన్‌హు) గారికి ఈ క్రింది పదములతో అజాన్ (నమాజుకు పిలుపు) నివ్వవలసి నదని ఆజ్ఞాపించేవారు. "ఓ బిలాల్, మాకు నమాజు ద్వారా విశ్రాంతిని కలుగజేయుము -నమాజును మహాప్రవక్త గారు స్వర్గప్రవేశమునకు గ్యారంటి (పూచీ) అని తెలిపారు.

హజ్రత్ రబీఆబిన్‌కాబ్ అస్లమీ (రజియల్లాహు అన్‌హు) గారు మహా ప్రవక్త గారి సేవలో ఉండేవారు. మఱియు మహాప్రవక్త గారి కొఱకు వుజూచేయడానికి మంచి నీరు మఱియు ఇతర వస్తువులు తెచ్చి ఇచ్చేడివారు.

ఒకసారి మహాప్రవక్త గారు ఇలా ఆదేశించారు. " ఓ రబీ!నీ కేమి కావాలో అడుగు?" హజ్రత్‌రబీ (రజి.న్‌హు) గారు విన్నవించారు, "ఓ దైవ ప్రవక్తా! స్వర్గములో మీసన్నిహితమును కోరుచున్నాను". ప్రవక్త గారు ఇలా ఆదేశించారు" అయితే అధికముగా సజ్దాలుజేసి నాకు సహాయము చేయుము. అనగా నీ కర్మపత్రములోనమాజులు హెచ్చుగా ఉండుట నాకు దైవము వద్ద సిఫారసు చేయుటను సులభము జేయును.

అల్లాఃతన అంతిమ గ్రంధమగు పవిత్ర ఖుర్‌ఆన్ లో విజయసంపన్నుల సూచన ఇలా తెలియ జేశాడు. "వారు నమాజు లను క్రమబద్ధముగ సలుపుతారు" ( సూరతుల్ మూమినూన్ 9) మఱియు వారికి వ్యాపారము దైవధ్యానము నమాజులను స్థిరముగా సలుపుట మఱియు జకాత్ (విధిదానము) నుండి నిర్లక్ష్యపఱచదు (సూరయెనూర్- 37)

అల్లాహ్ నమాజ్‌కు ఇఖామతెదీన్ (దైవధర్మమును స్థిరపఱచుట) యొక్క సమస్త కృషిల సారాంశము అని నిర్వచించాడు. కావున ఇలా ఆదేశించాడు "ఒక వేళ మేము వారికి భూమిపై అధిక్యతను ప్రసాదిస్తే వారు నమాజును స్థిరపరుస్తారు. జకాత్ (విధి దానమును) ఇస్తారు. మంచిని చేయుమని ఆదేశిస్తారు మఱియు చెడునుండి దూరముగా ఉండునట్లు ఆజ్ఞాపించెదరు (అల్‌మూమినూన్ )

కష్టము దుఃఖములు వాటిల్లినప్పుడు దైవవిశ్వాసికి ఇదియే (ఓదార్పుకు) అన్నిటి కంటె గొప్ప ఆధారము

దైవాజ్ఞ ఇలా ఉంది.

"ఓ విశ్వాసించిన జనులారా! అల్లాహ్ యొద్ద ఓర్పుతోను నమాజు ద్వారాను సహాయము వేడంతి." (సూరయెబఖరా 153)

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) గారు దైవాజ్ఞ మేఱకు తన భార్యా బిడ్డలను (హాజరా గారిని మఱియు పాలు త్రాగెడి ఇస్మాయీలును) బైతుల్ హరాం (పవిత్ర కాబా గృహము) వద్ద నీరు లేని సాగుబడికాని అరేబియా ఎడారిలోనికి తీసికొని వచ్చారు అప్పుడు అల్లాహ్ ను ఇలా ప్రార్థించారు "ఓ నా ప్రభువా! నన్ను మఱియు నా సంతానమును నమాజును స్థిరముగా సలుపు వారలముగా జేయుము (సూరయె ఇబ్రాహీం- 45)

హజ్రత్ ఇస్మాయీల్ (అలైహిస్సలాం) గారి ఏ విశిష్టతలు ఖురానులో పేర్కొన బడ్డాయో వాటిలో ఒకటి ఇది కూడా ఉంది. వారు తమ ఇంటి వారికి నమాజు మఱియు జకాత్ (నిధిదానము) ను గుఱించి ఆజ్ఞాపించెడివారు. (సూరయెమర్యం - 55)

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ గారికి కూడ దీనిని గుఱించి అల్లాహ్ ఆజ్ఞ విధించెను.

"ఓ ముహమ్మద్! (స.అసం.) తన ఇంటి వారికి నమాజును స్థిరముగా సలుపుమని ఆజ్ఞాపించుచు మఱి స్వయంగా మీరు కూడా నమాజును స్థిరముగా సలుపుడు" (సూరయెతాహా - 32)

పవిత్ర ఖురాను ద్వార శాంతియుతమైన హృదయముతో ప్రజలకు హితోపదేశము జేసెడి అదృష్టవంతుల చిహ్నములలో ఇది కూడా ఒకటని పేర్కొన బడినది "వారు నమాజును స్థిరముగా సలుపుతారు" (సూరయెబఖరా 3) నమాజు విషయమునన్నిర్లక్ష్యము సోమరితనము చూపడం మునాఫిఖీన్ (కపట బుద్ధుల) యొక్క గుర్తు అని నిందించెను. దైవాజ్ఞ ఇలా ఉంది.

"ఈ కపట బుద్ధిగల వారు నమాజు కొఱకు లేచినప్పుడు సోమరితనముతో కేవలము ప్రజల ప్రదర్శనార్థమై లేస్తారు (అనగా దైవ భక్తి పరాయణులై ఆయనను సంతుష్టపర్చడానికై చేయుటకై నమాజు సలుపరు) (సూరయెనిసా 141)

సూరతుల్ మాఊన్‌లో అల్లాహ్ నమాజులో నిర్లక్ష్యము మఱియు సోమరితనముతో నమాజు సలుపు వారికొఱకు వినాశము కలుగునని తెలిపెను. పవిత్రఖుర్ఆన్ అల్లాహ్ జాతుల నాశమునకు అసలు కారణము నమాజు సలుపుటను వదలి వేయడమే అని తెలియజేశాడు. దైవాజ్ఞ ఇలా ఉంది. అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహించే భక్తుల తర్వాత ఎలాంటి అనర్థులు వారిస్థానములో వచ్చారంటే వారు నమాజును వదలిపెట్టారు మఱియు ఈ ప్రాపంచిక భోగభాగ్యములనుభవించటలో

నిమగ్నులైపోయారు. ఇలాంటి వారు సత్వరలోనే తమ మార్గ భ్రష్టత్వమునకు ఫలితమును పొందగలరు." (నూరయెమర్యం 59)

ప్రళయ దినమున నరకవాసుల ఒక సమూహము తమ నరక ప్రవేశమునకు కారణము నమాజు నలుపక పోవడమేనని తెలుపును.

శాంతియుత వాతావరణములోను భయాందోళన పరిస్థితిలోను వేసవిలోనూ శీతాకాలములోనూ స్వస్థతలోను రోగమునందును కడకు యుద్ధసమయములోను ఈ విధి తొలగిపోదు. అల్లాహ్ అంతిమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.సం.) గారు అయిదు పేళల ఫరజ్ నమాజులే కాకుండా తహజ్జుద్ (రాత్రి వేళ నలుపు నమాజు) ఇష్రాఖ్ (సూర్యుడు బారెడు ప్రొద్దు ఎక్కిన తరువాత నలుపు నమాజు) చాష్త్ (ప్రొద్దున 9 లేక 10 గంటలప్పుడు చేసెడి నమాజు) తహియ్యతుల్ వుజూ (వుజూ చేసినప్పుడు నలిపెడు నమాజు) మఱియు, తహియ్యతుల్ మస్జిద్ (మశీదులో ప్రవేశించినప్పుడు నలిపెడి నమాజు) మొదలగు నఫిల్ నమాజులను గూడ నియమానుసారముగా పాటించెడివారు. అవిగాక ప్రత్యేక వేళలలో కూడ తన ప్రభువు సన్నిధిలో పాప క్షమాపణలకై నమాజునే సాధనముగా ఉపయోగించుకొనెడివారు. సూర్య గ్రహణము చంద్రగ్రహణము కలిగినప్పుడు మశీదుకు వెళ్ళేవారు. తుఫాను గాలివాన లేక భూకంపము కలిగినప్పుడు మశీదుకు వెళ్ళేవారు. ఆకలి దప్పికలు, కరువు లేక మరే విధమైన క్లిష్టపరిస్థితులు సంభవించినా వారు మశీదుకు వెళ్ళేవారు ప్రయాణము నుండి వాపసు వచ్చినప్పుడు కూడా మశీదుకే వెళ్ళెడివారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారికి తమ పవిత్ర జీవితపు కడపటి దినములలో అస్వస్థత పరిస్థితిలో కూడా అన్నిటి కంటే ఎక్కువగా దిగులు నమాజును గుఱించియే ఉండెడిది. ఇహలోకమును వదలి శాశ్వత గృహమగు పరలోకమునకు వెళ్లుటకు కొద్ది దినముల పూర్వము విపరీతమైన జ్వరము వలన ప్రవక్త (స.అ.సం.) గారికి నిస్స్పృహ వచ్చినది. మరల స్పృహరాగా మొట్టమొదట అడిగిన ప్రశ్న ఏమనగా, "ప్రజలు నమాజు నలిపినారా లేదా?" మీ కొఱకే వేచియున్నారు ఓ దైవ ప్రవక్తా! అని అచ్చటవున్నవారు మనవి జేశారు. కారుణ్యమూర్తి (స.అ.సం.) గారు లేవబోగా మరల స్పృహ పోయినది ఇలా మూడుసార్లు స్పృహ పోయి వచ్చినది.

అప్పుడు ఆ మానవ మహోపకారి (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "అబూబకర్ నమాజుకు నాయకత్వము వహించి నిర్వహించవలెను."

దివంగతులగుటకు కొద్ది క్షణముల పూర్వము మహాప్రవక్త (స.అ.సం.) గారు తన అనుచరులకు సంఘమునకు కడసారిగా ఇచ్చిన ఉపదేశమిది. "ఓముస్లిం లారా! నమాజును స్థిరముగా నలుపండి మఱియు మీ ఆధీనములోనున్న బానిస స్త్రీ పురుషుల పట్ల మంచిగా మెలగండి."

ప్రవక్త (స.అ.సం) గారి పవిత్ర జీవితము ద్వారా నమాజు ఆవశ్యకత స్పష్టమౌతుంది. నమాజు స్వతహాగా ఎంత ప్రాముఖ్యత గలిగియున్నదో నమాజు నలుపు విధానము అంత కంటే ఎక్కువ ప్రాధాన్యత కలిగియున్నది. నమాజును గుఱించి కేవలము నలుపమనియే ప్రవక్త (స.అ.సం.) గారు

ఆదేశించ లేదు కాగా "నన్ను ఏ విధానమున నమాజు సలుపునట్లు మీరు చూస్తున్నారో అదే విధముగా మీరు కూడ సలుపండి" అని ఆదేశించడం జరిగింది. కావున మహా ప్రవక్త (స.అ.సం.) గారి నమాజు విధానమును గుఱించి సహీహ్‌హదీసుల ద్వారా దొఱికిన ప్రముఖ సిద్ధాంతములు ఈ గ్రంధములో పొందు పరచబడ్డాయి. సిద్ధాంతములను పొందుపరచునప్పుడు ఏ ఫిఖహీమస్లక్ (school of hought) ను అనుసరించడం గాని లేక ఏ ఫిఖహీమస్లక్ (మత సిద్ధాంత వర్గము) నిరూపించడానికి కృషిగాని సలుపడం జరుగలేదు. మా దృష్టి ముందు కేవలము మహాప్రవక్త హ్‌జ్రత్ ముహమ్మద్ (స.అ.సం.) గారి అనుచర వర్గమగు సహాబాల (అల్లాహ్ వారిపట్ల సంతుష్టుడు అగుగాక!) విధానమున్నది. వారిలోని ఒక సహాబీ హ్‌జ్రత్‌హుజైఫా (ర.అ) గారు ఒక వ్యక్తిని నమాజు సలుపు చుండగా చూచారు. ఆ వ్యక్తి రుకూ మఱియు సజ్దాలు సరిగా చేయడంలేదు అతడు నమాజు పూర్తిజేసికొని వెళ్లబోగా హ్‌జ్రత్‌హుజైఫా (ర.అ) గారు అతనిని పిలిచి "నీవు నమాజు సలుపలేదు" అని పలికిరి. "ఒక వేళ నీవు ఇలాగే తప్పుడు విధానమున నమాజు సలుపుతూ చనిపోతే ఇస్లాం ధర్మమునకు విరుద్ధముగా చనిపోవుదువు."

మఱొక సహాబీ హ్‌జ్రత్ అబ్దుల్లాహ్‌బిన్‌అబ్బాస్ (ర.అ) గారు ఒక వ్యక్తిని పండుగ దినమున ఈద్ నమాజుకు ముందు నఫిల్ నమాజు సలుపుచుండగాచూచి అతనిని నివారించారు. ఆ వ్యక్తి అల్లాహ్ నన్ను నమాజు సలిపి నందుకు శిక్షించడు" అని విన్నవించెను అప్పుడు హ్‌జ్రత్‌అబ్దుల్లాః (ర.అ) గారు ఇలాఅన్నారు. "నీవు దైవప్రవక్త (స.అ.సం.) గారి పద్ధతికి వ్యతిరేకముగా ప్రవర్తించినందుకు అల్లాహ్ తప్పక నిన్ను శిక్షించును."

మఱొక సహాబీ హ్‌జ్రత్ అమ్మారా (ర.అ) గారు జుమా ప్రసంగము మధ్యలో ఆకాలపు అధికారిని ప్రసంగ పీఠము మీద రెండు చేతులు ఎత్తగా చూచి ఇలా అన్నారు "అల్లాహ్ ఈ చేతులను వినాశపరచుగాక! నేను దైవప్రవక్త (స.అసం.) గారిని కేవలము చూపుడు వ్రేలితో సంజ్ఞ చేయుచుండగా చూశాను" ప్రవక్త (స.అ.సం.) గారి అనుసరణ విషయమున ప్రవక్త (స.అ.సం.) గారి అనుచర బృందము యొక్క ఆలోచనా విధానమే మా పద్ధతి. ప్రవక్త (స.అ.సం.) గారి అనుసరణపట్ల ప్రేమానురాగములే మా మత విధానము. ఈ ప్రేమానురాగములే మేము ఈ హదీసులను పొందుపరచడానికి కారణభూతులయ్యాయి. ప్రవక్త (స.అ.సం.) గారి ప్రియ శిష్యులగు సహాబా (రజియల్లాహు అన్ హుం) గార్ల, పైన తెలుపబడిన కార్యాచరణ విధానము ద్వారా మనకు తెలియవచ్చు చున్నది ఏమనగా మనము ఏ విషయములను చిన్నవి, విబేధములతో కూడినవి మఱియు అనవసరమైనవి అని తలంచి త్రోసి పుచ్చుచున్నామో సహాబా (ర.అ)ల వద్ద వాటికి చాలా విలువ ఉండేది. ఎందుకనగా వారి ముందు దైవప్రవక్త (స.అ.సం.) ఈ క్రింది ఆదేశము ఉండేది.

"మన్‌రగిబ అన్ సున్నతీ ఫలైసమిన్నీ -తర్జుమా - ఏ వ్యక్తి నా అనుచరణ నుండి విముఖుడగునో వానితో నాకెలాంటి సంబంధమూ లేదు." ఈ విషయమును దృష్టిలో ఉంచుకొన్న ఏ వ్యక్తియైనను మహాప్రవక్త హ్‌జ్రత్‌ముహమ్మద్ (స.అ.సం) గారి ఏ చిన్న ఆచరణనైనా సాధారణమైనదని లేక

అనవసరమైనది లేక ఆచరణయోగ్యమైనదికాదని తలంచి వదలిపెట్టు ధైర్యము చేయలేదు. సహీహ్‌హదీసులను గుఱించి ఈ విషయము స్పష్టము చేయుట ఎంతో అవసరమైనది. అది ఏమన కితాబుస్సలాత్ యొక్క మొదట తయారు చేయబడిన మునవ్వదా (అసలుప్రతి) లోని కనీసము పాతిక భాగములను వేరుజేయడానికి కారణము ఆహదీసులు సహీహ్ (వాస్తవమైనవి) మఱియు హసన్ (సహీహ్‌హదీసుల తర్వాత స్థానము లోనివి) కాకుండెను.

ప్రియాతి ప్రియ సోదరుడు అబ్దుల్ మాలిక్ ముజాహిద్‌సాహెబ్‌మఱియు ప్రియసోదరుడు ఖాలిద్ మహ్మూద్ కీలానీగార్లు ఇద్దరు అల్లాహ్ దయవలన ధార్మికసేవకొఱకు ఉత్సాహం మఱియు యవ్వన ధైర్యసాహసములు కలిగియున్నారు. హదీసులను ప్రచురించి ప్రబలింపజేయడములో వీరిద్దరు ఎల్లప్పుడు సంసిద్ధులు మఱియు సహాయకారులుగాను ఉంటారు. వీరిద్దరు ఆసక్తి పూర్వకముగా నిర్వహించిన ఈ కృషిని అల్లాహ్ దయతో స్వీకరించుగాక!మఱియు వీరిద్దరికి అల్లాహ్ ఇహపరలోకాలలో బహుమతులను ప్రసాదించుగాక ! ఆమీన్ !!

ఈ గ్రంథ పాఠకులకు మనవిజేయడమేమనగా ఈగ్రంథమును పరిపూర్ణము జేయడములోను మాకు ఏ విధమైన సహాయమునైనను అందజేసిన సమస్త సోదరుల కొఱకు అల్లాహ్‌ను వారి ఇహపరాల సాఫల్యము కొఱకు ప్రార్థించండి ఇదియే మా మనో వాంఛ. రబ్బనా తఖబ్బల్‌మిన్నా.

ముహమ్మద్ ఇఖ్‌బాల్ కీలానీ
జామియా మలిక్ సఊద్
రియాధ్ సౌదీఅరేబియా
27, రజబ్, 1406 హి॥

قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ

# جُعِلَتْ قُرَّةُ عَيْنِي

# فِي

# الصَّلٰوةِ

(رواه احمد والنسائی)

దైవప్రవక్త (స.అ.స.) గారు వివరించారు:

## "నా కంటి చలవ నమాజు యందుంచబడి యుంది"

(అహ్మద్, నసాయి)

# اَلنِّيَّةُ

## 1. నియ్యతు (సంకల్పము) సిద్ధాంతములు

**మతసిద్ధాంతం 1 : కర్మల పాపపుణ్యఫలము ఉద్దేశ్యము లేక సంకల్పము మీద ఆధారపడి ఉంటాయి.**

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ: إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّاتِ وَإِنَّمَا لِكُلِّ امْرِيءٍ مَّا نَوٰى فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلٰى دُنْيَا يُصِيْبُهَا أَوْ إِلٰى اِمْرَأَةٍ يَنْكِحُهَا فَهِجْرَتُهُ إِلٰى مَا هَاجَرَ إِلَيْهِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. నేను దైవప్రవక్త (స.అ.సం) గారిని ఇలా ఆదేశించుచుండగా వింటిని:"కర్మల ప్రతిఫలములు సంకల్పముపై ఆధారపడి ఉంటాయి. ప్రతి వ్యక్తికి అతడు సంకల్పించినదే ప్రాప్తమగును. కావున ఎవడు ఇహలోకమును పొందుటకు హిజ్రత్ (వలస వెళ్లుట) చేయునో అతనికి ఇహలోకమే ప్రాప్తమగును (అనగా దైవమార్గమున హిజ్రత్ చేయుట వలన ప్రాప్తమగు పుణ్యము అతనికి లభించదు) అలాగే ఎవడు ఏ స్త్రీతోనైనా నికాహ్ (వివాహము) చేసికొను ఉద్దేశ్యముతో హిజ్రత్ చేయునో అతనికి ఆ స్త్రీయే లభించును (అనగా హిజ్రత్ చేసినందుకు పుణ్యము లభించదు)" (బుఖారీ)

**మతసిద్ధాంతం 2 : ప్రజల ప్రదర్శనార్ధమై చేయబడు నమాజు దజ్జాల్ ఉపద్రవము కంటే ఘోరమైనది.**

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللّٰهِ ﷺ وَنَحْنُ نَتَذَاكَرُ الْمَسِيْحَ الدَّجَّالَ فَقَالَ: أَلَا أُخْبِرُكُمْ بِمَا هُوَ أَخْوَفُ عَلَيْكُمْ عِنْدِيْ مِنَ الْمَسِيْحِ

الدَّجَّالِ؟ فَقُلْنَا بَلٰى يَا رَسُوْلَ اللّٰهِ ﷺ. قَالَ: اَلشِّرْكُ الْخَفِيُّ أَنْ يَقُوْمَ الرَّجُلُ فَيُصَلِّيَ فَيَزِيْدَ صَلَاتَهُ لِمَا يَرٰى مِنْ نَظَرِ رَجُلٍ. رَوَاهُ ابْنُ مَاجَه

హ(జత్ ، సయీద్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు- మేము మసీహుద్‌దజ్జాల్‌ను గురించి (పస్తావించుచు ు. అంతలో రసూలుల్లాహ్ (స.అ.సం) గారుమాయొద్దకువచ్చి ఇలా ఉపదేశించిరి. "నేను మీకు ల్ ఉపద్రవముకంటే ఘోరమైన విషయమును తెలుపనా?" "తప్పకతెలుపండి" అని మేము విన్నవించితిమి. (పవక్త(స.అ.సం.) గారు ఇలా తెలిపారు : షిర్కెఖఫీ దజ్జాల్‌కంటే ఎక్కువ అపాయమైనది. అదిఏమనగా ఒకవ్యక్తి నమాజు సలుపుటకు నిలబడి దానిని వెనుక చూచు వానిని సంతోషపెట్టుటకు పొడిగించును. (ఇబ్నెమాజా)

మతసిద్ధాంత- 3 : (పదర్శనార్థము చేయబడే నమాజు షిర్క్ అగును. (ఇతరులకు చూపుట నమాజు చేయరాదు)

عَنْ شَدَّادِ بْنِ أَوْسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ: مَنْ صَلّٰى يُرَائِيْ فَقَدْ أَشْرَكَ وَمَنْ صَامَ يُرَائِيْ فَقَدْ أَشْرَكَ وَمَنْ تَصَدَّقَ يُرَائِيْ فَقَدْ أَشْرَكَ. رَوَاهُ أَحْمَدُ.

హ(జత్ షద్దాద్‌బిన్ ఔస్ (రజి) గారు ఇలా అన్నారు. "నేను రసూలుల్లాహ్ (స.అ.సం.) గారిని ఇలా పలుకుచుండగా విన్నాను. "ఎవడు (పజల (పదర్శనార్థమై నమాజు సలిపెనో అతడు షిర్క్‌చేసెను. మ వడు చూపుడుకు రోజా (ఉపవాస (వతమును) పాటించెనో అతడు షిర్క్ చేసెను. మరెవడు చూ. ుడుకు సదఖా (దానము) చేసనో అతడు షిర్క్‌చేసెను. (ముస్నదెఅహ్మద్)

నో ట్ : షిర్క్ అంటే అల్లాహ్ ఏకత్వమునకు విరుద్ధముగా ఆయనకు సాటికల్పించుట.

# فَرْضِيَةُ الصَّلَاةِ

# 2. నమాజ్ దైవము విధించిన ఆజ్ఞ

**మతసిద్ధాంతం 4 : మేరాజ్ రాత్రి నమాజులు విధిగా నిర్ణయించబడ్డాయి**

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ فُرِضَتْ عَلَى النَّبِيِّ ﷺ الصَّلَوَاتُ لَيْلَةَ أُسْرِيَ بِهِ خَمْسِينَ ثُمَّ نَقَصَتْ حَتّٰى جُعِلَتْ خَمْسًا ثُمَّ نُودِيَ يَا مُحَمَّدُ ﷺ إِنَّهُ لَا يُبَدَّلُ الْقَوْلُ لَدَيَّ وَإِنَّ لَكَ بِهٰذِهِ الْخَمْسِ خَمْسِينَ. رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَصَحَّحَهُ.

హ్జ్రత్ అనస్‌బిన్‌మాలిక్ (ర.అ) గారు ఇలా ఉల్లేఖించారు. మేరాజ్ రాత్రి ముహ్రపవక్త హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.సం.) గారిపై 50 నమాజులు విధిగా నిర్ణయించబడ్డాయి. మరల తగ్గుతూ తగ్గుతూ 5 ఉండిపోయినవి. చివరకు అల్లాః తరపున ఇలా ప్రకటించబడింది. " ఓ ముహమ్మద్ (స.అ.సం.) నాయొద్దమాటలు మార్చబడవు. కావున ఐదు నమాజులకు బదులుగా ఏబది నమాజుల పుణ్యము ప్రసాదించబడును. (అహ్మద్ నసాయీ, తిర్మిజీ ఈ హదీసును ఉల్లేఖించారు. మరియు తిర్మిజీ దీనిని సహీహ్ అని వక్కాణించారు.)

**మతసిద్ధాంతం 5 : హ్జ్రత్ (ముహమ్మద్ (స.అ.సం.) గారు మక్కానుండి మదీనాకు వలస వెళ్లుటకు పూర్వము రెండు రెండు రకాతులు మరియు హిజ్రత్‌కు పిదప నాలుగు నాలుగు రకాతులు నమాజు దైవాజ్ఞతో విధిగా నిర్ణయించబడింది.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ فُرِضَتِ الصَّلٰوةُ رَكْعَتَيْنِ ثُمَّ هَاجَرَ النَّبِيُّ ﷺ فَفُرِضَتْ أَرْبَعًا وَتُرِكَتْ صَلَاةُ السَّفَرِ عَلَى الْأَوَّلِ رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ.

హ్జ్రత్ ఆయిషా (ర.అ) గారు ఇలా అన్నారు. "మేరాజ్‌రాత్రి రెండు రెండు రకాతులు విధిగా నిర్ణయించబడ్డాయి. హిజ్రత్ అనంతరము నాలుగు నాలుగు రకాతులు విధిగా నిర్ణయించబడ్డాయి. కాని ప్రయాణములోని నమాజు మొదటి ఆదేశమునను సరించియే ఉండెను." (అహ్మద్ బుఖారీ)

# فَضْلُ الصَّلَاةِ

# 3. నమాజు మహిమ

**మతసిద్ధాంతం 6 :** ప్రతిరోజు క్రమము తప్పక అయిదు నమాజులు సలుపుట వలన సమస్త చిన్న పాపములు క్షమించబడుతాయి.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : أَرَأَيْتُمْ لَوْ أَنَّ نَهْراً بِبَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ فِيْهِ كُلَّ يَوْمٍ خَمْساً هَلْ يَبْقىٰ مِنْ دَرَنِهٖ شَيْءٌ؟ قَالُوْا لَا يَبْقىٰ مِنْ دَرَنِهٖ شَيْءٌ قَالَ فَذٰلِكَ مَثَلُ الصَّلَوَاتِ الْخَمْسِ يَمْحُو اللّٰهُ بِهِنَّ الْخَطَايَا. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా ప్రవచించారు. రసూలుల్లాః (స.అ.సం.) గారు ఇలా ప్రశ్నించారు. "మీలో ఎవరి ఇంటిముందైనా ఒక పెద్ద లోతైన కాలువ ప్రవహించుచుండిన అతడు ఆ కాలువలో ప్రతిదినము అయిదు వేళల స్నానము చేయుచుండినచో అతని శరీరముపై ఏమైన మలినము (కల్మషము) మిగిలియుండునా? మీ అభిప్రాయము ఏమిటి?" ప్రవక్త (స.అ.సం.) గారి శిష్యులు (సహాబా) ఇలా విన్నవించారు. "లేదు - అతని మీద ఏలాంటి కల్మషము మిగిలి ఉండదు." ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా పలికారు : "ఇదియే అయిదు వేళల నమాజుల ఉపమానము- అల్లాహ్ ఆ నమాజుల ద్వారా పాపములను తుడిచి వేయును." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 7 :** ప్రతి నమాజు రెండు నమాజుల మధ్యలో మనిషి చేసే చిన్న చిన్న పాపములను హరించును.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : الصَّلَوَاتُ الْخَمْسُ وَالْجُمُعَةُ إِلَى الْجُمُعَةِ وَرَمَضَانُ إِلىٰ رَمَضَانَ مُكَفِّرَاتٌ لِمَا بَيْنَهُنَّ إِذَا اجْتُنِبَتِ الْكَبَائِرُ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా అన్నారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఉపదేశించారు: ప్రతి నమాజు వెనుకటి నమాజు వరకు- ప్రతి జుమా వెనుకటి వారము వఱకు మరియు రమజాను వెనుకటి సంవత్సరము వరకు జరిగిన పాపకర్మలకు కఫ్ఫారా (ప్రాయశ్చిత్తము) అగును కాని షరతు ఏమనగా మానవుడు ఘోరపాపములనుండి దూరముగా నుండవలెను. (ముస్లిం)

# أَهَمِّيَّةُ الصَّلَاةِ

# 4. నమాజు ఆవశ్యకత

**మతసిద్ధాంతం 8 :** నమాజు సలుపనివాని ప్రతిఫలము ఖారూన్, ఫిర్ఔన్, హామాన్, ఉబై ఇబ్నే ఖలఫ్‌తో అగును.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ عَمْرِ وبْنِ الْعَاصِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ أَنَّهُ ذَكَرَ الصَّلَاةَ يَوْماً فَقَالَ: مَنْ حَافَظَ عَلَيْهَا كَانَتْ لَهُ نُوْرًا وَّبُرْهَانًا وَّنَجَاةً يَوْمَ الْقِيَامَةِ وَمَنْ لَّمْ يُحَافِظْ عَلَيْهَا لَمْ تَكُنْ لَهُ نُوْرًا وَّلَا بُرْهَاناً وَّلَا نَجَاةً وَكَانَ يَوْمَ الْقِيَامَةِ مَعَ قَارُوْنَ وَفِرْعَوْنَ وَهَامَانَ وَأُبَيِّ بْنِ خَلَفٍ. رَوَاهُ أَحْمَدُ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఇబ్నుల్ ఆస్ (రజి) గారు ఇలా పలికారు : అంటున్నారు. ఒక రోజు దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజును గురించి ప్రస్తావించుచు ఇలా ఆదేశించారు :

"ఎవడు నమాజును పాటించునో అతని కొఱకు అంతిమ దినమున నమాజు విముక్తికి కారణమగును. మఱెవడు నమాజును పాటించలేదో (అనగా క్రమ పద్ధతిలో సమయము తప్పక స్థిరముగా నమాజు పాటించలేదో) అతని కొఱకు జ్యోతియు, ధృవపత్రమును విముక్తియు నుండవు. అంతిమ దినమున అతని ఫలితము ఖారూన్ ఫిరౌన్, హామాన్ మఱియు ఉబై ఇబ్నే ఖలఫ్‌తో అగును. (అహ్మద్, దారమి మఱియు బైహఖీ)

**మతసిద్ధాంతం 9 :** ఇస్లాం మఱియు కుఫ్ర్ కు మధ్య వ్యత్యాసము చూపునది నమాజ్

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: بَيْنَ الْعَبْدِ وَبَيْنَ الْكُفْرِ تَرْكُ الصَّلَاةِ. رَوَاهُ مُسْلِمٌ

హ్రజత్ జాబిర్ (రజి) గారు ఇలా అన్నారు : రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఉపదేశించారు. "ముస్లిం భక్తునికిని కుఫ్ర్ కును మధ్య వ్యత్యాసము నమాజును వదలివేయుటయే" (ముస్లిం)

**మతసిద్ధాంతం 10 : పది సంవత్సరముల వయస్సు వరకు పిల్లవాడు నమాజుకు అలవడకపోతే అతనిని కొట్టి నమాజు చేయించవలెను.**

عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : مُرُوا أَوْلَادَكُمْ بِالصَّلَاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِيْنَ وَاضْرِبُوهُمْ عَلَيْهَا وَهُمْ أَبْنَاءُ عَشْرِ سِنِيْنَ وَفَرِّقُوا بَيْنَهُمْ فِي الْمَضَاجِعِ . رَوَاهُ أَبُوْ دَاوُدَ

హ్రజత్ అమర్ తన తండ్రి షుఐబ్‌తోను మఱియు షుఐబు తన తాతగారగు అమర్ ఇబ్నుల్ ఆస్ గారి తోను విని ఇలా ఉల్లేఖించారు.

రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీ పిల్లలు ఏడు సంవత్సరముల వయస్సుకు ఎదిగితే వారిని నమాజు చదువుము అని ఆదేశించండి. పది సంవత్సరముల వయస్సుకు ఎదిగినప్పుడు నమాజు చదివించుటకు వారిని కొట్టుడు మఱియు పదిసంవత్సరముల పిల్లలను వేర్వేరు పడకల మీద పరుండ బెట్టండి. (అబూదావూద్).

**మతసిద్ధాంతం 11 : కేవలము అసరు నమాజు వదలి వేయుట ఒక వ్యక్తి తన మొత్తము ధనమును ఆలు బిడ్డలను పోగొట్టుకొన్న దానితో సమానము.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : اَلَّذِيْ تَفُوتُهُ صَلَاةُ الْعَصْرِ فَكَأَنَّمَا وُتِرَ أَهْلَهُ وَمَالَهُ . مُتَّفَقٌ عَلَيْهِ

హ్రజత్ ఇబ్నె ఉమర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఉపదేశించారు. ఏ వ్యక్తి అసరు నమాజు చేయలేదో అతని పరిస్థితి తన మొత్తము ధనమును ఆస్తిపాస్తులను మఱియు ఆలుబిడ్డలను పోగొట్టు కొన్న వ్యక్తితో సమానము (నమాజును వదులుట వలన కలుగు నష్టమును ఈ హదీసు నందు తెలుపడము జరిగింది.) (బుఖారీ, ముస్లిం).

**మతసిద్ధాంతం 12 : రోగి ఏ విధమున నమాజు ఆచరించు వసతి కలిగియున్నాడో అలా ఆచరించవచ్చును.**

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللّٰهُ عَنْهُ كَانَتْ بِيَ بَوَاسِيْرُ فَسَأَلْتُ النَّبِيَّ ﷺ عَنِ الصَّلَاةِ فَقَالَ : صَلِّ قَائِمًا فَإِنْ لَّمْ تَسْتَطِعْ فَقَاعِداً فَإِنْ لَّمْ تَسْتَطِعْ فَعَلٰى جَنْبِكَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَه.

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (ర.అ) గారు ఇలా పలికారు : నేను "బవాసీర్" (మూలవ్యాధి) అను రోగము కలిగియుంటిని. నేను దైవప్రవక్త (స.అ.సం) గారితో నమాజు సలుపు విషయము నడిగితిని ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "నిలబడి నమాజు సలుప గలిగితే నిలబడి నమాజు చేయుము. లేక కూర్చుని చేయగలిగితే కూర్చొని నమాజు చేయుము. లేక పరుండి ఆచరించగలిగితే పరుండియే ఆచరించుము." (అహ్మద్, బుఖారీ, అబూదా ఊద్, నసాయీ మఱియు ఇబ్నే మాజా)

**మతసిద్ధాంతం 13 : నమాజుపట్ల నిర్లక్ష్యము చేసి నందులకు శిక్ష**

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ فِي الرُّؤْيَا قَالَ : أَمَّا الَّذِيْ يُثْلَغُ رَأْسُهُ بِالْحَجَرِ فَإِنَّهُ يَأْخُذُ الْقُرْآنَ فَيَرْفُضُهُ وَيَنَامُ عَنِ الصَّلَاةِ الْمَكْتُوْبَةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ నమురాబిన్ జున్ దబ్ (రజి) గారు ప్రవక్త (స.అ.సం) గారి కలను గుఱించిన హదీసును తెలుపుచూ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారని తెలిపారు. "ఏ వ్యక్తి ఖురాను కంఠస్తము చేసి మరచి పోవునో మఱియు ఫరజ్ నమాజు చేయక ఏ వ్యక్తి నిదుర పోవునో వాని తల అంతిమ దినమున రాతిబండతో నలగగొట్టబడును." (బుఖారీ)

**మతసిద్ధాంతం 14 : ఫజరు మరియు ఇషా నమాజుల కొఱకు మస్జిదునకు రాకపోవుట మునాఫిఖ్ (కపటి) యొక్క చిహ్నము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ اَثْقَلُ الصَّلَاةِ عَلَى الْمُنَافِقِيْنَ صَلَاةُ الْعِشَاءِ وَصَلَاةُ الْفَجْرِ وَلَوْ يَعْلَمُوْنَ مَافِيْهِمَا لَاَتَوْهُمَا وَلَوْ حَبْواً. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూహురైరా (ర.అ) గారు ఇలా ప్రవచించారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ఆజ్ఞాపించారు. "ఇషా మఱియు ఫజరు నమాజులు సలుపుట మునాఫిఖీన్‌కు (కపటులకు) అత్యంత కష్టసాధ్యమైన కార్యము. వారికి ఈ నమాజుల పుణ్యఫలము తెలిసి ఉంటే వాటి వేళలలో మోకాళ్ళు ఈడ్చుకుంటు అయినా నమాజు సలుపుటకు తప్పక వస్తారు. (బుఖారీ, ముస్లిం)

# مَسَائِلُ الطَّهَارَةِ

## 5. పరిశుభ్రత విధానములు

మతసిద్ధాంతం 15 : సంభోగము తరువాత గుసుల్ (శిర స్నానము) చేయుట ఫరజ్ (దైవాజ్ఞ)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا جَلَسَ أَحَدُكُمْ بَيْنَ شُعَبِهَا الْأَرْبَعِ ثُمَّ جَهَدَهَا فَقَدْ وَجَبَ الْغُسْلُ. مُتَّفَقٌ عَلَيْهِ. وَزَادَ مُسْلِمٌ وَإِنْ لَمْ يُنْزِلْ.

హజ్రత్ అబూహురైరా (ర.అ) ఇలా పలికారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ఉపదేశించారు. "ఏ పురుషుడైనా తన భార్యతో సంభోగము చేసిన వారిద్దరికి గుసుల్ చేయుట ఫరజ్ (తప్పని సరియైన విధి) యైపోతుంది. (బుఖారీ మఱియు ముస్లిం)

ముస్లిం హదీసులో ఈ పదములు అధికముగానున్నవి. "స్ఖలనము కాకపోయినా సరే" (అనగా స్ఖలితము కాకపోయినా సంభోగము చేసినప్పుడు తప్పక శిర స్నానము చేయమని దైవాజ్ఞ)

మతసిద్ధాంతం 16 : స్ఖలనము అయిన పిదప కూడా శిరస్నానము జేయుట ఫరజ్ (దైవాజ్ఞ) గా విధించబడింది.

(మతసిద్ధాంతం 46 క్రింద వివరము కొఱకు చూడండి)

మతసిద్ధాంతం 17 : జనాబత్ (సంభోగము) గుసుల్ చేయుటలో రసూలుల్లాహ్ (స.అ.సం) గారి ఆచరణ విధానము.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ : كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا اغْتَسَلَ مِنَ الْجَنَابَةِ يَبْدَأُ فَيَغْسِلُ يَدَيْهِ ثُمَّ يُفْرِغُ بِيَمِيْنِهِ عَلٰى شِمَالِهِ فَيَغْسِلُ فَرْجَهُ ثُمَّ يَتَوَضَّأُ ثُمَّ يَأْخُذُ الْمَاءَ فَيُدْخِلُ أَصَابِعَهُ فِيْ أُصُوْلِ الشَّعْرِ ثُمَّ حَفَنَ عَلٰى رَأْسِهِ ثَلَاثَ حَفَنَاتٍ ثُمَّ أَفَاضَ عَلٰى سَائِرِ جَسَدِهِ ثُمَّ غَسَلَ رِجْلَيْهِ. مُتَّفَقٌ عَلَيْهِ وَاللَّفْظُ لِمُسْلِمٍ.

హ్రజత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారు ఉల్లేఖించారు: మహా ప్రవక్త (స.అ.సం) గారు జనాబత్ గుసుల్ చేయునప్పుడు మొదట తమ రెండు చేతులను కడుగు[illegible] పిదప కుడి చేతితో ఎడమ చేతిపై నీరు పోసి మర్మాంగమును కడుగుకొనెడి వారు. పిదప వుజూ చేసెడి వారు. ఆ పిదప చేతి వ్రేళ్లతో తలవెంట్రుకల వేర్లను నీటితో తడిపి, మూడు దోసిళ్ళ నీళ్లు తలపై పోసికొనెడి వారు తరువాత శరీరము మొత్తము మీద నీరు పోసెడి వారు చివరన రెండు కాళ్లను కడిగేవారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 18 : మజీ వచ్చుట వలన గుసుల్ ఫరజ్ కాదు.**

హదీస్- 52 వ సిద్ధాంతము క్రింద వివరణ చూచుకోండి.

**మతసిద్ధాంతం 19 : వ్యాధి కారణమున సంపూర్ణ పరిశుభ్రత వీలు కాని పక్షమున అదే పరిస్థితిలో నమాజు సలుపుకొనవలెను. కాని ప్రతి నమాజుకు ముందు సరిక్రొత్త వజూ చేసికొనుట అత్యవసరము.**

عَنْ عَلِيٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: كُنْتُ رَجُلًا مَذَّاءً فَكُنْتُ اَسْتَحْيِي أَنْ أَسْأَلَ النَّبِيَّ ﷺ لِمَكَانِ ابْنَتِهِ فَأَمَرْتُ الْمِقْدَادَ فَسَأَلَهُ فَقَالَ يَغْسِلُ ذَكَرَهُ وَيَتَوَضَّأُ مُتَّفَقٌ عَلَيْهِ.

హ్రజత్ అలీ (రజి) గారు ఇలా తెలిపారు : నాకు మజీ రోగము ఉండినది మఱియు మహాప్రవక్త (స.అ.సం) గారితో నియమము తెలిసికొనుటకు శిగ్గుపడుచుంటిని, ఎందుకనగా ప్రవక్త (స.అ.సం) గారి కుమార్తె నా నికాహ్ (వివాహము)లో ఉండెను. కావున నేను హ్రజత్ మిఖ్దాద్ (ర.అ) గారికి ఈ విషయము దైవప్రవక్త (స.అ.సం) గారిని అడుగుమని చెప్పితిని. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "అటువంటివాడు తన మర్మాంగమును కడుగుకొని వుజూచేసికొనవలెను." (బుఖారీ, ముస్లిం)

నోటు : సంభోగము చేసినప్పుడు వచ్చు ఇంద్రియమును "మనీ" అంటారు. కాని కొన్ని పరిస్థితులలో కేవలము మర్మాంగము వద్ద కలుగు పలుచటి జిగటు పదార్థమును మజీ అంటారు. అది కేవలము ఉద్రేకము వలన కలుగును కానీ మనీ (రేతస్సు) ఎక్కువ జిగటుగా నుండును. మజీ పలుచగా నుండి మర్మాంగమును కేవలము తడిచేయును.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ فَاطِمَةَ بِنْتَ أَبِي حُبَيْشٍ رَضِيَ اللّٰهُ عَنْهَا كَانَتْ تُسْتَحَاضُ فَقَالَ لَهَا رَسُولُ اللّٰهِ ﷺ : إِنَّ دَمَ الْحَيْضِ دَمٌ أَسْوَدُ يُعْرَفُ فَإِذَا كَانَ ذٰلِكَ فَامْسِكِي عَنِ الصَّلَاةِ فَإِذَا كَانَ الْآخَرُ فَتَوَضَّئِي فَصَلِّي. رَوَاهُ أَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَصَحَّحَهُ ابْنُ حِبَّانَ وَالْحَاكِمُ.

హ్జ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారు ఇలా తెలుపుచున్నారు. ఫాతిమా" బిన్తె అబీ హుబైష్‌కు ఇస్తి హాజా రోగము ఉండెను.

దైవ ప్రవక్త (స.అ.సం) గారు వారికి ఇలా ఉపదేశించారు : హైజ్ (నెలసరి మామూలు) రక్తము నల్లరంగుతో తెలిసికొనబడును. కావున హైజ్ రక్తస్రావం జరుగునపుడు నమాజు ఆచరించకుము కాని అది కాక వేరే రక్తము స్రవించునప్పుడు వుజూచేసి నమాజు ఆచరిరంచుము. (అబూ దావూద్, నసాయీ)

ఇబ్నెహిబ్బాన్ మఱియు హాకిం ఈ హదీసును సహీహ్ అని తెలిపారు.

**మతసిద్ధాంతం 20 : జునుబీ (సంభోగము చేసిన స్త్రీ, పురుషులు) మఱియు హాయిజా (ఋతుస్రావం) గల స్త్రీలకు మశీదులో ప్రవేశించే అర్హత లేదు.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : إِنِّي لَا أُحِلُّ الْمَسْجِدَ لِحَائِضٍ وَلَا جُنُبٍ. رَوَاهُ أَبُو دَاوُدَ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ.

హ్జ్రత్ ఆయిషా (రజి-అన్హా) గారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా వక్కాణించారు. "నేను జునుబీ మఱియుహాయిజాను మశీదులో ప్రవేశించుటకు అనుమతించను". (అబూదావూద్) ఖుజైమా దీనిని సహీహ్ అని తెలిపారు.

**మతసిద్ధాంతం 21 : కాలకృత్యములు తీర్చుకొనుటకు పర్దా ఏర్పాటు అవసరము.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ إِنَّ النَّبِيَّ ﷺ قَالَ : مَنْ أَتَى الْغَائِطَ فَلْيَسْتَتِرْ. رَوَاهُ أَبُو دَاوُدَ.

హ|జత్ ఆయిషా (రజి-అన్హా) గారు అంటున్నారు: మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "కాలకృత్యములు తీర్చుకొనుటకు వెళ్లు వ్యక్తి పర్దా ఏర్పాటు చేసికొనవలెను." (అబూదావూద్)

**మతసిద్ధాంతం 22 : మూత్రము గురించి జాగ్రత్తపడకుండుట సమాధి శిక్షకు కారణమగును.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : اِسْتَنْزِهُوْا مِنَ الْبَوْلِ فَإِنَّ عَامَّةَ عَذَابِ الْقَبْرِ مِنْهُ. رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

హ|జత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ప్రవచించారు. " మూత్రం తర్వాత అపరిశుభ్రత వల్లనే సమాధిలో భయంకర శిక్ష కలుగును, కావున మూత్రము విషయములో జాగ్రత్త పడండి" (దారఖుత్నీ, హాకిం, బజ్జార్ మరియు తబ్రాని)

**మతసిద్ధాంతం 23 : కుడిచేతితో మలమూత్రముల శుద్ధి జేసికొనుట నిరోధించబడినది.**

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : لَا يَمَسَّنَّ أَحَدُكُمْ ذَكَرَهُ بِيَمِيْنِهِ وَهُوَ يَبُوْلُ وَلَا يَتَمَسَّحْ مِنَ الْخَلَاءِ بِيَمِيْنِهِ وَلَا يَتَنَفَّسْ فِي الْإِنَاءِ رَوَاهُ مُسْلِمٌ

హ|జత్ అబూఖతాదా (ర.అ) గారు ఇలా ప్రవచించారు. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "ఎవరైనాసరే మూత్ర విసర్జనము చేయునప్పుడు తన మర్మాంగమును కుడి చేతితో తాకరాదు. మరియు కుడి చేతితో శుద్ధి కూడ చేసికొనరాదు. మరియు ఏదైనా పదార్థము త్రాగునప్పుడు పాత్రలో శ్వాస విడవ రాదు." (ముస్లిం)

**మతసిద్ధాంతం 24 : మరుగుదొడ్డిలో ప్రవేశించక ముందు ఈ దుఆ చదువుట ప్రవక్త (స.అ.సం) గారి ఆచరణ.**

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ إِذَا دَخَلَ الْخَلَاءَ
قَالَ: اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْخُبُثِ وَالْخَبَائِثِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్‌బిన్ మాలిక్ (రజి) గారు ఇలా అంటున్నారు. మహాప్రవక్త (స.అ.సం) గారు మరుగుదొడ్డిలోనికి ప్రవేశించడానికి ఉపక్రమించునప్పుడు ఈ దుఆ (ప్రార్థన)పఠించే వారు.
"అల్లాహుమ్మఇన్నీ అఊజు బిక మినల్ ఖుబ్సివల్ ఖబాయిసి"
(ఓ అల్లాహ్ నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుమల నుండి నీ శరణుజొచ్చుచున్నాను) (బుఖారీ,ముస్లిం)

మతసిద్ధాంతం 25 : మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చినప్పుడు "గుఫ్రానక" అని పలుకుట మస్నూన్ (ప్రవక్త (స.అ.సం) గారి ఆచారము)

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا خَرَجَ مِنَ الْغَائِطِ قَالَ:
«غُفْرَانَكَ». رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ ఆయిషా (ర-అన్హా) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం) గారు మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చి నప్పుడు ఇలా అనేవారు. "గుఫ్రానక" (ఓ అల్లాహ్ నేను నీ క్షమాభిక్ష వేడుచున్నాను.) (అహ్మద్, అబూదావూద్, నసాయీ తిర్మిజీ మరియు ఇబ్నేమాజా)

# اَلْوُضُوْءُ وَالتَّيَمُّمُ

# 6. వుజూ మఱియు తయమ్ముం నియమాలు

మతసిద్ధాంతం 26 : వుజూకు పూర్వము 'బిస్మిల్లాహ్' అని పలకాలి.

عَنْ سَعِيْدِ بْنِ زَيْدٍ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ لَا وُضُوْءَ لِمَنْ لَّمْ يَذْكُرِ اسْمَ اللّٰهِ عَلَيْهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి) ఇలా అంటున్నారు: మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా వక్కాణించారు. "ఎవడు వుజూకు ముందు బిస్మిల్లాహ్ పఠించడో అతని వుజూకాజాలదు. (తిర్మిజీ, ఇబ్నెమాజా)

మతసిద్ధాంతం 27 : వుజూకు మునుపు నియ్యత్ (సంకల్పము) లో పఠించే పదములు 'నవైతు' అన్ అతవజ్జ మొ. ప్రవక్త(స.అ.సం) గారి ఆచరణలో లేవు.

మతసిద్ధాంతం 28 : వుజూచేయు మస్నూన్ (ప్రవక్త (స.అ.సం) గారి ఆచరణ) విధానము ఇలా ఉంది.

عَنْ حُمْرَانَ أَنَّ عُثْمَانَ رَضِيَ اللّٰهُ عَنْهُ دَعَا بِوَضُوْءٍ فَغَسَلَ كَفَّيْهِ ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ تَمَضْمَضَ وَاسْتَنْشَقَ وَاسْتَنْثَرَ ثُمَّ غَسَلَ وَجْهَهُ ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ غَسَلَ يَدَهُ الْيُمْنٰى إِلَى الْمِرْفَقِ ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ الْيُسْرٰى مِثْلَ ذٰلِكَ ثُمَّ مَسَحَ رَأْسَهُ ثُمَّ غَسَلَ رِجْلَهُ الْيُمْنٰى إِلَى الْكَعْبَيْنِ ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ الْيُسْرٰى مِثْلَ ذٰلِكَ ثُمَّ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ تَوَضَّأَ نَحْوَ وُضُوْئِيْ هٰذَا. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ హుమ్రాన్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉస్మాన్ (రజి) గారు వుజూ చేయుటకు నీరు తెప్పించిరి. మొదట తమ హస్తములు మూడు సార్లు కడిగిరి పిదప పుక్కిలించిరి. ఆ పై ముక్కులో నీరు పోసి దానిని బాగుగ శుభ్రపరచిరి. ఆ పిదప తమ ముఖమును మూడు సార్లు కడిగిరి. ఆ తర్వాత తమ కుడి చేతిని మోచేతి వఱకు మూడు పర్యాయములు కడిగిరి

అలాగే ఎడమ చేతిని కడిగిరి పిదప తలపై మసహ్ (తడి చేతులతో రుద్దుట) చేసిరి. మసహ్ పిదప తమ కుడి కాలును మెడిమ వరకు మూడు పర్యాయములు కడిగిరి.

ఇలాగే ఎడమ కాలును కూడ మూడు పర్యాయములు కడిగిరి అప్పుడు ఇలా అనిరి నేను దైవప్రవక్త (స.అ.సం) గారిని ఇలాగే వుజూ చేయుచుండగా చూచితిని.

మతసిద్ధాంతము 29 : వుజూ అవయవములు - ఒకసారి రెండు సార్లు లేక మూడు సార్లు ప్రక్షాళనము చేయుట సరియైన పద్ధతి అంతకుమించి కడుగుట పాపము.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ: تَوَضَّأَ النَّبِيُّ ﷺ مَرَّةً مَرَّةً... رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు: మహా ప్రవక్త (స.అ.సం) గారు వుజూ చేయునప్పుడు తమ అవయవములను ప్రక్షాళనము జేసిరి. (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబూదావూద్, నసాయీ, తిర్మిజీ మరియు ఇబ్నెమాజా)

عَنْ عَبْدِاللّٰهِ بْنِ زَيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ تَوَضَّأَ مَرَّتَيْنِ مَرَّتَيْنِ. . رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు వుజూ చేసిరి అప్పుడు వారు తమ అంగములను రెండేసి సార్లు కడిగిరి. (అహ్మద్, బుఖారీ)

عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهٖ رَضِيَ اللّٰهُ عَنْهُمْ قَالَ: جَاءَ أَعْرَابِيٌّ إِلَى رَسُوْلِ اللّٰهِ ﷺ يَسْأَلُهٗ عَنِ الْوُضُوْءِ، فَأَرَاهُ ثَلَاثًا ثَلَاثًا وَقَالَ: هٰذَا الْوُضُوْءُ، فَمَنْ زَادَ عَلٰى هٰذَا فَقَدْ أَسَاءَ وَتَعَدّٰى وَظَلَمَ. . رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ అమీరు గారు తమ తండ్రిగారగు షుఐబుతో మరియు షుఐబు తమ తాత గారగు అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఇబ్నుల్ ఆస్ (రజి) గారితో విని ఇలా తెలిపారు. ఒక పల్లెటూరి వ్యక్తి మహాప్రవక్త (స.అ.సం) గారితో వుజూ చేయు విధానము తెలుపుడని అడిగాడు. అప్పుడు మహాప్రవక్త (స.అ.సం) గారు వుజూ అంగములను మూడేసి పర్యాయములు కడిగి చూపించి ఇలా ఉపదేశించిరి.

**మతసిద్ధాంతం 30 :** రోజా (ఉపవాస వ్రతము) లేకుంటే ముక్కులోనికి వుజూ చేయునప్పుడు బాగా నీరు ఎక్కించి శుభ్రపఱచ వలెను.

**మతసిద్ధాంతం 31 :** చేతులు కాళ్ల వ్రేళ్లు మఱియు గడ్డము నందు ఖిలాల్ చేయవలెను (అనగా చేతి వ్రేళ్లు పోనించి బాగుగ తడపవలెను)

عَنْ لَقِيطِ بْنِ صَبِرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: أَسْبِغِ الْوُضُوءَ وَخَلِّلْ بَيْنَ الْأَصَابِعِ وَبَالِغْ فِي الْإِسْتِنْشَاقِ إِلَّا أَنْ تَكُونَ صَائِمًا. رَوَاهُ أَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ లఖీత్ ఇబ్నెసబురా (రజి) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు : వుజూ బాగుగా చేయుము. కాళ్ల, చేతుల వ్రేళ్లలో ఖిలాల్ చేయుము మఱియు రోజా లేకపోతే ముక్కులోనికి నీరు బాగుగా ఎక్కించుము. (అబూదావూద్, తిర్మిజీ, నసాయీ, ఇబ్నెమాజా)

హజ్రత్ ఉస్మాన్ (రజి) గారి ఉల్లేఖన : "మహాప్రవక్త (స.అ.సం) గారు వుజూ చేయునప్పుడు గడ్డము నందు ఖిలాల్ చేసెడి వారు." (తిర్మిజీ)

ఇబ్నెఖుజైమాగారు దీనిని సహీహ్ అన్నారు.

**మతసిద్ధాంతం 32 :** కేవలము తలలోని నాలుగవ భాగము మాత్రమే మసహ్ (తడి చేతితో తాకుట) చేయుట ప్రవక్త (స.అ.సం) గారి ఆచరణకు విరుద్ధం.

**మతసిద్ధాంతం 33 :** మెడ యొక్క మసహ్ చేయుట సున్నత్ లేబుజావు కాదు.

**మతసిద్ధాంతం 34 :** తలను మసహ్ చేయు మస్నూన్ విధానము ఇలా ఉంది.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ زَيْدِ بْنِ عَاصِمٍ رَضِيَ اللّٰهُ عَنْهُ فِي صِفَةِ الْوُضُوءِ قَالَ: مَسَحَ رَسُولُ اللّٰهِ ﷺ بِرَأْسِهِ فَأَقْبَلَ بِيَدَيْهِ وَأَدْبَرَ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ ఆసిం (రజి) గారు వుజూ విధానము తెలుపుచూ ఇలా అన్నారు. మహాప్రవక్త (స.అ.నం) గారు తమ తల యొక్క మసహ్ ఇలా చేశారు. తమ రెండు చేతులను ముందు నుండి వెనుకకు తీసుకు వెళ్లారు. మరి ఆ తర్వాత వెనుక నుండి ముందుకు తెచ్చారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 35 : తల యొక్క మసహ్‌తో పాటు చెవుల మసహ్ కూడ చేయాలి.**

**మతసిద్ధాంతం 36 : చెవుల మసహ్ చేయు మస్నూన్ విధానము ఇలా ఉంది.**

**عَنْ عَبْدِاللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللّٰهُ عَنْهُمَا فِيْ صِفَةِ الْوَضُوْءِ قَالَ: ثُمَّ مَسَحَ رَسُوْلُ اللّٰهِ ﷺ بِرَأْسِهِ وَأَدْخَلَ اِصْبَعَيْهِ السَّبَاحَتَيْنِ فِيْ أُذُنَيْهِ وَمَسَحَ بِإِبْهَامَيْهِ عَلٰى ظَاهِرِ أُذُنَيْهِ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالنَّسَآئِيُّ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ.**

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) వుజూ విధానమును తెలుపుచూ ఇలా అన్నారు : దైవ ప్రవక్త (స.అ.నం) గారు తమ తలకు మసహ్ చేశారు. మఱి తమ చూపుడు వ్రేళ్లను తమ చెవులలోనికి దూర్చారు. మఱియు తమ చెవుల వెలుపలి భాగమును బొటన వ్రేలుతో శుభ్రపర్చారు. (అబూదావూద్, నసాయీ) ఇబ్నెఖుజైమాగారు దీనిని సహీహ్ అన్నారు.

**మతసిద్ధాంతం 37 : వుజూ అంగములలోని ఏ భాగము కూడ తడవకుండా వుండకూడదు.**

**عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: رَأَى النَّبِيُّ ﷺ رَجُلًا وَفِيْ قَدَمِهِ مِثْلُ الظُّفُرِ لَمْ يُصِبْهُ الْمَاءُ، فَقَالَ ارْجِعْ فَأَحْسِنْ وُضُوْءَكَ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالنَّسَآئِيُّ.**

హ|జత్ అనస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు :
మహా ప్రవక్త (స.అ.నం) గారు ఒక వ్యక్తిని చూచారు వుజూ చేసిన పిదప కూడ అతని పాదములో గోరంతటి భాగము తడవక ఎండుగా నుండెను. మహా ప్రవక్త (స.అ.నం) గారు అతనిని తిరిగి వెళ్లి బాగుగ వుజూ చేయుమని ఆదేశించారు. (అబూదావూద్, నసాయీ)

**మతసిద్ధాంతం 38 : మహా ప్రవక్త (స.అ.సం) గారు ప్రతిసారి వుజూ చేయునప్పుడు మిస్వాక్ (పండ్లుతోము పుల్లతో పండ్లు శుభ్రము చేయుట) చేయమని ప్రోత్సహించిరి.**

మతసిద్ధాంతం 39 : మిస్వాక్ (పుల్ల) పొడుగును నిర్ణయించుట సున్నత్‌కు విరుద్ధం.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللّٰهِ ﷺ قَالَ: لَوْلَا أَنْ أَشُقَّ عَلٰى أُمَّتِيْ لَأَمَرْتُهُمْ بِالسِّوَاكِ مَعَ كُلِّ وُضُوْءٍ . . أَخْرَجَهُ مَالِكٌ وَأَحْمَدُ وَالنَّسَائِيُّ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ .

హజ్రత్ అబూ హురైరా (ర.అ) గారిలా తెలిపారు : మహా ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు, "నాకు నాధర్మాను బీద కూటమి వారికి కష్టము కలుగునని భయము లేకుంటే నేను వారిని ప్రతి నమాజు వేళ మిస్వాక్ చేయుమని ఆజ్ఞాపించెడి వాడిని." (మాలిక్ - అహ్మద్ నసాయి) ఇబ్నెహుజెమా దానిని సహీహ్ అన్నారు.

మతసిద్ధాంతం 40 : వుజూ చేసి తొడిగిన బూట్లు మేజోళ్ళు మఱియు జుత్తాబుల మీద మసహ్ చేయవచ్చు.

మతసిద్ధాంతం 41 : మసహ్ కాలము ముఖీం (తన ఊరు లేక స్థావరములోనే ఉన్న వ్యక్తి) కొఱకు ఒక రేయింబగలు మఱియు ప్రయాణీకుని కొఱకు మూడు రేయింబగళ్ళు.

మతసిద్ధాంతం 42 : జునుబీ (సంభోగము చేసినవారు) అగుట మసహ్ కాలమును సమాప్తము చేసి వేయును.

عَنِ الْمُغِيْرَةِ بْنِ شُعْبَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: تَوَضَّأَ النَّبِيُّ ﷺ وَمَسَحَ عَلَى الْجَوْرَبَيْنِ وَالنَّعْلَيْنِ . . رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ وَابْنُ مَاجَةَ .

హజ్రత్ ముగీరా బిన్ షూబా (ర.అ) గారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స.అ.సం) గారు వుజూ చేయునప్పుడు జుత్తాబులు మఱియు బూట్ల మీద మసహ్ చేసిరి. (తిర్మిజీ, అబూదావూద్, ఇబ్నెమాజా)

عَنْ صَفْوَانَ بْنِ عَسَّالٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يَأْمُرُنَا إِذَا

كُنَّا سَفَرًا أَنْ لَّا نَنْزِعَ خِفَافَنَا ثَلَاثَةَ أَيَّامٍ وَّلَيَالِيَهُنَّ إِلَّا مِنْ جَنَابَةٍ وَّلٰكِنْ مِّنْ غَائِطٍ وَّبَوْلٍ وَّنَوْمٍ . . رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ .

హజ్రత్ సఫ్వాన్ బిన్ అస్సాల్ (రజి) గారి ఉల్లేఖన : మేము ప్రయాణములో ఉన్నప్పుడు మాకు మూడు రాత్రింబవళ్లు మౌజాలు తొడిగి ఉండుమని మహా ప్రవక్త (స.అ.సం) గారు ఆజ్ఞాపించెడివారు. మల మూత్రముల అవసరమును తీర్చుకున్నా లేక నిద్ర వచ్చినా సరే. కానీ జనాబత్ కారణమున మౌజాలు తీసి వేయుడని ఆజ్ఞాపించెడివారు. (తిర్మిజీ, నసాయీ)

عَنْ عَلِيِّ بْنِ أَبِي طَالِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: جَعَلَ النَّبِيُّ ﷺ ثَلَاثَةَ أَيَّامٍ وَّلَيَالِيَهُنَّ لِلْمُسَافِرِ وَيَوْمًا وَّلَيْلَةً لِلْمُقِيمِ - يَعْنِي فِي الْمَسْحِ عَلَى الْخُفَّيْنِ رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అలీబిన్ అబీతాలిబ్ (రజి) గారి ఉల్లేఖన: దైవప్రవక్త (స.అ.సం) గారు మూడు రేత్రింబవళ్లు ప్రయాణీకుని కొఱకు మఱియు ఒక రేయింబవలు ముఖీం కొఱకు మౌజాల మీద మసహ్ చేసికొను కాలమును నిర్ణయించిరి. (ముస్లిం)

**మతసిద్ధాంతం 43 : ఒక్క వుజూతో అనేక నమాజులు ఆచరించవచ్చు.**

عَنْ بُرَيْدَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ صَلَّى الصَّلَوَاتِ يَوْمَ الْفَتْحِ بِوُضُوْءٍ وَّاحِدٍ . . رَوَاهُ مُسْلِمٌ .

హజ్రత్ బురైదా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : మక్కా విజయము దినమున దైవప్రవక్త (స.అ.సం) గారు ఒకే వుజూతో అనేక నమాజులు సలిపిరి. (ముస్లిం)

**మతసిద్ధాంతం 44 : నీరు దొఱకని పక్షమున వుజూకు బదులు శుభ్రమైన మట్టితో తయమ్ముం చేసికొనవలెను.**

**మతసిద్ధాంతం 45 : వుజా లేక గుసుల్ రెండింటి కొఱకు ఒకే తయమ్ముంచాలును.**

**మతసిద్ధాంతం 46 :** కలలో వీర్య స్ఖలనము సంభవించిన పిదప గుసుల్ చేయుట తప్పనిసరి.

**మతసిద్ధాంతం 47 :** తయమ్ముం చేయు మస్నూన్ (ప్రవక్త (స.అ.సం) గారి ఆచరణ) విధానము ఇలా ఉంది.

عَنْ عَمَّارِ بْنِ يَاسِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : بَعَثَنِي النَّبِيُّ ﷺ فِي حَاجَةٍ فَأَجْنَبْتُ فَلَمْ أَجِدِ الْمَآءَ فَتَمَرَّغْتُ فِي الصَّعِيْدِ كَمَا تَتَمَرَّغُ الدَّابَّةُ، ثُمَّ أَتَيْتُ النَّبِيَّ ﷺ فَذَكَرْتُ لَهٗ ذٰلِكَ. فَقَالَ: إِنَّمَا كَانَ يَكْفِيْكَ أَنْ تَقُوْلَ بِيَدَيْكَ هٰكَذَا ثُمَّ ضَرَبَ بِيَدَيْهِ الْأَرْضَ ضَرْبَةً وَّاحِدَةً ثُمَّ مَسَحَ الشِّمَالَ عَلَى الْيَمِيْنِ وَظَاهِرَ كَفَّيْهِ وَوَجْهَهٗ. . مُتَّفَقٌ عَلَيْهِ وَاللَّفْظُ لِمُسْلِمٍ.

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) గారి ఉల్లేఖన ఇలా ఉంది : నన్ను దైవ ప్రవక్త (స.అ.సం) గారు ఒక పని మీద పంపిరి. నాకు కలలో స్ఖలనమైనది. నీరు దొరక లేదు. నేను తయమ్ముం చేయుటకు భూమి మీద పశువులవలె పొర్లాడితిని. దైవ ప్రవక్త (స.అ.సం) గారి వద్దకు తిరిగి వచ్చినప్పుడు ఆ విషయమును ప్రస్తావించగా దైవ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఉపదేశించారు: "నీవు తన చేతులతో ఇలా చేసికొని ఉండిన సరిపోయేది." ఆ పిదప ప్రవక్త (స.సం) గారు తమ రెండు చేతులను భూమిపై కొట్టారు, తర్వాత ఎడమ చేతిని కుడిచేతిపై కొట్టారు. ఆ పిదప ప్రవక్త (స.అ.సం) గారు అర చేతుల వెనుక భాగముపైనను మఱియు ముఖము మీద తుడుచుకున్నారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 48 :** వుజూ చేసిన పిదప ఈ క్రింది దుఆ పఠించుట దైవప్రవక్తగారి సదాచారం.

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَا مِنْكُمْ مِنْ أَحَدٍ يَتَوَضَّأُ فَيُسْبِغُ الْوُضُوْءَ ثُمَّ يَقُوْلُ أَشْهَدُ أَنْ لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ إِلَّا فُتِحَتْ لَهٗ أَبْوَابُ الْجَنَّةِ الثَّمَانِيَةُ يَدْخُلُ مِنْ أَيِّهَا شَآءَ. . رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَأَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ وَزَادَ اَللّٰهُمَّ اجْعَلْنِيْ مِنَ التَّوَّابِيْنَ وَاجْعَلْنِيْ مِنَ الْمُتَطَهِّرِيْنَ.

హజ్రత్ ఉమర్ (రజి) గారి ఉల్లేఖనలో మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ప్రస్తావించారు :

"ఏ వ్యక్తియైనా వుజూ పూర్తి జేసిన పిదప ఈదుఆ పఠించినచో అతని కొఱకు స్వర్గ వనము యొక్క ఎనిమిది ద్వారములు తెఱవబడుతాయి. అతడు ఇష్టపడిన ద్వారము నుండి స్వర్గ వనములోనికి ప్రవేశించగలడు

దుఆ : అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూలా షరీకలహూ వ అష్హదు
అన్నముహమ్మదన్ అబ్దుహూవరసూలుహు"

తర్జుమా: నేను సాక్ష్యమిచ్చు, అల్లాహ్ తప్ప వేరు దైవము లేదు అయన ఒక్కడే.
మఱియు నదియేమనగా అయనకు ఎవడును భాగస్వామి లేదు.

మఱియు నేనిలా సాక్ష్యమిచ్చు నదియేమనగా హజ్రత్ ముహమ్మద్ (స.అ.సం) అల్లాః యొక్క దాసుడు మఱియు సందేశహరుడు.

**మతసిద్ధాంతం 49 : వుజూమధ్యలో వివిధ అంగములను ప్రక్షాళనము చేయునప్పుడు వివిధ దుఆలు లేక కలిమయేషహాదత్ చదువుట నిరాధారం.**

**మతసిద్ధాంతం 50 : వుజూ చేసిన పిదప అనవసరమైన మాటలుగాని పనులుగాని చేయ కూడదు.**

عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: إِذَا تَوَضَّأَ أَحَدُكُمْ فَأَحْسَنَ وُضُوْءَهُ ثُمَّ خَرَجَ عَامِدًا إِلَى الْمَسْجِدِ فَلَا يُشَبِّكَنَّ بَيْنَ أَصَابِعِهِ فَإِنَّهُ فِي الصَّلَاةِ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

హజరత్ కాబ్ బిన్ ఉజ్ర (రజి) గారు ఇలా ఉల్లేఖిస్తున్నారు. రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఉపదేశించిరి, " మీరు (వుజూ చేసి) మస్జిద్‌కు వెళ్ళునప్పుడు చేతివ్రేళ్ళు ఒకదానితో మరొకటి కలుపకూడదు. ఎందుకనగా అతడు నమాజు స్థితిలోనే యున్నాడు."

**మతసిద్ధాంతం 51 : ఏ ఆధారముతోనైనా ఆనుకొనక నిద్రలేక తూగు వచ్చినచో వుజూమఱియు తయమ్ముం విరిగి పోదు.**

عَهْدِهِ يَنْتَظِرُوْنَ الْعِشَاءَ حَتّٰى تَخْفِقَ رُؤُوْسُهُمْ ثُمَّ يُصَلُّوْنَ وَلَا يَتَوَضَّؤُوْنَ.. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَصَحَّحَهُ الدَّارَ قُطْنِيُّ.

హ్జరత్ అనస్ బిన్ మాలిక్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.నం) గారి శిష్య బృందము అనగా సహాబాలు (రజియల్లాహు అన్ హుం) ఇషా నమాజు కొఱకు వేచి యుండెడి వారు కడకు వారి తలలు నిద్రాభారముతో వంగి పోయేవి. మఱియు వారు రెండవసారి వుజూ చేయకనే నమాజు నలుపు కొనెడి వారు. (అబూదావూద్) మఱియు దీనిని దారఖుత్నీ సహీహ్ అని పలికిరి.

మతసిద్ధాంతం 52 : మజీ వెలువడుట వలన వుజూ విరిగి పోవును.

عَنْ عَلِيٍّ قَالَ كُنْتُ رَجُلًا مَذَّاءً فَكُنْتُ أَسْتَحْيِيْ أَنْ أَسْئَلَ النَّبِيَّ بِمَكَانِ ابْنَتِهٖ فَأَمَرْتُ الْمِقْدَادَ بْنَ الْأَسْوَدِ فَسَأَلَهٗ فَقَالَ يَغْسِلُ ذَكَرَهٗ وَيَتَوَضَّأُ رَوَاهُ مُسْلِمٌ

హ్జరత్ అలి (రజి) గారిలా తెలుపుతున్నారు: నాకు అధికముగా (మది) వీర్యము విడుదలయగు సమస్య యుండెను. ప్రవక్త (స.అ.స.) గారి కుమార్తె నా వివాహబంధము యొందుండుట వలన, ఈ విషయము ప్రవక్త (స.అ.స.)తో ప్రస్తావించుటకు సంకోచించితిని కావున నేనీ విషయము హజ్రత్ మిక్దాద్ బిన్ అస్వద్- గారితో చర్చించితిని. ఆయన దైవ ప్రవక్త (స.అ.స.) గారితో ప్రశ్నించారు. (రజి) అప్పుడు ప్రవక్త (స.అ.స) గారు ఈ విధంగా వివరించారు: తమ మర్మాంగమును శుభ్రపరచుకొని వజూ చేసుకోవలెను. (ముస్లిం)

మతసిద్ధాంతం 53 : అపానవాయువు వెలువడినచో వుజూ విరిగి పోవును.

عَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ لَا وُضُوْءَ إِلَّا مِنْ صَوْتٍ أَوْ رِيْحٍ رَوَاهُ التِّرْمِذِيُّ

హ్జరత్ అబూహురైరా (ర.జి) గారు ఉల్లేఖించుచున్నారు. దైవ ప్రవక్త (స.అ.స) గారిలా వివరించారు. అపానవాయువు శబ్దము విననంతవరకు లేదా ఆ గాలి విడుదల కానంతవరకు మరో వుజూ చేయనవసరము లేదు. (తర్మజి)

మతసిద్ధాంతం 54 : మర్మాంగముమ గుడ్డ అడ్డులేకుండ చేతితో త్రాకిన వుజూ విరిగి పోవును గుడ్డ అడ్డుతో త్రాకిన వుజూ విరుగదు.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: مَنْ أَفْضٰى بِيَدِهٖ إِلٰى ذَكَرِهٖ لَيْسَ دُوْنَهٗ سِتْرٌ فَقَدْ وَجَبَ عَلَيْهِ الْوُضُوْءُ . رَوَاهُ أَحْمَدُ.

హ|జత్ అబూహురైరా (ర.అ) గారి ఉల్లేఖన : మహా ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "ఎవరైతే తన చేత్తో గుడ్డ అడ్డులేకుండ తన మర్మాంగమును తాకునో అతను వుజూ చేయటం తప్పనిసరి.(అహ్మద)

మతసిద్ధాంతం 55 : కేవలము అనుమానముతో వుజూ విరిగిపోదు.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا وَجَدَ أَحَدُكُمْ فِيْ بَطْنِهِ شَيْئاً فَأَشْكَلَ عَلَيْهِ أَخَرَجَ مِنْهُ شَيْءٌ أَمْ لَا؟ فَلَا يَخْرُجَنَّ مِنَ الْمَسْجِدِ حَتّٰى يَسْمَعَ صَوْتاً أَوْ يَجِدَ رِيْحاً . رَوَاهُ مُسْلِمٌ .

హ|జత్ అబూ హురైరా గారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స.అ.సం) గారు ఆదేశించారు. "మీలో ఏ వ్యక్తి యైనా తన కడుపులో గలాటాగా ఉన్నట్లు భావించిన మజీ అతనికి అపాన వాయువు వెలువడినదో లేదో అని అనుమానము కలిగితే దుర్వాసన రానంత వఱకు లేక గాలి వదలు శబ్దము వినునంతవరకు వుజూ చేయుటకు మశీదు నుండి బయటకు వెళ్ళకూడదు. (ముస్లిం)

మతసిద్ధాంతం 56 : నిప్పుమీద ఉడికిన వస్తువులు తింటే వుజూ విరిగిపోదు కానీ ఒంటె మాంసం తింటే వుజూ చేసి కొనవలెను.

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَجُلاً سَأَلَ رَسُوْلَ اللّٰهِ ﷺ أَنَتَوَضَّأُ مِنْ لُحُوْمِ الْغَنَمِ؟ قَالَ : إِنْ شِئْتَ تَوَضَّأْ وَإِنْ شِئْتَ فَلَا تَتَوَضَّأْ . قَالَ : أَنَتَوَضَّأُ مِنْ لُحُوْمِ الْإِبِلِ؟ قَالَ : نَعَمْ تَوَضَّأْ مِنْ لُحُوْمِ الْإِبِلِ . رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ .

హ|జత్ జాబిర్ బిన్ సుమా (రజి) గారిలా పలికారు. ఒక వ్యక్తి దైవప్రవక్త (స.అ.సం) గారిని ఇలా అడిగాడు "మేము మేక మాంసము తినినచో మరల వుజూచేయవలెనా?" ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "చేయదలినచో చేసికొనుడు లేకున్న అవసరము లేదు." తిరిగి అతడు ఇలా ప్రశ్నించాడు "మేము ఒంటె మాంసము తింటే మరల వుజూ చేయవలెనా? ప్రవక్త (స.అ.సం.) గారు అన్నారు. "ఔను! ఒంటె మాంసము తినిన పిదప వుజూ చేసికొనుడు." (అహ్మద్, ముస్లిం)

మతసిద్ధాంతం 57 : ముఖ్తదీ యొక్క వుజూ విరిగిపోతే అతడు ముక్కు మీద చేయిపెట్టి నమాజు పంక్తినుండి బయటకు వెళ్ళి క్రొత్త వుజూ చేసి తిరిగి నమాజు ఆచరించవలెను.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّهَا قَالَتْ: قَالَ النَّبِيُّ ﷺ: إِذَا أَحْدَثَ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلْيَأْخُذْ بِأَنْفِهِ ثُمَّ لِيَنْصَرِفْ. . رَوَاهُ أَبُوْدَاوُدَ.

హ్యజత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారి ఉల్లేఖన : దైవ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆజ్ఞాపించారు. "మీలో ఏ వ్యక్తికియైనా నమాజు ఆచరించనప్పుడు వుజూ విరిగిపోతే అతడు తన ముక్కుపై చేయి పెట్టి (బయటకు వెళ్లి) వుజూ చేసిరావలెను. (అబూదావూద్)

వివరణ : ఏ విషయములతో నైతే వుజూ విరిగిపోతుందో ఆ విషయములతో తయమ్మూం కూడ విరిగిపోవును. మఱియు నీరు దొఱికినప్పుడును, లేక నీటిని ఉపయోగించు వసతి లేక శక్తి కలిగినప్పుడును తయమ్మూం అనుమతి అంతమైపోవును.

# السَّتْرُ

# 7. సతర్ (దుస్తులు ధరించు) సిద్ధాంతములు

**మతసిద్ధాంతం 58 :** కేవలము ఒక గుడ్డలోనే నమాజు చేయుట చట్టబద్ధమైన విషయము కాని షరతు ఏమనగా భుజము కప్పబడి యుండవలెను.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ لَا يُصَلِّيَنَّ أَحَدُكُمْ فِي الثَّوْبِ الْوَاحِدِ لَيْسَ عَلٰى عَاتِقَيْهِ مِنْهُ شَيْءٌ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూ హురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : అంతిమ దైవ ప్రవక్త (స.అ.సం) గారు ప్రవచించారు. "మీలో ఏ వ్యక్తియైనా తన భుజములు కప్పుకొనకనే ఒక గుడ్డ ధరించి నమాజు సలుపరాదు " (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 59 :** నమాజులో ముఖము కప్పుకొనుట చట్టవిరుద్ధము.

**మతసిద్ధాంతం 60 :** నమాజు మధ్యలో మనిషి తన దుప్పటి రెండు కొనలను క్రిందికి వ్రేలాడ బెట్టుట చట్ట విరుద్ధము. దీనిని సదల్ అంటారు.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ نَهٰى عَنِ السَّدْلِ فِي الصَّلَاةِ وَأَنْ يُّغَطِّيَ الرَّجُلُ فَاهُ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారిలాతెలిపారు. హజ్రత్ రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు నమాజులో "సదల్" మఱియు ముఖము కప్పుకొనుటను నివారించిరి. (అబూదావూద్, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 61 :** బొడ్డునుండి తొడ వఱకు పురుషుని (దాచవలసిన) మర్మాంగము. దీనిని పర్దా చేయుట (గుడ్డతో కప్పుకొనుట) తప్పని సరి.

عَنْ عَلِيٍّ كَرَّمَ اللّٰهُ وَجْهَهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : لَا تُبْرِزْ فَخِذَكَ وَلَا تَنْظُرْ إِلَىٰ فَخِذِ حَيٍّ وَّلَا مَيِّتٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

హ|జత్ అలీ (రజి) గారు ఇలా తెలిపారు : దైవ ప్రవక్త (స.అ.నం) గారు ఇలా ఆదేశించారు. నీవు నీ తొడలను విప్పకుము మఱియు బ్రతికిన వ్యక్తి లేక చచ్చిన వ్యక్తి యొక్క తొడలను చూడకుము. (అబూదావూద్, ఇబ్నెమాజా)

**మత సిద్ధాంతం 62 : పైజామా, షల్వార్ లేక లుంగీ చీలమండలకు క్రిందిగా ఉంచుట నిషేదము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: بَيْنَمَا رَجُلٌ يُصَلِّيْ مُسْبِلٌ إِزَارَهُ قَالَ لَهُ رَسُولُ اللّٰهِ ﷺ اِذْهَبْ فَتَوَضَّأْ فَذَهَبَ وَتَوَضَّأَ ثُمَّ جَاءَ فَقَالَ رَجُلٌ يَارَسُولَ اللّٰهِ مَالَكَ أَمَرْتَهُ أَنْ يَتَوَضَّأَ؟ قَالَ: إِنَّهُ كَانَ يُصَلِّيْ وَهُوَ مُسْبِلُ إِزَارِهِ وَإِنَّ اللّٰهَ لَا يَقْبَلُ صَلَاةَ رَجُلٍ مُّسْبِلٍ إِزَارَهُ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హ|జత్ అబూహురైరా (రజి) గారు ఇలా ప్రవచించారు : ఒకసారి ఒక వ్యక్తి నమాజు చేయుచుండెను. మఱియు అతని లుంగీ చీలమండల క్రింది వరకు వ్రేలాడుచుండెను. రసూలుల్లాహ్ (స.అ.నం.) గారు అతనికి ఇలా ఆదేశించారు "పోయివుజూచేయుము" ఆ వ్యక్తి వెళ్ళి వుజూ చేసి వాపసురాగా ఒక వ్యక్తి ఇలా అడిగాడు " ఓరసూలుల్లాహ్! మీరతనిని వుజూ చేయుమని ఎందులకు ఆజ్ఞాపించితిరి?" ప్రవక్త (స.అ.నం.) గారు ఇలా అన్నారు", లుంగీ క్రిందికి వ్రేలాడనిచ్చి నమాజు సలుపు వాని నమాజును అల్లాః స్వీకరించదు." (అబూదావూద్)

**మత సిద్ధాంతం 63 : నమాజు స్థితిలో స్త్రీ యొక్క పర్దా ముఖము మరియు అరచేతులను విడిచి, తలనుండి కాళ్ళవరకు ఉండవలెను.**

మతసిద్ధాంతం 64 : తల మీద దుప్పటి లేక ముతక ముసుగు కప్పుకొనక పోతే స్త్రీ యొక్క నమాజు కానేరదు

మతసిద్ధాంతం 65 : నమాజులో స్త్రీ పాదములు కూడ కప్పబడి యుండవలెను.

عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا سَأَلَتِ النَّبِيَّ ﷺ أَتُصَلِّي الْمَرْأَةُ فِيْ دِرْعٍ وَخِمَارٍ وَلَيْسَ عَلَيْهَا إِزَارٌ؟ قَالَ: إِذَا كَانَ الدِّرْعُ سَابِغًا ظُهُوْرَ قَدَمَيْهَا. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హజ్రత్ ఉమ్మెసల్మా (రజియల్లాహుఅన్‌హా) గారు దైవ ప్రవక్త (స.అ.నం.) గారిని ఇలా ప్రశ్నించారు. "స్త్రీ లుంగీ లేకుండా కేవలము పొడుగాటి అంగీ లేక మునుగు గుడ్డతో నమాజు నలుపవచ్చునా? ప్రవక్త (స.అ.నం.) ఇలా ఆదేశించారు : "ఔను నలుప వచ్చును కాని అంగీ ఎంత పొడవు ఉండ వలెనంటే దానితో కాళ్లు పూర్తిగా కప్పబడవలెను." (అబూదావూద్)

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: لَا تُقْبَلُ صَلَاةُ حَائِضٍ إِلَّا بِخِمَارٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ

హజ్రత్ ఆయిషా (రజి) గారి ఉల్లేఖన : మహా ప్రవక్త (స.అ.నం) గారు ఇలా ఉపదేశించారు. యుక్తవయస్సు వచ్చిన స్త్రీ నమాజులో దుప్పటి లేక ముతక మునుగు గుడ్డ ధరించకపోతే నమాజు కానేరదు. (అబూదావూద్, తిర్మిజి)

# مَسَاجِدُ وَمَوَاضِعُ الصَّلاةِ

# 8. మస్జిద్‌లు మఱియు నమాజు చేయు స్థలములను గుఱించిన విషయములు

**మతసిద్ధాంతం 66 :** మస్జిద్ నిర్మించువాని కొఱకు అల్లాహ్ స్వర్గములో ఒక గృహమును నిర్మించును.

عَنْ عُثْمَانَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ مَنْ بَنٰى لِلّٰهِ مَسْجِداً بَنَى اللّٰهُ لَهٗ بَيْتاً فِي الْجَنَّةِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ఉస్మాన్ (రజి) గారిలా తెలిపారు : దైవసందేశహరులు (స.అ.సం.) ఇలా ప్రవచించారు. " అల్లాహ్ కొఱకు మస్జిద్ నిర్మించిన వ్యక్తి కొఱకు అల్లాహ్ స్వర్గములో ఒక గృహమును నిర్మించును " (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 67 :** మహాప్రవక్త (స.అ.సం.) గారు మస్జిద్‌లను నిర్మించ మనియు వాటిని పరిశుభ్రముగా నుంచు మనియు మఱియు వాటిని సువాసనలతో నుంచుమనియు ఆజ్ఞాపించిరి.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: أَمَرَ رَسُوْلُ اللّٰهِ ﷺ بِبِنَاءِ الْمَسَاجِدِ فِي الدُّوْرِ وَأَنْ تُنَظَّفَ وَتُطَيَّبَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُوْ دَاوٗدَ.

హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) గారు ఇలా తెలిపారు. దైవసందేశహరులు (స.అ.సం.) పురములోని వివిధ ప్రాంతములలో (పేటలలో) మస్జిద్‌లు నిర్మించుమనియు మఱియు వాటిని సువాసనతోనుంచు మనియు ఆజ్ఞాపించిరి. (అహ్మద్, బుఖారీ, ముస్లిం మఱియు అబూదావూద్)

**మతసిద్ధాంతం 68 :** మస్జిద్ నిర్మాణములో రంగులు నఖషీ పనులు మఱియు అలంకరణలు ప్రీతికరమైనవికావు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَا أُمِرْتُ بِتَشْيِيْدِ الْمَسَاجِدِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నెఅబ్బాస్ (రజి) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "నాకు నఖషీ చేయబడిన మస్జిద్‌లను నిర్మించు అజ్ఞ (దేవునియొద్దనుండి) ఇవ్వబడలేదు."

**మతసిద్ధాంతం 69 : పూలతీగలు అల్లబడిన లేక నఖషీ పని చేయబడిన ముసల్లా మీద నమాజు సలుపరాదు.**

**మతసిద్ధాంతం 70 : నమాజులో కండ్లు మూసుకొనుట నిషిద్ధము.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ اَنَّ النَّبِيَّ ﷺ صَلّٰى فِيْ خَمِيْصَةٍ لَهَا أَعْلَامٌ فَنَظَرَ إِلٰى اَعْلَامِهَا نَظْرَةً فَلَمَّا انْصَرَفَ قَالَ اذْهَبُوْا بِخَمِيْصَتِيْ هٰذِهٖ إِلٰى أَبِيْ جَهْمٍ وَأْتُوْنِيْ بِأَنْبِجَانِيَّةِ أَبِيْ جَهْمٍ فَإِنَّهَا اَلْهَتْنِيْ اٰنِفاً عَنْ صَلَاتِيْ. رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ ఆయిషా (రజి-అన్‌హా) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఒక నఖషీ అల్లకము చేయబడిన దుప్పటి మీద నమాజు చదివిరి. నమాజు మధ్యలో నఖషీ మీద మనస్సు కేంద్రీకృతమైపోయినది. నమాజు ముగించిన పిదప సేవకుని ఇలా ఆజ్ఞాపించిరి. "ఈ దుప్పటిని అబూజహం వద్దకు తీసుకెళ్ళు. ఇది అతనికి ఇచ్చి అతని నుండి ఒక సాదా దుప్పటి తీసుకొని రమ్ము. ఎందుకనగా ఇది నన్ను నమాజు నుండి మైమరువ జేసింది. (బుఖారీ)

**మతసిద్ధాంతం 71 : మస్జిద్ యొక్క పరిశుభ్రత, రక్షణ, మరియు అవసరాలను గమనించుట ఈమాన్ (విశ్వాసము) ను సూచించును.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَحَبُّ الْبِلَادِ إِلَى اللّٰهِ مَسَاجِدُهَا وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللّٰهِ أَسْوَاقُهَا. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ ఆయిషా (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు కిబ్లా వైపు గోడపై

ఉమ్మి లేక చీముడు గమనించి తమ చేత్తో తొలగించిరి. (ముస్లిం)

మతసిద్ధాంతం 72 : అల్లాహ్ దృష్టిలో అన్నిటి కంటే శ్రేష్ఠమైన స్థానము మస్జిద్ మరియు అన్నిటి కంటే చెడ్డ స్థానము బజారు.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَحَبُّ الْبِلَادِ إِلَى اللّٰهِ مَسَاجِدُهَا وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللّٰهِ أَسْوَاقُهَا. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఉపదేశించారు. "అల్లాహ్ దృష్టిలో ప్రీతికరమైన స్థలములు మస్జిద్‌లు. మరియు అన్నిటి కంటే చెడ్డ స్థలములు బజారులు. (ముస్లిం)

మతసిద్ధాంతం 73 : పచ్చి ఉల్లిపాయలు మరియు వెల్లుల్లి గడ్డలు తిని మస్జిదులోనికి రాకూడదు.

عَنْ جَابِرٍ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ مَنْ أَكَلَ الثُّوْمَ وَالْبَصَلَ وَالْكُرَّاثَ فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا فَإِنَّ الْمَلَآئِكَةَ تَتَأَذّٰى مِمَّا يَتَأَذّٰى مِنْهُ بَنُوْ آدَمَ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ జాబిర్ (రజి) గారి ఉల్లేఖన : హజ్రత్ రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "తెల్లగడ్డలు (వెల్లుల్లి), ఉల్లిపాయలు మరియు కుర్రాసా (దుర్వాసన గల వస్తువులు) తిన్న వ్యక్తి మసీదులోనికి రాకూడదు ఎందుకనగా దైవ దూతలకు కూడ దానివల్ల బాధ కలుగును. (బుఖారి, ముస్లిం)

మతసిద్ధాంతం 74 : మస్జిదులలో వ్యాపారము మరియు ఇతర ప్రాపంచిక విషయములను ప్రస్తావించుట నిషిద్ధము.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: إِذَا رَأَيْتُمْ مَنْ يَبِيْعُ أَوْ يَبْتَاعُ فِي الْمَسْجِدِ فَقُوْلُوْا لَا أَرْبَحَ اللّٰهُ تِجَارَتَكَ وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ فِيْهِ ضَالَّةً فَقُوْلُوْا لَا رَدَّ اللّٰهُ عَلَيْكَ. رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

హజ్రత్అబూహురైరా (రజి) గారు ఇలా అన్నారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు.

"మీలో ఎవరైనా మస్జిదులో కొనుగోలు మఱియు అమ్మకము (అనగా వ్యాపారము) చేయు వ్యక్తిని చూస్తే అల్లాహ్ నీ వ్యాపారములో నీకు లాభము ఇవ్వకుండుగాక!" అని చెప్పవలెను మఱియు ఏ వ్యక్తినైనా తన పోగొట్టుకొనిన వస్తువును గుఱించి ప్రకటించుచుండగా చూస్తే నీ వస్తువు అల్లాహ్ నీకు ఎన్నడును వాపసు ఇవ్వకుండు గాక! అని చెప్పవలెను. (తిర్మిజీ మఱియు దారమీ)

**మతసిద్ధాంతం 75 : మట్టి పరిశుభ్రమైనది**

**మతసిద్ధాంతం 76 : అంతిమ దైవ సందేశహరులగు హజ్రత్ ముహమ్మద్ (స.అ.సం.) గారి కొఱకు భూమినంతటిని మస్జిదుగా నియమించడం జరిగింది.**

عَنْ جَابِرِ بْنِ عَبْدِاللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ: جُعِلَتْ لِيَ الْأَرْضُ طَهُوراً وَمَسْجِداً فَأَيُّمَا رَجُلٍ أَدْرَكَتْهُ الصَّلَاةُ فَلْيُصَلِّ حَيْثُ أَدْرَكَتْهُ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) గారి ఉల్లేఖన : హజ్రత్ రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా వక్కాణించారు. "నా కొఱకు భూమిని (అంతటిని) మస్జిదుగాను, మట్టిని పరిశుభ్రము చేయునదిగాను అల్లాహ్ చేసెను. కావున మీకు నమాజు వేళ ఎక్కడ అగునో అచ్చటే నమాజు చేసికొనుడు." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 77 : మసీదులో జమాఅత్ తో కలిసి సామూహిక నమాజు సలుపు పుణ్యము ఒంటరిగా నమాజు సలుపుట కంటె 27 రెట్లు అధికము.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ: صَلَاةُ الْجَمَاعَةِ أَفْضَلُ مِنْ صَلَاةِ الْفَذِّ بِسَبْعٍ وَعِشْرِيْنَ دَرَجَةً. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారి ఉల్లేఖన : అంతిమ దైవ సందేశహరులు (స.అ.సం.) ఇలా ప్రవచించిరి "సామూహికముగా చేయు నమాజు ఒంటరి నమాజు సలుపుట కంటె 27 రెట్లు అధికము." (ముస్లిం)

**వివరణ: ధార్మిక ఆటంకము ఉదాహరణకు ప్రయాణము లేక రోగములుండుటవలన వెళకు ఎక్కడ ఉంటే అక్కడే నమాజు ఆచరించవలెను. కాని ధార్మిక ఆటంకము లేనప్పుడు మస్జిద్ యందు తప్పని సరిగా సామూహికంగా నమాజు ఆచరించవలయును.**

**మతసిద్ధాంతం 78 :** సున్నత్ మరియు నఫిల్ నమాజులు ఇంటిలో చేసికొనుట శ్రేష్ఠము.

హదీసు 305 మతసిద్ధాంతము క్రింద చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 79 :** మస్జిదేనబవీ (ప్రవక్త (స.అ.సం.) గారి మస్జిదు)లో నమాజు చేయు పుణ్యము మస్జిదెహరాం (కాబా) తప్ప ఇతర అన్ని మస్జిదుల కంటే వేయిరెట్లు అధికము.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : صَلَاةٌ فِيْ مَسْجِدِيْ هٰذَا خَيْرٌ مِّنْ أَلْفِ صَلَاةٍ فِيْمَا سِوَاهُ إِلَّا الْمَسْجِدَ الْحَرَامَ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూ హురైరా (రజి) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "నామస్జిదు (మస్జిదెనబవీ) లో నమాజు పుణ్యము మస్జిదెహరాం (కాబా మసీదు) తప్ప ఇతర అన్ని మస్జిదులయందు నమాజు కంటే వేయిరెట్లు అధికము." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 80 :** మస్జిదెహరాం, మస్జిదెఅఖ్సా మరియు మస్జిదెనబవీలలో నమాజు చేయు పుణ్యము మిగతా అన్ని మస్జిదులలో నమాజు చేయుట కంటె ఎక్కువ.

**మతసిద్ధాంతం 81 :** జియారత్ (దర్శించుటకును) నమాజు పుణ్యము అధికముగా పొందు ఉద్దేశముతోను మస్జిదెహరాం, మస్జిదెఅఖ్సా (బైతుల్ మఖ్దిస్) మరియు మస్జిదెనబవీ తప్ప ఇతర స్థలములకు ప్రయాణము చేసివెళ్లుట ధర్మ విరుద్ధము.

عَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ لَا تَشُدُّوا الرِّحَالَ إِلَّا إِلٰى ثَلَاثَةِ مَسَاجِدَ مَسْجِدِ الْحَرَامِ وَمَسْجِدِ الْأَقْصٰى وَمَسْجِدِيْ هٰذَا مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అబూసయీద్‌ఖుద్రీ (రజి) గారు ఇలా ప్రవచించారు : దైవ సందేశహరులు (స.అ.సం.) ఇలా ఆదేశించారు."మూడు మసీదులు, మస్జిదెనబవీ మస్జిదె అఖ్సా, మరియు మస్జిదెహరాం తప్ప ఏ ఇతర స్థలమునకైనా ప్రయాణము గావించకుడు." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 82 :** హమాం (స్నానవాటిక) మరియు స్మశానములలో నమాజు సలుపుట నిషిద్ధము.

**మతసిద్ధాంతం 83 :** ఒంటె శాలలయందు నమాజు సలుపుట నిషిద్ధము.

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : اَلْأَرْضُ كُلُّهَا مَسْجِدٌ

إِلَّا الْمَقْبُرَةَ وَالْحَمَّامَ. رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

హజ్రత్ అబూసయీద్ (రజి) గారు ఇలా అన్నారు. మహాప్రవక్త (స.అ.నం.) గారు ఇలా తెలిపారు. "స్మశానము మఱియు స్నానవాటికలు తప్ప మిగతా భూమి అంతయు మస్జిద్ (నమాజు చేయదగిన స్థలము)" (అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ మఱియు దారమీ)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : صَلُّوْا فِيْ مَرَابِضِ الْغَنَمِ وَلَا تُصَلُّوْا فِيْ أَعْطَانِ الْإِبِلِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా అన్నారు. రసూలుల్లాహ్ (స.అ.నం.) ఇలా తెలిపారు: "గొఱ్ఱెల మందనుకట్టుశాలలో నమాజు చేసికొనుము కాని ఒంటెలను కట్టుశాలలో నమాజు ఆచరించకుము." (తిర్మిజి)

**మతసిద్ధాంతము 84 : స్మశానంలో నమాజు సలుపుట నిషిద్ధము.**

**మతసిద్ధాంతం 85 : గోరీ వైపునకు ముఖము త్రిప్పి అనగా గోరీకి ఎదురుగా నిలబడి నమాజు ఆచరించుట నిషిద్ధము.**

**మతసిద్ధాంతం 86 : గోరి మీద మస్జిదు నిర్మించుట నిషిద్ధము.**

**మతసిద్ధాంతం 87 : మస్జిదులో గోరి నిర్మించుట (అనగా శవమును పూడ్చిపెట్టుట) నిషిద్ధము.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ فِيْ مَرَضِهِ الَّذِيْ لَمْ يَقُمْ مِنْهُ: لَعَنَ اللّٰهُ الْيَهُوْدَ وَالنَّصَارٰى اِتَّخَذُوْا قُبُوْرَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ. مُتَّفَقٌ عَلَيْهِ.

అయిషా (రజియల్లాహుఅన్హా) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.నం.) గారు దివంగతులు కాక పూర్వము అస్వస్థత కాలములో ఇలా ప్రవచించిరి, "క్రైస్తవులు మఱియు యూదులపై అల్లాహ్ కోపాగ్రహములు కురియుగాక (వారు వినాశము చెందుగాక!) వారు తమ దైవప్రవక్తల గోరీలను మస్జిద్ (సాష్టాంగపడి ప్రార్థనలు చేయు స్థానము) గా నిర్మించుకొనిరి. (బుఖారీ, ముస్లిం)

عَنْ أَبِيْ مَرْثَدِ الْغَنَوِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ لَا تُصَلُّوْا إِلَى الْقُبُوْرِ وَلَا تَجْلِسُوْا عَلَيْهَا. رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَأَبُوْ دَاوٗدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ.

హజ్రత్ అబూ మర్ నద్‌గనవీ (రజి) గారు ఇలా అన్నారు. అంతిమ దైవ సందేశహరులు (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "గోరీల వైపునకు ముఖము త్రిప్పి (వానికెదురుగా నిలచి) నమాజు నలుపకుము. మఱియు గోరీలపై ముజావిర్ (పూజారి)గా కూర్చోకండి." (అహ్మద్, తిర్మిజీ, నసాయీ, ముస్లిం, అబూదావూద్)

**మత సిద్ధాంతం 88 : మస్జిదులో ప్రవేశించిన పిదప కూర్చునే ముందు రెండు రకాతులు తహయ్యతుల్ మస్జిద్ నమాజు ఆచరించవలెను.**

హదీసు తహయ్యతుల్ మస్జిద్ అధ్యాయములో సిద్ధాంతము 469 క్రింద వివరములకై చూడుము.

**మతసిద్ధాంతం 89 : మస్జిదులో ప్రవేశించునప్పుడును, బయటకు వచ్చునపుడును చదవవలసిన మస్నూన్ దుఆ (ప్రవక్త (స.అ.సం.) గారి ఆచరణలోనున్న ప్రార్థన) ఇలా ఉంది.**

عَنْ أَبِيْ حُمَيْدٍ أَوْ أَبِيْ أُسَيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَقُلْ اَللّٰهُمَّ افْتَحْ لِيْ أَبْوَابَ رَحْمَتِكَ وَإِذَا خَرَجَ فَلْيَقُلْ اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ مِنْ فَضْلِكَ رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూహుమైద్ లేక అబూ ఉసైద్ (రజి) గారు ఇలా అన్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీలోని యెవరైనా మసీదులో ప్రవేశిస్తే ఈదుఆ పఠించవలెను.

"అల్లాహుమ్మఫ్తహ్‌లీ అబ్‌వాబరహ్మతిక్

తర్జుమా : ఓ అల్లాహ్ నా కొఱకుని కారుణ్యపు ద్వారములు తెరువుము. మఱియు మస్జిదు నుండి వెలుపలికి వచ్చునప్పుడు ఈ దుఆ చదవవలెను.

"అల్లాహుమ్మఇన్నీ అస్అలుకమిన్ ఫజ్‌లిక"

తర్జుమా : ఓ అల్లాహ్! నేను నిన్నర్థిన నీ దయాదాక్షిణ్యములు వేడుచున్నాను

# مَوَاقِيْتُ الصَّلٰوةِ

## 9. నమాజు వేళల అధ్యాయము

**మతసిద్ధాంతం 90 :** జొహరు నమాజు సమయము సూర్యుడు మిట్టమధ్యాహ్నము నుండి **వాలిపోయినప్పుడు** అంతిమ సమయము ప్రతివస్తువు నీడ ఆ వస్తువునకు సమానమగునప్పటి వరకు ఉండును. అసరు నమాజు ప్రారంభ సమయము ప్రతి వస్తువు నీడ **ఆ వస్తువు** నీడ దానికి రెండంతలు అగునంత వరకు ఉండును. మగ్రిబ్ నమాజు **ప్రారంభపు మఱియు** అంతిమ వేళరోజా (ఉపవాసవ్రతము) ఇఫ్తార్ చేయువేళ వఱకు **ఉండును. ఇషా** నమాజు ప్రారంభపు సమయము ఆకాశము నుండి ఎఱుపురంగు నిష్క్రమించగనే మొదలగును మఱియు అంతిమ సమయము రాత్రిలోని మూడింట ఒక **భాగము ముగిసినంత** వరకు ఉండును. మఱియు ఫజరు నమాజు ప్రారంభపు వేళ సహరీ **వేళ అంత**ము కాగానే మొదలగును మఱియు సూర్యోదయము వఱకు ఆఖరు సమయము ఉండును. (అనగా సూర్యోదయముకాగానే ఫజర్ నమాజు వేళ అంతమగును.)

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَمَّنِيْ جِبْرَآئِيْلُ عِنْدَ
الْبَيْتِ مَرَّتَيْنِ فَصَلّٰى بِيَ الظُّهْرَ حِيْنَ زَالَتِ الشَّمْسُ وَكَانَ قَدْرَ الشِّرَاكِ وَصَلّٰى بِيَ
الْعَصْرَ حِيْنَ صَارَ ظِلُّ كُلِّ شَيْءٍ مِّثْلَهٗ وَصَلّٰى بِيَ الْمَغْرِبَ حِيْنَ أَفْطَرَ الصَّآئِمُ
وَصَلّٰى بِيَ الْعِشَآءَ حِيْنَ غَابَ الشَّفَقُ وَصَلّٰى بِيَ الْفَجْرَ حِيْنَ حَرُمَ الطَّعَامُ
وَالشَّرَابُ عَلَى الصَّآئِمِ فَلَمَّا كَانَ الْغَدُ صَلّٰى بِيَ الظُّهْرَ حِيْنَ كَانَ ظِلُّهٗ مِثْلَهٗ، وَصَلّٰى
بِيَ الْعَصْرَ حِيْنَ كَانَ ظِلُّهٗ مِثْلَيْهِ وَصَلّٰى بِيَ الْمَغْرِبَ حِيْنَ أَفْطَرَ الصَّآئِمُ وَصَلّٰى بِيَ
الْعِشَآءَ إِلٰى ثُلُثِ اللَّيْلِ وَصَلّٰى بِيَ الْفَجْرَ فَأَسْفَرَ ثُمَّ الْتَفَتَ إِلَيَّ فَقَالَ: يَا مُحَمَّدُ
هٰذَا وَقْتُ الْأَنْبِيَآءِ مِنْ قَبْلِكَ وَالْوَقْتُ مَا بَيْنَ هٰذَيْنِ الْوَقْتَيْنِ. رَوَاهُ أَبُوْدَاوُدَ
وَالتِّرْمِذِيُّ.

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా తెలిపారు. అల్లాహ్ అంతిమ సందేశహరులగు హ|జత్ ముహమ్మద్ (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు."హ|జత్ జిబ్రయీల్ (అలైహిస్సలాం) గారు నాకు రెండు పర్యాయములు కాబా మస్జిదు వద్ద నమాజు చేయించిరి. మొదటి పర్యాయము జొహరు నమాజు సూర్యుడు (తలపైనుండి) వాలిపోయిన పిదప చేయించిరి మఱియు అప్పుడు నీడ పాదరక్షల వరకు సమానమయిపోయి ఉండెను.

అసరు నమాజు ప్రతివస్తువు నీడ దానికి సమానముగా అయినప్పుడు చేయించారు. మరియు మ|గిబ్ నమాజు రోజా ఇఫ్తార్ చేయువేళ చేయించారు. ఇషా నమాజు అకాశము నుండి ఏఱుపురంగు అంతమైనప్పుడు చేయించారు. ఫజరు నమాజు రోజా ఉండు వ్యక్తి అన్న పానీయములను విడచిపెట్టునప్పుడు చేయించారు.

రెండవరోజు మరల నమాజు చేయించారు. మఱి ఆ రోజు జొహరు నమాజు ప్రతి వస్తువు నీడ ఆవస్తువుకు సమానమైనప్పుడు చేయించారు. అసరు నమాజు ప్రతివస్తువు నీడ ఆ వస్తువుకు రెండింతలు అయినప్పుడు చేయించారు. మ|గిబ్ నమాజు ఇఫ్తార్ (రోజాచలించి భుజించు) వేళ చేయించారు. ఇషానమాజు మూడింట ఒక భాగము రాత్రి గడచిన పిదప చేయించిరి. ఫజరు నమాజు వెలుగులో చేయించారు. పిదప జిబ్రయీల్ (అలైహిస్సలాం) గారు నా వైపుకు తిరిగి ఇలా అన్నారు."ఓ ముహమ్మద్ ఇది అల్లాహ్ యొక్క గతించిన సందేశహరుల నమాజు వేళ. మఱి మీ నమాజు ఈ వేళల మధ్యలో నున్నది. (అబూదావూద్, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 91 : మహా ప్రవక్త (స.అ.సం.) గారు అన్ని నమాజులు వాటిని ప్రారంభవేళలలోనే ఆచరించేవారు.**

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَأَلْنَا جَابِرَ بْنَ عَبْدِاللهِ عَنْ صَلَاةِ النَّبِيِّ ﷺ فَقَالَ كَانَ يُصَلِّي الظُّهْرَ بِالْهَاجِرَةِ وَالْعَصْرَ وَالشَّمْسُ حَيَّةٌ وَالْمَغْرِبَ إِذَا وَجَبَتْ وَالْعِشَاءَ إِذَا كَثُرَ النَّاسُ عَجَّلَ وَإِذَا قَلُّوا أَخَّرَ وَالصُّبْحَ بِغَلَسٍ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ|జత్ అలీ (రజి) గారిలా తెలిపారు. మేము జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) గారిని రసూలుల్లాహ్ (స.అ.సం.) గారి నమాజుల వేళలను గుఱించి అడిగితిమి. వారు ఇలా అన్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నమాజు సూర్యుడు వాలిపోగానే ఆచరించేవారు. అసరు నమాజు సూర్యుడు తేటతెల్లగా వెలుగునిచ్చు చున్నప్పుడు (అనగా ఇంకను పసుపు వర్ణమునకు మారనప్పుడు) ఆచరించేవారు.

మ|గిబ్ నమాజు సూర్యుడు అస్తమించిన తర్వాత మఱియు ఇషానమాజు ప్రజలు ఎక్కువగా గుమిగూడి నప్పుడు తొందరగను తక్కువ మంది ఉన్నప్పుడు ఆలస్యముగను ఆచరించేవారు. మఱియు ఫజరు నమాజు చీకటిలో ఆచరించేవారు. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 92 : అన్ని నమాజులు వాని ప్రారంభపు వేళల్లో ఆచరించుట శ్రేష్టము కానీ ఇషానమాజు మాత్రము అంతిమ సమయమున ఆచరించుట మంచిది.**

عَنِ ابْنِ مَسْعُوْدٍرَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : أَفْضَلُ الْأَعْمَالِ الصَّلَاةُ فِيْ أَوَّلِ وَقْتِهَا رَوَاهُ التِّرْمِذِيُّ وَالْحَاكِمُ .

హ్రజత్ అబ్దుల్లాహిబిన్‌మస్ఊద్ (రజి) గారు ఇలా అన్నారు. దైవప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఉపదేశించారు, "మిక్కలి శ్రేష్ఠమైన కార్యము నమాజును ప్రారంభపువేళలో ఆచరించుట." (తిర్మిజీ, హాకిం)

عَنْ عَآئِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَاقَالَتْ اَعْتَمَ النَّبِيُّ ﷺ ذَاتَ لَيْلَةٍ بِالْعِشَآءِ حَتّٰى ذَهَبَتْ عَامَّةُ اللَّيْلِ ثُمَّ خَرَجَ فَصَلّٰى وَقَالَ إِنَّهُ لَوَقْتُهَا لَوْلَا أَنْ أَشُقَّ عَلٰى أُمَّتِيْ . رَوَاهُ مُسْلِمٌ .

ఆయిషా (ర.అ) గారు ప్రవచించారు : ఒక రాత్రిమహాప్రవక్త (స.అ.సం.) గారు ఇషా నమాజుకు చాల ఆలస్యముజేసిరి. ఆ పిదపవారు బయలు దేరి వెళ్లి నమాజు చేయించిరి. మరిఇప్పుడు ఇలా పలికిరి. "నాకు ఉమ్మత్ (అనుచరసంఘము)కు కష్టము కలుగునను భావన లేకున్నయెడల ఇషా నమాజుకు ఈ వేళనే నిర్ణయించెడివాడను." (ముస్లిం)

**మతసిద్ధాంతం 93 : ఒక వేళ ఏ ఇమాం అయినా ఎచ్చటనైనా నమాజు ఆలస్యముగా చేయించుటకు అలవడియున్న పక్షమున ప్రారంభపు వేళలో ఒంటరిగానమాజు సలుపుకొనవలెను.**

**మతసిద్ధాంతం 94 : ఒకే ఫరజ్ నమాజును రెండు పర్యాయములు చదివితే మొదటిది ఫరజ్‌గను రెండవ సారి చదివినది నఫిల్‌గను, పరిగణించబడును.**

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ لِيْ رَسُوْلُ اللّٰهِ ﷺ : كَيْفَ أَنْتَ إِذَا كَانَتْ عَلَيْكَ أُمَرَآءُ يُمِيْتُوْنَ الصَّلَاةَ أَوْ يُؤَخِّرُوْنَ عَنْ وَقْتِهَا؟ قُلْتُ : فَمَا تَأْمُرُنِيْ قَالَ : صَلِّ الصَّلَاةَ لِوَقْتِهَا فَإِنْ أَدْرَكْتَهَا مَعَهُمْ فَصَلِّ فَإِنَّهَا نَافِلَةٌ . رَوَاهُ مُسْلِمٌ .

హ్జరత్ అబూజర్ (రజి)గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.)గారు నన్ను అడిగారు. "ఓ అబూజర్! మీ అధికారులు నమాజును చాల ఆలస్యముగా చేయించితే లేక దాని వాస్తవ సమయము దాటిపోయిన తర్వాత చేయించితే అప్పుడు మీరు ఏమి చేసెదరు? "నేనిలా విన్నవించితిని "ప్రభూ ! మీరే సెలవివ్వండి." దైవప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు. "నీవు తన నమాజు ప్రారంభ వేళలోనే చదువుకొనుము. ఒకవేళ జమాత్ దొరికితే జమాఅత్‌తో కూడా చదువుకొనుము. కాని జమాఅత్‌తో చదివిన నమాజు నఫిల్ అగును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 95 :** సూర్యోదయము మరియు సూర్యాస్తమయము వేళల్లో ఎటువంటి నమాజు అయినా ఆచరించకూడదు. మరియు శవమును కూడ పూడ్చి పెట్టకూడదు.

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ ثَلَاثُ سَاعَاتٍ نَهَانَا رَسُولُ اللهِ ﷺ أَنْ نُصَلِّيَ فِيهِنَّ وَأَنْ نَقْبُرَ فِيهِنَّ مَوْتَانَا حِيْنَ تَطْلُعُ الشَّمْسُ بَازِغَةً حَتَّى تَرْتَفِعَ وَحِيْنَ يَقُوْمُ قَائِمُ الظَّهِيْرَةِ وَحِيْنَ تَضَيَّفُ لِلْغُرُوْبِ حَتَّى تَغْرُبَ. رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ -

హ్జరత్ ఉఖ్బా బిన్ ఆమిర్ (రజి) గారు ఇలా పలికారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు మాకు మూడు వేళలలో నమాజు చేయుటను, శవమును పూడ్చుటను నిషేధించిరి. ఒకటి సూర్యుడు ఉదయించుచున్నప్పుడు; అది బాగుగా ఎత్తుకురానంత వరకు, రెండవది సరిగా మిట్టమధ్యాహ్నము వేళ మరియు మూడవది సూర్యుడు అస్తమించుచున్నప్పుడు; కడకు అది పూర్తిగా అస్తమించునంతవరకు (ఈ మూడు వేళల్లో నమాజుకాని లేక శవమును పూడ్చుటకాని చేయకూడదు) (అహ్మద్, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయీ మరియు ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 96 :** ఫజరు నమాజు లోని మొదటి రెండు రకాతుల సున్నత్ నమాజు ఫరజ్ నమాజుకు ముందు ఆచరించడానికి వీలుపడకపోతే ఫరజ్ నమాజు ముగిసిన వెంటనే లేక సూర్యోదయము అయిన పిదపనో ఆచరించవలెను.

عَنْ قَيْسِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُ قَالَ رَأَى النَّبِيُّ ﷺ رَجُلًا يُصَلِّيْ بَعْدَ صَلَاةِ الصُّبْحِ رَكْعَتَيْنِ فَقَالَ رَسُوْلُ اللهِ ﷺ : صَلَاةُ الصُّبْحِ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ.

فَقَالَ الرَّجُلُ: إِنِّيْ لَمْ أَكُنْ صَلَّيْتُ الرَّكْعَتَيْنِ اللَّتَيْنِ قَبْلَهُمَا فَصَلَّيْتُهُمَا اْلآنَ فَسَكَتَ رَسُوْلُ اللّٰهِ ﷺ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ

హజ్రత్ ఖైస్ బిన్అమర్ (రజి) గారు ఇలా తెలిపారు. : దైవ అంతిమ ప్రవక్త (స.అ.సం) గారు ఒక వ్యక్తిని ప్రాతఃకాలపు నమాజు తరువాత రెండు రకాతులు ఆచరించు చుండగా చూచి ఇలా ఆదేశించిరి. "ప్రాతఃకాలపు ప్రార్థన రెండేసి రకాతులు ఉన్నవి (రెండు రకాతుల సున్నత్ మఱియు రెండు రకాతుల ఫరజ్)" ఆ వ్యక్తి జవాబుగా ఇలా విన్నవించాడు "నేను ఫరజ్ నమాజుకు ముందు ఆచరించవలసిన రెండు రకాతులు సున్నత్ ఆచరించలేదు కావున అవి ఇప్పుడు చదివితిని." అది విని మహాప్రవక్త (స.అ.సం.) గారు ఊరుకుండిరి. (అబూదావూద్, తిర్మిజీ)

వివరణ : ప్రవక్త (స.అ.సం.) గారు తమ శిష్యులలోని ఏశిష్యుని ఏ కార్యమునైనా చూచి ఊరకుండిపోతే దానిని ముహద్దిసీన్ (హదీసువిద్వాంసులు)"సున్నతె తఖ్రీరీ" అంటారు.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: مَنْ لَمْ يُصَلِّ رَكْعَتَيِ الْفَجْرِ فَلْيُصَلِّهِمَا بَعْدَ مَا تَطْلُعُ الشَّمْسُ. رَوَاهُ التِّرْمِذِيُّ

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెలిపారు. : దైవప్రవక్త (స.అ.సం.) ఇలా ఉపదేశించారు. "ఏ వ్యక్తి ఫజరు నమాజులోని సున్నత్ నమాజు ఆచరించలేదో అతడు సూర్యోదయము పిదప ఆచరించవలెను." (తిర్మిజీ)

మతసిద్ధాంతం 97 : కాబా మస్జిదులో రేయింబవళ్లలోని ఏ సమయములోనైనా తవాఫ్ (ప్రదక్షణ చేయుట) మఱియు నమాజు ఆచరించుట ధర్మవిరుద్ధము కాదు.

عَنْ جُبَيْرِ بْنِ مُطْعِمٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: يَا بَنِيْ عَبْدِ مَنَافٍ لَا تَمْنَعُوْا أَحَدًا طَافَ بِهٰذَا الْبَيْتِ وَصَلّٰى أَيَّةَ سَاعَةٍ شَاءَ مِنْ لَيْلٍ أَوْ نَهَارٍ. رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَأَبُوْدَاوُدَ

హజ్రత్జుబైర్ బిన్ ముత్ఇం (రజి) గారి ఉల్లేఖన ఇలా ఉంది దైవప్రవక్త (స.అ.సం) గారు బనూఅబ్దెమునాఫ్కు ఇలా ఆదేశించారు "ఎవరినైనా సరే కాబా గృహము ప్రదక్షిణము చేయుట

మఱియు నమాజు చదువుట నుండి నివారించకుము. అది పగలు లేక రాత్రిలోని ఏ సమయముయైనా నరే." (అబూదావూద్, నసాయీ, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 98 :** జుమా (శుక్రవారము) దినమున సూర్యుడు వాలక ముందు, నడినెత్తినున్నప్పుడు, సూర్యుడు వాలిన తరువాత అన్ని వేళలలో నమాజు ఆచరించవచ్చును.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ سَيْدَانَ السَّلَمِيِّ قَالَ شَهِدْتُ الْجُمُعَةَ مَعَ أَبِي بَكْرٍ فَكَانَتْ خُطْبَتُهُ وَصَلَاتُهُ قَبْلَ نِصْفِ النَّهَارِ ثُمَّ شَهِدْتُهَا مَعَ عُمَرَ فَكَانَتْ صَلَاتُهُ وَخُطْبَتُهُ إِلَى أَنْ أَقُولَ إِنْتَصَفَ النَّهَارُ ثُمَّ شَهِدْتُهَا مَعَ عُثْمَانَ فَكَانَتْ صَلَاتُهُ وَخُطْبَتُهُ إِلَى أَنْ أَقُولَ زَالَ النَّهَارُ فَمَا رَأَيْتُ أَحَداً عَابَ ذٰلِكَ وَلَا أَنْكَرَهُ. رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ సైదాన్ సలమి (రజి) గారు ఇలా తెలిపారు : నేను హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి ప్రసంగమునకు హాజరైతిని. వారి ప్రసంగము మఱియు నమాజు మిట్ట మధ్యాహ్నమునకు పూర్వము జరిగేది. ఆ పిదప హజ్రత్ ఉమర్ (రజి) గారి ప్రసంగమునకు హాజరైతిని వారి ప్రసంగము మఱియు నమాజు మిట్ట మధ్యాహ్నము వేళ జరిగేది. ఆ పిదప నేను హజ్రత్ ఉస్మాన్ (రజి) గారి ప్రసంగమునకు హాజరైతిని. వారి ప్రసంగము మఱియు నమాజు జవాల్ వేళ (సూర్యుడు వాలిన తరువాత) జరిగేది నేను ఏ సహాబీ (ప్రవక్త (స.అ.సం) గారి శిష్యుడు) ని కూడా ఈ మహనీయుల పనిపై ఆక్షేపణ తెలుపునట్లు చూడలేదు (దారఖుత్నీ)

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّي الْجُمُعَةَ ثُمَّ نَذْهَبُ إِلَى جِمَالِنَا فَنُرِيحُهَا حِيْنَ تَزُوْلُ الشَّمْسُ يَعْنِي النَّوَاضِحَ. رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَالنَّسَائِيُّ

హజ్రత్ జాబిర్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.స) గారు మాకు జుమా నమాజు చేయించేడివారు. పిదప మేము ఒంటెల వద్దకు వెళ్లెడివారము మఱి వానిని విశ్రాంతి కొఱకు వదిలిపెట్టేవారము. అప్పుడు సూర్యుడు వాలే సమయము అయ్యేది. (ఇచ్చట తెలుపబడిన ఒంటెలు బావులనుండి నీరులాగు ఒంటెలు) (అహ్మద్, ముస్లిం, నసాయీ)

**మతసిద్ధాంతం 99 :** అసరు నమాజు మఱియు ఫజరు నమాజు తరువాత నఫిల్ నమాజులు చేయుట నిషిద్ధము. కాని ఖజా నమాజు (సమయమునకు చేయులేక నిలిచిపోయిన నమాజు) చేయుట చట్టబద్ధము.

హదీసు - సున్నత్ మఱియు నఫిల్ నమాజుల అధ్యాయములో సిద్ధాంతము 306 మఱియు 307 క్రింద చూచుకొనుడు.

**మతసిద్ధాంతము 100 :** మతిమరుపు లేక నిద్ర వలన నమాజులో ఆలస్యము, ఆక్షేపణీయం కాదు కానీ, గుర్తు వచ్చిన పిదప లేక నిద్ర నుండి లేచిన వెంటనే చేసుకొనవలెను.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ: مَنْ نَسِيَ صَلَاةً أَوْ نَامَ عَنْهَا فَكَفَّارَتُهَا أَنْ يُصَلِّيَهَا إِذَا ذَكَرَهَا. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్ గారు ఇలా అన్నారు. రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఏ వ్యక్తియైనా నమాజు వేళలో నిదురపోయి వున్న ఎడల గుర్తుకు రాగానే లేక నిదుర మెలకువ రాగానే నమాజు చేసుకొనుటయే దీని ప్రత్యామ్నాయము." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 101 :** ఖజా నమాజు (తప్పిపోయిన నమాజు) జమాఅత్ రూపంలో సలుపుకొనుట చట్టపరమైన విషయము.

**మతసిద్ధాంతం 102 :** ఖజా నమాజులు వీలు దొఱికిన వెంటనే వరుసక్రమముగా చేసుకొనవలెను.

عَنْ جَابِرِ بْنِ عَبْدِاللهِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ جَاءَ يَوْمَ الْخَنْدَقِ بَعْدَمَا غَرَبَتِ الشَّمْسُ فَجَعَلَ يَسُبُّ كُفَّارَ قُرَيْشٍ قَالَ يَا رَسُوْلَ اللهِ ﷺ مَا كِدْتُ أُصَلِّي الْعَصْرَ حَتّٰى كَادَتِ الشَّمْسُ تَغْرُبُ. قَالَ النَّبِيُّ ﷺ: وَاللهِ مَا صَلَّيْتُهَا فَقُمْنَا إِلٰى بُطْحَانَ فَتَوَضَّأَ لِلصَّلَاةِ وَتَوَضَّأْنَا لَهَا فَصَلَّى الْعَصْرَ بَعْدَ مَا غَرَبَتِ الشَّمْسُ ثُمَّ صَلّٰى بَعْدَهَا الْمَغْرِبَ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇలా ఉల్లేఖించారు. కందక యుద్ధము నాడు హజ్రత్ ఉమర్ (రజి) గారు సూర్యాస్తమయము తరువాత ఖురైషులను తిట్టుచూ వచ్చి దైవప్రవక్త (స.అ.సం.) గారికి ఇలా విన్నవించిరి. "ఓరసూలుల్లాః (స.అ.సం.) నేను సూర్యుడు అస్తమించు వరకు కూడ అసరు నమాజు చేయలేదు." మహా ప్రవక్త (స.అ.సం.) గారు అన్నారు, "అల్లాహ్ సాక్షి! నేను కూడ అసరు నమాజు చేయలేదు" పిదప మేమందరము బుత్హాన్ అను ప్రదేశమునకు చేరితిమి ప్రవక్త (స.అ.సం.) గారును మేమందరమును వుజూ చేసితిమి. మఱియు సూర్యాస్తమయము పిదప మొదట

అసరు నమాజు ఆచరించాము, తరువాత మగ్రిబ్ నమాజు ఆచరించాము. (బుఖారీ)

మతసిద్ధాంతం **103** : నిద్ర విపరీతముగ వచ్చుచున్నప్పుడు మొదట నిద్ర పూర్తి చేసుకొని ఆ పై నమాజు చేసికొనవలెను.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ : إِذَا نَعِسَ أَحَدُكُمْ فِي الصَّلَاةِ فَلْيَرْقُدْ حَتّٰى يَذْهَبَ عَنْهُ النَّوْمُ فَإِنَّ أَحَدَكُمْ إِذَا صَلّٰى وَهُوَ نَاعِسٌ لَعَلَّهُ يَذْهَبُ يَسْتَغْفِرُ فَيَسُبَّ نَفْسَهُ . رَوَاه مُسْلِمٌ .

హజ్రత్ ఆయిషా గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. నమాజులో ఎవరికైనా తూగు వచ్చుచుండిన మొదట నిద్ర పూర్తి చేసికొనవలెను ఎందుకనగా మీరు నమాజు చదువు స్థితిలో తూగుతూ ఉంటే దేవుని వద్ద క్షమాపణ వేడుటకు బదులుగా మీకు మీరే తిట్టుకొను అవకాశమున్నది." (ముస్లిం)

మతసిద్ధాంతం **104** : హాయిజా (నెలసరిమామూలు వచ్చు స్త్రీ) పై హైజ్ దినముల నమాజులు ఖజాకావు (వానిని తప్పిపోయినట్లుగా భావించి ఆచరించవలసిన అవసరము లేదు.)

عَنْ مُعَاذَةَ أَنَّ امْرَأَةً قَالَتْ لِعَائِشَةَ أَتَجْزِيْ إِحْدَانَا صَلٰوتَهَا إِذَا طَهُرَتْ فَقَالَتْ أَحَرُوْرِيَّةٌ أَنْتِ كُنَّا نَحِيْضُ مَعَ النَّبِيِّ ﷺ فَلَا يَأْمُرُنَا بِهٖ أَوْ قَالَتْ فَلَا نَفْعَلُهُ . رَوَاهُ الْبُخَارِيُّ .

హజ్రత్ మాజా (రజియల్లాహు అన్హా) గారు ఇలా తెలిపారు. ఒక స్త్రీ ఆయిషా (రజి-అన్హా) గారిని ఇలా ప్రశ్నించింది. "స్త్రీ హైజ్ నుండి పరిశుభ్రమైతే నమాజుల ఖజా పూర్తి చేయవలసి ఉందా?" బీబీ ఆయిషా (రజి) గారు అన్నారు. "ఏమి నీవు మతభ్రష్టురాలివా? మేము రసూలుల్లాహ్ (స.అ.సం.) గారివద్ద ఉండెడివారము.

మాకు హైజ్ వచ్చేది. కానీ మాకు తప్పిపోయిన నమాజుల ఖజా పూర్తిచేయుమని ఆదేశమివ్వబడేది కాదు." లేక బీబీ ఆయిషా (రజి-అనహా) గారు ఇలా అన్నారు. "మేము ఖజా నమాజు చేసేవారము కాము." (బుఖారీ)

**మతసిద్ధాంతం 105 : ఇషా నమాజుకు ముందు నిద్రించుట మరియు ఇషా నమాజు తరువాత మాట్లాడుట ఇష్టము లేనివి.**

عَنْ أَبِي بَرْزَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ كَانَ يَكْرَهُ النَّوْمَ قَبْلَهَا وَالْحَدِيْثَ بَعْدَهَا. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అబూబర్ జా (రజి-అన్హు) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం) గారు ఇషా నమాజుకు ముందు నిద్రపోవుట మరియు ఇషా నమాజు తరువాత మాట్లాడుటకు ఇష్టపడేవారుకారు (బుఖారీ)

**మతసిద్ధాంతము 106 : ఖజాఉమ్రీ (అనగా గత జీవితములో తప్పిపోయిన నమాజులు పూర్తి చేయుట) ప్రవక్త (స.అ.సం.)గారి సున్నత్ మరియు వారి సహాబాల (శిష్యబృందము) ఆ దేశాల్లో ఆధారం.**

# اَلْآذَانُ وَالْإِقَامَةُ

## 10. అజాన్ మరియు ఇఖామత్ నియమాలు

**మతసిద్ధాంతం 107 :** అజాన్‌కు ముందు దరూద్ చదువుట సున్నత్‌కు విరుద్ధం.

**మతసిద్ధాంతం 108 :** అజానులోని పదములను రెండేసి సార్లు పలుకుటతో పాటు రెండేసి సార్లు ఇఖామత్ చెప్పుట కూడమస్నూన్

**మతసిద్ధాంతం 109 :** అజాన్ పదములు ఒక సారియే పలికి దానితో పాటు ఒకసారి ఇఖామత్ పదములు పలుకుట కూడ మస్నూన్

**మతసిద్ధాంతం 110 :** గైర్ తర్‌జీ (ఒకసారి అజాన్ పదములు ఉచ్చరించి దానితోపాటు ఇఖామత్ పదములు రెండేసి సార్లు వల్లించుట గైర్ మస్నూన్ (ప్రవక్త (స.అ.సం.) గారి ఆచరణకు విరుద్ధము)

عَنْ أَبِيْ مَحْذُوْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ أَلْقٰى عَلَيَّ رَسُوْلُ اللّٰهِ ﷺ اَلتَّاْذِيْنَ هُوَ بِنَفْسِهٖ فَقَالَ قُلْ : اَللّٰهُ أَكْبَرُ اَللّٰهُ أَكْبَرُ اَللّٰهُ أَكْبَرُ اَللّٰهُ أَكْبَرُ أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ أَشْهَدُ أَنَّ مُحَمَّداً رَّسُوْلُ اللّٰهِ ثُمَّ تَعُوْدُ فَتَقُوْلُ أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ أَشْهَدُ أَنَّ مُحَمَّداً رَّسُوْلُ اللّٰهِ أَشْهَدُ أَنَّ مُحَمَّداً رَّسُوْلُ اللّٰهِ حَيَّ عَلَى الصَّلَاةِ حَيَّ عَلَى الصَّلَاةِ حَيَّ عَلَى الْفَلَاحِ حَيَّ عَلَى الْفَلَاحِ اَللّٰهُ أَكْبَرُ اَللّٰهُ أَكْبَرُ لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ . . رَوَاهُ مُسْلِمٌ .

హ[జత్ అబూ మహ్‌జూరా (రజి) గారు ఇలా పలికారు : స్వయముగా దైవ ప్రవక్త (స.అ.సం.) గారే నాకు అజాన్ నేర్పిరి. వారు ఇలా ఆదేశించారు." ఓ అబూ మహ్‌జూరా - అల్లాహు అక్బర్ 4 పర్యాయములు చెప్పుము. అష్హదు అల్లాఇలాహఇల్లల్లాహ్ రెండు పర్యాయములు అష్హదు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్ రెండు సార్లు చెప్పుము. మరల అలాగే అష్హదు అల్లా ఇలాహఇల్లల్లాహ్ రెండు సార్లు అష్హదు అన్నముహమ్మ దర్‌రసూలుల్లాహ్ రెండుసార్లు పలుకుము.

హయ్యఅలస్సలాహ్ -రెండుసార్లు హయ్యఅలల్ ఫలాహ్ - రెండుసార్లు, అల్లాహు అక్బర్ -రెండుసార్లు మరియు లాఇలాహఇల్లల్లాహ్ - ఒకసారి పలుకుము (ముస్లిం)

వివరణ : పై పదములు తర్‌జీ (రెండేసి సార్లు పలుకు అజాన్‌వి) అవి - 19 వాక్యములు అగును. గైర్ తర్‌జీ అజాన్ (ఒకసారి పలుకు అజాన్)లో అష్హదు అల్లాఇలాహఇల్లల్లాహ్ మఱియు అష్హదు అన్నముహమ్మదర్ రసూలుల్లాహ్ రెండవసారి తిరిగి చెప్పబడవు. కావున గైర్ తర్‌జీ అజాన్‌లో 15 వాక్యములున్నవి.

عَنْ أَبِيْ مَحْذُوْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ عَلَّمَهُ الْأَذَانَ تِسْعَ عَشْرَةَ كَلِمَةً وَالْإِقَامَةَ سَبْعَ عَشْرَةَ كَلِمَةً . رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهُ .

హ|జత్‌అబూమహజూరా గారిలా తెలిపారు వారికి దైవప్రవక్త (స.అ.సం) గారు అజాను నేర్పారు. దానిలో 19 వాక్యములుండినవి. మఱియు ఇఖామత్‌లో 17 వాక్యములుండినవి. (అహ్మద్, తిర్మిజీ, అబూదావూద్ నసాయీ, దారమీ మఱియు ఇబ్నేమాజా)

వివరణ : తర్జీ అజాన్‌తో కూడా దైవప్రవక్త (స.అ.సం.) గారు, తర్‌జీ ఇఖామత్ నేర్పిరి. అందులో 17 వాక్యములుండినవి. అవి ఇలా ఉన్నవి.

| | |
|---|---|
| అల్లాహు అక్బర్ | 4 సార్లు |
| అష్హదు అల్లాఇలాహఇల్లల్లాహ్ | 2 సార్లు |
| అష్హదు అన్నముహమ్మదర్ రసూలుల్లాహ్ | 2 సార్లు |
| హయ్యఅలస్సలాహ్ | 2 సార్లు |
| హయ్య అలల్ ఫలాహ్ | 2 సార్లు |
| ఖద్‌ఖామ తిస్సలాహ్ | 2 సార్లు |
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| లా ఇలాహ ఇల్లల్లాహ్ | 1 సారి. |

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ : كَانَ الْأَذَانُ عَلٰى عَهْدِ رَسُوْلِ اللّٰهِ ﷺ مَرَّتَيْنِ مَرَّتَيْنِ وَالْإِقَامَةُ مَرَّةً مَرَّةً غَيْرَ أَنَّهُ كَانَ يَقُوْلُ قَدْ قَامَتِ الصَّلَاةُ قَدْ قَامَتِ

الصَّلَاةُ . رَوَاهُ أَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవ ప్రవక్త (స.అ.సం.) గారి పవిత్ర జీవితకాలములో అజాన్ పదములు రెండేసి సార్లు పలుకబడేవి - కాని ఇఖామత్ పదములు ఖద్ ఖామతిస్సలాత్ - తప్ప మిగతావి ఒక సారియే పలుకబడేవి. (అబూదావూద్, నసాయి, దారమి)

వివరణ : ఒకసారి ఇఖామత్ పలుకులు పదకుండు ఉన్నవి. అవి ఈ క్రింద తెలుపబడు చున్నవి.

| | |
|---|---|
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| అష్హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్ | 1 సారి |
| అష్హదు అన్నముహమ్మదర్ రసూలుల్లాహ్ | 1 సారి |
| హయ్యఅలస్సలాహ్ | 1 సారి |
| హయ్యఅలల్ ఫలాహ్ | 1 సారి |
| ఖద్ ఖామతిస్సలాహ్ | 2 సార్లు |
| అల్లాహు అక్బర్ | 2 సార్లు |
| లాఇలాహ ఇల్లల్లాహ్ | 1 సారి |

మతసిద్ధాంతం **111** : అజాన్ విని జవాబు పలుకుట తప్పని సరి.

మతసిద్ధాంతం **112** : అజాన్‌కు జవాబుపలుకు మస్నూన్ విధానము ఇలా ఉంది.

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا سَمِعْتُمُ النِّدَآءَ فَقُوْلُوْا مِثْلَ مَا يَقُوْلُ الْمُؤَذِّنُ . مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూసయీద్ (రజి) ఇలా పలికారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీరు అజాన్ విని నప్పుడు ముఅజ్జిన్ ఉచ్ఛరించు పలుకులనే మీరు కూడ ఉచ్ఛరించుడు." (బుఖారీ, ముస్లిం)

عَنْ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ فِي فَضْلِ الْقَوْلِ كَمَا يَقُوْلُ الْمُؤَذِّنُ كَلِمَةً كَلِمَةً سِوَى الْحَيْعَلَتَيْنِ فَيَقُوْلُ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللّٰهِ . رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ఉమర్ (రజి) గారితో అజాన్‌కు జవాబు పలుకుటలో నున్న ఘనతను గురించిన ఉల్లేఖన ఇలా ఉంది - ప్రతి వాక్యము నకు జవాబు ఆ వాక్యమే. హయ్యా అలస్సలాహ్ మరియు హయ్యాఅలల్ ఫలాహ్ - కు తప్ప. వాని జవాబులో - లాహౌలవలా ఖువ్వతఇల్లాబిల్లాహ్ - అని చెప్పవలెను. (ముస్లిం)

**మతసిద్ధాంతం 113 :** అజాన్ పలుకులకు జవాబు పలుకువానికి స్వర్గ ప్రవేశ సువార్త కలదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا مَعَ رَسُوْلِ اللّٰهِ ﷺ فَقَامَ بِلَالٌ يُنَادِي فَلَمَّا سَكَتَ قَالَ رَسُوْلُ اللّٰهِ مَنْ قَالَ مِثْلَ هٰذَا يَقِيْنًا دَخَلَ الْجَنَّةَ رَوَاهُ النَّسَائِيُّ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా తెలిపారు: మేము రసూలుల్లాహ్ (స.అ.సం) గారి సమక్షములో ఉంటిమి. హజ్రత్ బిలాల్ (రజి) గారు అజాన్ (పిలుపు) ఇచ్చిరి. రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "ఏ వ్యక్తియైె సంపూర్ణవిశ్వాసముతో అజాన్ పలుకులకు జవాబునిచ్చునో అతడు స్వర్గములో ప్రవేశించును. (నసాయి)

**మతసిద్ధాంతం 114 :** ఫజరు అజానులో "అస్సలాతుఖైరుంమినన్‌నౌం" అనుపదములు హెచ్చించుట ముస్నూన్

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: مِنَ السُّنَّةِ إِذَا قَالَ الْمُؤَذِّنُ فِي الْفَجْرِ حَيَّ عَلَى الْفَلَاحِ قَالَ «اَلصَّلَاةُ خَيْرٌ مِّنَ النَّوْمِ» رَوَاهُ ابْنُ خُزَيْمَةَ.

హజ్రత్ అనస్ (రజి) గారు ఇలా అంటున్నారు- ఫజరు అజానులో ముఅజ్జిను (అజాన్ ఇచ్చువ్యక్తి)హయ్యాఅలల్ ఫలాహ్ - తరువాత అస్సలాతు ఖైరున్ మినన్‌నౌమ్ చెప్పుట సున్నత్ (ప్రవక్త (స.అ.సం.) గారి ఆచారము) (ఇబ్నెఖుజైమా)

**మతసిద్ధాంతం 115 :** అజాన్ తరువాత ఈ క్రింది దుఆలు (ప్రార్థన) వేడుట ముస్నూన్

عَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَنْ قَالَ حِيْنَ يَسْمَعُ الْمُؤَذِّنَ أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُوْلُهُ رَضِيْتُ بِاللّٰهِ رَبًّا وَبِمُحَمَّدٍ رَّسُوْلًا وَبِالْإِسْلَامِ دِيْنًا غُفِرَلَهُ ذَنْبُهُ رَوَاهُ مُسْلِمٌ

సఅద్ బిన్ అబీవఖ్ఖాస్ (రజి) గారు ఇలా తెలిపారు : రసూలుల్లాహ్ (స.అ.నం.) గారు ఇలా ఆదేశించారు "అజాను విని ఎవరు ఈ వాక్యములు పఠించునో అతని పాపములు క్షమించ బడును. దుఆపదములు ఇలా నున్నవి :

అష్హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వహదహూలాషరీకలహూ వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూరజీతుబిల్లాహిరబ్బన్ వబి ముహమ్మదిన్ రసూలన్ వబిల్ ఇస్లామిదీనా

తర్జుమా : అల్లాహ్ తప్ప వేరు దైవము లేదనియు ఆయన ఒక్కడేననియు, ఆయనకు సాటి ఎవడును లేడనియు నేను సాక్ష్యమిచ్చుచున్నాను. అలాగే హ్రజత్ ముహమ్మద్ (స.అ.నం.) గారు అల్లాహ్ దాసుడును, సందేశహరుడును అనియు సాక్ష్యమిచ్చుచున్నాను. అల్లాహ్‌ను నా ప్రభువుగను మఱియు హ్రజత్ ముహమ్మద్ (స.అ.నం.) గారిని దైవ సందేశహరులుగను మఱియు ఇస్లాంను నా ధర్మముగను సంతోషముగా అంగీకరించుచున్నాను. (ముస్లిం)

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَنْ قَالَ حِيْنَ يَسْمَعُ النِّدَآءَ اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّآمَّةِ وَالصَّلَاةِ الْقَآئِمَةِ آتِ مُحَمَّدَ ٱلْوَسِيْلَةَ وَالْفَضِيْلَةَ وَابْعَثْهُ مَقَاماً مَّحْمُوْدَاً ٱلَّذِيْ وَعَدْتَّهٗ حَلَّتْ لَهٗ شَفَاعَتِيْ يَوْمَ الْقِيَامَةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హ్రజత్ జాబిర్ (రజి) గారు ఇలా పలికారు : దైవప్రవక్త (స.అ.నం.) గారు ఇలా ఆదేశించారు. "ఏ వ్యక్తియైతే అజాన్ విని ఈ క్రిందిపదములు ఉచ్ఛరించునో అతని కొఱకు ప్రళయదినమున నా సిఫారసు తప్పక లభించును. ఆపదములు ఇలా ఉన్నవి. అల్లాహుమ్మరబ్బహాజిహిద్‌దావతిత్ తామ్మతి వస్సలాలిత్ ఖాయిమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్అస్‌హుమఖామం మహ్మూద నిల్లజీవద్‌తహూ"

తర్జుమా : ఓ అల్లాహ్ ఈ సంపూర్ణ పిలుపునకు స్థిరముగా స్థాపించబడు నమాజునకును ప్రభువా! హ్రజత్ ముహమ్మద్ (స.అ.నం.) గారికి వసీలా ఆశ్రయము మఱియు మహిమ కలిగిన ఔన్నత్యమును ప్రసాదించుము మఱియు వారికి మఖామెమహమూద్ ప్రసాదించుము నీవు వారికి చేసిన వాగ్దానమును పూర్తి చేయుము (బుఖారీ)

వివరణ : వసిలా అనునది స్వర్గములో చాల ఉన్నతమైన స్థానము మఱియు మఖామెమహమూద్ సిఫారసు చేయుస్థానము.

**మతసిద్ధాంతం 116 : అజాను నిలిపి నిలిపి చెప్పుట మఱియు ఇఖామత్ త్వరత్వరగా చెప్పుట మస్నూన్.**

**మతసిద్ధాంతం 117 : అజాను మఱియు ఇఖామత్‌కు మధ్య ఒక వ్యక్తి తన భోజనమును ముగించుకొనునంత సమయము ఉండవలెను. (దాదాపు 15 నిమిషములు.)**

**عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ لِبِلَالٍ إِذَا أَذَّنْتَ فَتَرَسَّلْ وَإِذَا أَقَمْتَ فَاحْدُرْ وَاجْعَلْ بَيْنَ أَذَانِكَ وَإِقَامَتِكَ قَدْرَ مَا يَفْرُغُ الْآكِلُ مِنْ أَكْلِهٖ وَالشَّارِبُ مِنْ شُرْبِهٖ وَالْمُعْتَصِرُ إِذَا دَخَلَ لِقَضَاءِ حَاجَتِهٖ وَلَا تَقُوْمُوْا حَتّٰى تَرَوْنِيْ . . رَوَاهُ التِّرْمِذِيُّ.**

హ[జత్ జాబిర్ (రజి) గారి ఉల్లేఖన దైవ[పవక్త (స.అ.సం.) గారు హ[జత్ బిలాల్ (రజి) గారికి ఇలా ఆదేశించారు. "అజాను ఆపిఆపి మఱియు ఇఖామత్ త్వరత్వరగను చెప్పుము. అజాన మరియు ఇఖామత్ మధ్య అన్నపానీయములను భుజించు వ్యక్తి తన భోజనమును పూర్తి చేసుకొనునంత వ్యవధినుంచుము అలాగే కాలకృత్యములు తీర్చుకొను వ్యక్తి తన అవసరములు తీర్చుకొనుసమయము ఉండవలెను. మఱియు మీరు నన్ను (ఇంటినుండి బయలుదేరి మస్జిద్‌నకు (నమాజు కొఱకు పంక్తిలో) నిలువవలదు." (తిర్మిజీ)

**మతసిద్ధాంతం 118 : అజాన్ మఱియు ఇఖామత్ మధ్యలో చేయబడే దుఆ (ప్రార్థన) రద్దు చేయబడదు.**

**عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَا يُرَدُّ الدُّعَاءُ بَيْنَ الْأَذَانِ وَالْإِقَامَةِ . . رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ.**

హ[జత్ అనస్ (రజి) గారు ఇలా తెలిపారు : రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా [పవచించారు. "అజాన్ మఱియు ఇఖామత్ మధ్య చేయబడు [ప్రార్థన రద్దు చేయబడదు".(అబూదావూద్, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 119 : ఇఖామత్ పదములకు జవాబు పలుకుచూ ఖద్‌ఖామతిస్సలాహ్‌కు జవాబుగా "అఖామహల్లాహువ అదామహా" - అని పలుకుట - సహీహ్‌హదీసుతో నిరూపితం కాదు.**

**మతసిద్ధాంతం 120 :** ఫజరు అజానులో అస్సలాతు ఖైరుంమినన్నౌంకు జవాబుగా సదఖ్తవబరర్త అనిపలుకుట సహీహదీసుతో నిరూపితం కాదు.

**మతసిద్ధాంతం 121 :** సహరీ కొఱకు మఱియు తహజ్జుద్ నమాజు కొఱకు అజాను చెప్పుట సున్నత్

**మతసిద్ధాంతం 122 :** అంధుడు అజాన్ ఇవ్వగలడు. (ధర్మ విరుద్ధము కాదు.)

عَنْ عَائِشَةَ وَابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمْ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ : إِنَّ بِلَالًا يُؤَذِّنُ بِلَيْلٍ ، فَكُلُوا وَاشْرَبُوا حَتَّى يُؤَذِّنَ ابْنُ أُمِّ مَكْتُومٍ . . مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ ఆయిషా గారు మఱియు ఇబ్నెఉమర్ (రజియల్లాహు అన్హుమా) గార్ల ఉల్లేఖన దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు. బిలాల్ (రజి) రాత్రి నిద్రమేలుకోల్పడానికి అజాన్ ఇస్తారు. కావున ఇబ్నెఉమ్మె మక్తూం (రజి) గారి అజాన్ వఱకు తింటూ త్రాగుతూ ఉండండి (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 123 :** ప్రయాణములో ఇద్దరు వ్యక్తులు ఉన్నాసరే అజాన్ చెప్పి జమాఅత్ రూపంలో నమాజు సలుపుకొనవలెను.

عَنْ مَالِكِ بْنِ حَوَيْرِثٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : أَتَيْتُ النَّبِيَّ ﷺ أَنَا وَابْنُ عَمٍّ لِي فَقَالَ : إِذَا سَافَرْتُمَا فَأَذِّنَا وَأَقِيمَا وَلْيَؤُمَّكُمَا أَكْبَرُكُمَا . . رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ మాలిక్బిన్ హువైరిస్ (రజి) గారు ఇలా పలికారు : నేను మఱియు నాపిన తండ్రి కుమారుడు, ఇద్దరము కలిసి మహాప్రవక్త (స.అ.సం.) గారి సేవలో హాజరైతిమి. వారుమాకు ఇలా ఉపదేశించారు. "మీరిద్దరు ప్రయాణము చేస్తే (దారి మధ్యలో నమాజు వేళ అయినప్పుడు) అజాన్ మఱియు ఇఖామత్ చెప్పండి పిదప మీలో వయస్సునందు పెద్దవాడు ఇమాంగానిలచి నమాజు చేయించవలెను. (బుఖారీ)

**మతసిద్ధాంతం 124 :** అజాన్ఘనత తెలిసినచో ప్రజలు లాటరీ ఎత్తి అజాన్ చెప్పెదరు. హదీసు - "సఫ్నియమాలు" అధ్యాయములో సిద్ధాంతము 154 లో చూడుడు

**మతసిద్ధాంతం 125 :** అజాన్ మధ్యలో వ్రేళ్లను ముద్దాడి కండ్లకు అద్దుకొనుట సున్నత్ కు విరుద్ధం.

**మతసిద్ధాంతం 126 :** ఏదైన కష్టము కలిగినప్పుడు అజానులు ఇచ్చుట సున్నత్కు విరుద్ధం.

# مَسَائِلُ الْإِمَامَةِ

# 11. ఇమామత్ (నమాజుకు నాయకత్వము వహించుట) సిద్ధాంతములు

మతసిద్ధాంతం 127 : అందరి కంటె ఎక్కువ ఖురాన్ జ్ఞానము కలవాడును ఆ తరువాత అందరి కంటె ఎక్కువ దైవప్రవక్తగారి సున్నత్ (ఆచరణ) తెలిసినవాడును, దైవమార్గంలో హిజ్రత్ (వలసవెళ్లుట)లో ముందంజ వేసినవాడును, ఆ పిదప అందరి కంటె ఎక్కువ వయస్సు గలవాడును, ఇమామత్ చేయించుటకు ఎక్కువ అర్హత కలిగియుండును.

మతసిద్ధాంతం 128 : నియమిత ఇమామ్ అనుమతి లేకుండ అతిథి ఇమామత్ చేయకూడదు.

عَنْ أَبِي مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : يَؤُمُّ الْقَوْمَ أَقْرَؤُهُمْ لِكِتَابِ اللهِ فَإِنْ كَانُوا فِي الْقِرَاءَةِ سَوَآءً فَأَعْلَمُهُمْ بِالسُّنَّةِ فَإِنْ كَانُوا فِي السُّنَّةِ سَوَآءً فَأَقْدَمُهُمْ هِجْرَةً فَإِنْ كَانُوا فِي الْهِجْرَةِ سَوَآءً فَأَقْدَمُهُمْ سِنًّا وَلَا يَؤُمَّنَّ الرَّجُلُ الرَّجُلَ فِي سُلْطَانِهِ وَلَا يَقْعُدُ فِي بَيْتِهِ عَلَى تَكْرِمَتِهِ إِلَّا بِإِذْنِهِ . رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ .

హజరత్ అబూమస్ఊద్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు "ప్రజలకు ఇమామత్ యే వ్యక్తి చేయవలెనంటె అతనికి దైవగ్రంథమగు ఖురాన్ అందరికంటె బాగుగా చదువుటకు వచ్చివుండవలెను. ఒకవేళ ఖురాన్ పఠనంలో ప్రజలు అందరు సమానంగా ఉంటే ప్రవక్త (స.అ.సం.) గారి సున్నత్ (ఆచరణ) ఎక్కువగా తెలిసినవారు ఇమామత్ చేయించవలెను. ఒకవేళ అందులో కూడా అందరు సమానంగా ఉంటే మొదట హిజరత్ చేసినవాడు ఇమామత్ చేయవలెను, ఒకవేళ ప్రజలు అందులో కూడా సమానంగా ఉంటే వారిలో ఎక్కువ వయస్సుగలవాడు ఇమామత్ చేయవలెను."

ఇమామత్ కొరకు నియమించబడిన వ్యక్తికి బదులుగా ఏ ఇతర వ్యక్తి అయినను అనుమతి లేకుండా ఇమామత్ చేయకూడదు. అలాగే ఏ వ్యక్తి అయినను ఇతరుల యింటిలో ఆ యజమాని కొరకు ప్రత్యేకించబడిన స్థానంలో కూర్చొనకూడదు. (అహ్మద్, ముస్లిం)

**మతసిద్ధాంతం 129 : గ్రుడ్డివారు ఇమామత్ చేయటంలో యెటువంటి అసహ్యతాలేదు.**

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ اسْتَخْلَفَ ابْنَ أُمِّ مَكْتُومٍ عَلَى الْمَدِيْنَةِ مَرَّتَيْنِ - يُصَلِّيْ بِهِمْ وَهُوَ أَعْمٰى. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ.

హజరత్ అనస్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు రెండు పర్యాయములు హజరత్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్ (రజి) గారిని తమ ప్రతినిధిగా మదీనాపురము నందు నియమించిరి. వారు ప్రజలకు నమాజు గ్రుడ్డి అయినప్పటికీ చేయించేవారు. (అహ్మద్, అబూదావూద్)

**మతసిద్ధాంతం 130 : తకబీరే తహరీమా (నమాజు మొదలు పెట్టునప్పుడు చెప్పబడు అల్లాహుఅక్బర్) కు ముందు ఇమామ్ ప్రజలను సఫ్ (పంక్తి) సరి చేసుకొనవలెననియు, కలిసి కలిసి నిలబడవలెననియు ఆదేశించుట మస్నూన్.**

సఫ్ సిద్ధాంతముల అధ్యాయంలో 151 సిద్ధాంతము క్రింద హదీసు చూచుకొనుము.

**మతసిద్ధాంతం 131 : ప్రయాణికుడు స్థానిక వ్యక్తులకు ఇమామత్ చేయవచ్చును.**

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ مَا سَافَرَ رَسُوْلُ اللهِ ﷺ إِلَّا صَلّٰى رَكْعَتَيْنِ حَتّٰى يَرْجِعَ وَإِنَّهُ أَقَامَ بِمَكَّةَ زَمَنَ الْفَتْحِ ثَمَانَ عَشَرَةَ لَيْلَةً يُصَلِّيْ بِالنَّاسِ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ إِلَّا الْمَغْرِبَ، ثُمَّ يَقُوْلُ: يَا أَهْلَ مَكَّةَ قُوْمُوْا فَصَلُّوْا رَكْعَتَيْنِ آخِرَتَيْنِ فَإِنَّا قَوْمٌ سَفْرٌ. رَوَاهُ أَحْمَدُ

ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ప్రయాణంలో ఇంటికి తిరిగి వచ్చునంత వరకు ఎల్లప్పుడు ఖసరు నమాజు సలిపిరి. మక్కా విజయము సమయమున మహాప్రవక్త (స.అ.సం.) గారు మక్కాలో 18 దినములు విడిది చేసిరి. మరియు మగ్రిబ్ నమాజు తప్ప ఇతర నమాజులు రెండు, రెండు రకాతులు మాత్రమే ప్రజలకు చదివించుచుండిరి. (రెండు రకాతుల పిదప సలాము చెప్పిన తరువాత) ప్రజలకు ఇట్లు తెలుపు చుండిరి. ఓ మక్కాప్రజలారా! లేచి ఇతర నమాజులు పూర్తి చేసుకొనుడు. అప్పుడు మేము ప్రయాణీకులము. (అహ్మద్)

**మతసిద్ధాంతం 132 : 6,7 సంవత్సరముల పిల్లవాడు ఇతరుల కంటే ఎక్కువ ఖురాన్**

తెలిసినవాడైనచో అతడు ఇమామత్‌కు ఎక్కువ అర్హుడగును.

عَنْ عَمْرِو بْنِ سَلْمَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ أَبِيْ جِئْتُكُمْ مِنْ عِنْدِ النَّبِيِّ ﷺ حَقًّا فَقَالَ إِذَا حَضَرَتِ الصَّلَاةُ فَلْيُؤَذِّنْ أَحَدُكُمْ وَلْيَؤُمَّكُمْ أَكْثَرُكُمْ قُرْآنًا قَالَ فَنَظَرُوْا فَلَمْ يَكُنْ أَحَدٌ أَكْثَرَ مِنِّيْ قُرْآنًا فَقَدَّمُوْنِيْ وَأَنَا ابْنُ سِتٍّ أَوْ سَبْعِ سِنِيْنَ. رَوَاهُ الْبُخَارِيُّ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ ـ

హజరత్ అమర్ బిన్ సలమా (రజి) గారు ఇలా అంటున్నారు. నా తండ్రి గారు నాతో అన్నారు, "నేను మహాప్రవక్త (స.అ.సం.) గారి సేవలో హాజరై వాపస్ వచ్చుచుంటిని. ప్రవక్త (స.అ.సం.) గారు నాకు ఇలా ఉపదేశించిరి నమాజు వేళ అయినప్పుడు ఒక వ్యక్తి అజాను చెప్పవలెను. మరియు ఖురాను ఎక్కువగా తెలిసినవాడు ఇమామత్ చేయవలెను". కావున ప్రజలు చూచిరి వారిలో నాకంటే ఎక్కువ ఖురాను తెలిసినవాడు లేకుండెను. అప్పుడు వారు నన్ను ఇమాముగా నియమించిరి. అప్పుడు నా వయస్సు 6, లేక 7 సంవత్సరాలు ఉండెను. (బుఖారీ, అబూదావూద్ మరియు నసాయి)

**మతసిద్ధాంతం 133 : స్త్రీ స్త్రీలకు ఇమామత్ చేయవచ్చును.**

عَنْ أُمِّ وَرَقَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ أَمَرَهَا أَنْ تَؤُمَّ أَهْلَ دَارِهَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ ـ

హజరత్ ఉమ్మెవరఖా (రజియల్లాహు అన్హా) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త(స.అ.సం.) గారు వారికి తన ఇంటి స్త్రీలకు ఇమామత్ చేయుమని ఆదేశించిరి (అబూదావూద్) ఇబ్నే ఖుజైమా గారు ఈ హదీసును సహీహ్ అని పలికారు.

**మతసిద్ధాంతం 134 : స్త్రీ ఇమామత్ చేయునప్పుడు స్త్రీల పంక్తి మధ్యలో నిలబడవలెను.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّهَا تَؤُمُّ النِّسَاءَ وَتَقُوْمُ وَسْطَهُنَّ. رَوَاهُ حَاكِمٌ.

హజరత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారి ఉల్లేఖనం ఇలా ఉంది. వారు స్త్రీలకు ఇమామత్ చేసేవారు మరియు స్త్రీల పంక్తిమధ్య నిలబడేవారు. (హాకిమ్)

**మతసిద్ధాంతం 135 : ఇమామ్ సంక్షిప్త నమాజు చేయించవలెను.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ إِذَا صَلَّى أَحَدُكُمْ لِلنَّاسِ فَلْيُخَفِّفْ فَإِنَّ فِيهِمُ الضَّعِيفَ وَالسَّقِيمَ وَالْكَبِيرَ، فَإِذَا صَلَّى لِنَفْسِهِ فَلْيُطَوِّلْ مَا شَاءَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ

హజరత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖనం : మహాప్రవక్త (స.అ.సం.) గారుఇలా ఆదేశించారు. ఎవరైనా ఇమామ్‌గా నిలబడి ప్రజలకు నమాజు చేయిస్తే తేలికపాటు నమాజు చేయించవలెను. ఎందుకనగా నమాజు చేయువారిలో బలహీనులు, రోగులు మరియు వయోవృద్ధులు మొదలగు వారందరూ వుంటారు. ఒంటరిగా నమాజు చేయునప్పుడు ఎంత పెద్దదిగా యైనను చదవకొనవచ్చును. (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, ఇబ్‌నెమాజా)

**మతసిద్ధాంతం 136 :** ఇమాము సాధారణ ప్రసంగములకంటే జుమా ప్రసంగము చిన్నదిగను 5 వేళల సాధారణ నమాజులకంటే జుమా నమాజు పొడువుగా చదివించవలెను.

(హదీను జుమా నమాజు అధ్యాయములో సిద్ధాంతము 350 క్రింద చూడవచ్చును.)

**మత సిద్ధాంతము 137 :** ఇమాము మరియు ఆయన వెనుక నమాజు చేయు ముఖ్తదీల మధ్య గోడ లేక ఏ ఇతర అడ్డు ఉండి ముఖ్తదీలు ఇమాము చేయు కదలికలను చూడలేకపోయినా సరే ముఖ్తదీల నమాజు అయిపోవును. అందు ఏలాంటి సంకోచమూ వుండదు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ صَلَّى رَسُولُ اللهِ ﷺ فِي حُجْرَتِهِ وَالنَّاسُ يَأْتَمُّونَ بِهِ مِنْ وَرَاءِ الْحُجْرَةِ. رَوَاهُ أَبُودَاوُدَ

హజరత్ ఆయిషా (రజియల్లాహు అన్‌హా) గారు ఇలా ఉల్లేఖించారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు తాము ఏతికాఫ్ ఉన్న గదిలో నమాజు చేయించారు. మరియు ప్రజలు గదివెలుపల ప్రవక్తగారిని అనుసరించి నమాజు చేశాడు. (అబూదావూద్)

**మతసిద్ధాంతం 138 :** ఒక వ్యక్తి ఫరజు నమాజ్ చేసిన తర్వాత కూడా అదే వేళ ఫరజు నమాజు కొరకు ప్రజల యొక్క ఇమామ్‌గా నిలబడవచ్చు.

**మతసిద్ధాంతం 139 :** పైన తెలుపబడిన విధానములో ఇమామ్ మొదట చేసికొన్న నమాజు ఫరజుగాను రెండవసారి చేసిన నమాజు నఫీల్‌గాను పరిగణించబడును.

**మతసిద్ధాంతం 140 : ఇమామ్ మరియు ముఖ్తదీల నియ్యత్ (సంకల్పము)లు వేర్వేరు అగుటవలన నమాజులో ఏమియు తేడా రాదు.**

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ مُعَاذاً كَانَ يُصَلِّيْ مَعَ النَّبِيِّ ﷺ عِشَاءَ الآخِرَةِ ثُمَّ يَرْجِعُ إِلىٰ قَوْمِهِ فَيُصَلِّيْ بِهِمْ تِلْكَ الصَّلاَةَ. مُتَّفَقٌ عَلَيْهِ۔

హజరత్ జాబిర్ (రజి) గారి ఉల్లేఖనం : హజరత్ ముఆజ్ (రజి) గారు మహాప్రవక్త (స.అ.సం.) గారి వెనుక ఇషా నమాజు (ఫరజ్) చేసేవారు. తరువాత తమ జాతివారి వద్దకు వెళ్ళి వారికి ఇషా నమాజు (ఫరజ్) చేయించేవారు. (బుఖారీ మరియు ముస్లిం)

عَنْ مِحْجَنَ بْنِ الْأَذْرَعِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ أَتَيْتُ النَّبِيَّ ﷺ وَهُوَ فِي الْمَسْجِدِ فَحَضَرَتِ الصَّلاَةُ فَصَلّى...... وَلَمْ أُصَلِّ فَقَالَ لِيْ : أَلاَ صَلَّيْتَ؟ قُلْتُ يَا رَسُوْلَ اللّٰهِ إِنِّيْ قَدْ صَلَّيْتُ فِي الرَّحْلِ ثُمَّ أَتَيْتُكَ. قَالَ: فَإِذَا جِئْتَ فَصَلِّ مَعَهُمْ وَاجْعَلْهَا نَافِلَةً. رَوَاهُ أَحْمَدُ۔

హజరత్ మిహ్జన్ బిన్ అద్రఅ (రజి) గారు ఇలా తెలిపారు : నేను మహాప్రవక్త (స.అ.సం.) గారి సేవలో హాజరయితిని అప్పుడు వారు మసీదులో వుండిరి. నమాజుకు వేళకాగా ప్రవక్త (స.అ.సం.) గారు నమాజు చేయించిరి. నేను ప్రవక్త (స.అ.సం.) గారి వెనుక నమాజు చేయక ఊరక కూర్చుని యుంటిని. నమాజు ముగిసిన పిదప ప్రవక్త (స.అ.సం.) గారు నన్ను ఇలా ప్రశ్నించిరి. "నీవు నమాజు చేయలేదా?" నేను ఇలా విన్నవించితిని "నేను ఇంటిలో చదివితిని ఓ రసూలుల్లాహ్" అప్పుడు దైవప్రవక్త (స.అ.సం.) గారు నన్ను ఇలా ఆదేశించిరి. అలాంటి వేళలో జమాఅత్‌లో కూడా నమాజు చేసుకొనుము మరియు దానిని నఫిల్ చేసుకొనుము". (అహ్మద్)

**మతసిద్ధాంతం 141 : ఒకేవేళ ఫరజ్ నమాజును రెండు పర్యాయములు ఫరజ్ నియ్యత్ (సంకల్పము)తో చేయకూడదు.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : إِنِّيْ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ: «لاَ تُصَلُّوا صَلاَةً فِيْ يَوْمٍ مَرَّتَيْنِ». رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوٗدَ وَالنَّسَائِيُّ۔

హజరత్ ఇబ్నె ఉమర్ (రజి) గారి ఉల్లేఖన : నేను మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించు చుండగా విన్నాను. "ఒక దినమునందు ఒకవేళ ఫరజ్ నమాజును రెండు పర్యాయములు చేయకుడు" (అహ్మద్ అబూదావూద్, నసాయి)

**మతసిద్ధాంతం 142 : ఇద్దరు వ్యక్తులు నమాజు జమాఅత్‌తో ఆచరించునప్పుడు ఇద్దరు సమానంగా నిలబడవలెను.**

**మతసిద్ధాంతం 143 : స్త్రీ ఒంటరిగా ఒక పంక్తి కాగలదు.**

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ صَلَّى بِهِ وَبِأُمِّهِ أَوْ خَالَتِهِ قَالَ فَأَقَامَنِيْ عَنْ يَمِيْنِهِ وَأَقَامَ الْمَرْأَةَ خَلْفَنَا. رَوَاهُ مُسْلِمٌ

హజరత్ అనస్ (రజి) గారు ఉల్లేఖన ఇలా వుంది. మహాప్రవక్త (స.అ.సం.) గారు వారిని మరియు వారి తల్లి లేక పిన్నమ్మగారికిని తోడుగా తీసుకొని జమాఅత్‌తో నమాజ్ చేయించిరి. అప్పుడు వారు నన్ను (అనస్‌గారిని) తమ కుడివైపున నిలబెట్టుకొనిరి. మరియు స్త్రీని మా వెనుక నిలబెట్టిరి. (ముస్లిం)

**మతసిద్ధాంతం 144 : ఇమామత్ సంకల్పము చేయక స్వయముగా నమాజ్ చేసుకొనువాని వెనుక నిలబడి ఇఖ్‌తిదా చేయవచ్చును.**

**మతసిద్ధాంతం 145 : ఇద్దరి వ్యక్తుల జమాఅత్ నమాజ్‌లో ఇమాం యొక్క కుడివైపున ముఖ్‌తది నిలవవలెను. మూడవ వ్యక్తి వచ్చినప్పుడు ఇద్దరు ముఖ్‌తదీలు ఇమామ్ వెనుక వెళ్ళవలయును.**

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَامَ رَسُوْلُ اللهِ ﷺ لِيُصَلِّيْ فَجِئْتُ حَتّٰى قُمْتُ عَنْ يَّسَارِهِ فَأَخَذَ بِيَدِيْ فَأَدَارَنِيْ حَتّٰى أَقَامَنِيْ عَنْ يَمِيْنِهِ ثُمَّ جَاءَ جَبَّارُ بْنُ صَخْرٍ فَقَامَ عَنْ يَّسَارِ رَسُوْلِ اللهِ ﷺ فَأَخَذَ بِيَدَيْنَا جَمِيْعاً فَدَفَعَنَا حَتّٰى أَقَامَنَا خَلْفَهُ رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ జాబిర్ (రజి) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజ్ చేయుటకు నిలబడ్డారు. నేను (జాబీర్) వచ్చాను. ప్రవక్త (స.అ.సం.) గారి ఎడమ వైపున నిలబడ్డాను. ప్రవక్త (స.అ.సం.) గారు నా చేయి పట్టి వెనుక నుండి కుడివైపుకు లాగుకొని వారి కుడివైపున నిలబెట్టుకొనిరి. తర్వాత జబ్బార్ బిన్ సఖర్ (రజి) గారు వచ్చారు. వారు ప్రవక్తగారి ఎడమవైపున నిలబడ్డారు. అప్పుడు దైవప్రవక్తగారు (స.అ.సం.) మా ఇద్దరి చేతులను పట్టి వెనకకు నెట్టివేసిరి. మరి మేము ఇద్దరము వారి వెనక నిలబడితిమి. (ముస్లిం)

**మత సిద్ధాంతం 146 : ఏయి మామునయితే ముక్తదిలు యిష్టపడతారో అటువంటి యిమాము నమాజు చదివించితే ఆతని యిమామతు మక్ రూహ్ (అయిష్టమయినది)**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : ثَلَاثَةٌ لَا تُرْفَعُ لَهُمْ صَلَاتُهُمْ فَوْقَ رُؤُوْسِهِمْ شِبْرًا رَجُلٌ أَمَّ قَوْمًا وَهُمْ لَهُ كَارِهُوْنَ وَامْرَأَةٌ بَاتَتْ وَزَوْجُهَا عَلَيْهَا سَاخِطٌ وَأَخَوَانِ مُتَصَارِمَانِ . رَوَاهُ ابْنُ مَاجَةْ

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా తెలిపారు. అంతిమ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. ముగ్గురు వ్యక్తుల నమాజు వారి తలల నుండి జానెడు ఎత్తు వరకు కూడ పైకి వెళ్లదు. మొదటి వ్యక్తి ఎవడనగా అతడి ఇమామత్‌ను ప్రజలు ఇష్టపడరు. అయినను అతడు (బలవంతముగా) నమాజు చేయించుచుండును. రెండవది ఏలాంటి స్త్రీ అంటే ఆమె భర్త ఆమెతో సంతృష్టుడుగాలేడు. అయినను ఆమె (ఏలాంటి చింత లేకుండ) రాత్రి అంతయు హాయిగా నిద్రపోవుచుండును. పరస్పరం ఒకరితో ఒకరు సంతుష్టులు లేని ఇద్దరు సోదరులు (ఇబ్నెమాజా)

# اَلسُّتْرَةُ

# 12. సుత్రా నియమాలు

**మతసిద్ధాంతం 147 :** నమాజు చేయు వ్యక్తి (మైదానములో వున్నప్పుడు) అతని ముందు నుండి అటు ఇటు తిరుగు వ్యక్తుల లేక పశుపక్షాదుల కదలికల గందర గోళము వలన నమాజులో ఏలాంటి కలుగగుండుటకు పెట్టుకొను అడ్డు వస్తువును "సుత్రా" అందురు.

عَنْ سَبْرَةَ بْنِ مَعْبَدٍ الْجُهَنِيِّ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لِيَسْتَتِرْ أَحَدُكُمْ فِي الصَّلَاةِ وَلَوْ بِسَهْمٍ . أَخْرَجَهُ الْحَاكِمُ .

హజరత్ సబురా ఇబ్నె మఅబద్ జుహనీ (రజి) గారు ఇలా అన్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు, "ప్రతి వ్యక్తి నమాజు చేయునప్పుడు తన ముందు సుత్రా పెట్టుకొనవలెను. అది బాణమైన సరే." (హాకిం)

**మతసిద్ధాంతం 148 :** నమాజు చేయు వ్యక్తికి ముందు నుండి పోవువానికి శిక్ష

عَنْ أَبِيْ جُهَيْمٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَوْ يَعْلَمُ الْمَارُّ بَيْنَ يَدَيِ الْمُصَلِّيْ مَاذَا عَلَيْهِ لَكَانَ أَنْ يَقِفَ أَرْبَعِيْنَ خَيْراً لَهُ مِنْ أَنْ يَمُرَّ بَيْنَ يَدَيْهِ . قَالَ أَبُو النَّضْرِ لَا أَدْرِيْ قَالَ أَرْبَعِيْنَ يَوْماً أَوْ شَهْراً أَوْ سَنَةً . مُتَّفَقٌ عَلَيْهِ .

హజరత్ అబూజుహైమ్ (రజి) గారు ఇలా తెలిపారు : మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "నమాజు చేయు వ్యక్తికి ముందు నుండి వెళ్ళుట వలన కలుగు పాపమును తెలుసుకొంటే ఆ పోవు వ్యక్తి, అలా పోవుట కంటె 40 సంవత్సరాలు లేక నెలలు లేక దినములు వేచియుండుట మేలని భావించును.

అబూనజర్ గారు ఇలా అంటున్నారు : నా గురువుగారగు అబూజుహైమ్ గారు నాతో 40 సంవత్సరాలు లేక 40 దినములు, లేక 40 నెలలు అనిరో నాకు గుర్తులేదు. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 149 :** నమాజు చేయువాని ముందునుండి వెళ్ళు వ్యక్తిని నమాజులో ఉండియే చేతితో ఆపివేయవలెను.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ : إِذَا كَانَ أَحَدُكُمْ يُصَلِّيْ فَلَا يَدَعْ أَحَداً يَمُرَّ بَيْنَ يَدَيْهِ فَإِنْ أَبٰى فَلْيُقَاتِلْهُ فَإِنَّ مَعَهُ الْقَرِيْنَ . رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَابْنُ مَاجَهْ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : అంతిమ దైవ సందేశహరులు (స.అ.సం.) ఇలా ఆదేశించారు. "నమాజు చదువు వ్యక్తి తన ముందునుండి ఎవ్వరినీ పోనివ్వకూడదు. పోవు వ్యక్తి ఆగకపోతే అతనిని బలవంతముగా ఆపాలి. ఎందుకనగా అతనితో సైతాను వున్నాడు." (అహ్మద్, ముస్లిం, ఇబ్‌నెమాజా)

**మతసిద్ధాంతం 150 :** ఇమామ్ తన ముందు సుత్రా (అడ్డ) పెట్టుకొంటె, ముఖ్తదీలకు సుత్రా పెట్టుకొను అవసరం లేదు

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا خَرَجَ يَوْمَ الْعِيْدِ يَأْمُرُ بِالْحَرْبَةِ فَتُوْضَعُ بَيْنَ يَدَيْهِ فَيُصَلِّيْ إِلَيْهَا وَالنَّاسُ وَرَآءَهُ وَكَانَ يَفْعَلُ ذٰلِكَ فِي السَّفَرِ . مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజి) గారు ఇలా తెలిపారు మహాప్రవక్త (స.అ.సం.) గారు ఈద్ (పండుగ) నమాజు కొరకు ఇంటినుండి బయలుదేరునప్పుడు తమ బల్లెమును కూడా తీసుకొని రావలెనని ఆజ్ఞాపించెడివారు. అది వారి ఎదుట భూమిలో పాతిపెట్టబడేది. ప్రవక్త (స.అ.సం.) గారు దాని ఎదుట నిలచి నమాజు చేసేవారు. మరియు ప్రజలు ప్రవక్తగారి వెనుక నిలబడెడివారు. ప్రయాణములో కూడా వారు సుత్రా ఉపయోగించెడివారు. (బుఖారీ మరియు ముస్లిం)

# مَسَائِلُ الصَّفِّ

# 13. సఫ్ (నమాజు నందు పంక్తిలో నిలబడు) సిద్ధాంతములు

**మతసిద్ధాంతం 151 :** నమాజు ప్రారంభము నందు చెవులవఱకు రెండు చేతులు ఎత్తి చెప్పబడు అల్లాహు అక్బర్‌ను "తక్బీరెతహ్రీమా" అంటారు. అలా తక్బీరెతహ్రీమా చెప్పుటకు ముందు ఇమాం ప్రజలను పంక్తి సరిచేసుకొనవలెనని ఆదేశించుట తప్పని సరి.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يُقْبِلُ عَلَيْنَا بِوَجْهِهِ قَبْلَ أَنْ يُكَبِّرَ فَيَقُوْلُ: تَرَاصُّوا وَاعْتَدِلُوْا. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్ (రజి) గారు ఇలా తెలిపారు : అంతిమ దైవ సందేశహరులు (స.అ.సం.) గారు తక్బీరెతహ్రీమా చెప్పుటకు ముందు మావైపునకు ముఖము త్రిప్పినిలబడి ఇలా ఆదేశించెడివారు. "కలసి కలసి నిలబడండి." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 152 :** పంక్తి సరిగాలేకపోతే నమాజు అసంపూర్ణమగును.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: سَوُّوْا صُفُوْفَكُمْ فَإِنَّ تَسْوِيَةَ الصُّفُوْفِ مِنْ إِقَامَةِ الصَّلَاةِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్ (రజి) ఇలా అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీ పంక్తులను సరిచేసు కొనుడు ఎందుకనగా పంక్తులను సరిచేసికొనుట నమాజు సంపూర్ణమగుటకు ఒక భాగము" (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 153 :** ధర్మము బాగుగా తెలిసిన వారు మఱియు జ్ఞానవంతులైనవారు ఇమాం వెనుక, మొదటి పంక్తిలో నిలబడవలెను.

عَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : لِيَلِيَنِي مِنْكُمْ أُولُوا الْأَحْلَامِ وَالنُّهٰى ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ ثَلَاثاً. رَوَاهُ مُسْلِمٌ.

హ్రజత్ అబ్దుల్లాహ్‌బిన్ మస్‌ఊద్ (రజి) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీలో జ్ఞానవంతులైనవారు నా వెనుక నిలబడవలెను. ఆ తరువాత వారికంటే విద్య మఱియు జ్ఞానములో తక్కువైనవారు నిలబడవలెను. ఆ పిదప వారి కంటే తక్కువ జ్ఞానముకల వారు నిలబడవలెను. ఆ పిదప వారికంటే తక్కువైన వారు నిలబడవలెను. (ముస్లిం)

**మతసిద్ధాంతం 154 :** మొదటి పంక్తి ఘనత (ఫజీలత్)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِيْ النِّدَاءِ وَالصَّفِّ الْأَوَّلِ ثُمَّ لَمْ يَجِدُوْا إِلَّا أَنْ يَسْتَهِمُوْا عَلَيْهِ لَاسْتَهَمُوْا وَلَوْ يَعْلَمُوْنَ مَا فِي التَّهْجِيْرِ لَاسْتَبَقُوْا إِلَيْهِ وَلَوْ يَعْلَمُوْنَ مَا فِي الْعَتَمَةِ وَالصُّبْحِ لَأَتَوْهُمَا وَلَوْ حَبْواً. رَوَاهُ مُسْلِمٌ.

హ్రజత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖన. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు. "ప్రజలకు అజాన్ మఱియు (నమాజులోని) మొదటి పంక్తి పుణ్యము తెలిసినచో దానిని పొందుటకు తప్పక లాటరీ వేసేవారు. మఱియు నమాజు దాని ప్రారంభపు వేళలో ఆచరించుట వలన లభించు పుణ్యము తెలిసినచో ఒకరినొకరు మించి పోవుటకు కృషిచేసెడివారు. మఱియు ఇషా నమాజు ఫజర్ నమాజుల ఘనతను తెలుసుకుంటే వాటికి తప్పక హాజరయ్యెడివారు మోకాళ్ళు ఈడ్చుకుంటూ రావలసివచ్చినా సరే (తప్పక వచ్చెడివారు) (ముస్లిం)

**మతసిద్ధాంతం 155 :** మొదటి పంక్తి పూర్తి చేసిన తరువాత రెండవపంక్తిలో నిలబడవలెను.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : أَتِمُّوا الصَّفَّ الْمُقَدَّمَ ثُمَّ الَّذِيْ يَلِيْهِ فَمَا كَانَ مِنْ نَقْصٍ فَلْيَكُنْ فِي الصَّفِّ الْمُؤَخَّرِ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హ్రజత్ అనస్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మొదటి పంక్తిని ముందు పూర్తి చేయండి. ఆ తరువాత రెండవ పంక్తి. కొఱత కేవలము అఖరు పంక్తిలో ఉండవలెను." (అబూదావూద్)

**మతసిద్ధాంతం 156 : మొదటి పంక్తిలో ఒకవేళ స్థలము ఉంటే, వెనుకటి పంక్తిలో ఒంటరిగ నిలబడిన అతని నమాజు కానేరదు.**

عَنْ وَابِصَةَ بْنِ مَعْبَدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : رَاٰى رَسُوْلُ اللّٰهِ ﷺ رَجُلاً يُصَلِّيْ خَلْفَ الصَّفِّ وَحْدَهٗ فَأَمَرَهٗ أَنْ يُّعِيْدَ الصَّلاَةَ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ.

హ్జరత్ వాబిసాబిన్ మాబద్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవప్రవక్త (స.అ.సం) గారు ఒక వ్యక్తిని పంక్తి వెనుక ఒంటరిగా నమాజు చేయుచుండగా చూచి ఇలా ఆదేశించారు. "నమాజు మరల చేయుము" (అహ్మద్, తిర్మిజీ, అబూదావూద్)

**మతసిద్ధాంతం 157 : స్తంభముల మధ్య పంక్తి చేసికొనుట ప్రీతికరమైన విషయము కాదు.**

عَنْ مُعَاوِيَةَ بْنِ قُرَّةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ أَبِيْهِ قَالَ : كُنَّا نُنْهٰى أَنْ نَّصُفَّ بَيْنَ السَّوَارِيْ عَلٰى عَهْدِ رَسُوْلِ اللّٰهِ ﷺ وَنُطْرَدُ عَنْهَا طَرْداً . رَوَاهُ ابْنُ مَاجَهْ .

హ్జరత్ ముఆవయాబిన్ ఖుర్రా (రజి) గారు తన తండ్రిగారితో విని ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.నం.) గారి కాలములో స్తంభముల మధ్య (నమాజు కొఱకు) పంక్తి చేసికొనుటను నివారించెడివారు. మఱియు వారిని అచ్చట నుండి జరిపివేసెడివారు. (ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 158 : ఇద్దరు వ్యక్తుల జమాఅత్ అయితే ఇద్దరు ఒకే పంక్తిలో సరి సమానముగా నిలబడవలెను. ఇమాం ఎడమ వైపున మఱియు ముఖ్తదీ కుడి వైపున నిలబడవలెను.**

ఇమామత్ సిద్ధాంతముల అధ్యాయములో సిద్ధాంతము 142 క్రింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 159 : స్త్రీ ఒంటరిగా పంక్తిలో నిలబడవచ్చును.**

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ صَلَّيْتُ أَنَا وَيَتِيْمٌ فِيْ بَيْتِنَا خَلْفَ النَّبِيِّ ﷺ وَأُمِّيْ أُمُّ سُلَيْمٍ خَلْفَنَا رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అనస్ బిన్‌మాలిక్ (రజి) గారు ఇలా తెలిపారు : నేను మఱియు ఒక అనాథ (పిల్లవాడు) దైవప్రవక్త (స.అ.సం.) గారి వెనుక మా ఇంటిలో నమాజు ఆచరించాము. నాతల్లి ఉమ్మెసులైం (రజి) గారు, మా అందరి వెనుక ఉండిరి. (బుఖారీ)

**మతసిద్ధాంతం 160 :** దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజు పంక్తులను సరిచేసికొనుమని హెచ్చరించారు.

**సిద్ధాంతము 161 :** పంక్తిలో భుజమునకు భుజము మఱియు పాదములకు పాదములు కలిపి నిలబడ వలెను.

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: أَقِيمُوا صُفُوفَكُمْ فَإِنِّي أَرَاكُمْ مِنْ وَرَاءِ ظَهْرِيْ وَكَانَ أَحَدُنَا يُلْزِقُ مَنْكِبَهُ بِمَنْكِبِ صَاحِبِهِ وَقَدَمَهُ بِقَدَمِهِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అనస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. దైవప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "మీ పంక్తులను సరిగా వుంచుకొనుము. నేను మిమ్ములను నా వీపు వెనుక నుండి చూచుచున్నాను. " కావున మాలోని ప్రతి నమాజీతనతోటి నమాజీ భుజముతో భుజము మఱియు పాదముతో పాదము కలిపి నిలబడెడివారు". (బుఖారీ)

వివరణ : మహాప్రవక్త (స.అ.సం.) గారు తనవీపుతో చూచుట దైవము వారికి ప్రసాదించిన గొప్పమహిమ.

# مَسَائِلُ الْجَمَاعَةِ

# 14. జమాఅత్‌ను గుఱించిన నియమములు

మతసిద్ధాంతం 162 : జమాఅత్‌తో సామూహికముగా నమాజు ఆచరించుట వాజిబ్ (తప్పనిసరి)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ أَتَى النَّبِيَّ ﷺ رَجُلٌ أَعْمٰى فَقَالَ يَا رَسُوْلَ اللّٰهِ إِنَّهُ لَيْسَ لِيْ قَائِدٌ يَقُوْدُنِيْ إِلَى الْمَسْجِدِ فَسَأَلَ رَسُوْلَ اللّٰهِ ﷺ أَنْ يُرَخِّصَ لَهُ فَيُصَلِّيْ فِيْ بَيْتِهِ فَرَخَّصَ لَهُ فَلَمَّا وَلّٰى دَعَاهُ فَقَالَ: هَلْ تَسْمَعُ النِّدَآءَ بِالصَّلاَةِ؟ قَالَ نَعَمْ. قَالَ: فَأَجِبْ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూ హురైరా (రజి) గారి ఉల్లేఖన : వారు ఇలా అంటున్నారు : ఒక గ్రుడ్డివాడు మహాప్రవక్త (స.అ.నం.) గారి సమ్ముఖమున హాజరై ఇలా అన్నాడు, "ఓ రసూలుల్లాహ్ నా వద్ద నన్ను మస్జిద్‌కు తీసుకొని వచ్చుటకు ఎవడునూ లేడు" ఇలా చెప్పి అతడు తన ఇంటిలో నమాజు చేసుకొనుటకు అనుమతి నొసంగుడని విన్నవించాడు. ప్రవక్త (స.అ.నం.) గారు అతనికి అనుమతి ప్రసాదించారు కానీ అతడు వాపసు వెళ్ళుచుండగా అతనిని మరలా పిలిచి ఇలా అడిగారు, "నీకు అజాన్ వినబడుతుందా?" అతడు విన్నవించాడు "అవును ఓ దైవ ప్రవక్తా" ప్రవక్త (స.అ.నం.) గారు ఇలా ఆదేశించారు"అలాగైతే నీవు మసీదుకు వచ్చి నమాజు ఆచరించుము". (ముస్లిం)

**మతసిద్ధాంతం 163 : ఫజరు మరియు ఇషా నమాజుల కొఱకు మస్జీదునకు రాకుండుట కపటుల చిహ్నము.**

**మతసిద్ధాంతం 164 : ఏలాంటి షరయీ ఉజర్ (ధర్మసమ్మతమైన సాకు) లేకుండా జమాఅతులో నమాజు చేయని వారి ఇండ్లను దహించివేయవలెనని ప్రవక్త (స.అ.సం) గారు తెలిపారు.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَقَدْ هَمَمْتُ

اَنْ اٰمُرَ بِحَطَبٍ فَيُحْتَطَبَ ثُمَّ اٰمُرَ بِالصَّلَاةِ فَيُؤَذَّنَ لَهَا ثُمَّ اٰمُرَ رَجُلاً فَيَؤُمَّ النَّاسَ ثُمَّ اُخَالِفَ اِلٰى رِجَالٍ لَّا يَشْهَدُوْنَ الصَّلَاةَ فَاُحَرِّقَ عَلَيْهِمْ بُيُوْتَهُمْ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهٖ لَوْ يَعْلَمُ اَحَدُهُمْ اَنَّهٗ يَجِدُ عَرْقاً سَمِيْناً اَوْ مِرْمَاتَيْنِ حَسَنَتَيْنِ لَشَهِدَ الْعِشَاءَ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు" నా ప్రాణము ఎవరిచేతిలోనున్నదో ఆ అల్లాహ్ సాక్షి. నేను అనేక సార్లు ప్రజలకు కట్టెలు ప్రోగుచేయమని ఆదేశించి, వెంటనే నమాజు కొఱకు అజాను చెప్పమని ఆదేశించి, ఎవరో ఒక వ్యక్తిని ప్రజల నమాజుకు ఇమామ్‌గా నియమించి, స్వయంగా నేను జమాఅత్‌లో దాఖలుకాని వారి ఇండ్లకు వెళ్ళి నిప్పు అంటించవలెనని ఉద్దేశించితిని.

నా ప్రాణము ఎవరి చేతిలో నున్నదో ఆ అల్లాహ్ సాక్షి ప్రజలకు ఒక లావు ఎముక లేక రెండు ముక్కలు మాంసం దొరకునని తెలిసినచో వారు జమాఅత్‌తో, ఇషా నమాజు తప్పక చేయుటకు వచ్చెడివారు. (బుఖారీ)

**మతసిద్ధాంతం 165 : జమాఅత్‌తో నమాజు సలుపుట ఒంటరివాని నమాజు కంటె 27 రెట్లు అధికము**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ: صَلَاةُ الْجَمَاعَةِ أَفْضَلُ مِنْ صَلَاةِ الْفَذِّ بِسَبْعٍ وَّعِشْرِيْنَ دَرَجَةً. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజి) గారి ఉల్లేఖన : దైవ అంతిమ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "ఒంటరివాని నమాజు కంటే జమాఅత్‌తో నమాజు సలుపుట వలన 27 రెట్లు పుణ్యము అధికముగా లభించును.. (ముస్లిం)

**మతసిద్ధాంతం 166 : జమాఅత్‌లో నిలబడినప్పుడు ఇమామ్‌ను పూర్తిగా అనుసరించుట వాజిబ్ (తప్పనిసరి)**

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: إِنَّمَا جُعِلَ الْإِمَامُ لِيُؤْتَمَّ بِهٖ فَلَا تَرْكَعُوْا حَتّٰى يَرْكَعَ وَلَا تَرْفَعُوْا حَتّٰى يَرْفَعَ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అనస్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు"ఇమామ్ నియమించబడేది అతని సంపూర్ణ అనుకరణ కొరకే కావున ఇమామ్ రుకూలో పోనంతవరకు మీరు

కూడా రుకూ చేయకూడదు అతను రుకూ నుండి లేవనంత వరకు మీరు కూడా లేవద్దు." (బుఖారి)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : أَمَا يَخْشَى الَّذِيْ يَرْفَعُ رَأْسَهُ قَبْلَ الْإِمَامِ أَنْ يُحَوِّلَ اللهُ رَأْسَهُ رَأْسَ حِمَارٍ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా తెలిపారు అంతిమ దైవ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు."ఏ వ్యక్తి ఇమామ్ కంటే ముందు తన తలను ఎత్తునో అల్లాహ్ అతని తలను గాడిద తలగా మార్చునేమో జాగ్రత్తపడాలి" (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 167 : జమాఅత్ నమాజు అగుచున్నప్పుడు ఏ వ్యక్తియైన నమాజునకు వస్తే ఇమామ్ ఏ పద్ధతిలో ఉన్నాడో ఆ పరిస్థితిలోనే నమాజులో దాఖలు కావలెను.**

**సిద్ధాంతము 168 : జమాఅతులో ఒక రకాతు నమాజు పొందుటవలన సంపూర్ణ నమాజు, జమాఅత్‌లో చేసినట్లుగా పుణ్యము లభించును.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : إِذَا جِئْتُمْ إِلَى الصَّلَاةِ وَنَحْنُ سُجُوْدٌ فَاسْجُدُوْا وَلَا تَعُدُّوْهُ شَيْئًا، مَنْ أَدْرَكَ رَكْعَةً فَقَدْ أَدْرَكَ الصَّلَاةَ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హజరత్ అబూహురైరా (రజి) గారు తెలిపారు దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు, "మీరు నమాజునకు వస్తే మేము సజ్దాలో ఉన్నచో మీరు కూడ సజ్దాలో దాఖలు కావలెను. మరియు దానిని రకాత్ అని ఎంచకుడు ఎవడు ఒక రకాతు జమాఅతులో పొందెనో అతనికి పూర్తి నమాజు జమాఅత్‌తో చేసినంత పుణ్యము లభించును." (అబూదావూద్)

**మతసిద్ధాంతం 169 : ఫరజు నమాజు కొరకు ఇఖామత్ అయిన తరువాత ఒంటరిగా నఫిల్, సున్నత్ లేక ఫరజ్ నమాజులు చేయుట ధర్మవిరుద్ధము. జమాఅత్‌లో మొదటి రకాతు పొందే నమ్మకము ఉన్నాసరే.**

عَنْ عَبْدِاللهِ بْنِ سَرْجِسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : دَخَلَ رَجُلٌ الْمَسْجِدَ وَرَسُوْلُ اللهِ ﷺ فِيْ صَلَاةِ الْغَدَاةِ فَصَلَّى رَكْعَتَيْنِ فِيْ جَانِبِ الْمَسْجِدِ ثُمَّ دَخَلَ مَعَ رَسُوْلِ اللهِ

ﷺ فَلَمَّا سَلَّمَ رَسُولُ اللهِ ﷺ قَالَ: يَا فُلَانُ بِأَيِّ صَلَاتَيْنِ اِعْتَدَدْتَ أَبِصَلَاتِكَ وَحْدَكَ أَمْ بِصَلَاتِكَ مَعَنَا. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ సర్జిస్ (రజి) ఇలా తెలిపారు మహాప్రవక్త (స.అ.సం.) గారు మస్జిదు నందు ప్రాతఃకాలపు ఫరజ్ నమాజు చేయుచుండిరి. ఒక వ్యక్తి వచ్చి మసీదులో ఒకమూల నిలచి రెండు రకాతులు సున్నత్ నమాజు చేసెను. ఆ తరువాత ఫరజు నమాజులో దాఖలు అయ్యెను. నమాజు ముగిసిన తర్వాత మహాప్రవక్త (స.అ.సం.) గారు అతనిని పిలిచి ఇలా అడిగారు "నీవు ఒంటరిగా చేసిన నమాజును ఫరజ్ అని ఎంచితివా లేక మాతో కలిసి చేసిన ఫరజు నమాజును ఫరజ్ అని లెక్కించితివా?" (ముస్లిం)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: إِذَا أُقِيمَتِ الصَّلَاةُ فَلَا صَلَاةَ إِلَّا الْمَكْتُوبَةَ. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు." ఫరజ్ నమాజు కొరకు ఇఖామత్ చెప్పబడితే ఫరజ్ నమాజు తప్ప ఏ ఇతర నమాజు కానేరదు (ముస్లిం)

**మతసిద్ధాంతం 170 :** జమాఅత్ నిలబడి ఉంటే దానిలో దాఖలగుటకు పరుగెత్తి వెళ్లరాదు. నెమ్మదిగా, ప్రశాంతంగా వెళ్ళిదాఖలు కావలెను.

**మతసిద్ధాంతం 171 :** ఇమామ్ నమాజ్ చేయించుచుండగా జమాఅత్‌లో ఆలస్యంగా వచ్చి దాఖల్ అయిన వ్యక్తి ఇమామ్‌తో చదివే నమాజ్‌ను తన నమాజ్‌లోని మొదటి లేక గడపటి భాగముగా ఎంచవచ్చును. అలాగే ఇమామ్ నమాజ్ ముగించి సలాం చెప్పిన తర్వాత ఒంటరిగా నిలబడి వదలిన నమాజ్ యొక్క మొదటి భాగము లేక ఆఖరి భాగము అని లెక్కించ వచ్చును. ఈ రెండు విధములలో ఏ విధానమైనా ధర్మబద్ధమే.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ النَّبِيُّ ﷺ: إِذَا سَمِعْتُمُ الْإِقَامَةَ فَامْشُوا إِلَى الصَّلَاةِ وَعَلَيْكُمْ بِالسَّكِينَةِ وَالْوَقَارِ وَلَا تُسْرِعُوا فَمَا أَدْرَكْتُمْ فَصَلُّوا وَمَا فَاتَكُمْ

فَأَتِمُّوا . رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ .

హజరత్ అబూహురైరా (రజి) గారు దైవప్రవక్త (స.అ.సం.) గారితో ఇలా ఉల్లేఖించుచున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించుచున్నారు. "ఇఖామత్ చెప్పుచుండగా వింటే నీవు పూర్తి నిదానము మరియు శాంతితో మెల్లిగా నడచి నమాజ్ కొరకు రమ్ము. మరియు తొందరపడకుము. నీకు దొరికిన నమాజును జమాఅత్‌తో ఆచరించుము. మిగిలి వుండిన దానిని ఇమామ్ నమాజు ముగించిన పిదప నిలబడి పూర్తి చేసుకొనుము." (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబూదావూద్, నసాయి, తిర్మిజి మరియు ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 172 : స్త్రీలు మస్జిదులో జమాఅత్‌తో కూడా నమాజు చేసుకుంటామని కోరితే వారిని నివారించకూడదు. కాని ఇంటిలో నమాజ్ చేసుకొనుట వారి కొరకు శ్రేష్టము.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : لَا تَمْنَعُوْا نِسَاءَكُمُ الْمَسَاجِدَ وَبُيُوْتُهُنَّ خَيْرٌ لَهُنَّ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "స్త్రీలు మస్జిదులోనికి వెళ్ళడానిని నివారించకుడు. కాని వారు ఇంటిలో నమాజు చదువుకొనుట శ్రేష్ఠము" (అబూదావూద్)

**మతసిద్ధాంతం 173 : ఏ ఇంటిలో జమాఅత్‌తో నమాజు చేయించగల స్త్రీ వుందో ఆ ఇంటి స్త్రీలు జమాఅత్‌తో నమజు ఆచరించే ఏర్పాటు చేసుకొనవలెను.**

عَنْ أُمِّ وَرَقَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ أَمَرَهَا أَنْ تَؤُمَّ أَهْلَ دَارِهَا. رَوَاهُ أَبُوْدَاوُدَ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ.

హజరత్ ఉమ్మె వరఖా (రజి యల్లాహుఅన్‌హా) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు వారిని తన ఇంటివారిని జమాఅత్‌తో నమాజు చేయించుటకు ఇమామ్‌గా నియమించి ఆదేశించిరి. (అబూదావూద్) ఇబ్నె ఖుజైమా గారు దీనిని సహీహ్ హదీసు అని తెలిపారు.

వివరణ : ఇంటివారు అనగా ఇంటి స్త్రీలు అని అర్థం. మగవారుపై మసీదులో జమాఅత్‌తో నమాజు చేయుట వాజిబ్ తప్పనిసరి

**మతసిద్ధాంతం 174 : ఒకే మస్జిదులో ఒక సమయపు ఫరజ్ నమాజు జమాఅత్‌తో ముగిసిన పిదప రెండవ జమాఅత్ అదే వేళ నమాజును చేయవచ్చును.**

**మతసిద్ధాంతం 175 : ఇద్దరు వ్యక్తులు ఉన్నాసరే జమాఅత్‌తో నమాజు ఆచరించవలెను.**

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللهُ عَنْه أَنَّ رَجُلاً دَخَلَ الْمَسْجِدَ وَقَدْ صَلّٰى رَسُوْلُ اللّٰهِ ﷺ بِأَصْحَابِه فَقَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : «مَنْ يَتَصَدَّقُ عَلٰى ذَا فَيُصَلِّيْ مَعَهُ؟» فَقَامَ رَجُلٌ مِّنَ الْقَوْمِ فَصَلّٰى مَعَهُ . رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوٗدَ وَالتِّرْمِذِيُّ .

హజరత్ అబూసఈద్ (రజి) గారు ఇలా తెలిపారు. ఒక వ్యక్తి మస్జిదులో ప్రవేశించాడు. అప్పుడు రసూలుల్లాహ్ (స.అ.సం) గారు తమ సహాబాలకు నమాజ్ చేయించి వుండిరి అప్పుడు వారు సహాబాలను ఇలా అడిగిరి. "ఎవరు ఆ వచ్చిన వ్యక్తికి దానము చేయగలరు." అప్పుడు శిష్యబృందములోని ఒక వ్యక్తి నిలబడ్డాడు అతడు ఆ వచ్చిన వ్యక్తితో కలసి నమాజు చేసెను. (అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 176 : విపరీతమైన చలి మరియు వర్షము జమాఅత్ ఆవశ్యకతను ఆపివేస్తాయి**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ : إِنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ يَأْمُرُ الْمُؤَذِّنَ إِذَا كَانَتْ لَيْلَةٌ ذَاتُ بَرْدٍ وَمَطَرٍ يَقُوْلُ أَلَا صَلُّوْا فِي الرِّحَالِ . مُتَّفَقٌ عَلَيْهِ .

హజరత్ ఇబ్నే ఉమర్ (రజి) గారు ఇలా తెలిపారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు చలి మరియు వర్షం ఉన్న రాత్రి ముఅజ్జిన్‌కు ఆజ్ఞాపించెడివారు. మరియు ప్రవక్త (స.అ.సం.) గారి ఆజ్ఞానుసారము ముఅజ్జిన్ అజాన్‌లో ఈ పదములు ఎక్కువ చేసి ప్రకటించెడివాడు. "ప్రజలారా మీరు మీ ఇండ్లలో నమాజు చేసుకొనుడు" (ముస్లిం)

**మతసిద్ధాంతం 177 : ఆకలి, మరియు కాలకృత్యములను తీర్చుకొను అవసరము జమాఅత్‌తో నమాజు సలపవలసిన ఆవశ్యకతను రద్దుచేయును.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّهَا قَالَتْ : سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ : لَا صَلَاةَ بِحَضْرَةِ الطَّعَامِ وَلَا هُوَ يُدَافِعُهُ الْأَخْبَثَانِ . رَوَاهُ مُسْلِمٌ .

హజరత్ ఆయిషా (రజి యల్లాహుఅన్‌హా) గారు ఇలా పలికారు. నేను దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించుచుండగా వింటిని "ఆహారము సిద్ధముగా ఉన్నప్పుడు మరియు కాలకృత్యములు తీర్చుకొను అవసరము ఏర్పడినప్పుడు జమాఅత్‌తో నమాజ్ చదువుట వాజిబ్ (తప్పనిసరి) కాదు." (ముస్లిం)

# صِفَةُ الصَّلَاةِ

# 15. నమాజ్ ఆచరించు విధానము

**మతసిద్ధాంతం 178 :** నియ్యత్ మనస్సులోని సంకల్పమును అంటారు. నోటితో పదములను ఉచ్చరించుట ఏ హదీసుతోను ఋజువుకాదు.

**మతసిద్ధాంతం 179 :** పంక్తులు సరిచేసిన పిదప మరియు ఇఖామత్ చెప్పిన పిదప ఇమామ్ అల్లాహు అక్బర్ అని తక్బీరె తహ్రీమా చెప్పి నమాజు ప్రారంభించవలయును.
**మతసిద్ధాంతం 180 :** తక్బీరె తహ్రీమాతో బాటు రెండు చేతులను భుజముల వరకు ఎత్తుట మస్నూన్

**మతసిద్ధాంతం 181 :** తక్బీరె తహ్రీమా చెప్పునప్పుడు రెండు చేతులతో చెవులను త్రాకుట లేక పట్టుకొనుట సున్నత్‌లో ఋజువుకాదు.

عَنْ نُعْمَانَ بْنِ بَشِيْرٍ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يُسَوِّيْ صُفُوْفَنَا إِذَا قُمْنَا إِلَى الصَّلَاةِ فَإِذَا اسْتَوَيْنَا كَبَّرَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) గారు ఇలా అంటున్నారు. మేము నమాజు కొరకు నిలబడినప్పుడు దైవప్రవక్త (స.అ.సం.) గారు మా పంక్తులను సరిచేసెడివారు. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని చెప్పి నమాజు మొదలు పెట్టెడివారు. (అబూదావూద్)

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ كَانَ يَرْفَعُ يَدَيْهِ حَذْوَ مَنْكِبَيْهِ إِذَا افْتَتَحَ الصَّلٰوةَ. مُتَّفَقٌ عَلَيْهِ (مُخْتَصَراً).

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారి ఉల్లేఖన. దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజు ప్రారంభమునందు తమ చేతులు భుజముల వరకు లేపెడివారు. (బుఖారి మరియు ముస్లిం)

వివరణ : చేతులు ఎత్తినప్పుడు అరచేతులను ఖిబ్‌లా వైపునకు వుంచవలెను.

**మతసిద్ధాంతం 182 : ఖియామ్‌లో చేతులు కట్టుకోకుండా నిలబడుట సున్నత్‌లో ఋజువుకాదు.**

**మతసిద్ధాంతం 183 : చేతులు కట్టుకొనుటలో ఎడమచేతిపైన కుడిచేయి వుంచవలయును.**

**మతసిద్ధాంతం 184 : చేతులు రొమ్ము మీద కట్టుకొనుట దైవప్రవక్తగారి సదాచారం.**

عَنْ وَائِلِ بْنِ حُجْرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ فَوَضَعَ يَدَهُ الْيُمْنٰى عَلٰى يَدِهِ الْيُسْرٰى عَلٰى صَدْرِهِ. رَوَاهُ ابْنُ خُزَيْمَةَ.

వాయిల్ బిన్ హజర్ (రజి) గారు ఇలా తెలిపారు : నేను దైవప్రవక్త (స.అ.సం.) గారితో నమాజ్ చేశాను దైవప్రవక్త (స.అ.సం.) గారు కుడిచేతిని ఎడమచేతి మీద కట్టి రొమ్ముపై యుంచుకున్నారు. (ఇబ్‌నే ఖుజైమా)

వివరణ : తక్బీరె తహ్‌రీమా తరువాత రుకూ చేయుటకు ముందు చేతులు కట్టుకొని నిలబడుటను ఖియామ్ అంటారు.

**మతసిద్ధాంతం 185 : ఖియామ్ చేయునప్పుడు దృష్టిని సజ్‌దా చేయు స్థలము మీద వుంచవలయును.**

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ يَا أَنَسُ اجْعَلْ بَصَرَكَ حَيْثُ تَسْجُدُ رَوَاهُ الْبَيْهَقِيُّ

హజరత్ అనస్ (రజి) గారి ఉల్లేఖన. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు. "ఓ అనస్! నా దృష్టిని సజ్‌దా స్థలము మీద వుంచుము." (బైహఖీ)

**మతసిద్ధాంతం 186 : తక్బీరె తహ్‌రీమ చెప్పి చేతులు కట్టుకున్న తర్వాత సనా, తఅవ్వుజ్ మరియు బిస్మిల్లాహ్ చదువవలయును.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ رَسُولُ اللّٰهِ ﷺ إِذَا كَبَّرَ فِي الصَّلَاةِ سَكَتَ هُنَيَّةً قَبْلَ أَنْ يَقْرَأَ فَقُلْتُ يَا رَسُولَ اللّٰهِ بِأَبِي أَنْتَ وَأُمِّي أَرَأَيْتَ سُكُوتَكَ

بَيْنَ التَّكْبِيرِ وَالْقِرَاءَةِ مَا تَقُولُ، قَالَ: أَقُولُ اَللّٰهُمَّ بَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ اَللّٰهُمَّ نَقِّنِي مِنْ خَطَايَايَ كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ اَللّٰهُمَّ اغْسِلْنِي مِنْ خَطَايَايَ بِالثَّلْجِ وَالْمَاءِ وَالْبَرَدِ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ وَاللَّفْظُ لِمُسْلِمٍ

హాజరత్ అబూహురైరా (రజి) గారు అంటున్నారు. తక్బీరె తహ్రీమా తర్వాత ఖురాను పఠనము మొదలు పెట్టుటకు ముందు మహాప్రవక్త (స.అ.సం.)గారు కొంచెం సేపు నిశ్శబ్దముగా వుండెడివారు. నేను ఇలా విన్నవించాను. "ఓ దైవప్రవక్తా! (స.అ.సం.) నా తల్లితండ్రులు మీ పై బలి అగుదురుగాక! ఈ నిశ్శబ్దపు సమయములో మీరు ఏమి చదువుదురు? మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వివరించారు. నేను ఈదువా (ప్రార్ధన) చదువుచున్నాను. "ఓ అల్లాహ్ నాకును నా పాపములకును మధ్య తూర్పు పడమరల వ్యత్యాసమును వుంచుము. ఓ అల్లాహ్ నన్ను నా పాపముల నుండి తెల్లని గుడ్డవలె శుభ్రము గావించుము. ఓ అల్లాహ్ నా పాపములను మంచుతోను, నీటితోను మరియు వడగండ్లతోను కడిగివేయుము. (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా)

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ ﷺ إِذَا اسْتَفْتَحَ الصَّلَاةَ قَالَ «سُبْحَانَكَ اللّٰهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالَىٰ جَدُّكَ وَلَا إِلٰهَ غَيْرُكَ.» رَوَاهُ أَبُو دَاوُدَ.

హాజరత్ ఆయిషా (రజి యల్లాహు అన్హ) గారు ఇలా అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజు ప్రారంభించునప్పుడు ఈ వాక్యములు చదివెడివారు. "ఓ అల్లాహ్ నీ స్తోత్రములతో పరమ పవిత్రుడగు నీ నామము అనంత శుభములు కలిగినది నీ మహిమ చాల ఘనమైనది నీవు తప్ప ఇతర దైవములేదు." (అబూదావూద్)

మతసిద్ధాంతము 187 : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఖిరాత్ (ఖురాన్ పఠనము) బాగుగా రాగమును పొడిగించి చదివేవారు.

عَنْ قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سُئِلَ أَنَسٌ كَيْفَ كَانَتْ قِرَاءَةُ النَّبِيِّ ﷺ فَقَالَ: كَانَتْ مَدًّا ثُمَّ قَرَأَ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ يَمُدُّ بِسْمِ اللهِ وَيَمُدُّ بِالرَّحْمٰنِ وَيَمُدُّ

بِالرَّجِيْمِ . رَوَاهُ الْبُخَارِيُّ .

హజరత్ ఖతాదా (రజి) గారు ఇలా తెలిపారు. హజరత్ అనస్ (రజి) గారిని దైవప్రవక్త (స.అ.నం) గారి ఖిరాత్‌ను గురించి ప్రశ్నించగా వారు ఇలా అన్నారు మహాప్రవక్త (స.అ.నం) గారి ఖిరాత్ పొడవైన రాగంతో కూడినది. వారు ప్రతి అక్షరమును పొడవుగాలాగి చదివెడివారు. ఇలా తెలిపి హజరత్ అనస్ (రజిగారు (మహాప్రవక్త (స.అ.నం) గారి ఖిరాత్‌ను తెలుపుటకు) బిస్ మిల్లాహ్, హిర్రహ్మా, న్నిర్రహీమ్‌లోని అల్లాహ్‌ను మరియు అర్రహ్మాన్ మరియు అర్రహీమ్‌ను బాగుగాలాగి రాగముతో చదివిరి (బుఖారీ)

మతసిద్ధాంతం 188 : బిస్మిల్లాహ్ చదివి సూరతుల్ ఫాతెహా చదవవలెను.

మతసిద్ధాంతం 189 : సూరయెఫాతెహా ప్రతి నమాజులోని ప్రతి రకాతులో చదువుట తప్పనిసరి. ఆ నమాజు ఫరజ్ అయినా, సిర్రీ (నిశ్శబ్దముగా చదువునది) అయినా, లేక జహరీ (శబ్దముతో పఠించునది) అయినా, సున్నత్ అయినా నఫిల్ అయినా సరే.

మతసిద్ధాంతం 190 : రుకూలో వచ్చి దాఖలయిన వ్యక్తి ఆ రకాతులను మరల పూర్తిచేసుకోవలెను.

మతసిద్ధాంతం 191 : ఇమాము ముఖ్తది మరియు మున్ఫరిద్ (ఒంటరిగా నమాజు చేయువారు) అందరూ సూరయె ఫాతెహా చదవవలెను.

عَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ كُنَّا خَلْفَ رَسُوْلِ اللّٰهِ ﷺ فِيْ صَلَاةِ الْفَجْرِ فَقَرَأَ رَسُوْلُ اللّٰهِ ﷺ فَثَقُلَتْ عَلَيْهِ الْقِرَاءَةُ، فَلَمَّا فَرَغَ قَالَ : لَعَلَّكُمْ تَقْرَءُوْنَ خَلْفَ إِمَامِكُمْ قُلْنَا نَعَـــمْ يَا رَسُوْلَ اللّٰهِ قَالَ : لَا تَفْعَلُوْا إِلَّا بِفَاتِحَةِ الْكِتَابِ فَإِنَّهُ لَا صَلَاةَ لِمَنْ لَمْ يَقْرَأْ بِهَا . رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ وَقَالَ حَدِيْثٌ حَسَنٌ .

హజరత్ ఉబాదా బిన్ సామిత్ (రజి) గారు ఇలా తెలిపారు : మేము దైవప్రవక్త (స.అ.నం.) గారి వెనుక ఫజరు నమాజు చేయు చుంటిమి, ప్రవక్త (స.అ.నం.) గారు ఖురాను పఠనము చేసిరి. అది వారికి చాలా భారంగా తోచెను. నమాజు ముగించిన పిదప ప్రవక్త (స.అ.నం.) గారు ఇలా అడిగారు. "బహుశా మీరు ఇమాము వెనుక ఖురాను పఠించుచున్నారేమో?" మేము ఇలా విన్నివించాము

"ఔను. ఓ రసూలుల్లాహ్" ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు "సూరయె ఫాతెహా తప్ప మరేమియు చదువకుడు. ఎందుకనగా సురయెఫాతెహా లేకుండా నమాజు కానేరదు." (అబూదావూద్, తిర్మజి)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ مَنْ صَلّٰى صَلَاةً لَمْ يَقْرَأْ فِيهَا بِأُمِّ الْقُرْآنِ فَهِيَ خِدَاجٌ ثَلَاثًا غَيْرُ تَمَامٍ. فَقِيْلَ لِأَبِيْ هُرَيْرَةَ إِنَّا نَكُوْنُ وَرَاءَ الْإِمَامِ، فَقَالَ إِقْرَأْ بِهَا فِيْ نَفْسِكَ. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఎవడు నమాజులో సురయెఫాతహా చదవడో అతని నమాజు కొరవబడి వుండును." ఈ మాటను ప్రవక్త (స.అ.సం.) గారు మూడు పర్యాయాలు పలికిరి. ఆ తర్వాత ఇలా అనిరి, "అతని నమాజు అసంపూర్ణమగును." మేము అబూహురైరా (రజి) గారితో విన్నవించాము."మేము ఇమాము వెనుక వుంటాము". (అప్పుడు ఏమి చేయవలెను) అప్పుడు అబుహురైరా (రజి) గారు ఇలా అన్నారు. అప్పుడు (సురయేఫాతెహాను) మనస్సులో చదువుకొనుడు". (ముస్లిం)

عَنْ أَبِيْ مُوْسٰى قَالَ عَلَّمَنَا رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا قُمْتُمْ إِلَى الصَّلَاةِ فَلْيَؤُمَّكُمْ أَحَدُكُمْ وَإِذَا قَرَأَ الْإِمَامُ فَأَنْصِتُوْا. رَوَاهُ أَحْمَدُ.

హజరత్ అబూమూసా (రజి) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు మాకు ఇలా నేర్పారు. "మీరు నమాజు కొరకు నిలబడినప్పుడు మీలోని ఒక వ్యక్తి ఇమామత్ చేయవలెను. ఇమామ్ సూరయెఫాతెహా తర్వాత ఖురాన్ పఠనము గావించునప్పుడు మీరు నిశ్శబ్దంగా ఉండుడు. (అహ్మద్)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ أَمَرَهُ أَنْ يَخْرُجَ فَيُنَادِيْ لَا صَلٰوةَ إِلَّا بِقِرَاءَةِ فَاتِحَةِ الْكِتَابِ فَمَا زَادَ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు వారికి దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రకటించమని ఆదేశించారు. "సూరయెఫాతెహా చదవకుండా నమాజు కానేరదు. అంతకు మించి

ఎవరైనా అధికంగా చదవవలెనని కోరిన చదువుకొనవచ్చును." (అహ్మద్, అబూదావూద్)

**మతసిద్ధాంతం 192 : ఇమామ్ సూరయెఫాతిహా చదివిన తర్వాత ఇమామ్‌తో సహా ముఖ్తదీలందరు ఒకేసారి ఆమీన్ చెప్పవలెను.**

**మతసిద్ధాంతం 193 : సిర్రీ ఖిరాత్‌లో మెల్లగనూ, జహరీ ఖిరాత్‌లో పెద్దగనూ ఆమీన్ చెప్పవలెను. ఇది మస్నూన్.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا أَمَّنَ الْإِمَامُ فَأَمِّنُوْا فَإِنَّهُ مَنْ وَافَقَ تَأْمِيْنُهُ تَأْمِيْنَ الْمَلَآئِكَةِ غُفِرَلَهُ مَاتَقَدَّمَ مِنْ ذَنْبِهِ مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా తెలిపారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "ఇమామ్ ఆమీన్ చెప్పునప్పుడు మీరు కూడా ఆమీన్ చెప్పండి. ఎవరి ఆమీను దైవదూతల ఆమీన్‌తో కలసిపోవునో అతని గతంలోని పాపములు క్షమించబడును." (బుఖారీ)

عَنْ وَائِلِ بْنِ حُجْرٍ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا قَرَأَ وَلَا الضَّالِّيْنَ قَالَ اٰمِيْنَ وَرَفَعَ بِهَا صَوْتَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ వాయిల్ బిన్ హజర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు వలజ్జాల్లీన్ అన్నపుడు పెద్దగా అందరూ ఆమీన్ చెప్పెడివారు. (అబూదావూద్)

**మతసిద్ధాంతం 194 : ఇమామ్ సురయోఫాతెహా చదివిన తర్వాత మొదటి రెండు రకాతులలో ఖురాన్‌లోని ఏదైన ఒక సూరా లేక సూరాలోని ఒక భాగము పఠించవలెను.**

**మతసిద్ధాంతం 195 : మొదటి రెండు రకాతుల తర్వాత ఇమామ్ మిగిలిన నమాజులో సూరయెఫాతిహా తర్వాత రెండవ సూరా కలపవలెనని తలంచితే కలపవచ్చును. లేకున్నా విడచివేయవచ్చును. రెండు విధానులు సరియైనను.**

**మతసిద్ధాంతం 196 : అన్ని నమాజులలో ఇమామ్ మొదటి రకాతును రెండవ రకాతు కంటే పొడవుగా ఉంచవలెను.**

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقْرَأُ فِي الظُّهْرِ فِي الْأُولَيَيْنِ بِأُمِّ الْكِتَابِ وَسُورَتَيْنِ وَفِي الرَّكْعَتَيْنِ الْأُخْرَيَيْنِ بِأُمِّ الْكِتَابِ وَيُسْمِعُنَا الْآيَةَ أَحْيَانًا وَيُطَوِّلُ فِي الرَّكْعَةِ الْأُولَى مَا لَا يُطِيلُ فِي الثَّانِيَةِ وَهٰكَذَا فِي الْعَصْرِ وَهٰكَذَا فِي الصُّبْحِ . مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబూఖతాద (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నమాజులోని మొదటి రెండు రకాతులలో సూరయెఫాతిహా తర్వాత రెండు సూరాలు అదనముగా చదివెడివారు మరియు మిగత రెండు రకాతులలో కేవలము సూరయోఫాతిహా చదివెడివారు మరియు అప్పుడప్పుడు ఏదైన ఒక ఆయత్ (ఖురాన్ వాక్యము) పెద్దగొంతుతో చదివెడివారు దానిని మేము వినెడివారము మహాప్రవక్త (స.అ.సం.) గారు మొదటి రకాతును రెండవ రకాతు కంటే పొడవుగా చదివెడివారు ఇదే విధముగా ప్రవక్త (స.అ.సం.) గారు అసరు మరియు ఫజరు నమాజులను చదివెడువారు. (బుఖారీ మరియు ముస్లిం)

**మతసిద్ధాంతం 197 : ముఖ్తదీ ఇమామ్ వెనుక నాలుగు రకాతులలోను కేవలము సూరయెఫాతెహా చదవవలెను.**

హదీసును సిద్ధాంతము 191 క్రింద చూడవచ్చు.

**మతసిద్ధాంతం 198 : ఒంటరిగా నమాజు చేయువాడు ఫరజు, సున్నత్, నఫిల్ నమాజుల అన్ని రకాతులలో సూరయోఫాతిహా తర్వాత ఏదైనా ఇతర సూరా కలపవలెను.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ النَّبِيَّ ﷺ أَمَرَهُ اَنْ يَخْرُجَ فَيُنَادِيَ لَا صَلَاةَ إِلَّا بِقِرَاءَةِ فَاتِحَةِ الْكِتَابِ فَمَا زَادَ. رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు వారికి దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రకటించమని ఆదేశించారు. "సురయోఫాతిహా లేకుండా నమాజు కానేరదు అంతకు మించి ఎంతైనా ఖురాను పఠించవచ్చు" (అహ్మద్ మరియు అబూదావూద్)

**మతసిద్ధాంతం 199 : జహిరి నమాజులోని మొదటి రెండు రకాతులలో ఖురాను పఠనమునందు వరుస క్రమమును పాటించనక్కరలేదు.**

عَنْ أَنَسٍ كَانَ رَجُلٌ مِّنَ الْأَنْصَارِ يَؤُمُّهُمْ فِي مَسْجِدِ قُبَاءٍ وَكَانَ كُلَّمَا افْتَتَحَ سُورَةً يَقْرَءُ بِهَا لَهُمْ فِي الصَّلٰوةِ مِمَّا يَقْرَءُ بِهِ افْتَتَحَ بِقُلْ هُوَ اللّٰهُ أَحَدٌ حَتّٰى يَفْرُغَ مِنْهَا ثُمَّ يَقْرَءُ بِسُورَةٍ أُخْرٰى مَعَهَا وَكَانَ يَصْنَعُ ذٰلِكَ فِي كُلِّ رَكْعَةٍ . . . . . . . فَلَمَّا أَتَاهُمُ النَّبِيُّ ﷺ أَخْبَرُوهُ الْخَبَرَ فَقَالَ يَا فُلَانُ مَا يَمْنَعُكَ أَنْ تَفْعَلَ مَا يَأْمُرُكَ بِهِ أَصْحَابُكَ وَمَا يَحْمِلُكَ عَلٰى لُزُومِ هٰذِهِ السُّورَةِ فِي كُلِّ رَكْعَةٍ فَقَالَ إِنِّي أُحِبُّهَا فَقَالَ حُبُّكَ إِيَّاهَا أَدْخَلَكَ الْجَنَّةَ. رَوَاهُ الْبُخَارِيُّ. فِي حَدِيثٍ طَوِيلٍ

హజరత్ అనస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. ఒక అన్సారీ (మదీనావాసి) మస్జిదేఖుబాలో అన్సారులకు ఇమామత్ చేయుచుండెను. అతడు అన్ని జహిరీ నమాజుల అన్ని రకాతులలో మొదట సూరయో ఇఖ్లాస్ చదివిన తర్వాత ఇతర సూరా చదువుచుండెను. మహాప్రవక్త (స.అ.సం.) గారు విచ్చేయగా వారితో అన్సారులు ఈ విషయమును విన్నవించగా మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇమామ్‌తో ఈ విషయమును అడిగారు "నీవు ప్రజలు చెప్పునట్లుగా ఎందుకు అమలు చేయడము లేదు మరియు ఖిరాతుకు ముందు సూరయో ఇఖ్లాస్ ఎందుకు చదువుచున్నావు?" అన్సారుల ఇమామ్ ఇలా విన్నవించాడు "నేను సూరయే ఇఖ్లాస్‌ను ప్రేమించుచున్నాను" దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా సెలవిచ్చారు. సూరయె ఇఖ్లాస్‌పట్ల ప్రేమ నిన్ను స్వర్గానికి తీసుకొని వెళ్ళును." (బుఖారీ)

قَرَءَ الْأَحْنَفُ بِالْكَهْفِ فِي الْأُولٰى وَفِي الثَّانِيَةِ بِيُوسُفَ أَوْ يُونُسَ وَذَكَرَ أَنَّهُ صَلّٰى مَعَ عُمَرَ الصُّبْحَ بِهِمَا. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అహ్నాఫ్ (రజి) గారు ఫరజ్ నమాజులోని మొదటి రకాతులో సూరయే కహఫ్ మరియు రెండవ రకాతులో సూరయె యూసఫ్ లేక సూరయె యూనస్ చదివారు. ఆ తర్వాత ఇలా అన్నారు, "నేను హజరత్ ఉమర్ (రజి) గారితో కలిసి ఫజర్ నమాజు ఈ 2 సూరాలతోనే చదివితిని". (బుఖారీ)

**మతసిద్ధాంతం 200 : ఇమామ్ లేక ఒంటరిగా నమాజ్ చేయువాడు మొదటి రెండు రకాతులలో ఒకే సూరాను చదవవచ్చును.**

عَنْ مُعَاذِ بْنِ عَبْدِاللّٰهِ الْجُهَنِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: إِنَّ رَجُلًا مِّنَ الْجُهَيْنَةِ أَخْبَرَهُ أَنَّهُ سَمِعَ رَسُوْلَ اللّٰهِ ﷺ قَرَأَ فِي الصُّبْحِ إِذَا زُلْزِلَتْ فِي الرَّكْعَتَيْنِ كِلْتَيْهِمَا فَلَا أَدْرِيْ أَنَسِيَ أَمْ قَرَأَ ذٰلِكَ عَمْدًا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ జఆజ్ (రజి) బిన్ అబ్దుల్లాహ్ జుహనా గారు ఇలా అంటున్నారు. జుహైన కుటుంబంలోని ఒక వ్యక్తి నాకు ఇలా తెలిపాడు. అతడు దైవప్రవక్త (స.అ.సం.) గారిని ఫజర్ నమాజులోని రెండు రకాతులలో సూరయె జిల్‌జాల్ చదువుచుండగా వినెను. ఉల్లేఖనకర్త ఇలా అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా కావాలని చదివారో లేక మరచి చదివారో నాకు తెలియదు. (అబూదావూద్)

**మతసిద్ధాంతం 201 :** ఏ వ్యక్తికైన పవిత్ర ఖురాన్ బొత్తిగా జ్ఞాపకం లేకుంటే అతడు ఖిరాతు (ఖురాన్ పఠనం) స్థానే లాయిలాహ, ఇల్లల్లాహు, అల్హం దులిల్లాహి మరియు అల్లాహు అక్బర్ పఠించవలెను.

عَنْ رِفَاعَةَ بْنِ رَافِعٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ عَلَّمَ رَجُلًا الصَّلَاةَ فَقَالَ إِنْ كَانَ مَعَكَ قُرْآنٌ فَاقْرَأْ وَإِلَّا فَاحْمِدِ اللّٰهَ وَكَبِّرْهُ وَهَلِّلْهُ ثُمَّ ارْكَعْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హజరత్ రఫాఅహ: బిన్ రాఫె (రజి) గారు ఇలా తెలిపారు మహాప్రవక్త (స.అ.సం.) గారు ఒక వ్యక్తిని నమాజు నేర్పారు. ఆ పిదప అతనికి ఇలా ఆదేశించారు. " ఒక వేళ నీకు ఖురాన్ జ్ఞాపకం ఉంటే దానిని చదువుము, లేకున్న అల్‌హందు లిల్లాహ్, అల్లాహు అక్బర్ మరియు లాయిలాహఇల్లాల్లహ్‌హ చదివి రుకూ చేసుకొనుము." (అబూదావూద్ మరియు తిర్మిజి)

**మతసిద్ధాంతం 202 :** ఖురాన్ చదువునప్పుడు వివిధ సురాలలో ప్రశ్నార్థకం ఉన్న వాక్యములకు జవాబుగా ఈ క్రింది పదములు చెప్పుట మస్నూన్

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا قَرَأَ سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلٰى قَالَ سُبْحَانَ رَبِّيَ الْأَعْلٰى. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ అబ్దుల్లా ఇబ్నె అబ్బాస్ (రజి) గారి ఉల్లేఖన దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజులో సబ్బిహిస్మి రబ్బికల్ ఆలా (తమ గొప్ప మహిమగల ప్రభువు స్తోత్రము చేయుము) అని చదివినప్పుడు అందుకు జవాబుగా "సుబ్హానరబ్బియల్ ఆలా" (నా గొప్ప మహిమగల ప్రభువు పరమ పవిత్రుడు) అని చెప్పెడి వారు. (అబూదావూద్).

عَنْ أَبِيْ هُرَيْـرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: مَنْ قَرَأَ مِنْكُمْ وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ فَانْتَهٰى إِلٰى أَلَيْسَ اللّٰهُ بِأَحْكَمِ الْحَاكِمِيْنَ فَلْيَقُلْ «بَلٰى وَأَنَا عَلٰى ذٰلِكَ مِنَ الشَّاهِدِيْنَ» وَمَنْ قَرَأَ لَا أُقْسِمُ بِيَوْمِ الْقِيَامَةِ فَانْتَهٰى إِلٰى أَلَيْسَ ذٰلِكَ بِقَادِرٍ عَلٰى أَنْ يُّحْيِيَ الْمَوْتٰى فَلْيَقُلْ «بَلٰى» وَمَنْ قَرَأَ وَالْمُرْسَلَاتِ فَبَلَغَ فَبِأَيِّ حَدِيْثٍ بَعْدَهُ يُؤْمِنُوْنَ فَلْيَقُلْ «آمَنَّا بِاللّٰهِ». رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా అంటున్నారు. అల్లాహ్ అంతిమ సందేశహరులు (స.అ.సం.) ఇలా ఆదేశించారు. "ఎవరైనా సూరయె "వత్తీని వజ్జైతూన్" పఠించుచూ"అలైసల్లాహు బి అహ్కమిల్ హాకిమీన్." (అల్లాహ్ సమస్త అధికారుల కంటె గొప్ప సర్వాధికారి కాదా?) వరకు చేరినప్పుడు, దానికి జవాబు ఇలా చెప్పవలెను. "బలావఅన అలాజాలిక మినష్షాహిదీన్" (ఔను. నిశ్చయంగా అల్లాహ్ సమస్త అధికారుల కంటె గొప్ప సర్వాధికారి అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను). ఏ వ్యక్తి అయిన సూరయెఖియామత్ పఠించుచూ "అలైస జాలిక బిఖాదిరిన్ అలా అన్ యుహ్ యియల్ యౌతా" (అల్లాహ్ మృతులను సజీవులుగా చేయు శక్తి లేనివాడా) వరకు చేరినప్పుడు దానికి జవాబుగా "బలా" (ఎందుకు కాదు? నిశ్చయంగా శక్తి గల వాడు) అని పలుకవలెను. మరియు సూరయెముర్సలాత్ చదువు వ్యక్తి "ఫబిఅయ్యి హదీసిన్ బదహూ యూమినూన్ (ఓ తిరస్కారులారా మీరు ఈ ఖురాన్‌ను విశ్వశించకుంటే మరి దేనిని విశ్వసిస్తారు?) వరకు చదివినప్పుడు దానికి జవాబుగా ఇలా చెప్పవలెను ఆమన్నా బిల్లాహి (మేము అల్లాహ్‌పై విశ్వాసముంచితిమి) (అబూదావూద్)

**మతసిద్ధాంతం 203 : ఖురాన్ పఠనము చేయునప్పుడు సజ్దావాక్యము వచ్చినచో పఠించువారును, వినువారును సజ్దాచేయవలెను.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقْرَأُ الْقُرْآنَ فَيَقْرَأُ سُوْرَةً فِيْهَا سَجْدَةٌ فَيَسْجُدُ وَنَسْجُدُ مَعَهُ. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) గారు ఇలా తెలిపారు. దైవప్రవక్త (స.అ.నం.) గారు ఖురాన్ చదువుచూ సజ్దావాక్యం వద్దకు వచ్చినప్పుడు వారు స్వయంగా సజ్దా చేసెడివారు. మరియు మేమందరం కూడా సజ్దా చేసెడివారలము (ముస్లిం)

**మతసిద్ధాంతం 204 : సజ్దయె తిలావత్ చేయునప్పుడు చదవవలసిన మస్నూన్ దువా**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ ﷺ يَقُوْلُ فِيْ سُجُوْدِ الْقُرْآنِ بِاللَّيْلِ «سَجَدَ وَجْهِيَ لِلَّذِيْ خَلَقَهُ وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ بِحَوْلِهِ وَقُوَّتِهِ» رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ.

హజరత్ ఆయిషా (రజి యల్లాహు అన్ హా) గారు ఇలా ఉల్లేఖించారు, మహాప్రవక్త (స.అ.నం.) గారు రాత్రి వేళ నమాజులో నిలబడినప్పుడు సజ్దయె తిలావత్ చేసినప్పుడు ఇలా పఠించేవారు, "నా ముఖము దానిని సృష్టించిన అల్లాహ్‌కు సజ్దా చేసినది. ఆయన దానిని (తలను) సృష్టించిన దానిలో తన మహిమ మరియు శక్తితో చెవులను, కండ్లను నియమించెను." (అబూదావూద్, తిర్మిజీ మరియు నసాయి)

**సిద్ధాంతం 205 : సజ్దయె తిలావత్ వాజిబ్ కాదు.**

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَرَأْتُ عَلَى النَّبِيِّ ﷺ اَلنَّجْمَ فَلَمْ يَسْجُدْ فِيْهَا. مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ జైద్‌బిన్ సాబిత్ (రజి) గారు ఇలా తెలిపారు. నేను మహాప్రవక్త (స.అ.నం.) గారి ముందు 'సూరయె నజమ్' పఠించితిని. అప్పుడు ప్రవక్త (స.అ.నం.) గారు సజ్దయె తిలావత్ చేయలేదు. (బుఖారీ మరియు ముస్లిం)

**మతసిద్ధాంతం 206 : రుకూ చేయుటకు ముందు మరియు తరువాత, తక్బీరే తహ్రీమాలో చేసినట్లు రెండు చేతులు భుజముల వరకు ఎత్తవలెను**

హజరత్ ఇబ్నె ఉమీర్ ఉల్లేఖన : ప్రవక్త (స.అ.సం) గారు నమాజు ప్రారంభములో రుకూ చేయునపుడు, మరియు రుకూ నుండి తలెత్తునపుడు, రెండు చేతులు భుజముల వరకు ఎత్తేవారు... (చివరకు) (బుఖారి)

**మతసిద్ధాంతం 207 : 3 లేక 4** రాకాతుల నమాజులలో **2**వ రకాతు పూర్తి చేసి 3వ రకాతు కొరకు లేచినప్పుడు కూడా "రఫయె యదైన్" (రెండు చేతులు చెవుల వరకు ఎత్తుట) మసూన్.

عَنْ نَافِعٍ اَنَّ ابْنَ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا كَانَ إِذَا دَخَلَ فِي الصَّلَاةِ كَبَّرَ وَ رَفَعَ يَدَيْهِ وَإِذَا رَكَعَ رَفَعَ يَدَيْهِ وَإِذَا قَالَ سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهُ رَفَعَ يَدَيْهِ وَإِذَا قَامَ مِنَ الرَّكْعَتَيْنِ رَفَعَ يَدَيْهِ وَرَفَعَ ذٰلِكَ ابْنُ عُمَرَ إِلَى النَّبِيِّ ﷺ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ నాఫే (రజి) గారు ఇలా తెలిపారు. హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి యల్లాహు అన్ హుమా) గారు నమాజు ప్రారంభించినప్పుడు అల్లాహుఅక్బర్ అని చెప్పి రెండు చేతులను ఎత్తెడి వారు మరియు రుకూ చేయునప్పుడు రెండు చేతులు ఎత్తెడి వారు మరియు ఇలా పలికేవారు, "దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలాగే చేయుచుండిరి" (బుఖారీ)

**మతసిద్ధాంతం 208 :** రుకూలో ఏడుమస్నూన్ దువాలు ఉన్నవి. వాటిలో రెండు ఇవి.

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ لَمَّا نَزَلَتْ فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ اِجْعَلُوْهَا فِيْ رُكُوْعِكُمْ فَلَمَّا نَزَلَتْ سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلٰى قَالَ اِجْعَلُوْهَا فِيْ سُجُوْدِكُمْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَةَ وَالدَّارِمِيُّ.

హజరత్ ఉఖ్‌బాబిన్ ఆమిర్ (రజి) గారు ఇలా తెలిపారు. ఖురాను వాక్యము "ఫసబ్బిహ్ బిస్మి రబ్బికల్ అజీమ్." అవతరించినప్పుడు దైవప్రవక్త (స.అ.సం.) గారు దానిని రుకూలో చదువుడని ఆదేశించిరి.

మరల "ఫసబ్బిహ్‌బిఅస్మి రబ్బికల్ అలా" అను వాక్యము అవతరించినప్పుడు మహాప్రవక్త (స.అ.సం.) గారు దానిని సజ్‌దాలో చదువుడని ఆదేశించిరి.

వివరణ : "ఫసబ్బిహ్ బిస్మి రబ్బికల్‌అజీమ్" అనగా సుబ్‌హాన రబ్బియల్ అజీమ్ మరియు సజ్‌దాలో ఈ తస్ బీహ్ చదివెడివారు. "సుబ్‌బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వ్రరూహ్" (ముస్లిం)

**మతసిద్ధాంతం 209 : రుకూలో రెండు చేతుల వ్రేళ్ళూ విప్పి గట్టిగా నొక్కి మోకాళ్ళపై ఉంచవలెను. (బుఖారీ)**

**మతసిద్ధాంతం 210 : సజ్దా స్థితిలో చేతి వ్రేళ్ళను కలిపి యుంచవలెను**

عَنْ وَائِلِ ابْنِ حُجْرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا رَكَعَ فَرَّجَ بَيْنَ أَصَابِعِهِ وَإِذَا سَجَدَ ضَمَّ أَصَابِعَهُ رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالْحَاكِمُ.

హజరత్ వాయిల్ బిన్ హుజ్‌ర్ (రజి) గారు ఉల్లేఖించుచున్నారు. మహాప్రవక్త (స.అ.సం) గారు రుకూ చేసినపుడు తమ చేతివ్రేళ్ళను విప్పి వెడల్పుగా ఉంచుతారు. మరియు సజ్దా చేసినపుడు వాటిని దగ్గరగా అమర్చుకుంటారు. (అబూదావూద్ మరియు హాకిం)

وَلِلْبُخَارِيِّ إِذَا رَكَعَ أَمْكَنَ يَدَيْهِ مِنْ رُكْبَتَيْهِ.

బుఖారి గారి ఉల్లేఖనలో యిలా ఉంది : ప్రవక్త (స.అ.సం) గారు రుకూ చేసినపుడు తమ మోకాళ్ళను గట్టిగా పట్టుకుంటారు.

**మతసిద్ధాంతం 211 : రుకూ చేయునప్పుడు నడుము సమముగా ఉంచవలెను. మరియు నడుముకు సమానముగా తలను ఉంచవలెను. హెచ్చు తగ్గులు ఉండరాదు.**

**మతసిద్ధాంతం 212 : రుకూలో ఎంత వంగవలె నంటే వీపు మీద నీటితో నిండిన పాత్ర వుంచితే ఆ నీరు క్రింద పడకూడదు. (పాత్రదొర్లకూడదు.)**

وَلِمُسْلِمٍ عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا . . . وَكَانَ إِذَا رَكَعَ لَمْ يُشْخِصْ رَأْسَهُ وَلَمْ يُصَوِّبْهُ وَلٰكِنْ بَيْنَ ذٰلِكَ.

హజరత్ ఆయిషా (రజి) గారు లా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు రుకూ చేయునప్పుడు తమ శిరస్సును నడుము కంటె ఎత్తుగా కానీ తగ్గుగా కానీ పెట్టరు. అనగా నడుముకు సమానముగా శిరస్సును ఉంచెడివారు. ( ముస్లిం)

عَنْ أَبِيْ بَرْزَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا رَكَعَ لَوْ صُبَّ عَلٰى ظَهْرِهٖ مَاءٌ لَاسْتَقَرَّ رَوَاهُ الطَّبْرَانِيُّ

హజరత్ అబూహురైరా (రజి) గారు ఇలా వక్కాణించారు. మహాప్రవక్త (స.అ.సం) గారు రుకూ చేయునప్పుడు ఎంతవరకు వంగేవారంటే వారి వీపు మీద నీరు పోసినచో అది దొర్లిపోయేదిగాదు. (తబ్రాని)

**మతసిద్ధాంతం 213 : రుకూ సజ్‌దాలు సరిగా చేయనివాడు నమాజు దొంగ.**

عَنْ أَبِيْ قَتَادَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : أَسْوَأُ النَّاسِ سَرِقَةً الَّذِيْ يَسْرِقُ مِنْ صَلَاتِهٖ قَالُوْا يَا رَسُوْلَ اللّٰهِ ﷺ وَكَيْفَ يَسْرِقُ مِنْ صَلَاتِهٖ قَالَ لَا يُتِمُّ رُكُوْعَهَا وَلَا سُجُوْدَهَا . رَوَاهُ أَحْمَدُ .

హజరత్ అబూఖతాదా (రజి) గారు ఉల్లేఖించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. నమాజు దొంగ మహానీచుడైన దొంగ. ప్రజలు విన్నవించారు ఓ ప్రవక్తా (స.అ.సం.) నమాజులో దొంగతనము ఎలాంటిది? ప్రవక్త (స.అ.స.o.) ఆదేశించారు. "రుకూ, సజ్‌దాలు సరిగా చేయని వాడు నమాజు దొంగ." (అహ్మద్)

**మతసిద్ధాంతం 214 : రుకూలో దాఖలు అయ్యే వ్యక్తి జమాఅత్ నమాజు ముగిసిన పిదప ఆ రకాతును మరల చదువుకొనవలెను.**

**మతసిద్ధాంతం 215 : రుకూలో పరుగెత్తుకొని వచ్చి దాఖలు అగుట నిషిద్ధము.**

عَنْ أَبِيْ بَكْرَةَ أَنَّهُ انْتَهٰى إِلَى النَّبِيِّ ﷺ وَهُوَ رَاكِعٌ فَرَكَعَ قَبْلَ أَنْ يَصِلَ إِلَى الصَّفِّ ثُمَّ مَشٰى إِلَى الصَّفِّ فَذَكَرَ ذٰلِكَ لِلنَّبِيِّ ﷺ فَقَالَ زَادَكَ اللّٰهُ حِرْصًا وَلَا تَعُدْ . رَوَاهُ الْبُخَارِيُّ

హజరత్ అబూబక్రా (రజి) గారితో ఉల్లేఖించబడినది. ఒకప్పుడు ప్రవక్త (స.అ.సం.) గారు రుకూలో ఉండిరి హజరత్ అబూబక్ర గారు పంక్తికి మునుపే రుకూచేసి అదేస్థితిలో పంక్తికి చేరుకున్నారు. ఆవిషయం దైవప్రవక్తగారికి తెలుపబడింది. అప్పుడు ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా అనిరి "ఓ అబూబక్ర: (రజి) అల్లాహ్ ఆసక్తిని పెంచుగాక; ఇక మీదట ఇలా చేయకు (బుఖారీ)

వివరణ: ఫలా తఉద్ అను పదమునకు ఆరకాతును లెక్కించకు అని కూడా అర్థము వచ్చే ఆస్కారము కలదు.

**మతసిద్ధాంతం 216 :** రుకు మరియు సిజ్దాలో ఖురాన్ పఠించుట నిషిద్ధము అబ్దుల్లా హ్‌బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా అంటున్నారు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَلَا إِنِّيْ نُهِيْتُ أَنْ أَقْرَأَ الْقُرْاٰنَ رَاكِعًا أَوْ سَاجِداً رَوَاهُ مُسْلِمٌ.

దైవప్రవక్త (స.అసం.) గారు ఇలా ప్రవచించారు. "జనులారా జ్ఞాపకము ఉంచుకొనుడు రుకూసజ్దాలలో ఖురాన్ పఠనమునుండి నాకు నివారించటం జరిగింది." (ముస్లిం)

**మతసిద్ధాంతం 217 :** రుకూ తర్వాత ప్రశాంతముగా నిటారుగా నిలచుట నిలబడాలి.

عَنْ ثَابِتٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ أَنَسٌ يَنْعَتُ لَنَا صَلاَةَ النَّبِيِّ ﷺ فَكَانَ يُصَلِّيْ فَإِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ قَامَ حَتّٰى نَقُوْلَ قَدْ نَسِيَ. رَوَاهُ الْبُخَارِيُّ

హజరత్ సాబిత్ (రజి) గారు ఇలా అన్నారు. హజరత్ అనస్ (రజి) గారు మాముందు దైవ ప్రవక్త (స.అసం.) గారినమాజును గురించి ప్రస్తావించునప్పుడు స్వయంగా నమాజు చదివి మాకు చూపించెడివారు రుకూ నుండి తలెత్తి "ఖామా" కొరకు నిలచినప్పుడు చాలా సమయము వరకు నిలచేవారు అది చూచి అనస్ (రజి) గారు సజ్దాలో పోవుట మరచిపోయారేమోనని మాకు అనుమానము కలిగేది. (బుఖారీ)

قَالَ أَبُوْ حُمَيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ فَإِذَا رَفَعَ رَأْسَهُ اِسْتَوٰى حَتّٰى يَعُوْدَ كُلُّ فَقَارٍ مَكَانَهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అబూహుమైద్ (రజి) గారు ఇలా పలికారు : దైవప్రవక్త (స.అ.సం.) గారు రుకూ నుండి తల ఎత్తినప్పుడు నిటారుగా నిలబడే వారు. కడకు ఎముకల ప్రతి జోడు తన స్థానమునందు నిలబడేది (బుఖారీ)

వివరణ : రుకూ తర్వాత నిటారుగా నిలచి ఉండుటను ఖౌమా అంటారు "ఖౌమా" సమయమున చేతులు కట్టుట లేక వ్రేలాడ పెట్టుటను గురించి హదీసులోను వివరణ దొరకదు కావున రెండు విధములు సరియైనవే.

**మతసిద్ధాంతం 218 : ఖౌమాలో చదవవలసిన మస్నూన్ దుఆ**

عَنْ رِفَاعَةَ بْنِ رَافِعٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا نُصَلِّيْ وَرَآءَ النَّبِيِّ ﷺ فَلَمَّا رَفَعَ رَأْسَهُ مِنَ الرَّكْعَةِ قَالَ: سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهُ فَقَالَ رَجُلٌ وَرَآءَهُ رَبَّنَا وَلَكَ الْحَمْدُ حَمْداً كَثِيْراً طَيِّباً مُبَارَكاً فِيْهِ. فَلَمَّا انْصَرَفَ قَالَ مَنِ الْمُتَكَلِّمُ آنِفاً؟ قَالَ أَنَا. قَالَ: رَأَيْتُ بِضْعَةً وَثَلَاثِيْنَ مَلَكاً يَبْتَدِرُوْنَهَا أَيُّهُمْ يَكْتُبُهَا أَوَّلَ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ రఫా అహ్ బిన్ రాఫీ (రజి) గారు ఇలా తెలుపుచున్నారు. మేము దైవ ప్రవక్త (స.అ.సం.) గారి వెనుక నమాజు చదవుచుంటిమి. వారు రుకూ నుండి తల ఎత్తినప్పుడు ఇలా అన్నారు. "సమి అల్లాహు లిమన్ హమిదహ్" (అనగా స్తోత్రము చేసిన వాని స్తోత్రమును అల్లాహ్ వినెను) ముఖ్తదీలోని ఒక వ్యక్తి దానికి జవాబుగా ఇలా అనెను. "రబ్బనావలకల్ హంద్, హందన్ కసీరన్ తయ్యిబన్‌ముబారకన్ ఫీహ్" (అనగా ఓ మా ప్రభువా! స్తోత్రములు నీకే చెల్లును అత్యధిక పొగడ్తలు మఱియు స్తోత్రములు, పరమ పవిత్రతలు మఱియు అనంత శుభములు అందుగలవు.) దైవ ప్రవక్త (స.అ.సం.) నమాజు ముగించిన పిదప ఈ వాక్యములు ఎవరు పలికిరి" అని అడిగారు. అతడు విన్నవించాడు. "నేనే ఓ దైవప్రవక్తా (స.అ.సం.)!" ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "నేను ముప్పదికి ఎక్కువ దైవదూతలను ఈ వాక్యముల పుణ్యఫలమును వ్రాయుటకు ముందంజవేయుచుండగా చూచాను." (బుఖారి)

**మతసిద్ధాంతం 219 : సజ్దా ఏడు అంగములపై చేయవలెను.**

**మతసిద్ధాంతం 220 : సజ్దాలో ముక్కు నేలకు తప్పక తగలవలెను.**

**మతసిద్ధాంతం 221 : నమాజులో గుడ్డలు మఱియు వెంట్రుకలను సర్దుకొనుట లేక వానిని అలంకరించుకొనుట నిషిద్ధము.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ النَّبِيُّ ﷺ : أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلٰى سَبْعَةِ أَعْظُمٍ عَلَى الْجَبْهَةِ وَأَشَارَ بِيَدِهِ عَلٰى أَنْفِهِ وَالْيَدَيْنِ وَالرُّكْبَتَيْنِ وَأَطْرَافِ الْقَدَمَيْنِ وَلَا نَكْفِتُ الثِّيَابَ وَالشَّعْرَ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారిలా ప్రవచించారు. "నాకు ఏడు అంగములపై సజ్దా చేయుమని ఆదేశించబడినది." "నొసలు" ఇలా అంటూ ప్రవక్త (స.అ.సం.) గారు తమ చేతితో ముక్కువైపునకు సైగ చేసిరి. రెండు చేతులు, రెండు మోకాళ్లు మఱియు రెండ్లు కాళ్ల ప్రేళ్లు మఱియు వారు ఇలా వక్కాణించిరి మేము నమాజులో గుడ్డలను మఱియు వెంట్రుకలను సర్దుకొనకూడదు." అని నాకు ఆదేశించబడినది. (బుఖారీ)

**మతసిద్ధాంతం 222 : సజ్దాబాగా ప్రశాంతముతో చేయవలెను.**

**మతసిద్ధాంతం 223 : సజ్దాలో బాహువులు భూమి మీద పరచకూడదు.**

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِعْتَدِلُوْا فِي السُّجُوْدِ وَلَا يَبْسُطْ أَحَدُكُمْ ذِرَاعَيْهِ اِنْبِسَاطَ الْكَلْبِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్ (రజి) గారు ఇలాతెలిపారు : దైవప్రవక్త (స.సం.) గారిలా ప్రవచించారు. "సజ్దా ప్రశాంతముగా చేయుడు మఱియు మీలో ఎవరైననూ సజ్దాలో తమ బాహువులను కుక్కవలె పరచరాదు." (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 224 : సజ్దాలో తొడలను కడుపునుండి వేరుగా నుంచవలెను.**

عَنْ أَبِيْ حُمَيْدِ السَّاعِدِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ فِي صِفَةِ صَلَاةِ رَسُوْلِ اللّٰهِ ﷺ قَالَ : وَإِذَا سَجَدَ فَرَّجَ بَيْنَ فَخِذَيْهِ. غَيْرَ حَامِلٍ بَطْنَهُ عَلٰى شَيْءٍ مِنْ فَخِذَيْهِ رَوَاهُ أَبُوْ دَاوُدَ

హజ్రత్ అబూహుమైద్ సాయిదీ (రజి) గారు మహా ప్రవక్త (స.అ.సం.) గారి నమాజు విధానమును తెలుపుచూ ఇలా అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు సజ్దా చేయునప్పుడు తమ తొడలను (కలపక) వేరుగా నుంచెడి వారు మఱియు వారి పొట్టతొడలతో బొత్తిగా (కలవక) దూరముగా నుండెడిది. (అబూదావూద్)

**మతసిద్ధాంతం 225 : సజ్దాలో మోచేతులు పొట్టనుండి వేరుగా మఱియు తెఱచి ఉంచవలెను.**

عَنْ مَيْمُونَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ ﷺ إِذَا سَجَدَ لَوْ شَاءَتْ بَهْمَةٌ أَنْ تَمُرَّ بَيْنَ يَدَيْهِ مَرَّتْ. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ మైమూనా (రజి యల్లాహు అన్హా) గారు ఉల్లేఖించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు సజ్దా చేసినప్పుడు మేక పిల్ల వారి పొట్ట క్రింది నుండి వెళ్ళవలసినప్పుడు మేకపిల్ల వారి పొట్టక్రింది నుండి వెళ్ళి పోయ్యేది (ముస్లిం)

**మతసిద్ధాంతం 226 : సజ్దాలో రెండు చేతులు, భుజాలకు సమానంగా ఉండవలెను.**

وَعَنْ أَبِي حُمَيْدٍ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا سَجَدَ أَمْكَنَ أَنْفَهُ وَجَبْهَتَهُ مِنَ الْأَرْضِ وَنَحَّى يَدَيْهِ عَنْ جَنْبَيْهِ وَوَضَعَ كَفَّيْهِ حَذْوَ مَنْكِبَيْهِ رَوَاهُ أَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَصَحَّحَهُ.

హజరత్ అబూహుమైద్ (రజి) గారు ఇలా ప్రవచించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు సజ్దాలో తమ ముక్కు మరియు నొసలు నేల మీద ఉంచెడివారు. మరియు చేతులు తమ శరీరంనుండి వేరుగా నుంచెడివారు. మరియు చేతులను భుజమునకు సమానంగా ఉంచెడివారు. (అబూదావూద్, తిర్మిజి)

**మతసిద్ధాంతం 227 : సజ్దాలో కాళ్ళవ్రేళ్ళు ఖిబ్లావైపునకు తిరిగి ఉండవలెను.**

قَالَ أَبُو حُمَيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ يَسْتَقْبِلُ بِأَطْرَافِ رِجْلَيْهِ الْقِبْلَةَ رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అబూహుమైద్ (రజి) గారు ఇలా వక్కాణించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు తమ కాళ్ళ వ్రేళ్ళను ఖిబ్లావైపునకు ఉంచెడివారు. (బుఖారీ)

**మతసిద్ధాంతం 228 : సజ్దా మరియు రుకూలో చదవ వలసిన తస్బీహ్ కనీసం మూడు సార్లు ఉండవలెను. అంతకు తక్కువగా ఉండకూడదు.**

**మతసిద్ధాంతం 229 :** సజ్దలో 12 మస్నూన్ తస్బీహాత్ (స్తోత్రములు) ఉన్నవి. వాటిలో రెండు ఈ క్రింద తెలుప బడుచున్నవి.

عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا سَجَدَ أَحَدُكُمْ فَقَالَ فِيْ سُجُوْدِهٖ سُبْحَانَ رَبِّيَ الْأَعْلٰى ثَلَاثَ مَرَّاتٍ فَقَدْ تَمَّ سُجُوْدُهٗ وَذٰلِكَ أَدْنَاهُ . رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوٗدَ وَابْنُ مَاجَه

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ మస్ఊద్ (రజి) గారు ఇలా అంటున్నారు దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "ఎవరైనా సజ్దా చేస్తే 'సుబ్హానరబ్బియల్ అలా' అని మూడు సార్లు పలికితే అతని సజ్దా పూర్తి అగును. కాని ఇది అన్నింటి కంటె తక్కువ సంఖ్య. (తిర్మిజి, అబూదావూద్, ఇబ్నెమాజా)

రెండవ తస్బిహ్ సిద్ధాంతం 228 క్రింద చూచుకొనవచ్చును.

**మతసిద్ధాంతం 230 :** ఇమామ్ సజ్దాలో వెళ్ళినప్పుడు ముఖ్తది 'ఖౌమా' నుండి సజ్దాలోనికి వెళ్ళవలెను.

عَنِ الْبَرَاءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا مَعَ رَسُوْلِ اللّٰهِ ﷺ لَا يَحْنِيْ أَحَدٌ مِّنَّا ظَهْرَهٗ حَتّٰى نَرَاهُ قَدْ سَجَدَ . رَوَاهُ مُسْلِمٌ .

హజరత్ బరా (రజి) గారు ఇలా తెలుపుచున్నారు. మేము దైవప్రవక్త (స.అ.సం.) గారి వెనుక నమాజు చదువునప్పుడు మహాప్రవక్త (స.అ.సం.) గారిని సజ్దాలో చూడనంత వరకు మాలోని ఏ వ్యక్తియు సజ్దాకొరకు తమ వీపును వంచెడివాడు కాదు. (ముస్లిం)

**మతసిద్ధాంతం 231 :** జల్సా (రెండు సజ్దాల మధ్యలో కూర్చొనుట)యందు చదవవలసిన మస్నూన్ దువా ఇది.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ النَّبِيُّ ﷺ يَقُوْلُ بَيْنَ السَّجْدَتَيْنِ : «اَللّٰهُمَّ اغْفِرْ لِيْ وَارْحَمْنِيْ وَاهْدِنِيْ وَعَافِنِيْ وَارْزُقْنِيْ .» رَوَاهُ أَبُوْ دَاوٗدَ وَالتِّرْمِذِيُّ .

హజరత్ అబుల్లాహ్‌బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా ప్రవచించారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు రెండు సజ్దాల మధ్య ఈ దువా చదివెడివారు. "అల్లాహుమ్మ గ్ఫిర్‌లీ వర్‌హమ్నీ వహ్ దినీ వఆఫిని వర్జుఖ్‌నీ" (ఓ అల్లాహ్! నన్ను క్షమించుము, నన్ను కనికరించుము, నాకు సన్మార్గము ప్రసాదించుము, నన్ను సురక్షితంగా ఉంచుము మరియు నాకు ఆహారం ప్రసాదించుము) (అబూదావూద్, తిర్మిజి)

**మతసిద్ధాంతం 232 :** రుకూ, సజ్దా, ఖౌమ మరియు జల్సా తొందరపాటు లేకుండా ప్రశాంతంగా, క్రమబద్ధంగా. (ఒకటి పెద్దది ఒకటి చిన్నది లేకుండా) దాదాపు అన్నింటిని ఒకే మాదిరిగా చేయవలెను.

عَنِ الْبَرَآءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ رُكُوعُ النَّبِيِّ ﷺ وَسُجُودُهُ وَإِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوعِ وَبَيْنَ السَّجْدَتَيْنِ قَرِيباً مِنَ السَّوَآءِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ బరా (రజి) గారు ఇలా వక్కాణించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారి రుకూ ఖౌమ, సజ్దా మరియు రెండు సజ్దాల మధ్య కూర్చొను జల్సా దాదాపు సమానంగా ఉండెడివి (బుఖారీ)

**మతసిద్ధాంతం 233 :** మొదటి మరియు 3వ రకాతులలో రెండవ సజ్దా చేసిన పిదప కొంచెం సేపు కూర్చొనుట మస్నూన్ దీనిని జల్సయె ఇస్తిరాహత్ (విశ్రాంతి కొరకు కూర్చొనుట), అంటారు.

عَنْ مَالِكِ بْنِ الْحُوَيْرِثِ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّهُ رَأَى النَّبِيَّ ﷺ يُصَلِّي فَإِذَا كَانَ فِي وِتْرٍ مِنْ صَلَاتِهِ لَمْ يَنْهَضْ حَتّٰى يَسْتَوِيَ قَاعِداً. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ మాలిక్ బిన్ హువైరిస్ (రజి) గారు ఇలా అన్నారు : దైవప్రవక్త (స.అ.సం.) గారిని నమాజు చేయు చుండగా చూచితిని. వారు నమాజులోని బేసిరకాతులలో (అనగా మొదటి మరియు మూడవ రకాతులలో నున్నప్పుడు) రెండవ సజ్దా తర్వాత కొంచెంసేపు స్థిమితంగా కూర్చొనెడివారు. తర్వాత 'ఖియామ్' కొరకు నిలబడే వారు. (బుఖారీ)

**మతసిద్ధాంతం 234 :** తషహ్హుద్‌లో చూపుడు వ్రేలు ఎత్తుట మస్నూన్

**మతసిద్ధాంతం 235 : తషహ్హుద్‌లో కుడి చేయి కుడి మోకాలు మీదను ఎడమ చేయి ఎడమ మోకాలు మీదనుంచవలెను హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ జుబైర్ (రజి) గారు ఇలా ప్రవచించారు.**

عَنْ عَبْدِاللّٰهِ بْنِ زُبَيْرٍ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا قَعَدَ يَدْعُوْ وَضَعَ يَدَهُ الْيُمْنٰى عَلٰى فَخِذِهِ الْيُمْنٰى وَيَدَهُ الْيُسْرٰى عَلٰى فَخِذِهِ الْيُسْرٰى وَأَشَارَ بِإِصْبَعِهِ السَّبَابَةِ وَوَضَعَ إِبْهَامَهُ عَلٰى إِصْبَعِهِ الْوُسْطٰى. رَوَاهُ مُسْلِمٌ.

దైవప్రవక్త (స.అ.సం.) గారు అచతహియ్యాత్ కొరకు కూర్చొనినప్పుడు కుడిచేతిని కుడి మోకాలు మీదను, ఎడమ చేతిని ఎడమ మోకాలు మీదను ఉంచెడి వారు. మరియు తమ బొటన వ్రేలును మధ్య వ్రేలితో కలిపి గుండ్రమైన వృత్తంగా చేసి చూపుడు వ్రేలును పైకి ఎత్తెడి వారు. (ముస్లిం)

**మతసిద్ధాంతం 236 : చూపుడు వ్రేలును ఎత్తుట షైతాను బల్లెముతో కొట్టుట కంటె కఠినమైనది.**

عَنْ نَافِعٍ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَهِيَ أَشَدُّ عَلَى الشَّيْطَانِ مِنَ الْحَدِيْدِ يَعْنِي السَّبَابَةَ. رَوَاهُ أَحْمَدُ.

హజరత్ నాఫీ (రజి) గారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. చూపుడు వ్రేలును ఎత్తుట (అత్తహియాతులో) ఆ సైతానును ఖడ్గము లేక బల్లెముతో కొట్టుట కంటే కఠినమైనది. (అహ్మద్)

**మతసిద్ధాంతం 237 : తషహ్హుద్‌లో చదవ వలసిన మస్నూన్ దువా ఇలా వుంది.**

عَنْ عَبْدِاللّٰهِ بْنِ مَسْعُوْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ اِلْتَفَتَ إِلَيْنَا رَسُوْلُ اللّٰهِ ﷺ فَقَالَ : إِذَا صَلّٰى أَحَدُكُمْ فَلْيَقُلْ : «اَلتَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ اَلسَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللّٰهِ وَبَرَكَاتُهُ اَلسَّلَامُ عَلَيْنَا وَعَلٰى عِبَادِ اللّٰهِ الصَّالِحِيْنَ أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ» ثُمَّ لِيَتَخَيَّرْ مِنَ الدُّعَاءِ

أَعْجَبَهُ إِلَيْهِ فَيَدْعُوا مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ మస్ ఊద్ (రజి) గారు ఇలా అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు మా వైపునకు తిరిగి ఇలా ప్రబోధించారు. "మీరు నమాజు చేయునప్పుడు ఇలా పలుకుడు. (అత్త హియాతు లిల్లాహి.... అబ్ దుహు వరసూలుహు వరకు)." సమస్త నోటితోను, శరీరముతోను, ధనము తోనూ చేయు ఆరాధనలు కేవలము అల్లాహ్‌కే చెందును. ఓ దైవప్రవక్తా మీ పై అల్లాహ్ వైపునుండి సలామ్ మరియు ఆయన కారుణ్యము, సంమస్త శుభములు కలుగుగాక! మాపైననూ మరియు సత్‌ప్రవర్తకులైన అల్లాహ్ భక్తులపై కూడా సలామ్ అగుగాక! అల్లాహ్ తప్పవేరు దైవము లేదని నేను సాక్షమిచ్చుచున్నాను. మరియు హజరత్ ముహమ్మద్ (స.అ.సం.) గారు అల్లాహ్ సేవకులును మరి ఆయన సందేశహరులును అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను." ఆ తరువాత నమాజు చేయు వ్యక్తి తనకొరకు ఇష్టమున్న ప్రార్థనను చేసుకొనవలెను. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 238 : మొదటి ఖాయిదా తప్పవిసరి**

**మతసిద్ధాంతం 239 :** నమాజు ఆచరించు వ్యక్తి మొదటి ఖాయిదా మరచి పోతే అతడు సజ్‌దయే సహూ చేసికొనవలెను.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ مَالِكٍ بْنِ بُحَيْنَةَ قَالَ صَلّٰى بِنَا رَسُوْلُ اللّٰهِ ﷺ اَلظُّهْرَ فَقَامَ وَعَلَيْهِ جُلُوْسٌ فَلَمَّا كَانَ فِيْ آخِرِ صَلَاتِهِ سَجَدَ سَجْدَتَيْنِ وَهُوَ جَالِسٌ رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్‌మాలిక్ బిన్ బుహైనా (రజి) గారి ఉల్లేఖన : మాకు మహాప్రవక్త (స.అ.సం.) గారు జొహరు నమాజు చేయించిరి. రెండు రకాతుల తర్వాత వారు మొదటి ఖాయిదా కొరకు కూర్చొని ఉండవలసినది మరచి మూడవ రకాతు కొరకు లేచి నిలచిరి. తరువాత వారు, నమాజు యొక్క ఆఖరు ఖాయెదాలో కూర్చొన్నప్పుడు రెండు సజ్దాలు (సజ్‌దయెసహూ) చేసిరి. (బుఖారీ)

**మతసిద్ధాంతం 240 :** మొదటి ఖాయిదాలో కుడి కాలును నిలబెట్టి, ఎడమ కాలును పరచిదానిమీద కూర్చొనవలెను.

**మతసిద్ధాంతం 241 :** రెండవ ఖాయిదాలో కుడి కాలును నిలవ బెట్టి, ఎడమ కాలును కుడికాలి మడిమ క్రింది నుండి వెలుపలకు తీసి పిరుదుల మీద కూర్చొనుటను తవర్రుక్ అందురు. ఇలా తవర్రుక్ చేయుట ప్రవక్తగారి సదాచారం.

عَنْ أَبِي حُمَيْدٍ السَّاعِدِيِّ أَنَّهُ قَالَ - وَهُوَ فِي نَفَرٍ مِنْ أَصْحَابِ رَسُولِ اللّٰهِ ﷺ
اَنَا أَحْفَظُكُمْ لِصَلَاةِ رَسُولِ اللّٰهِ ﷺ إِذَا جَلَسَ فِي الرَّكْعَتَيْنِ جَلَسَ عَلٰى
رِجْلِهِ الْيُسْرٰى وَنَصَبَ الْيُمْنٰى. فَإِذَا جَلَسَ فِي الرَّكْعَةِ الْأَخِرَةِ قَدَّمَ رِجْلَهُ
الْيُسْرٰى وَنَصَبَ الْأُخْرٰى وَقَعَدَ عَلٰى مَقْعَدَتِهِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజరత్ అబూహుమైద్ సాయిది (రజి యల్లాహు అన్‌హు) గారు ప్రవక్త (స.అ.సం.) శిష్య బృందము అగు సహాబాల సభలో కూర్చుని ఉండిరి. వారు ఇలా చెప్పసాగిరి. నాకు మహాప్రవక్త (స.అ.సం.) గారి నమాజు విధానము మీరందరికంటె బాగుగా జ్ఞాపకమున్నది. దైవప్రవక్త (స.అ.సం.) గారు రెండవ రకాతు తరువాత మొదటి ఖాయిదాలో తషహ్హుద్ కొరకు కూర్చొను నప్పుడు తమ కుడి కాలును నిలబెట్టి ఎడమ కాలుమీద కూర్చొనెడి వారు. మరియు ఆఖరు రకాతు తరువాత రెండవ తషహ్హుద్ కొరకు ఖాయిదాలో కూర్చొను నప్పుడు ఎడమ కాలును కుడి కాలు క్రింది నుండి బయటకు తీసి కొనెడివారు. మరియు కుడికాలును నిలుబెట్టి తమ పిరుదుల మీద కూర్చొనెడి వారు. (బుఖారీ)

మతసిద్ధాంతం 242 : రెండవ ఖాయిదాలో అత్తహియ్యాతు, తషహ్హుద్ చదివిన పిదప దరూదె ఇబ్రాహీమ్ మరి ఆ తరువాత మస్నూన్ దుఆలలో నుండి ఏదైనా ఒకటి చదువుకొని నమాజును ముగించవలెను.

عَنْ فُضَالَةَ بْنِ عُبَيْدٍ قَالَ سَمِعَ النَّبِيُّ ﷺ رَجُلًا يَدْعُوا فِي صَلَاتِهِ فَلَمْ يُصَلِّ
عَلَى النَّبِيِّ ﷺ فَقَالَ النَّبِيُّ ﷺ: «عَجَّلَ هٰذَا ثُمَّ دَعَاهُ فَقَالَ لَهُ أَوْ لِغَيْرِهِ: «إِذَا
صَلّٰى أَحَدُكُمْ فَلْيَبْدَأْ بِتَحْمِيدِ اللّٰهِ وَالثَّنَاءِ عَلَيْهِ ثُمَّ لِيُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ ثُمَّ لِيَدْعُ
بَعْدَ مَا شَاءَ.» رَوَاهُ التِّرْمِذِيُّ.

హజరత్ ఫుజాలాబిన్ ఉబైద్ (రజి) గారు ఇలా అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఒక వ్యక్తిని నమాజులో దరూదె ఇబ్రాహీమ్ చదువకనే దువా చేయుచుండగా వినిరి. అప్పుడు వారు (స.అ.సం.) ఇలా ఆదేశించిరి. "ఇతడు తొందర పడెను." తరువాత వారు (స.అ.సం.) ఆ వ్యక్తిని తమ యొద్దకు పిలిచిరి. అప్పుడు అతనితోనో లేక మరెవరితోనో ఇలా వక్కాణించిరి."ఎవరైనా నమాజు చేసే మొదట అతను అల్లాహ్ ఘనతను కొనియాడుచూ ఆయన స్తోత్రముతో

ప్రారంభించవలెను. పిదప దైవప్రవక్త (స.అ.నం.) గారి మీద దరూద్ పంపవలెను. ఆ తరువాత తాను కోరిన ప్రార్థన (దువా) వేడుకొనవలెను". (తిర్మిజీ)

మతసిద్ధాంతం 243 : మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజులో ఈ క్రింది దరూదు చదవవలెనని ప్రభోధించిరి.

وَلِلْبُخَارِيِّ عَنْ عَبْدِالرَّحْمٰنِ بْنِ أَبِيْ لَيْلٰى قُـلْنَا يَا رَسُوْلَ اللّٰهِ كَيْفَ الصَّلَاةُ
عَلَيْكُمْ أَهْـلَ الْبَيْتِ . . قَالَ قُوْلُوْا اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا
صَلَّيْتَ عَلٰى إِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ
وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى إِبْرَاهِيْمَ وَ عَلٰى اٰلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ.

బుఖారీలో అబ్దుర్రహ్మాన్ బిన్ అబులైలా (రజి) గారి వుల్లేఖన ఇలా వుంది. మేము మహాప్రవక్త (న.అ.నం.) గారిలో "ఓ దైవప్రవక్తా (న.అ.నం.) ! మేము మీపైనను మీఇంటి వారిపైనను దరూద్ ఏలా పంపగలము? "

ప్రవక్త (న.అ.నం.) గారు ఇలా ప్రబోధించిరి "ఇలా పలకండి ఓ అల్లాహ్ ! నీవు ఇబ్రాహీం మఱియు వారి సంతానమును కనికరించినట్లే హ్జరత్ ముహమ్మద్ (న.అ.నం.) మఱియు వారి సంతానమును కనికరించుము. నిశ్చయముగా నీవు పొగడ్తలకు అర్హుడవు మఱియు గొప్ప ఘనతలు కలవాడవు. ఓ అల్లాహ్ ! హ్జరత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) మఱియు వారి సంతానమునకు శుభమును కలుగజేసినట్లే హ్జరత్ ముహమ్మద్ (న.అ.నం.) మఱియు వారి సంతానముపై శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సమస్త స్తోత్రములకు అర్హుడవు. మఱియు గొప్ప ఘనతలు కలవాడవు.

మతసిద్ధాంతం 244 : దరుదే షరీఫ్ తర్వాత దువాయే మాసూరాలలో ఏదైనా ఒకటి లేక తాను కోరినంత చదువవచ్చును.

మసిద్ధాంతం 245 : మాసూరత దువాలలో ఒకటి ఈ క్రింద ఇవ్వబడుచున్నది.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يَدْعُوْ فِي الصَّلَاةِ يَقُوْلُ.
اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ وَأَعُوْذُ

بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ .مُتَّفَقٌ عَلَيْهِ.

హ్రజత్ ఆయిషా (రజి యల్లాహు అన్‌హా) గారు ఇలా వక్కాణించారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజ్‌లో తషహ్హుద్ మఱియు దరుదే ఇబ్రాహీం తర్వాత ఈ దువా చదువుచుండిరి.

"అల్లాహుమ్మ ఇన్ని అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్‌రి వఅఊజు బిక మిన్ ఫిత్‌నతిల్ మసిహిద్ దజ్జాలి వఅఊజు బిక మిన్ ఫిత్‌నతిల్ మహ్‌యా వల్ మమాతి అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ మాసమి వల్ మగ్‌రం"

తర్జుమా : ఓ అల్లాహ నేను నీ దర్బారులో గోరీలోని శిక్ష నుండియు, మశిహిద్ దజ్జాల్‌ఉపద్రవము నుండియు, (జీవన్ మరణముల పరిక్ష నుండియు పాపముల నుండియు అప్పుల బాధ నుండియు నీ శరణుజొచ్చుచున్నాను. (బుఖారీ, మఱియు ముస్లీం)

**మతసిద్ధాంతం 246 :** అత్తహియ్యాతు దరూదే షరీఫ్ మరియు ప్రార్ధనలు ముగిసిన పిదప "అస్సలాము అలైకుమ్" చెప్పి నమాజ్‌ను పూర్తిచేయుట దైవప్రవక్తగారి సదాచారం

عَنْ عَلِيِّ بْنِ اَبِيْ طَالِبٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ "مِفْتَاحُ الصَّلٰوةِ الطُّهُوْرُ وَتَحْرِيْمُهَا التَّكْبِيْرُ وَتَحْلِيْلُهَا التَّسْلِيْمُ" رَوَاهُ اَحْمَدُ وَاَبُوْدَاؤدَ والتِّرْمِذِيْ

హ్రజత్ అలీబిన్ అబితాలిబ్ (రజి) గారు మహాప్రవక్త (స.అ.సం.) గారిని విని ఇలా పలికారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు, "పరిశుభ్రత నమాజ్‌నకు తాళపుచెవి. నమాజ్ ప్రారంభము తక్‌బీర్‌తో అగును. మరియు సమాప్తమునందు అస్సలాము అలైకుం అని చెప్పవలెయును." (అహ్మద్, అబుదావూద్, తిర్మిజీ, ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 247 :** నమాజ్ ముగింపునందు సలామ్ చెప్పిన పిదప ఇమామ్ కుడి లేక ఎడమ వైపునకు తిరిగి ప్రజల వైపునకు ముఖము త్రిప్పుకొనవలెను. (బుఖారీ)

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ كَانَ النَّبِيُّ ﷺ إِذَا صَلّٰى صَلٰوةً اَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهٖ

رَوَاهُ الْبُخَارِىُّ ؞

**మతసిద్ధాంతం 248 : నమాజ్ ముగింపునందు సలామ్ చెప్పిన పిదప చేతులు ఎత్తి సామూహిక ప్రార్ధన చేయుట నిరాధారం.**

**మతసిద్ధాంతం 249 : సలామ్ చెప్పి నమాజ్ ముగించిన పిదప కుడి, ఎడమ వైపుల నుండి కరచాలనం చేయుట నిరాధారం.**

**సిద్ధాంతము 250 : నమాజ్ మధ్యలో ఏదైన ఊహ లేక తలంపు వస్తే నమాజ్ చెడిపోదు.**

عَنْ عُقْبَةَ بْنِ الْحَارِث رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ الْعَصْرَ فَلَمَّا سَلَّمَ قَامَ سَرِيْعاً وَدَخَلَ عَلٰى بَعْضِ نِسَآئِهِ ثُمَّ خَرَجَ وَرَأٰى مَا فِيْ وُجُوْهِ الْقَوْمِ مِنْ تَعَجُّبِهِمْ لِسُرْعَتِهِ فَقَالَ: ذَكَرْتُ وَأَنَا فِي الصَّلَاةِ تِبْراً عِنْدَنَا فَكَرِهْتُ أَنْ يُّمْسِيَ أَوْ يَبِيْتَ عِنْدَنَا فَأَمَرْتُ بِقِسْمَتِهٖ. رَوَاهُ الْبُخَارِيُّ.

హ్జత్ ఉఖ్‌బా బిన్ హారిస్ (రజి) గారు ఇలా ప్రవచించారు. "నేను మహాప్రవక్త (స.అ.సం.) గారితో కలసి అసర్ నమాజ్ ఆచరించాను. నమాజ్ ముగిసిన పిదప ప్రవక్త (స.అ.సం.) గారు లేచినిలబడి తమ ధర్మపత్నుల యొద్దకు వెళ్లిపోయిరి. ఆ తర్వాత వాపసు తిరిగివచ్చిరి. సహాబా (రజి) ల ముఖముల మీద ఆశ్చర్య సూచనను చూసి ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా సెలవిచ్చారు. "నాకు నమాజు మధ్యలో మా ఇంటిలో బంగారము వున్నదని గుర్తుకువచ్చినది. మరియు నాకు ఒక రాత్రి లేక ఒక పగటి కొరకు అయినను బంగారమును నా ఇంటిలో వుంచుట ఇష్టములేదు. కావున నేను దానిని పంచివేయవలెనని ఆదేశించితిని." (బుఖారీ)

**మత సిద్ధాంతం 251 : నమాజు లో వస్వసా (పిచ్చాపాటి ఆలోచనలు) ను తొలగించుటకు తఅవ్వుజ్ (అవుజుబిల్లాహిమినష్–షైతా నిర్రజిమ్) చదివి మూడుసార్లు ఎడమ ప్రక్కకు ఊది ఉమ్మివేయవలయును.**

قَالَ عُثْمَانُ بْنُ أَبِي الْعَاصِ رَضِيَ اللّٰهُ عَنْهُ يَا رَسُوْلَ اللّٰهِ إِنَّ الشَّيْطَانَ قَدْ حَالَ بَيْنِيْ وَبَيْنَ صَلَاتِيْ وَقِرَاءَتِيْ يُلَبِّسُهَا عَلَيَّ؟ فَقَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: «ذَاكَ شَيْطَانٌ يُقَالُ لَهُ خِنْزَبٌ، فَإِذَا أَحْسَسْتَهُ فَتَعَوَّذْ بِاللّٰهِ مِنْهُ وَاتْفُلْ عَلٰى يَسَارِكَ ثَلَاثاً» قَالَ

فَفَعَلْتُ ذٰلِكَ فَأَذْهَبَ اللّٰهُ عَنِّيْ. رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ.

హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ (రజి) గారు ఇలా పలికారు. "ఓ దైవప్రవక్తా! (స.అ.సం.) నాకును నా నమాజ్‌కు మధ్య షైతాను అడ్డుపడుతున్నాడు. మరియు నా ఖురాన్ పఠనము నందు అనుమానములు రేకెత్తించుచున్నాడు". మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "ఆ షైతాన్ పేరు ఖిన్‌జబ్, మరి అతని ప్రోత్సాహమును నీవు పసిగట్టినచో నమాజ్ మధ్యలోనే తఅవ్వుజ్ చదివి మూడుసార్లు ఎడమ వైపున నీ గుండె మీద వుమ్ముకొనుము ". హజ్రత్ ఉస్మాన్ (రజి) గారు ఇలా అంటున్నారు. నేను అలాగే చేశాను. అల్లాహ్ ఆ షైతాన్‌ను నా నుండి దూరము చేసెను. (అహ్మద్, ముస్లిం)

మతసిద్ధాంతం 252 : స్త్రీ, పురుషుల, నమాజ్‌లో ఎలాంటి వ్యత్యాసమూ లేదు.

عَنْ مَالِكِ بْنِ الْحُوَيْرِثِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : صَلُّوْا كَمَا رَأَيْتُمُوْنِيْ أُصَلِّيْ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ మాలిక్‌బిన్ హువైరిస్ (రజి) గారి వుల్లేఖన. "మహాప్రవక్త (స.అ.సం..) గారు ఇలా ప్రభోదించారు. మీరందరు (స్త్రీ, పురుషులు) నేను ఏవిధంగా నమాజ్ ఆచరించటం చూస్తున్నారో అదేవిధంగా మీరు కూడా ఆచరించాలి. (బుఖారీ)

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِعْتَدِلُوْا فِي السُّجُوْدِ وَلَا يَبْسُطْ أَحَدُكُمْ ذِرَاعَيْهِ اِنْبِسَاطَ الْكَلْبِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అనస్ (రజి) గారిలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు యిలా ఆదేశించారు "సజ్దా నిదానంగా చేయండి. మీలో ఎవరూ (ఆడ లేక మగవారు) తమ రెక్కలను కుక్కచాచినట్లు చాచియుండకూడదు సుమా! (బుఖారి, ముస్లిం)

كَانَتْ أُمُّ الدَّرْدَاءِ تَجْلِسُ فِيْ صَلَاتِهَا جِلْسَةَ الرَّجُلِ وَكَانَتْ فَقِيْهَةً. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ ఉమ్మెదర్‌దా తన నమాజులో పురుషులు కూర్చుండునటుల కూర్చునెడివారు ఆవిడగారు ధార్మిక జ్ఞానము యొక్క లోతుపాతులు తెలిసినవారు. (బుఖారీ)

قَالَ إِبْرَاهِيْمُ النَّخَعِيُّ: تَفْعَلُ الْمَرْأَةُ فِي الصَّلَاةِ كَمَا يَفْعَلُ الرَّجُلُ. أَخْرَجَهُ بْنُ أَبِيْ شَيْبَةَ بِسَنَدٍ صَحِيْحٍ عَنْهُ

హజ్రత్ ఇబ్రాహీమ్ నఖాయీ గారు హజరత్ ఇమామ్ అబూహనీఫాగారి గురువుగారు, యిలా తెలుపుచున్నారు. స్త్రీ తన నమాజు పురుషులు చేసినట్లు (మాత్రమే) చేయాలి. (అబూషైబా)

# اَلْأَذْكَارُ الْمَسْنُوْنَةُ

# 16. నమాజ్ తర్వాత చదువవలసిన ప్రార్ధనలు

మతసిద్ధాంతం 253 : ఫరజ్ నమాజు ముగించిన పిదప పెద్దగా "అల్లాహు అక్బర్" ఒకసారి, మెల్లగా 'అస్తగ్‌ఫిరుల్లాహ్' మూడుసార్లు చెప్పుట పిమ్మట 'అల్లహుమ్మ అన్‌తస్సలాం' చదువుట దైవప్రవక్తగారి సదాచారం

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ كُنْتُ أَعْرِفُ اِنْقِضَاءَ صَلَاةِ رَسُوْلِ اللّٰهِ ﷺ بِالتَّكْبِيْرِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా అంటున్నారు : "నేను మహాప్రవక్త (స.అ.సం) గారి ఫరజ్ నమాజు ముగింపును వారి అల్లాహు అక్బర్ అని చెప్పుటద్వారా గ్రహించెవాడిని. (బుఖారీ, ముస్లిం)

عَنْ ثَوْبَانَ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا انْصَرَفَ مِنْ صَلَاتِهٖ اِسْتَغْفَرَ ثَلَاثاً وَقَالَ اَللّٰهُمَّ أَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ تَبَارَكْتَ يَا ذَاالْجَلَالِ وَالْإِكْرَامِ رَوَاهُ مُسْلِمٌ.

హజ్‌రత్ సౌబాన్ (రజి) గారు ఇలా తెలిపిరి. హజ్రత్ రసూలుల్లాహ్ (స.అ.సం) గారు తమ నమాజ్‌ను ముగించిన పిదప మూడు పర్యాయములు "అస్తగ్ ఫిరుల్లాహ్" అని చెప్పినారు. ఆ పిదప ఓ అల్లాహ్ నీవు కరుణా మయుడవు నీవు క్షమగుణం కలవాడవు. నీవు తేజస్సు మరియు శుభములకు యజమాని".

మతసిద్ధాంతం 254 : కొన్ని ఇతర మస్నూన్ దువాలు ఈ కింద తెల్పబడినవి.

(١) عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ أَخَذَ بِيَدِيْ رَسُوْلُ اللّٰهِ ﷺ فَقَالَ إِنِّيْ

لَأُحِبُّكَ يَا مُعَاذُ فَقُلْتُ وَأَنَا أُحِبُّكَ يَا رَسُولَ اللّٰهِ ﷺ قَالَ فَلَا تَدَعْ أَنْ تَقُولَ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ «رَبِّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ» رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ.

1. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) గారు ఇలా వుల్లేఖించారు. దైవ ప్రవక్త (స.అ.సం) గారు నా చేతిని పట్టుకుని ఇలా ప్రబోధించారు. ఓ! ముఆజ్ "నేను నిన్ను ప్రేమించుచున్నాను". నేను వారితో "నేను కూడా మిమ్ము ప్రేమించుచున్నాను ఓ రసులుల్లాహ్" అని విన్న వించితిని. అప్పుడు వారు (స.అ.సం) ఇలా అన్నారు. అయితే మరి ప్రతి ఫరజ్ నమాజు తర్వాత ఈ వాక్యములు చదువుట మరవకు. "రబ్బీ అఇన్ని అలా, జిక్రిక....."

ఓ ప్రభువా నాకు నిన్ను ధ్యానించుటకును, నీ కృతజ్ఞతలు సలుపుటకును మరియు నిన్ను బాగుగా ఆరాధించుటకును సహాయము చేయుము. (అహ్మద్ మరియు అబుదావుద్)

(۲) عَنِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقُولُ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ مَكْتُوبَةٍ: «لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ اَللّٰهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ». مُتَّفَقٌ عَلَيْهِ.

2. హజ్రత్ ముగైరాబిన్ షుఅబ, గారి ఉల్లేఖన ఇలా ఉంది : మహా ప్రవక్త (స.అ.సం) గారు ప్రతి ఫరజ్ నమాజు తర్వాత ఈ దువా చదివెడివారు. "లాఇలాహ ఇల్లల్లాహు వహదహు లాషరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లిషయ్యిన్ ఖదీర్, అల్లాహుమ్మలామానిఅ లిమా ఆతైత వలా ముఅతిఅ లిమా మఆతైత వలా యన్ఫఉ జల్ జద్ది, మిన్ కల్ జద్దు (ముత్తఫక్ అలైహి) తర్జుమా : అల్లాహ్ తప్ప వేరే దైవము లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు ఎవరూ సాటిలేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయన ప్రతి వస్తువుపై అధికారము గలవాడు. ఓ ప్రభువా నీవు ఎవరికైనా దయతో ఏదైనా ప్రసాదిస్తే దానిని నివారించేవాడు ఎవరును లేరు. మరియు నీవు ఎవరికైనా ఏదైనా ప్రసాదించకపోతే అది అతనికి ఇచ్చువాడు ఎవరును లేడు. మరియు నీ కృపలేకపోతే కృషిచేయువాని కృషి, అతనికి ఏమియు లాభము చేకూర్చ జాలదు. (బుఖారీ, మరియు ముస్లిం)

(۳) عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: مَنْ سَبَّحَ اللّٰهَ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ

ثَلَاثاً وَثَلَاثِيْنَ وَحَمِدَ اللّٰهَ ثَلَاثاً وَثَلَاثِيْنَ وَكَبَّرَ اللّٰهَ ثَلَاثاً وَثَلَاثِيْنَ فَتِلْكَ تِسْعَةٌ وَّتِسْعُوْنَ وَقَالَ تَمَامُ الْمِائَةِ لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ غُفِرَتْ خَطَايَاهُ وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ الْبَحْرِ رَوَاهُ مُسْلِمٌ.

3. హజరత్ అబుహురైరా గారు ఉల్లేఖిస్తున్నారు. మహా ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ప్రవచించారు. "ఎవరైతే ప్రతి (ఫరజ్) నమాజు తరువాత 33 సార్లు 'సుబ్‌హానల్లాహ్'33 మార్లు అల్‌హమ్దులిల్లాహ్ అల్లాహు అక్బర్ 33 మొత్తం 99 - మరియు వందవసారి 'లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లాషరీకలహు లహుల్ ముల్‌కు, వలహుల్ హందు వహువ అలాకుల్లిషైయిన్ ఖదీర్' అనునో యాతని మొత్తము పాపములు క్షమించబడును. అవి సముద్రపు కఫమువలె యున్ననూసరే. (ముస్లిం)

(٤)عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ أَمَرَنِيْ رَسُوْلُ اللّٰهِ ﷺ أَنْ أَقْرَأَ بِالْمُعَوِّذَاتِ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوٗدَ وَالنَّسَائِيُّ وَالْبَيْهَقِيُّ.

హజరత్ ఉఖ్‌బాబిన్ ఆమిర్ గారు ఇలా తెలిపారు. నాకు దైవ ప్రవక్త (స.అ.సం) గారు ప్రతి నమాజు తరువాత ముఅవ్విజాత్ చదువమని ఆదేశించారు. (అహ్మద్, అబూదావూద్, నసాయి. మరియు బైహఖీ)

వివరణ : పవిత్ర ఖురానులోని ఆఖరు రెండు సూరాలు :

(1) ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్

(2) ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్ (ముఅవ్విజాత్ అనబడును)

(٥)عَنْ عَبْدِاللّٰهِ بْنِ زُبَيْرٍ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا سَلَّمَ مِنْ صَلَاتِهٖ يَقُوْلُ بِصَوْتِهِ الْأَعْلٰى لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللّٰهِ لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَلَا نَعْبُدُ إِلَّا إِيَّاهُ لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحَسَنُ لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ وَلَوْ كَرِهَ الْكَافِرُوْنَ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ జుబైర్ (రజీ) గారు ఇలా అంటున్నారు. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ప్రబోధించారు. ఫరజ్ నమాజు ముగించిన పిదప పెద్దగా ఈ వాక్యములు చదువవలెను. "లాఇలాహ ఇల్లల్లాహు వహదుహు లాషరీకలహు, లహుల్‌ముల్‌కు వ లహుల్‌హమ్‌దు, వహువ అలాకుల్లి షయ్యిన్ ఖదీర్ లాహౌలవలా ఖువ్వత ఇల్లా బిల్లాహి లాఇలాహ ఇల్లల్లాహు వలానబుదు ఇల్లా ఇయ్యాహు లహుఅ న్నిమతు వలహుల్ ఫజ్‌లు వలహుస్ సనా ఉల్ హసను. లాఇలాహ ఇల్లల్లాహు ముఖ్‌లిసీన లహుద్దీన వలౌకరిహల్ కాఫిరూన్".

తర్జుమా : అల్లాహ్ తప్ప వేరు దైవము లేడు, ఆయన ఒక్కడే ! ఎవడూ ఆయనకు సాటిలేడు. రాజ్యాధికారము ఆయనదే మరియు సర్వస్తోత్రములు ఆయనకే. మరియు ఆయన సమస్త వస్తువుల మీద సర్వ అధికారములు గలవాడు. దైవ ఉల్లంఘన నుండి ఎడంగా ఉండు శక్తియు, దైవ ఆజ్ఞలను సంపూర్ణముగా అమలు చేయు శక్తియును, సామర్ధ్యమును ఎవరియందైనను ఆయన ఉద్దేశ్యము లేకుండా ఉండజాలదు. అల్లాహ్ తప్ప వేరు దైవము లేడు. మేము ఆయనను తప్ప మరెవరినీ పూజించము. సమస్త అనుగ్రహములు ఆయన ప్రసాదించినవే. సమస్త మహిమలు ఆయనకే. మరియు మేలైన స్తోత్రములు ఆయనకే చెందును. అల్లాహ్ తప్ప వేరు దైవము లేడు. మేము సంపూర్ణ చిత్త శుద్ధితో ఆయన్నే పూజించెదము. ఈ విషయం దైవ తిరస్కారులకు నచ్చకున్నా, లేక వారు నొచ్చుకున్నా సరే! (ముస్లిం)

(٦) عَنْ اَبِيْ اُمَامَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ مَنْ قَرَءَ اٰيَةَ الْكُرْسِيِّ دُبُرِ كُلِّ صَلَاةٍ مَكْتُوْبَةٍ لَمْ يَمْنَعْهُ مِنْ دُخُوْلِ الْجَنَّةِ اِلَّا اَنْ يَمُوْتَ. رَوَاهُ النَّسَائِيُّ وَابْنُ حِبَّانَ

హజరత్ అబూఉమామా గారు ఇలా తెలియజేసారు: మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు, "ఎవడు ప్రతి నమాజు తరువాత ఆయచుల్ కుర్‌సీ చదువునో అతనికి మరియు స్వర్గానికి మధ్య మృత్యువు తప్ప యేమీఉండదు (నసాయి, మరియు ఇబ్నెహుబ్బాన్)

(٧) عَنْ اَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ اِذَا سَلَّمَ النَّبِيُّ ﷺ مِنَ الصَّلَاةِ قَالَ: ثَلَاثَ مَرَّاتٍ، سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُوْنَ وَسَلَامٌ عَلَى الْمُرْسَلِيْنَ وَالْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. رَوَاهُ اَبُوْيَعْلٰى وَحَسَّنَهُ السَّيُوْطِيُّ.

హజ్రత్ అబునయీద్ ఖుద్రీ (రజీ) గారు ఇలా అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు నమాజు ముగింపులో సలాము చెప్పిన తరువాత, మూడు పర్యాయములు ఈ వాక్యములు చదివెడివారు. "సుబ్హాన రబ్బిక రబ్బిల్ ఇజ్జతి అమ్మా యసి ఫూన్, వసలామున్ అలల్ ముర్ సలీన్ వల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్".

వివరణ : నీ గౌరవ ప్రతిష్టలు గల అత్యున్నతుడైన ప్రభువు, ఈ దైవ తిరస్కారులు కల్పించు సమస్త లోపముల నుండి పరమ పవిత్రుడై ఉన్నాడు. దైవ ప్రవక్తలందరి పై సలామ్ (శాంతి) మరియు సమస్త స్తోత్రములు ప్రభువైన అల్లాహ్కే చెందును. (అబూయాలా మరియు సుయూతి) గారు దీనిని హ సన్ అని తెలిపారు.

# مَا يَجُوزُ فِي الصَّلَاةِ

# 17. నమాజులో ధర్మబద్ధమైన విషయములు

**మతసిద్ధాంతం 255 :** నమాజులో దైవభీతితో ఏడ్చుట ధర్మబద్ధం.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ الشِّخِّيرِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: «رَأَيْتُ النَّبِيَّ ﷺ يُصَلِّيْ وَفِيْ صَدْرِهِ أَزِيْزٌ كَأَزِيْزِ الْمِرْجَلِ مِنَ الْبُكَاءِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ షిఖ్‌ఖీర్ (రజీ) గారు ఇలా ఉల్లేఖించారు :నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని నమాజు చేయుచుండగా చూచాను. నమాజులో ఏడ్చుట వలన ప్రవక్త (స.అ.సం.) గార గుండెలో నుండి కుండలో ఏదైనా వస్తువు ఉడుకునట్టి శబ్దము వచ్చుచుండెను. (అహ్మద్, అబూదావుద్, నసాయి)

**మతసిద్ధాంతం 256 :** కష్టము మరియు నష్టము కలిగించు వస్తువును నమాజులోనే ఉండి చంపివేయుట ధర్మబద్ధము.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: أُقْتُلُوا الْأَسْوَدَيْنِ فِي الصَّلَاةِ الْحَيَّةَ وَالْعَقْرَبَ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ.

హజ్రత్ అబుహురైరా గారు అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించార. "నమాజులో పాము మరియుతేలును చంపివేయుడు"(అహ్మద్ మరియు అబుదావూద్)

**మతసిద్ధాంతం 257 :** అనివార్య పరిస్థితిలో సిజ్దా చేయు స్థలము నుండి మట్టి లేక కంకర మొదలగు వానిని తొలగించవలసి వచ్చినప్పుడు నమాజు మధ్యలో ఒక సారి మాత్రము అలా చేయవచ్చును.

عَنْ مُعَيْقِيبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ فِي الرَّجُلِ الَّذِيْ يُسَوِّي التُّرَابَ

حَيْثُ يَسْجُدُ قَالَ : إِنْ كُنْتَ فَاعِلاً فَوَاحِدَةً. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ ముఐఖీబ్ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు సిజ్దా స్థలములో మట్టిని తొలగించువాని విషయంలో మాట్లాడుతూ "అత్యవసరమైనచో కేవలము ఒకసారి చేసుకోవచ్చును," అనిరి. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 258 :** ఇమాంకు అతని తప్పును తెలుపుటకు పురుషులు సుబ్హానల్లాహ్ అని చెప్పవలెను. కాని స్త్రీలు కేవలం తమ అరచేతులను కొట్టి శబ్దము చేయవలయును.

**మతసిద్ధాంతం 259 :** నమాజ్ చేయు వ్యక్తి నమాజు చదవని వ్యక్తికి సూచించ అవసరం వచ్చినచో, ఉదా|| పిల్లలను నిప్పుకు సమీపముగా వెళ్ళకుండా నిరోధించవలసి వచ్చినప్పుడు, పురుషుడు 'సుబ్హానల్లాహ్' అనిపలకాలి స్త్రీ అరచేతులతో చప్పుడు చేయవలయును.

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَنْ نَابَهُ شَيْءٌ فِيْ صَلَاتِهٖ فَلْيُسَبِّحْ فَإِنَّمَا التَّصْفِيْقُ لِلنِّسَآءِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ సహల్‌బిన్‌సాద్ (రజి) గారు అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఎవరికైనా నమాజులో ఏదైనా అవసరము కలిగితే, పురుషుడు సుబ్హానల్లాహ్ చెప్పవలయును. కాని స్త్రీ అరచేతులు కొట్టి శబ్దము చేయవలయును. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 260 :** నమాజులో పిల్లలను ఎత్తుకొనుట వలన నమాజు చెడిపోదు.

عَنْ أَبِيْ قَتَادَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : رَأَيْتُ النَّبِيَّ ﷺ يَؤُمُّ النَّاسَ وَأُمَامَةُ بِنْتُ أَبِي الْعَاصِ عَلٰى عَاتِقِهٖ فَإِذَا رَكَعَ وَضَعَهَا وَإِذَا رَفَعَ مِنَ السُّجُوْدِ أَعَادَهَا مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అబుఖతాదా (రజి) గారు ఇలా తెలిపారు. నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని నమాజు చేయు చుండగా చూచితిని. అబుల్‌ఆస్ గారి కుమార్తె ఉమామా (రజి) (అనగా ప్రవక్తగారి మనుమరాలు) ఆయన భుజములపై కూర్చుని ఉండెను. రుకూ చేయునప్పుడు వారు ఉమామా (రజి) ను దింపివేసేవారు. మరి సజ్దా పూర్తి అయిన పిదప తిరిగి ఎత్తుకొనేవారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 261 :** ఏదైనా ఆపద కలిగినప్పుడు ఫరజ్ నమాజ్ నందు, ప్రత్యేకముగా ఫజరు నమాజు యొక్క ఆఖరి రకాతులో ఖౌమాలో నిలబడి రెండు చేతులు ఎత్తి పెద్ద గొంతుతో ముస్లింల మేలు కొరకు ప్రార్థించుట మరియు శత్రువుల కొరకు శపించుట ధర్మబద్ధం.

**మతసిద్ధాంతం 262 :** ముఖ్తదీలు నమాజు నందు ఇమాం ప్రార్థనకు 'ఆమీన్' చెప్పవచ్చును. వితరు నమాజు సిద్ధాంతముల అధ్యాయములో 332 సిద్ధాంతము కింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 263 :** విపరీతమైన వేడి వలన సిజ్దా చేయు స్థలము వేడిగా ఉండే గుడ్డ పెట్టుకొని నమాజు చేయవచ్చును.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا نُصَلِّيْ مَعَ النَّبِيِّ ﷺ فَيَضَعُ أَحَدُنَا طَرَفَ الثَّوْبِ مِنْ شِدَّةِ الْحَرِّ فِيْ مَكَانِ السُّجُوْدِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) గారు ఇలా తెలిపారు. మేము దైవప్రవక్త (స.అ.సం.) గారి తోబాటు నమాజు చేసే వారము. మరియు సజ్దా స్థలము బాగుగా వేడెక్కి వున్నప్పుడు గుడ్డను పరుచుకొనేవాళ్ళము. (బుఖారీ)

**మతసిద్ధాంతం 264 :** పాదరక్షలు శుభ్రముగా ఉన్నచో వాటితోనే నమాజు ఆచరించ వచ్చును.

عَنْ سَعِيْدِ بْنِ زَيْدٍ قَالَ سَأَلْتُ أَنَساً أَكَانَ النَّبِيُّ ﷺ يُصَلِّيْ فِيْ نَعْلَيْهِ؟ قَالَ نَعَمْ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ సఈద్ బిన్ జైద్ (రజి) గారు ఇలా అంటున్నారు. నేను హజ్రత్ అనస్ (రజి) గారిని అడిగాను. "దైవప్రవక్త (స.అ.సం.) గారు పాదరక్షలతోనే నమాజు చేసుకొనెడివారా? "అవును"అని అనస్ (రజి) గారు జవాబు చెప్పారు. (బుఖారీ, ముస్లిం)

# اَلْمَمْنُوعَاتُ فِي الصَّلَاةِ

# 18. నమాజులో నిషేధిత విషయాలు

**మతసిద్ధాంతం 265 : నమాజులో నడుము మీద చేయిపెట్టుట నిషేధము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهٰى رَسُولُ اللّٰهِ ﷺ عَنِ الْخَصْرِ فِي الصَّلَاةِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబుహురైరా (రజి) గారు ఇలా వక్కాణించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజు నందు నడుము మీద చేతులు పెట్టుటను నివారించారు. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 266 : నమాజులో వ్రేళ్ళు విరచరాదు. ఒక చేతి వ్రేళ్ళు మరోచేతి వ్రేళ్ళలో కలుపరాదు. సిద్ధాంతము 50 చూడండి.**

**మతసిద్ధాంతం 267 : నమాజులో వీలైనంత వరకు ఆవలింత రాకుండా చూడవలెను.**

عَنْ أَبِيْ سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: إِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فِي الصَّلَاةِ فَلْيَكْظِمْ مَا اسْتَطَاعَ فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబుసఈద్ ఖుద్రీ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "నమాజ్‌లో ఎవరికైనా ఆవలింపు వచ్చినచో అతడు తన శక్తి మేరకు దానిని నివారించవలయును. ఎందుకనగా ఆ సమయమున షైతాను నోటిలో ప్రవేశించును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 268 : నమాజులో దృష్టిని ఆకాశము వైపు ఎత్తుట నిషేధము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ رَفْعِهِمْ أَبْصَارَهُمْ عِنْدَ الدُّعَاءِ فِي الصَّلَاةِ إِلَى السَّمَاءِ أَوْ لَيُخْطَفَنَّ أَبْصَارُهُمْ. رَوَاهُ مُسْلِمٌ.

హ్రజత్ అబుహురైరా (రజి) గారు ఇలా అంటున్నారు. మహా్రపవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "ప్రజలు నమాజు నందు తమ దృష్టిని ఆకాశము పైపునకు ఎత్తుటను మాని వేయవలయును. లేనిచో వారి చూపులు హరించి వేయబడును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 269 : నమాజులో ముఖము కప్పుకొనుట నిషేధము**

**మతసిద్ధాంతం 270 : నమాజులో సదల్ చేయుట నిషేధము.**

సదల్ అనగా భుజాల మీదనుండి గుడ్డ రెండు కొనలు భూమిపై వ్రేలాడనిచ్చుట.

సదల్ గురించి సిద్ధాంతం 60 క్రింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 271 : నమాజులో గుడ్డలు సవరించుట లేక వెంట్రుక సవరించుకొనుట లేక అనవసరమైన కదలికలు చేయుట నిషేధము.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ : أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلٰى سَبْعَةِ أَعْظُمٍ وَلَا أَكُفَّ شَعْرًا وَلَا ثَوْبًا. رَوَاهُ الْبُخَارِيُّ.

హ్రజత్ అబ్దుల్లాహ్‌బిన్ అబ్బాస్ (రజి) గారి ఉల్లేఖన : మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు, "నాకు ఏడు అంగములపై సజ్దా చేయుటకు ఆదేశించబడినది. మరియు నమాజులో గుడ్డలను మరియు వెంట్రుకలను సవరించకూడదనియు ఆదేశించబడినది. (బుఖారీ)

**మతసిద్ధాంతం 272 : సజ్దా ప్రదేశము నందలి రాళ్ళను మాటిమాటికి జరుపుట నిషేధము.**

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : إِذَا قَامَ أَحَدُكُمْ إِلَى الصَّلَاةِ فَلَا يَمْسَحِ الْحَصٰى فَإِنَّ الرَّحْمَةَ تُوَاجِهُهُ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ

హ్రజత్ అబూజర్ (రజి) ఇలా అంటున్నారు. దైవ్రపవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "ఏ వ్యక్తి ఐనా నమాజు కొరకు నిలబడితే అతడు తాను సజ్దా చేయు స్థలమునుండి రాయిరప్పలను జరపకూడదు. ఎందుకనగా నమాజు చదువు వ్యక్తి ముందు అల్లాహ్ కరుణ ఉంటుంది. (అహ్మద్, అబుదావూద్)

**మత సిద్ధాంతం 273 : నమాజు స్థితిలో కళ్ళు మూసుకోవడం అభిలషణీయముకాదు.**

మతసిద్ధాంతం 274 : నమాజులో అటు ఇటు చూచుట నిషేధము.

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَا يَزَالُ اللّٰهُ مُقْبِلًا عَلَى الْعَبْدِ فِيْ صَلَاتِهِ مَا لَمْ يَلْتَفِتْ فَإِذَا صَرَفَ وَجْهَهُ اِنْصَرَفَ عَنْهُ. رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَأَبُوْ دَاوُدَ.

హజ్రత్ అబూజర్ (రజి) గారు అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు. "అల్లాహ్ తన భక్తుడు నమాజు చేయునప్పుడు బాగుగా గమనిస్తూ ఉంటాడు. భక్తుడు తన ధ్యానమును దైవము నుండి మరల్చుకుంటే అల్లాహ్ కూడా అతని నుండి తన ముఖమును మరల్చుకుంటాడు. (అహ్మద్, నసాయి మరియు అబుదావూద్)

మతసిద్ధాంతం 275 : దిండు మీద సజ్దా చేయుట లేక పరుపుపై నమాజు చేయుట నిషేధము.

మతసిద్ధాంతం 276 : సైగలతో నమాజు చేయునప్పుడు రుకూకంటే సజ్దాలో తలను ఎక్కువగా వంచవలెను.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ لِمَرِيْضٍ صَلّٰى عَلٰى وِسَادَةٍ فَرَمٰى بِهَا وَقَالَ: صَلِّ عَلَى الْأَرْضِ إِنِ اسْتَطَعْتَ وَإِلَّا فَأَوْمِ إِيْمَاءً وَاجْعَلْ سُجُوْدَكَ أَخْفَضَ مِنْ رُكُوْعِكَ رَوَاهُ الْبَيْهَقِيُّ بِسَنَدٍ قَوِيٍّ وَلٰكِنْ صَحَّحَ أَبُوْ حَاتِمٍ وَقْفَهُ.

హజ్రత్ జాబిర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. ఒక రోగి దిండు మీద నమాజు చేయుచుండెను. మహా ప్రవక్త (స.అ.సం.) గారు దిండును దూరముగా జరిపి ఇలా పలికిరి. "వీలైనంతవరకు నమాజు భూమి మీద చేయుము. (ఒకవేళ రోగము వలన భూమి మీద సజ్దా) చేయలేకుండిన సైగలతో పూరించుము. అప్పుడు రుకూ కంటే ఎక్కువగా సజ్దాలో తలవంచవలయును. (బైహఖీ మరియు అబుహాతిమ్ దీనిని సహీహ్‌యని వివరించిరి)

# اَلسُّنَنُ وَالنَّوَافِلُ

# 19. సున్నతు మరియు నఫిల్ నమాజులు

**మతసిద్ధాంతం 277 :** మహాప్రవక్త (స.అ.సం.) గారు విడవకుండా తప్పక ఆచరించుచుండిన నఫిల్ నమాజు ఉమ్మత్ కొఅకు సున్నతెముఅక్కదాగా రూపొందినవి.

**మతసిద్ధాంతం 278 :** జుహర్ ఫరజుకు ముందు నాలుగు రకాతులు, ఫరజ్ తర్వాత రెండు రకాతులు, మగ్రిబ్ ఫరజ్ తర్వాత రెండు రకాతులు, ఇషాలో ఫరజ్ తర్వాత రెండు రకాతులు, ఫజర్ నమాజులో ఫరజ్‌కు ముందు రెండు రకాతులు మొత్తం పన్నెండు రకాతులు సున్నత్ ఆచరించుట.

**మతసిద్ధాంతం 279 :** సున్నత్ మరియు నఫిల్ నమాజులు ఇంటిలో ఆచరించుట ఉత్తమం.

**మతసిద్ధాంతం 280 :** రాత్రి వేళ తహజ్జుద్‌లో ప్రవక్త (స.అ.సం.) గారి నమాజు వితరుతో సహా 9 రకాతులు ఉండేవి.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ شَقِيْقٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَأَلْتُ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا عَنْ صَلَاةِ رَسُوْلِ اللّٰهِ ﷺ عَنْ تَطَوُّعِهِ فَقَالَتْ كَانَ يُصَلِّيْ فِيْ بَيْتِيْ قَبْلَ الظُّهْرِ أَرْبَعاً ثُمَّ يَخْرُجُ فَيُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ وَكَانَ يُصَلِّيْ بِالنَّاسِ الْمَغْرِبَ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ ثُمَّ يُصَلِّيْ بِالنَّاسِ الْعِشَاءَ وَيَدْخُلُ بَيْتِيْ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ وَكَانَ يُصَلِّيْ مِنَ اللَّيْلِ تِسْعَ رَكْعَاتٍ فِيْهِنَّ الْوِتْرُ وَكَانَ يُصَلِّيْ لَيْلاً طَوِيْلاً قَائِمًا وَلَيْلاً طَوِيْلاً قَاعِداً وَكَانَ إِذَا قَرَأَ وَهُوَ قَائِمٌ رَكَعَ وَسَجَدَ وَهُوَ قَائِمٌ وَكَانَ إِذَا قَرَأَ قَاعِدًا رَكَعَ وَسَجَدَ وَهُوَ قَاعِدٌ وَكَانَ إِذَا طَلَعَ الْفَجْرُ صَلّٰى رَكْعَتَيْنِ رَوَاهُ مُسْلِمٌ

హ్జ్రజత్ అబ్దుల్లాహ్‌బిన్ షఖీఖ్ (రజి) గారు అంటున్నారు. నేను ఆయిషా (రజి) అనగా ప్రవక్త గారి (స.అ.సం.) ధర్మపత్ని గారిని ప్రవక్త (స.అ.సం.) గారి నమాజులను గూర్చి అడిగితిని. బీబీ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నందు ఫరజ్ ముందు నాలుగు రకాతులు నా ఇంటిలో ఆచరించేవారు. ఆ తర్వాత మస్జిదుకువెళ్ళి, మరలి వచ్చి రెండు రకాతులు ఆచరించేవారు. మరల ప్రజలకు మగ్‌రిబ్ నమాజు చేయించేవారు. యింటివద్ద రెండు రకాతులు ఆచరించేవారు. ఆ పిదప ప్రజలకు యిషా నమాజు చేయించి ఇంటికి వచ్చి రెండు రకాతులు ఆచరించేవారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు రాత్రి నమాజు (తహజ్జుద్) 9 రకాతులు ఆచరించేవారు. వితరు నమాజుతో సహా మహాప్రవక్త (స.అ.సం.) గారు రాత్రి అధిక సమయము నిలబడియు, అలాగే అధిక సమయము కూర్చుని నమాజు ఆచరించేవారు. నిలబడి ఖురాను పఠనము చేసినప్పుడు రుకూ, సజ్దాకూడా నిలబడియే చేసెడివారు. మరియు కూర్చుని పఠించినప్పుడు రుకూ, సజ్దా కూడా కూర్చునియే చేసెడివారు. ఫజరు నమాజు వేళ కాగానే రెండు రకాతులు (సున్నత్) ఆచరించేవారు. (ముస్లిం)

నమాజుల వివరములు

| నమాజు | ఫరజ్ రకాతులు | ఫరజ్‌కు ముందు సున్నతె ముఅక్కదా | ఫరజ్ తరవాత సున్నతె ముఅక్కదా |
|---|---|---|---|
| 1. ఫజర్ | 2 | 2 | -- |
| 2. జుహర్ | 4 | 2లేక 4 | 2 |
| 3. అసర్ | 4 | -- | -- |
| 4. మగ్‌రిబ్ | 3 | -- | 2 |
| 5. ఇషా | 4 | -- | 2 |

గుర్తుంచు కొనవలసిన విషయము ఏమనగా వితర్ నమాజు ఇషా సిద్ధాంతము 367లో తెలుపబడినది.

**మతసిద్ధాంతం 281 : జుహరులో ఫరజుకు ముందు రెండు రకాతుల సున్నతు కూడా ప్రవక్తగారి సదాచారాల్లో ఉంది.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ صَلَّيْتُ مَعَ رَسُوْلِ اللهِ ﷺ قَبْلَ الظُّهْرِ سَجْدَتَيْنِ
وَبَعْدَهَا سَجْدَتَيْنِ وَبَعْدَ الْمَغْرِبِ سَجْدَتَيْنِ وَبَعْدَ الْعِشَاءِ سَجْدَتَيْنِ وَبَعْدَ الْجُمُعَةِ
سَجْدَتَيْنِ فَاَمَّا الْمَغْرِبُ وَالْعِشَاءُ وَالْجُمُعَةُ فَصَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ فِيْ بَيْتِهٖ رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇలా తెలుపుతున్నారు. నేను ప్రవక్త (స.అ.సం.) గారి వెంట జుహరుకు ముందు రెండు, తరువాత రెండు, మగ్రిబ్, ఇషా మరియు జుమాల తరువాత రెండు రకాతుల సున్నతు ఆచరించాను. మగ్రిబ్, ఇషా మరియు జుము తరువాత నా నమాజులు ప్రవక్తగారి ఇంట్లో ఆచరించాను (ముస్లిం)

**మతసిద్ధాంతం 282 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు రెండేసి రకాతులుగా ఆచరించవలెను.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ صَلَاةُ اللَّيْلِ وَالنَّهَارِ مَثْنٰى مَثْنٰى رَوَاهُ أَبُوْ دَاوٗدَ

హజరత్ ఇబ్నెఉమర్ గారి ఉల్లేఖన : మహా ప్రవక్త గారిలా వక్కాణించారు. "రాత్రి లేక పగటి వేళల నఫిల్ నమాజులు రెండేసి రకాతులుగా ఆచరించవలెను". (అబుదావూద్)

**మతసిద్ధాంతం 283 :** ఫజర్ యొక్క సున్నత్ నమాజు తర్వాత కొంచెం సేపు కుడుప్రక్కను పరుండుట దైవప్రవక్తగారి సదాచారం.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ ﷺ إِذَا صَلّٰى رَكْعَتَيِ الْفَجْرِ إِضْطَجَعَ عَلٰى شِقِّهِ الْأَيْمَنِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) ఫజరునందు రెండు రకాతులు సున్నత్ ఆచరించిన తర్వాత కుడి ప్రక్కకు పరుండెడి వారు. (బుఖారీ, ముస్లిం)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا صَلّٰى أَحَدُكُمْ رَكْعَتَيِ الْفَجْرِ فَلْيَضْطَجِعْ عَلٰى يَمِيْنِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْدَاوٗدَ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖన :మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. మీలో ఎవరైనా ఫజరులోని సున్నత్ నమాజు రెండు రకాతులు ఆచరించిన తర్వాత అతడు తన కుడిప్రక్కకు పరుండవలయును. (తిర్మిజి, అబుదావూద్)

మతసిద్ధాంతం 284 : జుమా ఫరజు నమాజు తర్వాత నాలుగు లేక రెండు రకాతులు ఆచరించుట ముస్తహబ్. జుమా నమాజు సిద్ధాంతముల అధ్యాయంలో 357 సిద్ధాంతం క్రింద హదీసు చూసుకొనుము.

మతసిద్ధాంతం 285 : ఫజరు నమాజ్‌లో ఫరజ్‌కు ముందు ఆచరించవలసిన రెండురకాతులు సున్నత్ ఆచరిచటానికి వీలు లేకపోతే ఫరజు తర్వాత వెంటనే లేచి ఆచరించకొనవచ్చును. లేక సూర్యోదయం తర్వాత ఐనను ఆచరించు కొనవచ్చును. రెండు విధములు సరిఐనవే. నమాజు వేళల అధ్యాయంలో సిద్ధాంతం 96 క్రింద హదీసు చూచుకొనుము.

మతసిద్ధాంతం 286 : జొహరు నమాజు నందు ఫరజ్‌కు ముందు ఆచరించ వలసిన నాలుగు రకాతులు సున్నత్ ఆచరించని పక్షమున ఫరజ్ తర్వాత ఆచరించుకొనవచ్చును.

మతసిద్ధాంతం 287 : వదలివేయబడిన నాలుగు రకాతులు ఫరజ్ తర్వాత రెండు రకాతులు, సున్నత్ చదివి ఆ తర్వాత ఆచరించువలెను.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ كَانَ رَسُولُ اللهِ ﷺ إِذَا فَاتَتْهُ الْأَرْبَعُ قَبْلَ الظُّهْرِ صَلَّاهُنَّ بَعْدَ الرَّكْعَتَيْنِ بَعْدَ الظُّهْرِ. رَوَاهُ ابْنُ مَاجَه.

బీబీ ఆయిషా (రజి) ఇలా తెలిపినారు: మహాప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నందు ఫరజ్ కు ముందు ఆచరించవలసిన నాలుగు రకాతులు ఆచరించకుండా ఉండిపోయినచో వారు (స.అ.సం.) ఫరజ్ తర్వాత రెండు రకాతులు (సున్నత్) ఆచరించి ఆ తర్వాత మొదటి నాలుగు రకాతులను ఆచరించేవారు. (ఇబ్నిమాజా)

మతసిద్ధాంతం 288 : అసర్ నమాజుకు ముందు రెండు లేక నాలుగు రకాతులు సున్నత్ గైర్ముఅక్కదా ఆచరించవలెను'.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ رَحِمَ اللهُ امْرَأً صَلَّى قَبْلَ الْعَصْرِ أَرْبَعاً. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُودَاوُدَ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) ఇలా గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు. "ఎవరైతే అసరు ఫరజ్ నమాజుకు ముందు నాలుగు రకాతులు (సున్నత్‌గైర్‌ముక్కదా) ఆచరించునో వానిపై అల్లా యొక్క దయానుగ్రహములు కలుగుగాక!" (అహ్మద్, తిర్మిజి మరియు అబుదావూద్)

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ ﷺ يُصَلِّيْ قَبْلَ الْعَصْرِ رَكْعَتَيْنِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ-

హజ్రత్ అలీ (రజి) గారు ఇలా అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు అసర్ ఫరజ్ నమాజుకు ముందు రెండు రకాతులు ఆచరించే. (అబుదావూద్)

**మతసిద్ధాంతం 289 :** ఇషా ఫరజ్ నమాజు తర్వాత రెండు రకాతులు సున్నతే ముఅక్కదా ఆచరించాలి సిద్ధాంతం 279 క్రింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 290 :** మగ్‌రిబ్ నమాజుకు ముందు రెండు రకాతులు 'సున్నతేగైర్ ముఅక్కదా' ఆచరిస్తే మంచిది.

عَنْ عَبْدِاللهِ بْنِ مُغَفَّلٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ النَّبِيُّ ﷺ: صَلُّوْا قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ رَكْعَتَيْنِ قَالَ فِي الثَّالِثَةِ لِمَنْ شَآءَ كَرَاهِيَةَ أَنْ يَتَّخِذَهَا النَّاسُ سُنَّةً مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ ముఅఫ్ఫిల్ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు మూడు పర్యాయములు ఇలా ఆదేశించారు. 'మగ్‌రిబ్ నమాజుకు ముందు రెండు రకాతులు ఆచరించుము. మూడవ పర్యాయము ఇలా వక్కాణించారు. "కోరినవారు ఆచరించగలరు" ప్రవక్త (స.అ.సం.) గారు మూడవసారి ప్రజలు దానిని సున్నతే ముఅక్కద చేసి కొందురేమో అని అనుమానంతో ఈ పదములు పలికిరి. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 291 :** జుమా ప్రసంగం జరుగునప్పుడు వచ్చు వ్యక్తి ప్రసంగం జరుగుచున్నప్పటికీ తాను రెండు రకాతులు నమాజు ఆచరించాలి.

**మతసిద్ధాంతం 292 :** ప్రసంగం మధ్యలో ఆచరించే రెండు రకాతులు ముక్తసరిగా

ఉండవలయును. జుమా నమాజు సిద్ధాంతాల అధ్యాయములో 350 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

మతసిద్ధాంతం 293 : జుమా నమాజుకు ముందు నఫిల్ నమాజుల సంఖ్య నియమించబడలేదు. కాని రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ ముఖ్యముగా ఆచరించాలి. ప్రసంగం జరుగుచుండినా సరే. జుమా నమాజు అధ్యాయములో 351 సిద్ధాంతం చూడవలయును.

మతసిద్ధాంతం 294 : జుమా నమాజుకు ముందు 'సున్నతే ముఅక్కదా' ఆచరించుట నిరాధారం.

మతసిద్ధాంతం 295 : వితర్ నమాజు తర్వాత కూర్చొని రెండు రకాతులు నఫిల్ ఆచరించుట సున్నత్‌లో పేర్కొనబడినది.

عَنْ أَبِيْ أُمَامَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّيْهِمَا بَعْدَ الْوِتْرِ وَهُوَ جَالِسٌ يَقْرَأُ فِيْهِمَا إِذَا زُلْزِلَتْ وَقُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ. رَوَاهُ أَحْمَدُ۔

హజరత్ అబుఉమామా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు: మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజు తర్వాత రెండు రకాతులు నఫిల్ కూర్చొని ఆచరించేవారు. మరియు అందులో సూరయే జిల్‌జాల్ మరియు ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ చదివెడివారు. (అహ్మద్)

మతసిద్ధాంతం 296 : ఫరజ్ నమాజు పూర్తి చేసిన తర్వాత సున్నత్ నమాజులు ఆచరించుటకు స్థలమును మార్చవలెను. ఎందుకనగా దానితో ఫరజ్ మరియు సున్నత్‌లో వ్యత్యాసము తెలియనగును.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: أَيَعْجِزُ أَحَدُكُمْ إِذَا صَلَّى أَنْ يَتَقَدَّمَ أَوْ يَتَأَخَّرَ أَوْ عَنْ يَمِيْنِهِ أَوْ عَنْ شِمَالِهِ. رَوَاهُ أَحْمَدُ۔

హజ్‌రత్ అబుహురైరా (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ప్రశ్నించారు "నమాజు ఆచరించు వ్యక్తి ఫరజు ముగించిన తర్వాత (సున్నత్ లేక నఫిల్ ఆచరించుటకు) తన

స్థానం నుండి ముందు వెనుకలకు లేక కుడి నుండి ఎడమకు చలించలేదా?" అనగా ప్రక్కకు తొలగిపోవలెను. (అహ్మద్)

మతసిద్ధాంతం 297 : ఎలాంటి కష్టము, కారణం లేకుండా కూర్చుని నమాజు ఆచరిస్తే అతనికి సగం పుణ్యం లభించును.

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ النَّبِيَّ ﷺ عَنْ صَلَاةِ الرَّجُلِ قَاعِدًا قَالَ : إِنْ صَلَّى قَائِمًا فَهُوَ أَفْضَلُ وَمَنْ صَلَّى قَاعِدًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَائِمِ وَمَنْ صَلَّى نَائِمًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَاعِدِ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) గారు మహా ప్రవక్త (స.అ.సం.) గారిని కూర్చుని నమాజు ఆచరించుటను గురించి సిద్ధాంతం అడగగా ప్రవక్త గారు ఇలా ప్రబోధించారు "నిలబడి నమాజు ఆచరించుట శ్రేష్టము. కూర్చుని ఆచరించు వానికి నిలబడి ఆచరించువాని పుణ్యంలో సగం పుణ్యం మాత్రమే లభించును. మరియు పరుండి నమాజు ఆచరించు వానికి కూర్చుని ఆచరించు వాని పుణ్యంలో సగం లభించును." (అహ్మద్, బుఖారీ, అబుదావూద్, నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా)

మతసిద్ధాంతం 298 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు వాహనము మీద కూర్చుని చేసుకొనవచ్చు.

మతసిద్ధాంతం 299 : నమాజు ప్రారంభించుటకు ముందు సవారీ (వాహనము) ముఖమును ఖిబ్లా వైపునకు త్రిప్పుకొనవలెను. తర్వాత అది ఏ వైపునకు వెళ్లినా సరే.

మతసిద్ధాంతం 300 : ఒక వేళ సవారి ముఖము ఖిబ్లా వైపుకు త్రిప్పుటకు వీలు లేకపోతే మరి ఏ వైపు ఉన్నా సరే నమాజు పూర్తి చేసుకొనవలయును. సఫర్ నమాజు అధ్యాయములో 332 సిద్ధాంతం క్రింద హదీసు చుచుకొనవలయును.

మతసిద్ధాంతం 301 : ఏదైనా కష్టము వున్నప్పుడు నఫిల్ నమాజును కొంచెం నిలబడి కొంచెం కూర్చుని చదువుకొనవచ్చును.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنهَا قَالَتْ مَا رَأَيْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقْرَأُ فِيْ شَيْءٍ مِّنْ صَلَاةِ اللَّيْلِ جَالِساً حَتّٰى إِذَا كَبُرَ قَرَأَ جَالِساً حَتّٰى إِذَا بَقِيَ عَلَيْهِ مِنَ السُّوْرَةِ ثَلَاثُوْنَ أَوْ أَرْبَعُوْنَ آيَةً قَامَ فَقَرَأَهُنَّ ثُمَّ رَكَعَ . رَوَاهُ مُسْلِمٌ .

హ|జత్ ఆయిషా (రజి) గారు ఇలా తెలిపారు :నేను మహా|పవక్త (స.అ.సం.) గారిని రా|త్రివేళ నమాజు కూర్చుని ఆచరించునట్లుగా ఎన్నడును చూడలేదు కాని వారు ముసలివారు అయినప్పుడు కూర్చుని ఖురాను పఠనం కావించెడివారు. 30 లేక 40 ఆయతులు మిగిలి ఉండగా లేచి నిలబడి వాటి పఠనం పూర్తిచేసి రుకూ చేసెడివారు. (ముస్లిం)

**మతసిద్ధాంతం 302 : ఎక్కువ నిద్ర వచ్చుట వలన రాత్రి వేళ ఆచరించ వలసిన నఫిల్ నమాజు లేక మరి ఏవైన మామూలుగా చదువు జపములు (వజాఫా) చేయలేకపోతే దానిని ఫజరు, మరియు జుహరు నమాజుల మధ్య పూర్తి చేసుకొనవచ్చును.**

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُوْلُ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَنْ نَامَ عَنْ حِزْبِهٖ أَوْ عَنْ شَيْءٍ مِّنْهُ فَقَرَأَهُ فِيْمَا بَيْنَ صَلَاةِ الْفَجْرِ وَصَلَاةِ الظُّهْرِ كُتِبَ لَهٗ كَأَنَّهٗ قَرَأَهُ مِنَ اللَّيْلِ . رَوَاهُ مُسْلِمٌ .

హ|జత్ ఉమర్ బిన్‌ఖత్తాబ్ (రజి) గారు ఇలా తెలిపారు : మహా|పవక్త (స.అ.సం.) గారు ఇలా |ప్రబోధించారు "ఏ వ్యక్తి అయినా రాత్రి చదువవలసిన వజీఫా (జపము) లేక ఇతర మామూలు విడిచిపెట్టి నిద్రపోతే, దానిని అతడు మరల ఫజరు మరియు జుహరుల మధ్యలో పూర్తి చేసుకుంటే అతనికి రాత్రి సమయమునే దానిని పూర్తి చేసుకున్నంత పుణ్యం లభించును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 303 : నఫిల్ నమాజులలో ఎక్కువ సేపు నిలబడి ఖురాన్ పఠించుట |ప్రీతికరమైన విషయం.**

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سُئِلَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَيُّ الصَّلَاةِ أَفْضَلُ . قَالَ : طُوْلُ الْقُنُوْتِ . رَوَاهُ مُسْلِمٌ .

హజ్రత్ జుబైర్ (రజి) గారు ఇలా అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం) గారిని శ్రేష్ఠమైన నమాజు ఏది అని ప్రశ్నించడం జరిగింది. వారు సమాధానమిచ్చారు. "ఏ నమాజులో అయితే పొడవైన ఖియామ్ (నిలుచుట) వుందో అది ఉత్తమం". (ముస్లిం)

عَنْ زِيَادٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ الْمُغِيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُوْلُ: إِنْ كَانَ النَّبِيُّ ﷺ لَيَقُوْمُ لِيُصَلِّيَ حَتّٰى تَرِمَ قَدَمَاهُ أَوْ سَاقَاهُ فَيُقَالُ لَهُ، فَيَقُوْلُ: أَفَلَا أَكُوْنَ عَبْداً شَكُوْراً. رَوَاه الْبُخَارِيُّ.

హజ్రత్ జియాద్ (రజి) గారు ఉల్లేఖించారు : నేను హజ్రత్ ముగైరా (రజి) గారిని ఇలా పలుకుచుండగా విన్నాను. మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజ్‌లో నిలబడితే వారి కాళ్ళు లేక మడిమలు వాచిపోయేవి. వారితో దానిని గురించి ప్రస్తావిస్తే వారు (స.అ.సం.) ఇలా చెప్పేడివారు. " నేను దేవునికి అత్యధికముగా కృతజ్ఞతలు సలుపు భక్తుడను కాకూడదా? (బుఖారి)

**మతసిద్ధాంతం 304 : నఫిల్ ఆరాధనలు ఎల్లప్పుడు క్రమబద్ధముగా చేయుట ప్రీతికరము. అవి తక్కువైనా సరే.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ سُئِلَ أَيُّ الْعَمَلِ أَحَبُّ إِلَى اللّٰهِ تَعَالٰى قَالَ: أَدْوَمُهُ وَإِنْ قَلَّ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ ఆయిషా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : "ఏ కార్యము అల్లాహ్‌కు ఎక్కువ ప్రీతికరమైనది"? అని మహాప్రవక్త (స.అ.సం.) గారిని ప్రశ్నించగా, వారు ఇలా జవాబు పలికారు. "నిత్యము చేయబడేది, అది కొంచెమైనా సరే" (ముస్లిం)

**మతసిద్ధాంతం 305 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు ఇంటిలో ఆచరించుట ఉత్తమం.**

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ صَلُّوْا أَيُّهَا النَّاسُ فِيْ بُيُوْتِكُمْ فَإِنَّ أَفْضَلَ الصَّلَاةِ صَلَاةُ الْمَرْءِ فِيْ بَيْتِهِ إِلَّا الْمَكْتُوْبَةَ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ॥జత్ జైద్ బిన్ సాబిత్ (రజి) గారి ఉల్లేఖన :మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "జనులారా! తమ ఇండ్లలో నమాజు ఆచరించు చుండుడు. ఎందుకనగా ఫరజ్ నమాజ్ తప్ప ఇతర నమాజులు (సున్నత్ మరియు నఫిల్) ఇంటిలో ఆచరించుకొనుట శ్రేష్ఠము. (బుఖారీ, ముస్లిం)

**మత సిద్ధాంతం 306 : ఫజరు నమాజు మరియు అసరు నమాజు తరువాత సూర్యాస్తమయమగు నంతవరకు ఎటువంటి నఫిల్ నమాజు ఆచరించకూడదు.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ نَهٰى عَنِ الصَّلَاةِ بَعْدَ الْعَصْرِ حَتّٰى تَغْرُبَ الشَّمْسُ وَعَنِ الصَّلَاةِ بَعْدَ الصُّبْحِ حَتّٰى تَطْلُعَ الشَّمْسُ رَوَاهُ مُسْلِمٌ

హ॥జత్ అబుహురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు అసరు నమాజు తరువాత సూర్యాస్తమయము వరకు నమాజు ఆచరించుటను నివారించారు. అలాగే ఫజరు నమాజు తర్వాత సూర్యోదయము వరకు నమాజు ఆచరించుటను నివారించారు. (ముస్లిం)

**మత సిద్ధాంతం 307 : ఫజరు నమాజు మరియు అసరు నమాజు తరువాత ఫరజు నమాజు ఆచరించ వచ్చును.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ مَنْ أَدْرَكَ مِنَ الصُّبْحِ رَكْعَةً قَبْلَ أَنْ تَطْلُعَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الصُّبْحَ وَمَنْ أَدْرَكَ رَكْعَةً مِنَ الْعَصْرِ قَبْلَ أَنْ تَغْرُبَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الْعَصْرَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హ॥జత్ అబుహురైరా (రజి) గారు ఇలా ప్రబోధించారు. "మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఎవడు సూర్యోదయమునకు ముందు ఫజరు నమాజు ఒక రకాతు పొందునో అతనికి ఫజరు నమాజు పుణ్యం లభించును. మరి ఏ వ్యక్తి సూర్యోదయమునకు ముందు ఒక రకాతు అసరు నమాజు పొందునో అతనికి సంపూర్ణముగా అసరు నమాజు ఆచరించు పుణ్యం లభించును". (అహ్మద్ బుఖారీ, ముస్లిం, అబుదావూద్ నసాయి, తిర్మిజీ మరియు ఇబ్నేమాజా)

**వివరణ :-** ఫజరు నమాజు ముందు సున్నత్ నమాజు ఆచరించకున్నట్లయితే ఫరజు తరువాత ఆచరించవచ్చును.

**మతసిద్ధాంతం 308 :** సున్నత్ మరియు నఫిల్ నమాజులు సవారి మీద చేసుకొనవచ్చును. ఖసర్ నమాజు అధ్యాయములో సిద్ధాంతం 375 క్రింద హదీసు చూసుకొనుడు.

**మతసిద్ధాంతం 309 :** ప్రయాణంలో సున్నత్ మరియు నఫిల్ నమాజు ఆచరించనవసరం లేదు. ఖసర్ నమాజు అధ్యాయములో 335 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

# سَجْدَةُ السَّهْوِ

# 20. సహూ సజ్దా పద్ధతులు

మతసిద్ధాంతం 310 : రకాతుల సంఖ్యలో అనుమానము కలిగినప్పుడు తక్కువ రకాతులు ఆచరించినట్లు నమ్మకం కలిగితే నమాజు పూర్తి చేసి సలాం చెప్పటానికి ముందు సజ్దయే సహూ చేయవలెను.

మతసిద్ధాంతం 311 : సలాం తరువాత సహూ గురించి మాట్లాడుట వలన నమాజు చెడిపోదు.

మతసిద్ధాంతం 312 : ఇమాం మరచిపోతే సహూ చేయాలి. కాని ముఖ్తది మరచిన సహూలేదు.

మతసిద్ధాంతం 313 : సజ్దయే సహూ సలాముకు ముందుకాని, తర్వాత కాని రెండు విధముల చేయవచ్చును.

మతసిద్ధాంతం 314 : సలాము తర్వాత సజ్దయే సహూ కొరకు రెండుసార్లు తషహ్హుద్ చదువుట సున్నత్‌తో నిరాధారం

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا شَكَّ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلَمْ يَدْرِ كَمْ صَلّٰى ثَلَاثاً أَمْ أَرْبَعاً فَلْيَطْرَحِ الشَّكَّ وَلْيَبْنِ عَلٰى مَا اسْتَيْقَنَ ثُمَّ يَسْجُدُ سَجْدَتَيْنِ قَبْلَ أَنْ يُّسَلِّمَ فَإِنْ كَانَ صَلّٰى خَمْساً شَفَعْنَ لَهٗ صَلَاتَهٗ وَإِنْ كَانَ صَلّٰى إِتْمَاماً لِأَرْبَعٍ كَانَتَا تَرْغِيْماً لِلشَّيْطَانِ . رَوَاهُ مُسْلِمٌ .

హజరత్ అబూసఈద్ ఖుద్రీ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు, "ఎవనికైనా తన నమాజులోని రకాతుల విషయమున అనుమానము సంభవించినచో, మూడు రకాతులు చేసితినా, లేక నాలుగు రకాతులు చేసితినాయని, అతనికి జ్ఞాపకం లేకపోతే అతడు మొదట తన అనుమానము తీర్చుకుని (బాగుగా జ్ఞాపకము చేసుకొని) నమ్మకము చేసుకోవలెను. ఆ పై మొదట తన నమాజును పూర్తి చేసుకొనవలయును. మరియు సలామునకు ముందు రెండు సజ్దాలు చేసుకొనవలయును. ఒక వేళ ఆ నమాజు చేయు వ్యక్తి ఐదు రకాతులు చేసి ఉన్నచో ఈ రెండు సజ్దాలు కలిసి ఆరు రకాతులు అగును. ఒకవేళ అతడు నాలుగు

రకాతులే చేసి వుంటే ఈ రెండు సజ్దాలు సైతాను హీన పర్చును." (ముస్లిం)

عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ صَلَّى الظُّهْرَ خَمْساً فَقِيلَ لَهُ: أَزِيدَ فِي الصَّلَاةِ؟ قَالَ لَا وَمَا ذَاكَ؟ فَقَالُوا: صَلَّيْتَ خَمْساً. فَسَجَدَ سَجْدَتَيْنِ بَعْدَمَا سَلَّمَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُودَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ మస్ ఊద్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : ఒకసారి మహా ప్రవక్త (స.అ.సం.) గారు జుహరు వేళ నాలుగు రకాతులు ఫరజ్‌కు బదులు ఐదు రకాతులు ఆచరించారు. "నమాజులో అధికము చేయబడినదా?" అని అచ్చట వున్నవారు విన్నవించారు. అప్పుడు ప్రవక్త (స.అ.సం.) గారు "లేదు అధికము! ఎలా?" అని పలికారు. ప్రజలు ఇలా విన్నవించారు, "మీరు ఐదు రకాతులు చేయించారు". ప్రవక్త (స.అ.సం.) గారు సలాము తర్వాత రెండు సజ్దాలు చేసారు. (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబుదావూద్, నసాయి మరియు తిర్మిజి)

మతసిద్ధాంతం 315: నమాజు చేయు వ్యక్తి మరిచి తషహ్హుద్ కొరకు కూర్చొనక ఖియాం కొరకు నిటారుగా నిలబడిపోతే తషహ్హుద్ కొరకు మరలి వెనుకకు రాకూడదు. నమాజు ముగింపులో సజ్దయే సహు చేసుకొనవలెను.

మతసిద్ధాంతం 316: ఒకవేళ పూర్తిగా నిలబడకముందే జ్ఞాపకము వచ్చినచో తషహ్హుద్ కొరకు కూర్చొనవలెను. మరి అలా చేస్తే అతనికి సజ్దాయే సహు అవసరం లేదు.

عَنِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ: إِذَا قَامَ أَحَدُكُمْ مِنَ الرَّكْعَتَيْنِ فَلَمْ يَسْتَتِمَّ قَائِمًا فَلْيَجْلِسْ وَإِنِ اسْتَتَمَّ قَائِمًا فَلَا يَجْلِسْ وَيَسْجُدُ سَجْدَتَيِ السَّهْوِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ وَابْنُ مَاجَةَ.

హజరత్ ముఘైరాబిన్ షోబా (రజి) గారు అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు, "ఏ వ్యక్తి అయినా రెండు రకాతుల తర్వాత తషహ్హుద్ చదవకనే నిలబడసాగితే ఇంకా పూర్తిగా నిలబడకపోతే కూర్చునవలెను. కాని ఒకవేళ పూర్తిగా నిలబడితే అలాగే నిలబడవలెను. కూర్చోనరాదు. అయితే నమాజు తర్వాత రెండు సజ్దాలు సహూ కొఱకు చేసుకొనవలెను. (అహ్మద్, అబూదావూద్, ఇబ్నెమాజా)

మతసిద్ధాంతం 317: నమాజులో ఏదైనా ఆలోచన వస్తే దానిపై సజ్దాయే సహులేదు.
నమాజ్ విధానంఅను అధ్యాయంలో 250 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

# صَلَاةُ الْوِتْرِ

# 21. నమాజె వితర్ సిద్ధాంతాలు

మతసిద్ధాంతం 318 : నమాజ్ వితర్ గొప్పదనము. (ప్రభావము)

మతసిద్ధాంతం 319 : నమాజ్ వితర్ యొక్క సమయము ఇషా మరియు ఫజర్ నమాజ్‌ల మధ్య ఉన్నది.

عَنْ خَارِجَةَ بْنِ حُذَافَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِنَّ اللّٰهَ أَمَدَّكُمْ بِصَلَاةٍ هِيَ خَيْرٌ لَّكُمْ مِّنْ حُمُرِ النَّعَمِ قُلْنَا وَمَا هِيَ يَا رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ : اَلْوِتْرُ مَا بَيْنَ صَلَاةِ الْعِشَاءِ إِلٰى طُلُوْعِ الْفَجْرِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ وَصَحَّحَهُ الْحَاكِمُ.

హజ్రత్ ఖారజాబిన్ హుజాఫత్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) ఇలా తెలిపారు. "అల్లహ్ మరియొక నమాజు పెంచెను. అది శ్రేష్టమైన ఒంటెకన్న విన్నైనది" మేము ప్రవక్త గారిని అడుగగా, "ఆ నమాజు వితర్ దాని సమయం ఇషా నమాజు మరియు ఫజర్ మధ్యలో ఉన్నది," అన్నారు ప్రవక్త (స.అ.సం.) గారు. (అహ్మద్, అబూదావూద్, తిర్మిజి మరియు ఇబ్నెమాజా, మరియు హాకిం సహీయని అని ధృవీకరించారు)

మతసిద్ధాంతం 320 : వితర్ నమాజ్ రాత్రి పూట ఆచరించే తహజ్జుద్ నమాజు యొక్క భాగం. దీనిని మహాప్రవక్త (స.అ.సం.) గారు ప్రజలకు ఇషా నమాజుతో ఆచరించే అనుమతి ఇచ్చినారు.

మతసిద్ధాంతం 321 : వితర్ రాత్రి ఆఖరు సమయంలో ఆచరించుట మంచిది.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ أَيُّكُمْ خَافَ أَنْ لَّا يَقُوْمَ مِنْ اٰخِرِ اللَّيْلِ فَلْيُوْتِرْ ثُمَّ لْيَرْقُدْ وَمَنْ وَثِقَ بِقِيَامٍ مِّنْ اٰخِرِ اللَّيْلِ فَلْيُوْتِرْ مِنْ اٰخِرِهِ فَإِنَّ قِرَاءَةَ اٰخِرِ اللَّيْلِ مَحْضُوْرَةٌ وَذٰلِكَ اَفْضَلُ. رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ జాబిర్ (రజఅ) తెల్పినారు. చివరి భాగంలో రాత్రి నిద్రనుండి మేల్కొనలేనని భయం ఉన్నచో అతడు వితర్ ఆచరించి పండుకొనవలెను. మరియు ఎవరికైనను లేవగలనని నమ్మకమున్న అతడు రాత్రి చివరి భాగంలో ఆచరించుకోవలయును. ఎందుకనగా ఆ వేళ దైవదూతలు హాజరగుదురు. మరియు ఆ సమయం ఉత్తమం. (అహ్మద్, ముస్లిం, తిర్మిజీ, ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 322 : వితర్ సున్నతే ముఅక్కదా మాత్రమే వాజిబ్ కాదు.**

**మతసిద్ధాంతం 323 : సున్నత్ మరియు నఫిల్ వాహనంపై ఆచరించవచ్చును.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ كَانَ النَّبِيُّ ﷺ يُسَبِّحُ عَلٰى رَاحِلَتِهٖ قِبَلَ أَيِّ وِجْهَةٍ وَيُوْتِرُ عَلَيْهَا غَيْرَ أَنَّهٗ لَا يُصَلِّيْ عَلَيْهَا الْمَكْتُوْبَةَ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ్రజత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) వారు సవారీపై నఫిల్ నమాజు ఆచరించెడివారు. దాన్ని ముఖము ఎటువైపు వున్ననూ వితర్ కూడా ఆచరించెడివారు. కాని ఫరజ్ నమాజు ఆచరించేవారుకారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 324 : వితర్ సంఖ్య 1,3 మరియు 5, వున్నది. ఎవరి ఇష్టప్రకారం వారు ఆచరించుకొనవచ్చును.**

عَنْ أَبِيْ أَيُّوْبَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : اَلْوِتْرُ حَقٌّ عَلٰى كُلِّ مُسْلِمٍ فَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِخَمْسٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِثَلَاثٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِوَاحِدَةٍ فَلْيَفْعَلْ. رَوَاهُ أَبُوْ دَاوٗدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

హజరత్ అబూ అయ్యూబ్ (రజి) గారు ఉల్లేఖించుచున్నారు. ప్రవక్త (స.అ.స.) గారు యిలా వివరించారు "వితర్ నమాజు ఆచరించడం ప్రతి ముస్లిం యొక్క కర్తవ్యము, కాని తన యిష్టానుసారము, 'ఎవరైనా, ఐదు, లేక, మూడు లేక ఒక, రకాతు ఆచరించుకోవచ్చును. (అబుదావూద్, నసాయి, ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 325 : 3 వితర్ ఆచరించటానికి 2 రకాతులు చదివి సలాము చేయవలెను. మరియు ఒక వితర్ ఆచరించవలెను. కాని ఒక తషహ్హుద్‌తో కలిపి 3 వితర్ ఆచరించవచ్చును.**

**మతసిద్ధాంతం 326 : నమాజ్ మగ్‌రిబ్ వలె 2 తషహ్హుద్ మరియు ఒక సలాంతో 3 వితర్ ఆచరించటం నిషేధము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ لَا تُوْتِرُوْا بِثَلَاثٍ أَوْتِرُوْا بِخَمْسٍ أَوْ بِسَبْعٍ وَلَا تَشَبَّهُوْا بِصَلَاةِ الْمَغْرِبِ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు అంటున్నారు :మహాప్రవక్త (స.అ.సం.) ఇలా ప్రవచించారు, "3 వితర్ (మగ్‌రిబ్, నమాజులో) చదువకూడదు. అలా కాకుండా 5,,7 చదువవచ్చును. (నమాజు మగ్‌రిబ్ వలె 2 తషహ్హుద్, 1 సలాంతో 3 వితర్ చదవరాదు) మరియు మగ్‌రిబ్‌తో వితర్‌ను పోల్చవద్దు". (దారుఖత్‌ని)

**మతసిద్ధాంతం 327 : వితర్‌లో దువాయే ఖునూత్ రుకూకన్న ముందు మరియు పిమ్మట కూడా చదువవచ్చును.**

سُئِلَ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ الْقُنُوْتِ فَقَالَ: قَنَتَ رَسُوْلُ اللّٰهِ ﷺ بَعْدَ الرُّكُوْعِ وَفِيْ رِوَايَةٍ قَبْلَ الرُّكُوْعِ وَبَعْدَهُ. رَوَاهُ ابْنُ مَاجَهْ.

హజ్రత్ అనస్‌న్ మాలిక్ (రజి) ఖునూత్ గురించి ప్రస్తావించారు : మహాప్రవక్త (స.అ.సం.) ఖునూత్ రుకూ తర్వాత చదివెడి వారు. మరియొక రివాయత్‌లో ఇలా ఉంది. రుకూ తర్వాత, ముందుకూడా చదివెడివారు. (ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 328 : అవసరానుసారము ఖునూత్ అన్ని నమాజులలో లేక కొన్ని నమాజుల చివరి రకాతులో రుకూ తర్వాత చదువవచ్చును.**

**మతసిద్ధాంతం 329 : ఖునూత్ చదువుట వాజిబ్ కాదు.**

**మతసిద్ధాంతం 330 : ఖునూత్ తరువాత ఇతరత్రా దువాలు కూడా చదువవచ్చును.**

**మతసిద్ధాంతం 331 : అవసరానుసారము ఖునూత్‌కు ఖచ్చిత సమయంలేదు.**

**మతసిద్ధాంతం 332 : ఇమామ్ బిగ్గరగా ఖునూత్ చదివినప్పుడు ఇతరులు కూడా బిగ్గరగా ఆమీన్ అనవలెను.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَنَتَ رَسُوْلُ اللّٰهِ ﷺ شَهْرًا مُتَتَابِعًا فِي
الظُّهْرِ وَالْعَصْرِ وَالْمَغْرِبِ وَالْعِشَاءِ وَصَلَاةِ الصُّبْحِ إِذَا قَالَ سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهُ
مِنَ الرَّكْعَةِ الْآخِرَةِ يَدْعُوْ عَلٰى أَحْيَاءٍ مِنْ بَنِيْ سُلَيْمٍ عَلٰى رِعْلٍ وَذَكْوَانَ وَعُصَيَّةَ
وَيُؤَمِّنُ مَنْ خَلْفَهُ. رَوَاهُ أَبُوْ دَاوٗدَ.

హ్రజత్ అబ్దుల్లాహ్‌బిన్ అబ్బాస్ (రజి) అంటున్నారు : మహాప్రవక్త (న.అ.నం.) ఒక నెల తరచుగా జుహర్, అసర్, మగ్‌రిబ్, ఇషా, ఫజర్‌ల చివరి రకాతులో ఉన్నప్పుడు నమి అల్లాహు లిమన్ హమిదహ్ అన్న తర్వాత "బనీ నలీం" తెగలపై, రఅల్, జక్వాన, మరియు ఉనయ్యాను శపించెడివారు. మరియు వెనుకయున్నవారు 'ఆమీన్' చెప్పేవారు. (అబూదావూద్)

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَنَتَ شَهْرًا ثُمَّ تَرَكَهُ. رَوَاهُ أَبُوْ دَاوٗدَ
وَالنَّسَائِيُّ.

హజ్‌రత్ అనస్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (న.అ.నం.) గారు ఒక నెల ఖునూత్ చదివి వదిలిపెట్టినారు. (అబుదావూద్, నసాయి)

**మతసిద్ధాంతం 333 : మహాప్రవక్త (స.అ.సం.) వితర్‌లో చదువుటకు హసన్ బిన్ అలి గారికి ఈ క్రింది దువాయేఖునూత్ చదవమని తెల్పినారు.**

عَنِ الْحَسَنِ بْنِ عَلِيٍّ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ عَلَّمَنِيْ رَسُوْلُ اللّٰهِ ﷺ كَلِمَاتٍ
أَقُوْلُهُنَّ فِيْ قُنُوْتِ الْوِتْرِ اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ وَتَوَلَّنِيْ
فِيْمَنْ تَوَلَّيْتَ وَبَارِكْ لِيْ فِيْمَا أَعْطَيْتَ وَقِنِيْ شَرَّ مَا قَضَيْتَ فَإِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضٰى
عَلَيْكَ إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَالَيْتَ وَلَا يَعِزُّ مَنْ عَادَيْتَ تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ وَصَلَّى

اللّٰهُ عَلَى النَّبِيِّ مُحَمَّدًا رَوَاهُ النَّسَائِيُّ

హజ్రత్ హసన్ బిన్ ఆలీ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.నం.) నాక వితర్‌లో చదువుటకు ఈ క్రింది దువాయేఖునూత్ నేర్పినారు. ఓ అల్లాహ్! నీవు సన్మార్గము చూపిన వారిలో నన్ను కలుపుము, నీవు ఆరోగ్య సుఖములు ప్రసాదించిన వారిలో నన్ను కలుపుము, ఎవరినైతే నీ స్నేహితులుగా భావించునో నాకు వారిలో భాగము కలుగునట్లుగా చేయుము. చెడునుండి నన్ను దూరంగా ఉంచుము. నిర్ణయించెడి వాడవునీవు. మరియు నీకు విరుద్ధంగా నిర్ణయములు చేయలేము. ఎవరితో నీవు స్నేహం చేయుదువో వారు ఎప్పుడు నీకు దూరం కాలేరు, ఎవ్వరు నీ శత్రువో వారు ఎప్పుడు గౌరవం పొందలేరు. ఓ భగవంతుడా నీ ధర్మగుణం ఎంతో గొప్పది. నీ కరుణా కటాక్షం మాపై వుంటుంది. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ (స.అ.సం.) గారిపై నీ కరుణ మరియు అనుగ్రహముల వర్షము కురిపించుము.

**మతసిద్ధాంతం 334 : 3 వితర్‌ల మొదటి రకాతులో ఓ సూరయెఅలా, 2వ రకాతులో సూరయె అల్కాఫిరూన్, 3వ రకాతులో సూరయె ఇఖ్లాస్ చదువుట సదాచారం.**

عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقْرَأُ فِي الْوِتْرِ بِسَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَىٰ وَفِي الرَّكْعَةِ الثَّانِيَةِ بِقُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ وَفِي الثَّالِثَةِ بِقُلْ هُوَ اللّٰهُ أَحَدٌ وَلَا يُسَلِّمُ إِلَّا فِي آخِرِهِنَّ رَوَاهُ النَّسَائِيُّ.

హజ్రత్ ఉబై బిన్‌కఅబ్ (రజి) అంటున్నారు:మహాప్రవక్త (స.అ.సం.) వితర్ మొదటి రకాతులో సూరయె అఅలా, 2వ రకాతులో సూరయె కాఫిరూన్ చివరి రకాతులో సూరయె ఇఖ్లాస్ చదివెడివారు. సలాము అంతిమ రకాతులో చెప్పేవారు. (నసాయి)

**మతసిద్ధాంతం 335 : వితర్ తర్వాత 3 సార్లు "సుబ్‌హాన్‌ల్ మలికిల్ ఖుద్దూస్"అనుట దైవప్రవక్త సదాచారం.**

عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ أَبْزٰى عَنْ أَبِيهِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ كَانَ رَسُولُ اللّٰهِ ﷺ يَقُولُ إِذَا سَلَّمَ «سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوسِ» ثَلَاثًا وَيَرْفَعُ صَوْتَهُ بِالثَّالِثَةِ رَوَاهُ النَّسَائِيُّ.

హజ్రత్ అబ్దుర్రహమాన్ బిన్ అబ్జా (రజి) తన తండ్రినుండి ఈ విధంగా ఉల్లేఖించారు : మహాప్రవక్త (స.అ.సం.) వితర్‌లో సలాం చెప్పిన తర్వాత 3 సార్లు "సుబ్‌హానల్ మలికిల్ ఖుద్దూస్" అనెడివారు. 3వ సారి బిగ్గరగా అనెడివారు. (నసాయి)

**మత సిద్ధాంతం 336 : ఎవరయితే వితర్ నమాజు రాత్రి చివరి భాగములో ఆచరించాలనే ఉద్దేశముతో నిద్రపోయి మేల్కొనలేకపోయిన, ఫజర్ నమాజుకు ముందు సమయమున్నచో ముందుగా లేక తరువాత అయినను ఆచరించవచ్చును.**

عَنْ زَيْدِ بْنِ أَسْلَمَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ مَنْ نَامَ عَنْ وِتْرِهِ فَلْيُصَلِّ إِذَا أَصْبَحَ . رَوَاهُ التِّرْمِذِيُّ.

హజ్రత్ జైద్ బిన్ అస్లమ్ (రజి) అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) ఇలా ప్రవచించారు. "ఎవరైతే వితర్ చేయటానికి మేల్కొలేక పోయినచో అతడు ఉదయం చేయవచ్చును". (తిర్మిజి)

మతసిద్ధాంతం 337 : ఒక రాత్రి 2 సార్లు వితర్ ఆచరించకూడదు.

మతసిద్ధాంతం 338 : ఇషా నమాజు తర్వాత వితర్ ఆచరించినచో నమాజ్ తహజ్జుద్ ఆచరించటానికి ముందు 1 రకాతు చదివి వితర్‌ను జుఫ్త(సరి) చేయవచ్చు. తహజ్జుద్ చేసిన తర్వాత వితర్ ఆచరించవలెను.

عَنْ طَلْقِ ابْنِ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُوْلُ لَا وِتْرَانِ فِيْ لَيْلَةٍ رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ.

హజరత్ అలఖ్ బిన్ అలి (రజి) గారు అంటూవున్నారు : నేను మహాప్రవక్త (స.అ.సం.) చెప్పినప్పుడు విన్నాను. ఒక రాత్రి రెండు సార్లు వితర్ ఆచరించకూడదు"(అహ్మద్, అబూదావూద్, నసాయి, తిర్మిజి)

హజ్రత్ అలఖ్‌బిన్ అలి (రజి) గారు అంటున్నారు :నేను మహాప్రవక్త (స.అ.సం.) చెప్పినప్పుడు విన్నాను.

"ఒక రాత్రి రెండు సార్లు వితర్ ఆచరించకూడదు"(అహ్మద్, అబూదావూద్, నసాయి, తిర్మిజి)

**మతసిద్ధాంతం** 339 వితర్ తర్వాత **2** రకాతులు నఫిల్ కూర్చుని ఆచరించటం తప్పుకాదు.
హదీస్ సున్నత్ నఫిల్ తర్వాత 295 వివరణ చూడగలరు.

**మతసిద్ధాంతం 340 :** ఖసర్ నమాజ్‌లో వితర్ ఆచరించుట తప్పనిసరి.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّهُ قَالَ : كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ
يُوْتِرُ عَلٰى رَاحِلَتِهٖ رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) అంటున్నారు. మహాప్రవక్త (స.అ.సం.) ప్రయాణంలో సవారిపై వితర్ ఆచరించెడివారు. (ముస్లిం)

# صَلَاةُ الْجُمُعَةِ

## 22. జుమా నమాజు నియమాలు

**మతసిద్ధాంతం 341 :** జుమా నమాజును వదలి వేసెడి వారి ఇండ్లను ప్రవక్త (స.అ.సం.) గారు కాల్చివేయాలని తమ కోరికను వెల్లడించారు.

عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ لِقَوْمٍ يَتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ لَقَدْ هَمَمْتُ أَنْ اٰمُرَ رَجُلًا يُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ أُحَرِّقُ عَلٰى رِجَالٍ يَتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ بُيُوْتَهُمْ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజి) గారు ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు జుమా నమాజు ఆచరించని వారిని గురించి ఇలా అన్నారు, నేను ఎవరికైనా జమాఅత్‌కు నమాజు ఆచరింపజేయమని ఆదేశించి ఆచరించని జుమా వారిని వారి ఇండ్లతో సహా కాల్చివేయాలని కోరుచున్నాను" (ముస్లిం)

**మతసిద్ధాంతం 342 :** ఎవరైతే ఇస్లాం ధర్మ శాస్త్రము ఇచ్చిన అనుమతిని ఉల్లంఘించి మూడు జుమాలు వదలి వేయునో అతని హృదయముపై అల్లాహ్ ముద్రవేయును" (అబూదావూద్, తిర్మిజి, నసాయి, ఇబ్నెమాజా మరియు దారిమి)

**మతసిద్ధాంతం 343 :** బానిసలు, స్త్రీలు, పిల్లలు మరియు రోగులు తప్ప మిగతా ముస్లింలదరిపై జుమా తప్పనిసరి.

عَنْ طَارِقِ بْنِ شِهَابٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : اَلْجُمُعَةُ حَقٌّ وَاجِبٌ عَلٰى كُلِّ مُسْلِمٍ فِيْ جَمَاعَةٍ إِلَّا عَلٰى أَرْبَعَةٍ عَبْدٍ مَمْلُوْكٍ أَوِ امْرَأَةٍ أَوْ صَبِيٍّ أَوْ مَرِيْضٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజరత్ తారీఖ్ బిన్‌షిహాబ్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా

ఆదేశించారు. "బానిస, స్త్రీ, పిల్లలు, రోగి తప్ప ప్రతి ముస్లిం జుమా ఆచరించుట తప్పనిసరి" (అబూదావూద్)

**మతసిద్ధాంతం 344 :** జుమా దినమున స్నానము చేయుట, మంచి దుస్తులు ధరించుట మరియు సువాసనలు పూసుకొనుట ముస్తహబ్.

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: عَلٰى كُلِّ مُسْلِمٍ اَلْغُسْلُ يَوْمَ الْجُمُعَةِ وَيَلْبَسُ مِنْ صَالِحِ ثِيَابِهٖ وَإِنْ كَانَ لَهٗ طِيْبٌ مَسَّ مِنْهُ. رَوَاهُ أَحْمَدُ.

హజ్రత్ అబూసయీద్ (రజి) గారు ఉల్లేఖించారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ప్రతి ముస్లిం జుమా దినమున స్నానము చేయవలెను, మంచి దుస్తులు ధరించవలెను మరియు సువాసన (ఇత్తర్ వగైరా) ఉంటే అది గూడా పూసుకొనవలెను. (అహ్మద్)

**మతసిద్ధాంతం 345 :** జుమా దినమున మహాప్రవక్త (స.అ.సం.) గారి పై అత్యధికముగా దరూద్ చదవవలెను.

عَنْ أَوْسِ بْنِ أَوْسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَكْثِرُوْا عَلَيَّ مِنَ الصَّلَاةِ فِيْهِ فَإِنَّ صَلَاتَكُمْ مَعْرُوْضَةٌ عَلَيَّ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ.

హజరత్ ఔస్‌బిన్ ఔస్ (రజి) గారు అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "జుమా దినమున నాపై అత్యధికముగా దరూద్ పంపుడు. మీ దరూద్ నా యొద్దకు చేర్చబడును".(అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా, దారిమి మరియు బైహఖీ)

**మతసిద్ధాంతం 346 :** జుమాలో రెండు ప్రసంగములుంచాయి. రెండు ప్రసంగములను నిలబడి చేయుట ముస్తహబ్.

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ كَانَتْ لِلنَّبِيِّ ﷺ خُطْبَتَانِ يَجْلِسُ بَيْنَهُمَا يَقْرَأُ الْقُرْآنَ وَيُذَكِّرُ النَّاسَ فَكَانَتْ صَلَاتُهٗ قَصْدًا وَخُطْبَتُهٗ قَصْدًا. رَوَاهُ مُسْلِمٌ.

హ్రజత్ జాబిర్ బిన్ సముర (రజి) గారు ఉల్లేఖించారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు (జుమా దినమున) రెండు ఉపన్యాసము లిచ్చెడివారు. మరియు ఆ రెండింటి మధ్య కూర్చొనెడివారు. ప్రసంగమునందు ఖురాన్ చదివి ప్రజలకు హితబోధ చేసెడివారు. ప్రవక్త (స.అ.సం.) గారి ప్రసంగం మరియు నమాజు రెండునూ మితముగా ఉండేవి (అనగా ఎక్కువ పొడవుగాను లేక ఎక్కువ చిన్నగాను ఉండెడివి కావు.) (ముస్లిం)

**మతసిద్ధాంతం 347 :** ఇమాం ప్రసంగ పీఠము నెక్కి మొట్టమొదట ప్రజలకు సలాం చేయవలెను. (ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 348 :** జుమా ప్రసంగము మిగతా సాధారణ ప్రసంగముల కంటే చిన్నదిగాను జుమా నమాజు సాధారణ నమాజు కంటే పొడవుగను చేయవలయును.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا صَعِدَ الْمِنْبَرَ سَلَّمَ. رَوَاهُ ابْنُ مَاجَهْ.

عَنْ عَمَّارِ بْنِ يَاسِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ: «إِنَّ طُوْلَ صَلَاةِ الرَّجُلِ وَقِصَرَ خُطْبَتِهٖ مَئِنَّةٌ مِّنْ فِقْهِهٖ فَأَطِيْلُوا الصَّلَاةَ وَاقْصِرُوا الْخُطْبَةَ.» رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ.

హజ్రత్ అమ్మార్‌బిన్ యాసిర్ (రజి) గారు అంటున్నారు: నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని ఇలా చెప్పుచుండగా విన్నాను, ("జుమా) ప్రసంగం చిన్నదిగను నమాజు పొడవుగను చదివించుట ఇమామ్ జ్ఞానవంతుడు అగుటకు ప్రమాణము. కావున ప్రసంగం చిన్నదిగా చేయుము. మరియు నమాజు పొడవుగను చేయుడు". (అహ్మద్, ముస్లిం)

**మతసిద్ధాంతం 349 :** జుమా రోజున ప్రొద్దువాలక ముందు, వ్రాలునపుడు మరియు వ్రాలిన తరువాత అన్ని వేళల నమాజు ఆచరించవచ్చును.

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يُصَلِّي الْجُمُعَةَ حِيْنَ تَمِيْلُ الشَّمْسُ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హజరత్ అనస్‌గారి ఉల్లేఖన : దైవప్రవక్త (స.అ.సం.) గారు జుమా నమాజు ప్రొద్దువాలే వేళ ఆచరించేవారు. (బుఖారి, అహ్మద్, తిర్మిజి, అబూదావూద్)

నోటు : ఇంకా వివరముల కొరకు మతసిద్ధాంతం 97 చూడుము.

**మతసిద్ధాంతం 350 :** జుమా ప్రసంగము ప్రారంభం అయిపోయి వున్నచో, వచ్చు వ్యక్తి ప్రసంగం జరుగుచుండగానే రెండు రకాతులు ముక్తసరిగా చేసుకోవలెను.

عَنْ جَابِرِ بْنِ عَبْدِاللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ جَاءَ سُلَيْكُ الْغَطَفَانِيُّ يَوْمَ الْجُمُعَةِ
وَرَسُولُ اللّٰهِ ﷺ يَخْطُبُ فَجَلَسَ فَقَالَ لَهُ: يَا سُلَيْكُ قُمْ فَارْكَعْ رَكْعَتَيْنِ وَتَجَوَّزْ
فِيهِمَا ثُمَّ قَالَ إِذَا جَاءَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ
وَلْيَتَجَوَّزْ فِيهِمَا. رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) గారు ఇలా అంటున్నారు. జుమా దినమున మహాప్రవక్త (స.అ.సం.) గారు ఉపన్యాసము చేయుచుండిరి. అంతలో సులైక్ గత్ఫాని (రజి) గారు వచ్చి కూర్చొనిరి. ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా పలికిరి, "ఓ సులైక్ లేచి ముక్తసరిగా రెండు రకాతులు చదువుకొనుము" పిదప ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించిరి. "మీరు జుమా దినమున వచ్చినప్పుడు ఇమాం ఉపన్యసించుచుంటే రెండు రకాతులు చిన్నవిగా తప్పక చేసుకొనుము"(ముస్లిం)

**మతసిద్ధాంతం 351 :** జుమా నమాజుకు ముందు నఫిల్ నమాజుల సంఖ్య నియమించబడలేదు. కాని రెండు రకాతులు తహయ్యతుల్ మస్జిద్ తప్పక చేయవలెను. ప్రసంగము అగుచుండినా సరే.

**మతసిద్ధాంతం 352 :** జుమా నమాజుకు ముందు సున్నతేమిఅక్కడా ఆచరించుట హదీసులో లేదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ مَنِ اغْتَسَلَ ثُمَّ أَتَى الْجُمُعَةَ
فَصَلَّى مَا قُدِّرَ لَهُ ثُمَّ أَنْصَتَ حَتَّى يَفْرُغَ الْإِمَامُ مِنْ خُطْبَتِهِ ثُمَّ يُصَلِّيَ مَعَهُ غُفِرَ لَهُ مَا
بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى وَفَضْلُ ثَلَاثَةِ أَيَّامٍ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు, "ఎవరు జుమా దినమున స్నానం చేసి, మస్జిదునకు వచ్చి అతని అదృష్టంలో ఉన్నన్ని నమాజులు చేసి మరల ప్రసంగము పూర్తి అగునంత వరకు మౌనముగా ఉండి ఇమామ్‌తో కలిసి ఫరజ్ నమాజ్ పూర్తి చేసుకొనునో అతనికి జుమా నుండి, జుమావరకు మరి మూడు దినముల పాపములు క్షమించబడును." (ముస్లిం)

**మతసిద్ధాంతం 353 : జుమా ఉపన్యాసము జరుగుచున్నప్పుడు ఎవరికైనా నిద్రవస్తే అతడు తన స్థానము మార్చుకోవలెను.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا نَعِسَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ فَلْيَتَحَوَّلْ مِنْ مَّجْلِسِهٖ ذٰلِكَ . رَوَاهُ التِّرْمِذِيُّ .

హజరత్ ఇబ్నె ఉమర్ (రజి) గారి ఉల్లేఖన : ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించిరి, "జుమా ప్రసంగ సమయాన ఎవరికైనా కునుకు వస్తే స్థలము మార్చుకొని కూర్చోవాలి" (తిర్మిజీ)

**మతసిద్ధాంతం 354 : ప్రసంగం మధ్యలో మాట్లాడుట, లేక నిర్లక్ష్యం చేయుట మిక్కిలి అసహ్యకరమైన విషయము.**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا قُلْتَ لِصَاحِبِكَ يَوْمَ الْجُمُعَةِ أَنْصِتْ وَالْإِمَامُ يَخْطُبُ فَقَدْ لَغَوْتَ . مُتَّفَقٌ عَلَيْهِ .

హజ్రత్ అబూహురైరా (రజి) గారు అంటున్నారు :"మహాప్రవక్త (స.అ.సం.) ఇలా ప్రబోధించారు, "జుమా దినమున ప్రసంగం మధ్యలో ఏ వ్యక్తి అయినా తన ప్రక్కనున్న వానితో ఊరకుండమని చెప్పినను అతడు కూడా వృధా మాటలాడిన వాడు అవుతాడు". (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 355 : జుమా ప్రసంగం జరుగుచున్నప్పుడు స్థలము పొందటానికి ఎవరినైనా అతని చోటునుండి లేపుట నిషిద్ధము.**

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَا يُقِيْمَنَّ أَحَدُكُمْ أَخَاهُ يَوْمَ الْجُمُعَةِ ثُمَّ يُخَالِفُ إِلٰى مَقْعَدِهٖ فَيَقْعُدُ فِيْهِ وَلٰكِنْ يَّقُوْلُ افْسَحُوْا . رَوَاهُ مُسْلِمٌ

హ|జత్ జాబిర్ (రజి) గారు ఇలా తెలిపారు :మహా|ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు, "జుమా దినమున ఏ వ్యక్తి అయినను స్థలము పొందటానికి ఏ సోదరుడినైనా అతని చోటు నుండి లేపకూడదు. కాని కొంచెం జరిగి స్థలం వెడల్పు చేయమని చెప్పవచ్చును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 356 : జుమా ప్రసంగము జరుగు చున్నప్పుడు మోకాళ్ళు నిలబెట్టి, చేతులు కట్టి కూర్చొనుట నిషిద్ధము.**

عَنْ مُعَاذِ بْنِ أَنَسٍ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: «نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الْحُبْوَةِ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ.» رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హజ్రత్ ముఆజ్‌బిన్ అనస్ జుహని (రజి) గారి ఉల్లేఖన : మహా|ప్రవక్త (స.అ.సం.) గారు ప్రసంగం జరుగుచున్నప్పుడు మోకాలు నిలబెట్టి, చేతులు కట్టి కూర్చునటను నిషేధించారు. (అహ్మద్, అబుదావూద్ మరియు తిర్మిజి)

**మతసిద్ధాంతం 357 : జుమా నమాజు తర్వాత రెండు లేక నాలుగు రకాతులు సున్నత్ ఆచరించుట ముస్తహబ్.**

**మతసిద్ధాంతం 358 : జుమా నమాజు తర్వాత జుహరు నమాజును మరల ఆచరించుట నిరాధారం**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِذَا صَلَّى أَحَدُكُمُ الْجُمُعَةَ فَلْيُصَلِّ بَعْدَهَا أَرْبَعَ رَكَعَاتٍ.» رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హ|జత్ -అబూహురైరా (రజి) గారు ఇలా తెలిపారు :మహా|ప్రవక్త (స.అ.సం.) గారు ప్రవచించారు. "జుమా నమాజు తర్వాత నాలుగు రకాతులు ఆచరించండి"(అహ్మద్, ముస్లిం, అబూదావూద్, నసాయి, తిర్మిజి మరియు ఇబ్నెమాజా)

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّي بَعْدَ الْجُمُعَةِ رَكْعَتَيْنِ فِي بَيْتِهِ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَه

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు తెలుపుతున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు జుమా తర్వాత ఇంటికి వెళ్ళి రెండు రకాతులు ఆచరించెడి వారు. (అహ్మద్, బుఖారి, ముస్లిం, అబూదావూద్, నసాయి, తిర్మిజి మరియు ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 359 : జుమా నమాజు చిన్న చిన్న గ్రామములు, పల్లెటూర్లలో కూడ ఆచరించటం ధార్మిక ఆదేశం.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ إِنَّ أَوَّلَ جُمُعَةٍ جُمِّعَتْ بَعْدَ جُمُعَةٍ فِيْ مَسْجِدِ رَسُوْلِ اللّٰهِ ﷺ فِيْ مَسْجِدِ عَبْدِ الْقَيْسِ بِجُوَاثٰى مِنَ الْبَحْرَيْنِ رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు ఇలా తెల్పుచున్నారు : మస్జిదేనబవి తర్వాత మొట్టమొదటి జుమా బహ్రైన్ దేశపు ఒక చిన్న ఊరు జువాసాలోని మస్జిదే అబ్దుల్ ఖైస్‌లో ఆచరించబడినది. (బుఖారి)

**మతసిద్ధాంతం 360 : జుమా నమాజ్ తర్వాత నిలబడి పెద్దగొంతుతో సామూహికంగా దరూద్ చదువుట నిరాధారం.**

# صَلَاةُ السَّفَرِ

## 23. ఖసరు నమాజు నియమములు

**మతసిద్ధాంతం 361 :** ప్రయాణమునందు నమాజును ఖసర్ (పొట్టిగా) చేసుకొనుట లేక చేసుకొనకుండుట, రెండు విధములు అనుమతింపబడినవి. అయితే ఖసరు చేయుట ఉత్తమం.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقْصُرُ فِي السَّفَرِ وَيُتِمُّ وَيُفْطِرُ وَيَصُومُ. رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

హజ్రత్ ఆయిషా సిద్దీఖా (రజి) గారు ఇలా తెలుపుచున్నారు : మహాప్రవక్త (స.అ.సం.)గారు ప్రయాణమునందు ఖసరు చేసుకొనెడివారు. మరియు అప్పుడప్పుడు పూర్తిగా ఆచరించేవారు. రోజా (ఉపవాసం) ఉండెడివారు. లేక వదలిపెట్టెడివారు కూడాను. (దారాఖుత్ని)

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: «إِنَّ اللّٰهَ يُحِبُّ أَنْ تُؤْتَىٰ رُخَصُهُ كَمَا يَكْرَهُ أَنْ تُؤْتَىٰ مَعْصِيَتُهُ» رَوَاهُ أَحْمَدُ.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు వక్కాణించారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు "దేవునికి ఏ విధంగా అయితే పాపము (అజ్ఞానము) ఇష్టంలేదో అదే విధంగా (భక్తునికి వీలులేని చోట) అనుమతి ప్రసాదించుట కూడా ఇష్టమే". (అహ్మద్)

**మతసిద్ధాంతం 362 :** పొడవైన ప్రయాణము ముందు వుంటే తాము వున్న ఊరు లేక బస్తీ నుండి బయటికి రాగానే ఖసరు మొదలు పెట్టుకొనవచ్చును.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ صَلَّى الظُّهْرَ بِالْمَدِينَةِ أَرْبَعاً وَصَلَّى الْعَصْرَ بِذِي الْحُلَيْفَةِ رَكْعَتَيْنِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ్జ్రత్ అనస్ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు మదీనాలో జుహరు నమాజ్ నాలుగు రకాతులు చేసిరి. అచ్చట నుండి ప్రయాణముచేసి జుల్ హులైఫాకు వచ్చి అసరు రెండు రకాతులు మాత్రమే చేసిరి. (బుఖారి, ముస్లిం)

జుల్ హులైఫా మదీనా నుండి 6 మైళ్ళ దూరంలో ఉంది.

మతసిద్ధాంతం 363 : మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజ్‌ను ఖసరు చేసుకొనడానికి నిర్ణీత ప్రయాణ దూరమును తెలుపలేదు. సహాబాల ద్వారా **9-36-38-40-42-45** మరియు **48** మైళ్ళ దూరము ఖసరు దూరముగా విభిన్న ఉల్లేఖనలు ఉన్నవి. ఈ ఉల్లేఖనలు అన్నింటిలో **9** మైళ్ళ దూరమును తెలుపునది ఎక్కువ వాస్తవముగా తెలియుచున్నది. అసలువాస్తవం అల్లాహ్‌కే తెలుసు

عَنْ شُعْبَةَ عَنْ يَحْيَى بْنِ يَزِيْدَ الْهُنَائِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَأَلْتُ أَنَساً عَنْ قَصْرِ الصَّلَاةِ فَقَالَ : كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا خَرَجَ مَسِيْرَةَ ثَلَاثَةِ أَمْيَالٍ أَوْ ثَلَاثَةِ فَرَاسِخَ صَلّٰى رَكْعَتَيْنِ ـ شُعْبَةُ الشَّاكُ رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَأَبُوْدَاوُدَ.

హ్జ్రత్ షోబాగారు ఇలా తెలిపారు, వారి గురువుగారగు యహ్‌యాబిన్ యజీద్ హనాయి గారు అంటున్నారు, "నేను అనస్ (రజి) గారిని ఖసర్ నమాజ్ గురించి అడిగితిని. అందుకు అనస్ (రజి) గారు ఇలా జవాబు ఇచ్చారు.

"మహాప్రవక్త (స.అ.సం.) గారు 3 మైళ్ళు, లేక 3 ఫర్‌సఖ్ (9 మైళ్లు) ప్రయాణము చేసినప్పుడు నమాజ్‌ను ఖసర్ చేసుకునేవారు" యహ్‌యాగారి శిష్యుడగు షోబకు 3 మైళ్ళు లేక ఫర్‌సఖ్ అని అనుమానము ఉన్నది. (అహ్మద్, ముస్లిం, అబుదావూద్)

عَنْ وَهْبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : صَلّٰى بِنَا النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ آمَنَ مَا كَانَ بِمِنًى رَكْعَتَيْنِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హ్జ్రత్ వహబ్ (రజి) గారు ఇలా అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు మాకు 'మినా' లో శాంతి కాలంలో (యుద్ధం లేనప్పుడు) ఖసర్ నమాజ్‌ను చేయించారు. (బుఖారీ)

عَنِ ابْنِ عُمَرَ وَابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمْ كَانَا يُصَلِّيَانِ رَكْعَتَيْنِ وَيُفْطِرَانِ فِيْ أَرْبَعَةِ بُرُدٍ فَمَا فَوْقَ ذٰلِكَ. أَخْرَجَهُ الْحَافِظُ فِيْ فَتْحِ الْبَارِيْ.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజి) గారు హజ్రత్ మరియు అబ్దుల్లాహ్ ఇబ్నెఅబ్బాస్ (రజి) గారు నాలుగు బుర్ద్ (48 మైళ్ళు)ల ప్రయాణముపై నమాజు ఖసరు చేసెడివారు. మరియు రోజా ఇఫ్తియార్ కూడా చేసెడివారు. (హాఫిజ్ ఇబ్నే హజర్‌గారు ఫతహుల్‌బారి గ్రంథంలో వ్రాసిరి)

**మతసిద్ధాంతం 364 : నమాజ్ ఖసరు చేయుటకు నిర్ణీత కాలమును మహాప్రవక్త (స.అ.సం.) గారు తెలుపలేదు. సహాబా (రజి) గార్లతో 4-15 మరియు 19 దినముల ఉల్లేఖనలు ఉన్నవి. వానిలో 19 దినముల కాలపరిమితి సరియైనదని తెలియుచున్నది. (వాస్తవమును అల్లాహ్ ఎరుగును)**

**మతసిద్ధాంతం 365 : 19 దినముల కంటే ప్రయాణములో ఎక్కడ అయిన ఎక్కువ కాలము నిలవాలని గట్టిగా నిర్ణయము తీసుకుంటే అచ్చట నమాజు పూర్తిగా ఆచరించవలెను.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَافَرَ النَّبِيُّ ﷺ سَفَراً فَأَقَامَ تِسْعَةَ عَشَرَ يَوْماً يُصَلِّيْ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ قَالَ ابْنُ عَبَّاسٍ فَنَحْنُ نُصَلِّيْ فِيْمَا بَيْنَنَا وَبَيْنَ مَكَّةَ تِسْعَةَ عَشَرَ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ فَإِذَا أَقَمْنَا أَكْثَرَ مِنْ ذٰلِكَ صَلَّيْنَا أَرْبَعاً رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అబ్దుల్లా ఇబ్నె అబ్బాస్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు తమ ప్రయాణము మధ్యలో ఒకే చోట 19 దినములు ఉంటే నమాజును ఖసరు చేసెడివారు. కావున మేము మక్కాకు వచ్చి 19 దినములు నిలిస్తే నమాజు ఖసరు చేసుకొనెడివారము. కాని 19 దినముల కంటే ఎక్కువ కాలము వుంటే నమాజును పూర్తిగా చేసుకునేవారము. (బుఖారి)

మతసిద్ధాంతం 366:ప్రయాణమునందు జుహర్ మరియు అసర్ నమాజులు లేక మగ్‌రిబ్ మరియు ఇషా నమాజులు కలిపి ఒకేసారి చేసుకొనుట ధర్మబద్ధం.

మతసిద్ధాంతం 367:జొహర్ వేళ ప్రయాణము మొదలు పెట్టవలసివస్తే జుహరు మరియు అసరు నమాజును కలుపుకొనవచ్చును. ఒకవేళ జొహరుకు ముందు ప్రయాణము మొదలు పెట్టినచో జొహరు నమాజును వెనుకకు నెట్టి అసరు వేళ రెండు నమాజులు జమ చేసుకొనుట ధర్మబద్ధము. ఇలాగే మగ్‌రిబ్ మరియు ఇషా నమాజులు జతపరచుకొవచ్చును.

عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ فِي غَزْوَةِ تَبُوْكَ إِذَا زَاغَتِ الشَّمْسُ قَبْلَ أَنْ يَرْتَحِلَ جَمَعَ بَيْنَ الظُّهْرِ وَالْعَصْرِ وَإِنِ ارْتَحَلَ قَبْلَ أَنْ تَزِيْغَ الشَّمْسُ أَخَّرَ الظُّهْرَ حَتَّى يَنْزِلَ لِلْعَصْرِ وَفِي الْمَغْرِبِ مِثْلَ ذٰلِكَ إِذَا غَابَتِ الشَّمْسُ قَبْلَ أَنْ يَرْتَحِلَ جَمَعَ بَيْنَ الْمَغْرِبِ وَالْعِشَاءِ وَإِنِ ارْتَحَلَ قَبْلَ أَنْ تَغِيْبَ الشَّمْسُ أَخَّرَ الْمَغْرِبَ حَتَّى يَنْزِلَ لِلْعِشَاءِ ثُمَّ يَجْمَعُ بَيْنَهُمَا رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హ॥జత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) గారు ఇలా అంటున్నారు: తబూక్ యుద్ధ సమయమున ప్రయాణము మొదలు పెట్టుటకు ముందు సూర్యుడు తలపై నుండి వాలిపోతే మహా॥ప్రవక్త (స.అ.సం.) గారు జొహరు మరియు అసరు నమాజులు అదే సమయమున జమ చేసి ఆచరించేవారు. ఒకవేళ సూర్యుడు వాలకముందే ప్రయాణము మొదలు పెట్టు ఉద్దేశ్యము ఉన్నచో జొహరు నమాజును వెనుకకు నెట్టి అసరు నమాజు వేళ రెండు నమాజులు ఆచరించేవారు. అదే విధముగా మగ్‌రిబ్ నమాజు నందు కూడా చేసెడివారు. అనగా ఒకవేళ ప్రయాణము ప్రారంభించక ముందు సూర్యుడు అస్తమించిపోతే మగ్‌రిబ్ మరియు ఇషా నమాజులు అప్పుడే చేసుకొనెడివారు. ఒకవేళ సూర్యాస్తమయమునకు ముందు ప్రయాణము మొదలు పెడితే మగ్‌రిబ్ నమాజును వెనుకకు నెట్టి ఇషా సమయమున రెండింటిని కలిపి చేసుకొనెడివారు. (అబుదావూద్, తిర్మిజి)

మతసిద్ధాంతం **368** : రెండు నమాజులను జమాఅత్‌తో కలిపి ఆచరించవలసిన మస్నూన్ విధానము ఇలా ఉంది.

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ أَتَى الْمُزْدَلِفَةَ فَصَلَّى بِهَا الْمَغْرِبَ وَالْعِشَاءَ بِأَذَانٍ وَاحِدٍ وَإِقَامَتَيْنِ وَلَمْ يُسَبِّحْ بَيْنَهُمَا مُخْتَصَرٌ رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ وَالنَّسَائِيُّ.

హజ్రత్ జాబిర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ముజ్దలిఫాకు వచ్చినప్పుడు ఒక అజాను మరియు రెండు ఇఖామత్‌లతో మగ్‌రిబ్ మరియు ఇషా నమాజులు కలిపి ఆచరించారు. మరియు రెండు నమాజుల మధ్య సున్నత్ నమాజులు ఏమియు ఆచరించలేదు. (అహ్మద్, ముస్లిం మరియు నసాయి)

**మతసిద్ధాంతం 369 :** ఖసరులో ఫజర్, జొహర్, అసర్ మరియు ఇషా నమాజులు రెండు రెండు రకాతులు మరియు మగ్‌రిబ్ నమాజు మూడు రకాతులు ఫరజ్ ఉంటాయి.

**మతసిద్ధాంతం 370 :** ప్రయాణికుడు స్థానికునికి ఇమామత్ చేయవచ్చును.

**మతసిద్ధాంతం 371 :** ముసాఫిర్ ఇమామ్‌గా ఉండి నమాజు చేయించినచో అతడు ఖసరు నమాజు చేసి ముగించుకొనవలెను. కాని ముఖ్తదీ స్థావరం వాడు (స్థానికుడు) అయినచో వెంటనే లేచి మిగతా నమాజును పూర్తి చేసుకోవలెను.

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: مَا سَفَرَ رَسُوْلُ اللهِ ﷺ إِلاَّ صَلَّى رَكْعَتَيْنِ حَتَّى يَرْجِعَ وَإِنَّهُ أَقَامَ بِمَكَّةَ زَمَنَ الْفَتْحِ ثَمَانَ عَشْرَةَ لَيْلَةً يُصَلِّيْ بِالنَّاسِ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ إِلاَّ الْمَغْرِبَ ثُمَّ يَقُوْلُ: «يَا أَهْلَ مَكَّةَ قُوْمُوْا فَصَلُّوْا رَكْعَتَيْنِ أُخْرَيَيْنِ فَإِنَّا قَوْمٌ سَفْرٌ». رَوَاهُ أَحْمَدُ.

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసేన్ (రజి) గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ప్రతి ప్రయాణమునందు ఇంటికి వాపను వచ్చునంత వరకు ఎల్లప్పుడు నమాజు ఖసరు చేసుకొనెడివారు. మక్కా విజయము సమయమున ప్రవక్త (స.అ.సం.) గారు 18 దినములు మక్కాలో నిలచిరి. మరియు మగ్‌రిబ్ నమాజు తప్ప అన్ని నమాజులను ప్రజలకు రెండు రెండు రకాతులే చేయించేవారు. మరియు తాము నమాజు ముగించి సలాము తర్వాత ప్రజలకు ఇలా ఆదేశించెడివారు. "ఓ మక్కా జనులారా లేచి తమ నమాజులను పూర్తి చేసుకొనుడు. మేము ప్రయాణికులము". (అహ్మద్)

**మతసిద్ధాంతం 372 :** ప్రయాణంలో వితరు నమాజు చేయుట కూడా అత్యవసరము. వితరు నమాజు అధ్యాయంలో 340 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుము.

వివరణ :- ప్రయాణము నందు ఫరజ్ నమాజుల రకాతుల వివరము.

| నమాజు | ఫరజ్ | సున్నత్ | విత్‌ర్ |
|---|---|---|---|
| ఫజర్ | 2 | 2 | |
| జొహర్ | 2 | | |
| అసర్ | 2 | | |
| మగ్‌రిబ్ | 3 | - | - |
| ఇషా | 2 | - | 1 |
| జుమా | 2 | - | - |

మతసిద్ధాంతం 373 : ఓడ, విమానము, రైలు మొదలగు వానిలో ఫరజ్ నమాజులు చేసికొనవచ్చును.

మతసిద్ధాంతం 374 : ఏమియు అపాయము లేని పక్షమున ఫరజ్ నమాజు సవారిలో నిలబడి చేసికొనవచ్చును. లేనిచో కూర్చుని అయినను చేసికొనవలెను.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ سُئِلَ النَّبِيُّ ﷺ كَيْفَ أُصَلِّيْ فِي السَّفِيْنَةِ؟
قَالَ : صَلِّ فِيْهَا قَائِمًا إِلَّا أَنْ تَخَافَ الْغَرَقَ. رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు ఇలా అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారిని ఓడలో నమాజు చేయు విషయం ప్రశ్నించబడినది వారు (స.అ.సం.) ఇలా ప్రవచించారు, "మునిగిపోయే ప్రమాదము లేకపోతే నిలబడి నమాజు సలుపుము". (దారఖుత్నీ)

మతసిద్ధాంతం 375 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు సవారి మీద కూర్చుని చేయవచ్చును.

మతసిద్ధాంతం 376 : నమాజు మొదలు పెట్టుటకు ముందు సవారి ముఖము ఖిబ్లా వైపునకు త్రిప్పుకొనవలెను. తరుహాత అది ఏ వైపునకు తిరిగినా సరే.

మతసిద్ధాంతం 377: సవారి ముఖమును ఖిబ్లా వైపునకు త్రిప్పుటకు వీలు పడకపోతే అది ఉన్న వైపునకే తిరిగి నమాజు చేయవచ్చును.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا أَرَادَ أَنْ يُّصَلِّيَ عَلٰى رَاحِلَتِهٖ تَطَوُّعاً إِسْتَقْبَلَ الْقِبْلَةَ فَكَبَّرَ لِلصَّلَاةِ ثُمَّ خَلّٰى عَنْ رَاحِلَتِهٖ فَصَلّٰى حَيْثُمَا تَوَجَّهَتْ بِهٖ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوٗدَ.

హ్జ్రజత్ అనస్ బిన్ మాలిక్ (రజి) గారు ఇలా అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు సవారి మీద ఉండి నఫిల్ నమాజు చేయవలెనని తలంచితే సవారిని ఖిబ్లా వైపునకు త్రిప్పి తక్బీర్ చెప్పి చేతులు కట్టుకునెడివారు. తరువాత సవారి ఏ వైపునకు పోవలెనో అటు పోనిచ్చెడివారు. (అహ్మద్, అబూదావూద్)

**మతసిద్ధాంతం 378 : ప్రయాణంలో ఇద్దరు వ్యక్తులున్నను వారు నమాజు వేళ అజాన్ చెప్పి జమాఅత్ రుపంలో నమాజు చేసికొనవలెను.**

عَنْ مَالِكِ بْنِ حَوَيْرِثٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: إِذَا حَضَرَتِ الصَّلَاةُ فَأَذِّنَا وَأَقِيْمَا ثُمَّ لِيَؤُمَّكُمَا أَكْبَرُكُمَا. رَوَاهُ الْبُخَارِيُّ.

హ్జ్రజత్ మాలిక్ బిన్ హువైరిస్ (రజి) గారి ఉల్లేఖన : ఇద్దరు వ్యక్తులు మహాప్రవక్త (స.అ.సం.) గారి అనుమతి తీసుకొని వెళ్ళసాగితే వారికి ప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు. దారిలో నమాజు వేళ అయినప్పుడు అజాన్ చెప్పవలయును. మరియు మీలో పెద్దవాడు ఇమామత్ చేయవలయును. (బుఖారి)

**మతసిద్ధాంతం 379: ప్రయాణంలో సున్నత్ నమాజ్‌లు నఫిల్ అగును. హ్జ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు మినాలో ఖసరు నమాజు పూర్తి చేసి తమ పడక మీదికి వచ్చెడివారు.**

كَانَ ابْنُ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ يُصَلِّيْ بِمِنًى رَكْعَتَيْنِ ثُمَّ يَأْتِيْ فِرَاشَهٗ فَقَالَ حَفْصٌ أَيْ عَمِّ لَوْ صَلَّيْتَ بَعْدَهَا رَكْعَتَيْنِ قَالَ لَوْ فَعَلْتُ لَأَتْمَمْتُ الصَّلَاةَ. مُخْتَصَرٌ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ హఫ్స్ (రజి) గారు ఇలా అన్నారు. "ఓ పిన తండ్రి! మీరు ఖసర్ నమాజు తర్వాత రెండు రకాతులు సున్నత్ చేసి ఉంటే చాలా బాగుండేది. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) గారు అన్నారు. "నేను సున్నత్ చేసి ఉంటే దానికి బదులుగా ఫరజ్ నమాజ్‌నే పూర్తిగా చేసుకొనెడివాడను." (ముస్లిం)

**మతసిద్ధాంతం 380 :** ప్రయాణికుడు స్థానిక ఇమాం వెనుక నమాజు పూర్తిగా చేయవలెను.

عَنْ نَافِعٍ أَنَّ ابْنَ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَقَامَ بِمَكَّةَ عَشْرَ لِيَالٍ يَقْصُرُ الصَّلَاةَ إِلَّا أَنْ يُصَلِّيَهَا مَعَ الْإِمَامِ فَيُصَلِّيْهَا بِصَلٰوتِهِ. رَوَاهُ مَالِكٌ.

హజ్రత్ నాఫే (రజి) గారు ఇలా తెలిపారు : హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజి) గారు మక్కా పట్టణములో 10 రాత్రులు ఉండిరి మరియు ఖసరు నమాజులు చేయుచుండిరి. కాని ఇమాం వెనుక అయితే పూర్తి నమాజు అచరించేవారు. (మాలిక్)

شركة المدينة المنورة للطباعة والنشر
Al Madina Printing & Publication Co.
ت ٦٦٧٠٦٠٦ فاكس ٦٦٠٤٦٧٦ جدة Tel. 6670606 Fax 6604676 Jeddah

# كتاب الصلاة

**تأليف**

**الشيخ / محمدإقبال كيلاني**

**تَرجَمَةُ للتلقو**

**محمد عبد الكريم محمدي**

# كتاب الصلاة

تأليف

الشيخ / محمد إقبال كيلاني

تَرجَمةُ للتلقو

محمد عبد الكريم محمدي

المملكة العربية السعودية ــ المكتب التعاوني للدعوة والإرشاد بالبديعة
قسم الجاليات ــ تحت إشراف وزارة الشئون الإسلامية والأوقاف والدعوة والإرشاد
ص.ب ٢٤٩٣٢ الرياض ١١٤٥٦ ــ ت ٤٣٣٠٨٨٨/٤٣٣٠٤٧٠ ــ فاكس ٤٣٠١١٢٢ المملكة العربية السعودية